తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

ఒంగోలు

: fb.com/vaartha Digital

Published from Ongole, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

9-7-2026 గురువారం సంపుటి: 32 సంచిక: 159 పేజీలు: 12 వెల: 6.50




SHOWROOM: ANDHRA PRADESH: RENAULT ONGOLE Ph: 9582547709.



బుధవారం ఇండొనేసియాలో ప్రంబనన్ ఆలయ పరిరక్షణ ప్రాజెక్టును ప్రారంభించిన ప్రధాని మోడీ

# విజయవాడలో ఎన్ఐఎ సోదాలు

>> సోదాలు జరుపుతోంది. విజయవాడ వించిపేటకు చెందిన బైక్ డ్రైవర్మహమ్మద్ రహ్మతుల్లా షరీఫ్ సోషల్ మీడియా వేదికల ద్వారా జిహాదీ కంటెంట్‌ను ప్రచారం చేస్తున్నట్లు గుర్తించి విజయవాడ టూ టౌన్ పోలీసులు ఈ ఏడాది మార్చి 22న అరెస్ట్‌చేశారు. విచారణలో భవానిపురానికి చెందిన మహమ్మద్ డానిష్ మహంతిపురానికి చెందిన మీర్జా సోహైల్ బేగ్‌లతో కలిసి వీరు ఉగ్రవాద కార్యకలాపాలకు ప్రణాళికలు వేస్తున్నట్లు తేలింది. ఈ నెట్‌వర్క్ పరిధి ఇతర రాష్ట్రాలకు కూడా విస్తరించి ఉండటంతో, కేంద్ర హోం మంత్రిత్వ శాఖ ఆదేశాల మేరకు మే 13, ఎన్ఐఎ విచారణ ప్రారంభించింది. ఈ ఏడాది మార్చి నెలలో విజయవాడలో అరెస్టైన ముగ్గురు ప్రధాన నిందితులకు ఎవరెవరితో సంబంధాలున్నాయో తెలుసుకునేందుకు సోదాలు చేస్తున్నారు. నిందితుల ఇళ్లు గతంలో వారు సంచరించిన ప్రాంతాలలో డిజిటల్ ఆధారాలు, కమ్యూనికేషన్ డివైజ్‌లు, ఆర్థిక లావాదేవీల పత్రాలను సేకరణపై దర్యాప్తు అధికారులు దృష్టి సారించారు. వించిపేట ప్రాంతంలో ఉగ్రవాద అనుమానితుల ఇళ్లలో సోదాలు నిర్వహించడం వరుసగా ఇది మూడో పర్యాయం. ఈ ముఠాకు కేవలం ఆంధ్రప్రదేశ్ మాత్రమే కాకుండా తెలంగాణ, మహారాష్ట్ర, ఢిల్లీ, కర్ణాటక, పశ్చిమ బెంగాల్, బిహార్, రాజస్థాన్ వంటి రాష్ట్రాల్లోని మొత్తం 13 మంది నిందితులతో సంబంధాలు ఉన్నట్లు స్పష్టమైంది. ఈ కేసులో హైదరాబాద్‌కు చెందిన సయ్యద్ బేగం సహా ఇప్పటివరకు మొత్తం 12 మందిని నిందితులను అరెస్ట్ చేశారు. నిందితులంతా రాజమహేంద్రవరం సెంట్రల్ జైలులో రిమాండ్‌లో ఉన్నారు. కోర్టు అనుమతితో నిందితులను కస్టడీలోకి తీసుకున్న అధికారులు విచారణను మరింత వేగవంతం చేశారు. ప్రస్తుతం అరెస్టుఅయిన నిందితులంతా రాజమహేంద్రవరం సెంట్రల్‌జైలులో రిమాండ్‌లో ఉన్నారు.

# తుంగభద్రకు పెరుగుతున్న ఇన్‌ఫ్లో

## డ్యాం పైభాగంలో భారీ వర్షాలు

### హెచ్ఎల్‌సి, ఎల్ఎల్‌సి రైతుల్లో చిగురిస్తున్న ఆశలు

**అనంతపురం, జులై 8 ప్రభాతవార్త బ్యూరో:** ఆంధ్ర, కర్ణాటక ఉమ్మడి ప్రాజెక్టు అయిన తుంగభద్ర జలాశయం పై భాగంలో గత వారం రోజులుగా వర్షాలు కురుస్తుండటంతో రాయలసీమలోని హెచ్ఎల్‌సి, ఎల్ఎల్‌సి ఆయకట్టు రైతుల్లో ఆశలు చిగురిస్తున్నాయి. అనంతపురం జిల్లాలోని హెచ్ఎల్‌సి ఆయకట్టు రైతులు, కర్నూలు జిల్లాలోని ఎల్ఎల్‌సి ఆయకట్టు రైతులు తుంగభద్ర జలాల కోసం ఎదురు చూస్తున్నారు. ఎల్‌నినో ప్రభావం వల్ల తీవ్ర వర్షాభావ పరిస్థితులు నెలకొనడం, విత్తనమే సరిగా వేసుకోని పరిస్థితి ఉండటం, విత్తనం వేసుకున్నా పంట సరిగా మొలకెత్తలేక పోవడంతో వర్షంపై ఆధార పడ్డ రైతులు ఆందోళనలో ఉన్నారు. ఈ పరిస్థితుల్లో జలాశయాల్లోకి కూడా నీరు రాకపోవడంతో గత కొద్ది కాలంగా ఆందోళనలో ఉన్న రైతులు, నీటి పారుదల శాఖ అధికారులకు తాజాగా తుంగభద్ర జలాశయం పై భాగంలో కురుస్తున్న వర్షాలు వారిలో సంతోషాన్ని కలిగిస్తున్నాయి. తుంగభద్ర జలాశయంలో మొన్నటి వరకు 105.788 టీఎంసీలకుగాను కేవలం 9. టిఎంసిల నీరు మాత్రమే ఉండేది. గత కొద్ది రోజులుగా తుంగభద్ర జలాశయంలోకి ఇన్‌ఫ్లో పెరుగుతూ రావడంతో బుధవారం నాటికి 11.217 టిఎంసిల నీరు నిల్వ ఉంది. బుధవారం నాటి టిబి డ్యాంలోకి వచ్చిన ఇన్‌ఫ్లోను పరిశీలిస్తే 24,009 క్యూ సెక్కుల నీరు వచ్చి చేరుతోంది. దీంతో ఇదే వర్షాలు కొనసాగితే తుంగభద్ర జలాశయంలోకి నీరు ఎక్కువగా వచ్చే అవకాశం ఉందని, రైతులు ఆశిస్తున్నారు. గత సంవత్సరం ఇదే సమయానికి రోజు 52,423 క్యూ సెక్కుల నీరు డ్యాంలోకి వస్తుంటే 61,145 క్యూసెక్కుల నీరు బయటికి వదిలారు. గత ఏడాది ఇదే రోజుకు టిబి డ్యాంలో 75.934 టిఎంసిల నీరు నిల్వ ఉండేది. దీనిని బట్టి గత ఏడాది వర్షాలు ఏ విధంగా ఉన్నాయో అర్థం చేసుకోవచ్చు. గత పదేళ్ల టిబి డ్యాం నీటి లెక్కలను పరిశీలిస్తే గత పదేళ్లలో సగటున ఈ రోజుకు 27.749 టిఎంసిల నీరు ఉండేదని లెక్కలు చెబుతున్నాయి. దీనిని బట్టి గత ఏడాదితో పోల్చినా గత పదేళ్ల నీటి లెక్కలను పరిశీలించిన ఈ ఏడాది టిబి డ్యాంలో నీటి నిల్వలు చాలా తక్కువగా ఉన్నాయని చెప్పవచ్చు. అయితే గత వారం రోజులుగా తుంగభద్ర జలాశయం ఎగువ ప్రాంతాల్లో భారీగా వర్షాలు కురుస్తుండటంతో తుంగభద్ర జలాశయానికి ఇన్‌ఫ్లో పెరిగే అవకాశం కనిపిస్తోంది. జలాశయం పై భాగంలో తీర్థహల్లి, శివమొగ్గ, తదితర ప్రాంతాల్లో భారీ వర్షాల వల్ల నదులు ప్రవహిస్తున్నాయి. శివమొగ్గ పట్టణం వద్ద ఉన్న తుంగ నది ప్రవాహం దాదాపు బుధవారం నాటికి 40 వేల క్యూ సెక్కులకు చేరుకుందని తెలుస్తోంది. తుంగ, భద్ర నదుల నుంచి నీరు ఎక్కువగా వస్తుండటంతో హెచ్ఎల్‌సి, ఎల్ఎల్‌సి రైతుల ఆయకట్టు రైతుల్లో ఆశలు చిగురిస్తున్నాయి. తుంగభద్ర జలాశయంలో నీరు పెరిగితే అనంతపురం జిల్లాలోని మంచి నీటి పథకాలకు ఇబ్బంది లేకుండా ఉంటుందని, మంచి నీటి పథకాలకు ఎక్కువగా ప్రాధాన్యత ఇవ్వవచ్చని అధికారులు ఆలోచిస్తున్నారు. ఇదే సమయంలో ఖరీఫ్ సీజన్‌లో అనంతపురం జిల్లాలో తీవ్ర వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయి. సరైన వర్షాలు రాకపోవడంతో విత్తనం వేసుకున్న రైతులు ఒక విధంగా ఇబ్బంది పడుతుంటే విత్తనం వేయని రైతులు మరో రకంగా ఇబ్బంది పడుతున్నారు. అనంతపురం జిల్లాలో జూన్ నెలలో సగటున 61.2మి.మీ. వర్షం పడాల్సి ఉండగా, 68.4 మి.మీ వర్షం పడింది. అన్ని మండలాల్లో జూన్ నెలలో విస్తారంగా పడక పోవడం వల్ల ఎక్కువ మంది రైతులు వర్షాభావ పరిస్థితి వల్ల ఇబ్బంది పడుతున్నారు. జులై నెలలో ఇప్పటి వరకు సగటున 9.9 మి.మీ వర్షం పడాల్సి ఉండగా, ఒక మి.మీ వర్షం మాత్రమే పడి, 89.7 మి.మీ వర్షం తక్కువగా పడినట్లు నమోదైంది. అనంతపురం జిల్లాలోని 32 మండలాల్లో కేవలం 10 మండలాల్లో మాత్రమే ఒక మోస్తరు వర్షం పడినట్లు వాతావరణ శాఖ గణాంకాలు చెబుతున్నాయి. ఎక్కువ మండలాల్లో తీవ్ర వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయి. వర్షాభావ పరిస్థితుల్లో రైతులు వర్షం కోసం ఎదురు చూస్తున్నారు. ఎల్‌నినో ప్రభావం వల్ల జూన్ నెలలో ఉష్ణోగ్రతలు పూర్తిగా మారిపోయి ఎండా కాలం ఉన్నట్లు పరిస్థితులు తలదించాయి. జూన్ నెలలో ఉష్ణోగ్రతల ప్రభావం వల్ల వర్షం సరిగా రాలేదని చెప్పవచ్చు. జులై నెలలో అప్పుడప్పుడు మేఘాలు పలకరించినా గాలి వేగం ఎక్కువగా ఉండటం వల్ల వర్షాల జాడే కనిపించడం లేదు. ఏ గ్రామంలో చూసినా రైతులు నిరాశ, నిస్పృహల్లో ఉన్నారు. వర్షాభావ పరిస్థితులు ఏర్పడి కరువు కాటకాలు వచ్చినప్పుడు గతంలో పాలక ప్రభుత్వాలు ఇన్‌పుట్ సబ్సిడి, పంటల భీమా కింద నష్ట పరిహారం యిచ్చి రైతులను ఆదుకునేది. ఆ దిశలో కూటమి ప్రభుత్వం ముందస్తుగా తగిన చర్యలు తీసుకునేందుకు గట్టి ప్రయత్నం చేయాలి. ఆ దిశలో అధికారులకు, వివిధ, సంబంధిత అధికారులకు, పై స్థాయి నుంచి కింది స్థాయి వరకు ప్రత్యేకమైన ఆదేశాలు యిచ్చి యుద్ధ ప్రాతిపదికన అమలుకు శ్రీకారం చుట్టాలని రైతులు ఆశిస్తున్నారు.

# పల్లెల్లో కరెంట్.. కటకట

## వాన చుక్క లేక పంట వాడుతోంది

### పొలం చూడ బుద్ధి కావటం లేదు

**అనంతపురం, జూలై 8, (ప్రభాత వార్త బ్యూరో):** ఎలినినో ప్రభావం పల్లెల్లో ఇప్పుడు అక్షరాలా కనిపిస్తోంది. టీవీల్లో, పేపర్లో ఎలినినో అదిగో ఇదిగో అంటుంటే ఏమో అనుకున్నాము ఇప్పుడు వానలే పడకపోవడం తో పొలాలు చూస్తే బాధేస్తుందని , పొలం వైపే వెళ్లడం లేదని రైతులు బాధ తో చెబుతున్నారు. సరిగా భూమి పదును కాకపోయినా అదును దాటి పోతోంది అని, విత్తనం వేసాక కొద్ది పాటి వర్షం వస్తే అవే మొలక ఎత్తుతాయని విత్తనం వేసి ఇప్పుడు ఇబ్బంది పడాల్సి వస్తోంది అని,భూముల్లో పంట సరిగా మొలక ఎత్తలేదని, మొలక ఎత్తింది కూడా వాడు పడుతోంది అని పలువురు అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నాను.. ప్రభాతవార్త ప్రతినిధి మంగళవారం యాడికి మండలం లోని యాడికి, రాయలచెరువు,వి. కొట్టాల పల్లె,వేములపాడు లలో పర్యటించి పంట పొలాలు చూడడంతో పాటు కొందరు రైతులతో ముచ్చటించడం జరిగింది. రైతులు ఎక్కడ చూసినా నిరాశ నిస్సహాలతో ఉన్నారు. ఆ గ్రామాల్లో పత్తి పంట ఎక్కువగా వేశారు. గత మూడు నాలుగు ఏళ్లగా పత్తి పంట దిగుబడిలో గాని, ఒక రకమైన గిట్టుబాటు ధరలు వస్తుండడంతో వేరుశనగ పంటను దాదాపు పూర్తిగా తగ్గించి పత్తి పంట వైపు అడుగు వేశారు. ఒకప్పుడు పెద్ద వడుగురు మండలంలో రైతులు పత్తి ఎక్కువగా వేసేవారు ఇప్పుడు పెద్ద ఒడుగూరుతో పాటు యాడికి, , తాడపత్రి రూరల్ తదితర మండలాల్లో రైతులు పత్తి సాగు వైపు ఎక్కువగా ముగ్గు చూపుతున్నారు . ఈ నేపథ్యంలో యాడికి మండలం లో పంటల పరిస్థితిని పరిశీలిస్తే పంటలు సరిగా మొలకెత్తడం లేదు. మొలకెత్తినవి వాడిపోవడం, ఎండిపోవడం జరుగుతోంది.. జులై, ఆగస్టు నెలలో సరైన వర్షాలు రావని సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతున్నాడంతో రైతులు ఆందోళనలో ఉన్నారు. ఏడాది పత్తి పంట పండుతుందా లేదా అన్నది వాళ్లలో అనుమానం వెంటాడుతోంది. సరిగా మొలకవేత్తని చోట మళ్లీ పత్తి విత్తనాలు పెట్టేందుకు కొందరు రైతులు ప్రయత్నం చేస్తున్నారు. కొందరు రైతులు సరిగా మొలకెత్తని ప్రాంతాలను చెడగొట్టి వేరే పంట వేసుకుని ఆలోచనలో ఉన్నారు. పంట నష్టపోతే ఈ ఏడాది అయినా ఇన్ సబ్సిడీ, బీమా కింద నర్స పరిహారం ఇస్తుందా అని ఆశించే రైతులు కూడా ఉన్నారు.. యాడికి మండలంలోని వి. కొట్టాలపల్లి గ్రామానికి చెందిన కొందరు రైతులను ముచ్చటించగా రాచమల్ల లావణ్య అను మహిళా రైతు మాట్లాడుతూ మాకు ఉన్న భూమిలో ఎక్కువ భాగం పత్తి పంట వేశాం. విత్తనం వేసినప్పటినుంచి వర్షాలే రాలేదు. అందరు రైతులు విత్తనాలకు ,ఎరువులకు ఎక్కువగా ఖర్చు పెట్టారు. చిన్నపాటి వాన కూడా రాకపోవడంతో పసి పంట సరిగా లేదని అందరూ చెబుతున్నారని, అందుకు చేను మొహమే చూడలేదని, చేను చూస్తే బాధేస్తాదని అక్కడికి వెళ్లడం లేదని ఆమె ఆవేదనతో చెప్పారు. దస్తగిరి అనే మరో రైతు మాట్లాడుతూ చేనులో పంటలు చూస్తే కడుపు తరుక్కుపోతుంది ఇచ్చిన వేసినప్పుడు నుంచి దోస్లు పారే వర్షం కూడా రాలేదు. బండలు తరిసినట్లు చుట్టూ చూపుగా రెండు, మూడుసార్లు అయినా మొలకెత్తిన పత్తి మొక్కలు బతుకుతాయి అంటే ఆకాశంలో మేఘాలు రావడం గగనం అయిపోయిందన్నారు.

# డైట్ ఛార్జీలు పెంపు

>> ఈయేడాది రెండో త్రైమాసికం నుంచే డైట్ ఛార్జీల పెంపు వర్తింపజేయాలని సిఎం స్పష్టం చేశారు. బలహీనవర్గాల విద్యార్థుల కోసం డైట్ ఛార్జీలు పెంచాల్సిన అవసరం ఉందని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు.

**కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ విద్యా సంస్థలు..**

సంక్షేమ శాఖలకు చెందిన విద్యాసంస్థల్లో చదివే విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని సిఎం స్పష్టం చేశారు. ఈ మేరకు రాష్ట్రంలో పెద్ద ఎత్తున గురుకులాల నిర్మాణం చేపట్టాలని ఆదేశించారు. ప్రభుత్వ విద్యా సంస్థలను కార్పొరేట్‌కు ధీటుగా తీర్చిదిద్దాలని వ్యాఖ్యానించారు. "హాస్టళ్ల స్థానంలో గురుకులాల నిర్మాణం చేపట్టేందుకు పెద్దపీట వేయాలి. రెసిడెన్షియల్ స్కూళ్లల్లో నెట్‌జీరో విధానాన్ని అమలు చేయడం వల్ల ఎలాంటి ఉపయోగాలు ఉన్నాయో విశ్లేషించాలి. బయో డైవర్సిటీ పార్కుల తరహాలో గురుకులాలను నిర్వహించాలి. మెరుగైన వసతులు, మౌలిక సదుపాయాలతో గురుకులాలను నిర్మిద్దాం. అన్ని రెసిడెన్షియల్ స్కూళ్లు, హాస్టళ్ల మెయింటెనెన్స్ గ్రాంట్ ఇవ్వాలి. దీని నిమిత్తం రూ.100 కోట్లు కేటాయిస్తున్నాం. హాస్టళ్లు, గురుకులాల్లో చదివే విద్యార్థులను ఉన్నత విద్య, పోటీ పరీక్షలకు ప్రిపేర్ చేసేలా చర్యలు తీసుకోవాలి. ఐఐటి, ఎన్ఐటి, నీట్ వంటి పోటీ పరీక్షల్లో ప్రతిభ కనబరిచేలా శిక్షణ ఇప్పించాలన్నారు. పోటీ పరీక్షలకు గురుకులాల్లో చదువుతోన్న విద్యార్థులను సిద్ధం చేయాలన్నారు. విద్యతో సమానంగా శిక్షణ అందించాలి. బెస్ట్ టీచర్స్ నియమించి క్వాలిటీ ట్రైనింగివ్వాలి. హాస్టళ్లు, గురుకులాల్లో చదువుకుంటూ ప్రతిభ కనబరిచే ఇంటర్ విద్యార్థుల కోసం ప్రత్యేక శిక్షణ కేంద్రాలను ఏర్పాటు చేయాలి. ఈ మేరకు పైలెట్ ప్రాజెక్టు కింద కొన్ని ప్రత్యేక శిక్షణ కేంద్రాలు ప్రారంభించండన్నారు. ఐటీఐ, పాలిటెక్నిక్ కాలేజీలను మ్యాపింగ్ చేసి... నైపుణ్యం పెంచి పారిశ్రామిక అవసరాలకు వర్క్‌ఫోర్స్ సిద్ధం చేయాలి. హాస్టళ్లు, గురుకులాలు, ఆశ్రమ పాఠశాలల్లో విద్యార్థుల ఆరోగ్యాన్ని ఎప్పటికప్పుడు పర్యవేక్షించేలా ఓ వైద్య విభాగాన్ని ఏర్పాటు చేయాలి. సంక్షేమ హాస్టళ్లను ఎన్ఆర్ఐలు అడాప్ట్ చేసుకునేలా వారితో సంప్రదింపులు జరపాలి. సంక్షేమ హాస్టళ్లు, రెసిడెన్షియల్ స్కూళ్లు గురుకులాలు, ఆశ్రమ పాఠశాలల్లో పూర్వ విద్యార్థుల నెట్ వర్కింగ్ చేయాలి. రెసిడెన్షిల్ స్కూళ్లు, గురుకులాల్లో స్వచ్ఛంధంగా ముందుకు వచ్చి విద్యా, వైద్య సేవలు అందించే వాళ్లకి అవకాశం కల్పించాలి."అని ముఖ్యమంత్రి సూచించారు.ప్రభుత్వ పరంగా అందించే సాయమే కాకుండా... వారి అభివృద్ధికి ఏమేం చర్యలు తీసుకోవానే అంశంపై ప్రతిపాదనలు సిద్ధం చేయండి. ఈ మేరకు వివిధ కుల కార్పొరేషన్ల బై లాస్ మార్చే అంశాన్ని పరిశీలించండి. బ్రాహ్మణ కార్పొరేషన్ విధానాలను మిగిలిన కార్పొరేషన్లు కూడా అవలంభించేలా చర్యలు తీసుకోవాలి. జీ రామ్ జీ ద్వారా అంగన్వాడీ భవనాలను నిర్మించేలా చర్యలు తీసుకోవాలి. ఈ సమీక్ష సందర్భంగా సంక్షేమ శాఖల్లో తాము తీసుకున్న చర్యలను మంత్రులు, అధికారులు వివరించారు. కొందరు విద్యార్థులు హోం సిక్‌కు గురవుతున్నారని.. అలాంటి విద్యార్థుల కోసం తల్లిదండ్రులతో మాట్లాడేలా స్మార్ట్ కార్డ్ బేస్డ్ టెలిఫోన్ వ్యవస్థ ఏర్పాటు చేశామని తెలిపారు. తల్లిదండ్రులతో రోజులో 4 నిమిషాలు మాట్లాడుకునే సదుపాయం కల్పించామని తెలిపారు. సాస్కి కింద సోషల్ వెల్ఫేర్, ట్రైబల్ వెల్ఫేర్ స్కూళ్లలో రూ.120 కోట్లతో ఆర్వో పాంట్లు, టాయిలెట్స్ సహా ఇతర మౌలిక వసతులను కల్పించే పనులు చేపట్టామని వివరించారు. ఆర్వో ప్లాంట్ల ఏర్పాటు పూర్తి చేశామన్నారు.ఈ నెలాఖరు నాటికి టాయిలెట్ల నిర్మాణం పూర్తి చేస్తామని సీఎంకు అధికారులు వివరించారు.

# కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా

>> మంత్రి కొల్లు రవీంద్ర దక్షిణ నియోజకవర్గ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ నెల్లిమర్ల శాసనసభ్యురాలు లోకం నాగ మాధవి, విశాఖపట్నం జిల్లా కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిశోర్, ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ కొల్లుపెద్ది రాజుతో కలిసి ఆరుగురి బాధిత కుటుంబాలను పరామర్శించి, ప్రభుత్వం ప్రకటించిన రూ.10 లక్షల ఎక్స్‌గ్రేషియా చెక్కులను ఒక్కొక్కరికి అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ, బాధిత కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ క్లిష్ట సమయంలో వారు ఒంటరివారు కాదని, కూటమి ప్రభుత్వం వారికి అన్ని విధాలుగా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. బాధిత కుటుంబాలకు అవసరమైన ప్రతి సహాయ సహకారం అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్నారు.అలాగే గల్లంతైన మత్స్యకారుల ఆచూకీ కోసం గత మూడు రోజులుగా నిరంతరాయంగా గాలింపు చర్యలు చేపట్టిన నేవీ, కోస్ట్ గార్డ్, ఎన్డీఆర్ఎఫ్‌తో పాటు అన్ని సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది చేసిన సేవలను ఎమ్మెల్యే వివరించారు. కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, బోటు అసోసియేషన్ సభ్యులు, కూటమి నేతలు పాల్గొన్నారు.

# భారీగా పొగాకు కొనుగోళ్లు

>> తోడు ఎగుమతులు కూడా తగ్గాయని తెలిపారు. అయినప్పటికీ కొనుగోళ్లు కొనసాగిస్తామని కంపెనీల ప్రతినిధులు వెల్లడించారు. పొగాకు బహిరంగ మార్కెట్ లేకపోవడం సమస్యను తీవ్రం చేశాయని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. అలాగే కంపెనీలు 142 మిలియన్ కేజీలకు ఇండెంట్ ఇవ్వగా, రైతులు 232 మిలియన్ కేజీల పొగాకు ఉత్పత్తి చేశారన్నారు. దీంతో ధర పతనం కావడం, కొనుగోళ్లు లేకపోవడం జరిగిందని తెలిపారు. ఈ సమీక్షలో మంత్రులు అచ్చెన్నాయుడు, ఆనం రామనారాయణ రెడ్డి, గొట్టిపాటి రవికుమార్, డోలా బాలవీరాంజనేయ స్వామి, ఉమ్మడి ప్రకాశం జిల్లా ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# నిరంజన్ మృతి

>> ర్శించిన సంగతి తెలిసిందే. మంచానికే పరిమితమైన నిరంజన్ పక్కన కూర్చుని, అతడిని ఆత్మీయంగా హత్తుకుని పవన్ కళ్యాణ్ ధైర్యం చెప్పారు. నిరంజన్ గతంలో పవన్ కల్యాణ్ పాటలకు వేసిన డాన్స్ వీడియోలను చూసి మురిసిపోయారు. అంతా తనను ప్రేమగా 'చోటా గబ్బర్ సింగ్' అని పిలుస్తారని నిరంజన్ చెప్పగా.. పవన్ ఎంతో సంతోషించారు. ఈ క్రమంలోనే తామిద్దరం కలిసి 'ఓజీ' సినిమా చూద్దాం.. నేను ఒకవేళ 'ఓజీ 2' తీస్తే అందులో నువ్వే నా స్పెషల్ గెస్ట్‌ఖి అంటూ పవన్ కళ్యాణ్ నిరంజన్ ప్రేమతో మాటిచ్చారు. అదేవిధంగా నిరంజన్ కు పవన్ కల్యాణ్ పలు బహుమతులతో పాటు తిరుమల శ్రీవారి ప్రసాదాలను కూడా అందించారు. అయితే, ఆ తీపి జ్ఞాపకాలు జరిగి రోజులైనా గడవకముందే నిరంజన్ ఈ లోకాన్ని విడిచి వెళ్లడం అటు కుటుంబ సభ్యులను, పవన్ అభిమానులను తీవ్రంగా కలచివేసింది.

**నిరంజన్ మృతి కలచివేసింది: డి.సిఎం పవన్**

హనుమకొండకు చెందిన నిరంజన్ మృతి వార్త తనను తీవ్రంగా కలచివేసిందని డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ తెలిపారు. ఈ మేరకు ఆయన ట్వీట్ చేశారు. కొద్ది రోజుల క్రితం నిరంజన్ ఇంటికి వెళ్లి కలిసిన క్షణాలు ఇంకా తన మదిలో సజీవంగా ఉన్నాయని పేర్కొన్నారు. అనారోగ్యంతో పోరాడుతూ తన కోసం ఎదురుచూసిన నిరంజన్ చిరునవ్వు ఎప్పటికీ మరువలేని జ్ఞాపకంగా నిలిచిపోతుందని పవన్ కళ్యాణ్ తెలిపారు.

**నిరంజన్ కుటుంబానికి సోనుసూద్ పరామర్శ:**

హ్యనుమకొండకు చెందిన నిరంజన్ కుటుంబ సభ్యులతో ప్రముఖ సినీ నటుడు, సామాజిక సేవకుడు సోనుసూద్ వీడియో కాల్ ద్వారా మాట్లాడారు. నిరంజన్ మృతి పట్ల ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేస్తూ కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. ఈ క్లిష్ట సమయంలో మనోధైర్యంతో ఉండాలని సూచించిన ఆయన, అవసరమైన సహాయం అందించేందుకు తాను ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటానని హామీ ఇచ్చారు.

## వారం - వర్జ్యం

09-07-2026, గురువారం
శ్రీ పరాభవ నామ సంవత్సరం,
నిజ జ్యేష్ఠమాసం, ఉత్తరాయణం
గ్రీష్మ ఋతువు, కృష్ణపక్షం, పునర్వసు కార్తె
నవమి ఉ.10.34
అశ్విని మ.2.51
వర్జ్యం : ఉ.11.02-మ.12.33, రా.11.47-రా.1.16
దు.ఉ.10.01-ఉ.10.53,
2)మ.3.15-సా.4.07
రాహుకాలం - మ.1.30-3.00

## వార్తాఫలం

**మేషం:** కుటుంబ సమస్యలు ఎదురైనా అధిగమిస్తారు. నూతన పెట్టుబడులలో తొందర పాటు వద్దు. స్పెక్యులేషన్‌కు దూరంగా వుండండి.

**వృషభం:** బాధ్యతలు సక్రమంగా నెరవేరుస్తారు. కొన్ని వాయిదా పద్ధతులలో వస్తువులను కొనుగోలు చేస్తారు.

**మిథునం:** అమ్మకాలు కొనుగోలుకు సంబంధించిన వ్యవహారాలు స్థబ్దతగా ఉంటాయి. ఆధ్యాత్మిక కార్యక్రమాలలో పాల్గొంటారు.

**కర్కాటకం:** చిన్ననాటి మిత్రులను కలిసి ఆనందంగా గడుపుతారు. తల్లిదండ్రుల విషయంలో ప్రత్యేక శ్రద్ధను వహిస్తారు.

**సింహం:** కళారంగాలలోని వారికి సన్మానాలు, సత్కారాలు పొందుతారు. కాంట్రాక్టులు లాభిస్తాయి వస్త్రలాభం.

**కన్య :** శ్రమించి అనుకున్న పనులు ఆలస్యంగానైనా పూర్తి చేసి నామమాత్రపు ఫలితాలు సాధిస్తారు. శుభకార్యాలు.

**తుల :** ఆర్థికంగా కొంత వెనుకబాటు కనబడిన కనీస అవసరాలకు లోటు ఉండదు. ఆరోగ్యం విషయంలో నిర్లక్ష్యం తగదు. వాహనసౌఖ్యం.

**వృశ్చికం:** నూతన ప్రయత్నాలు ఫలిస్తాయి. మీ సహాయ సహకారాలు అందరికి అందిస్తారు. గృహనిర్మాణ యత్నాలు సాగిస్తారు.

**ధనుస్సు:** జీవితాశయాన్ని ఏ విధంగా నయినా సరే సాధించాలని దృఢ నిర్ణయానికి వస్తారు. వస్తు కొనుగోలు చేస్తారు.

**మకరం:** కోర్టు కేసుల నుండి బయట పడతారు. భాగస్వామ్య వ్యాపారాలు అభివృద్ధి సాధిస్తారు. స్పెక్యులేషన్ దూరంగా వుండండి.

**కుంభం:** ఎంతటి కార్యాన్నైనా దీక్ష, పట్టుదలతో సాధిస్తారు. మానసిక ప్రశాంతత కొంత లోపిస్తుంది.

**మీనం:** ఉన్నతాధికారులతో మాట్లాడే టప్పుడు సహనాన్ని, ఓర్పును వహించడం చెప్పదగినది. వృత్తి సానుకూలంగా ఉంటుంది.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్



బుధవారం సౌత్ కొరియా సియోల్ నుంచి రైలులో బుసాన్ ప్రయాణిస్తున్న మంత్రి నారా లోకేష్

# బిఎన్‌కె ఫైనాన్షియల్ శాఖ!

>> వెంచర్ క్యాపిటల్ అంతర్భాగాలుగా ఉన్నాయని చెప్పారు. కొరియాలో 398 దేశీయ శాఖలు, చైనా, భారత్, ఆగ్నేయ/మధ్య ఆసియాలలో 75అవుట్ లెట్లు కలిగి ఉన్నట్లు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రతిపాదనలపై సంస్థ ఉన్నతస్థాయి బృందంతో చర్చించి నిర్ణయం తీసుకుంటామని అన్నారు.దక్షిణ కొరియాలోని మూడు ప్రాంతీయ ఫైనాన్షియల్ హోల్డింగ్ గ్రూపులలో ఒకటిగా ఉన్న బిఎన్ కె ఫైనాన్షియల్ గ్రూప్ ఏకీకృత ఆస్తులు 101.9 బిలియన్ల (రూ.9.64 లక్షల కోట్లుగా ఉన్నాయి.)

**బుసాన్‌లో అపెక్స్ కొరియా పేరిట పెట్టుబడిదారుల సహాయ కేంద్రం..**

సౌత్ కొరియాలో ప్రముఖ వాణిజ్య కేంద్రమైన బుసాన్‌లో ఎపిఇడిబి ఆధ్వర్యాన అపెక్స్ - కొరియా పేరిట పెట్టుబడిదారుల సహాయక, అనుసంధాన విభాగంను రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి లోకేష్ ప్రారంభించారు. రాష్ట్రంలో పెట్టుబడులకు ఆసక్తిచూపే కొరియా సంస్థలకు, ఎపి ప్రభుత్వానికి మధ్య అపెక్స్ కొరియా అనుసంధానకర్తగా పనిచేస్తుందని మంత్రి లోకేష్ తెలిపారు. ఇప్పటికే రాష్ట్రంలో యూనిట్లను ఏర్పాటుచేసిన సంస్థలకు అవసరమైన సేవలను కూడా అపెక్స్ కొరియా అందిస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్ల శాఖ కార్యదర్శి కాటంనేని భాస్కర్, ఎపిఇడిబి సీఈవో సగిలి షన్మోహన్, ఆంధ్రప్రదేశ్ మారిటైమ్ బోర్డు సీఈవో ప్రవీణ్ ఆదిత్య, పరిశ్రమలశాఖ కమిషనర్ శుభం బన్సాల్, సౌత్ కొరియాకు చెందిన పలువురు పారిశ్రామికవేత్తలు పాల్గొన్నారు.

**మెడికల్ డివైస్ సర్టిఫైడ్ స్మార్ట్ హెల్త్‌కేర్ ఫుట్‌వేర్ తయారీ సంస్థ షూఆల్స్ ఫ్యాక్టరీని సందర్శించిన లోకేష్**

బుసాన్ లోని ప్రఖ్యాత మెడికల్ డివైస్ సర్టిఫైడ్ స్మార్ట్ హెల్త్‌కేర్ ఫుట్‌వేర్ తయారీ సంస్థ షూఆల్స్ ఫ్యాక్టరీని రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ సందర్శించారు. రక్త ప్రసరణను ఉత్తేజపరచడం, కండరాల అలసటను తగ్గించడానికి మెడికల్ మాగ్నెటిక్ జనరేటర్లు, చిప్‌ల అంతర్నిర్మిత టెక్నాలజీతో షూస్ తయారీ విధానాన్ని మంత్రి లోకేష్ ఆసక్తిగా తిలకించారు.

**రైలులో బుసాన్ బయలుదేరిన మంత్రి నారా లోకేష్..**

పారిశ్రామికవేత్తలతో భేటీల అనంతరం తిరిగి సియోల్ రానున్న యువనేత. సౌత్ కొరియాలో ప్రముఖ వాణిజ్య కేంద్రమైన బుసాన్ నగరంలో పలు కార్యక్రమాల్లో పాల్గొనేందుకు రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ సియోల్ నుంచి రైలులో బయలుదేరారు. బుసాన్ లో ఎపిఇడిబి ఆధ్వర్యాన ఈ ఉదయం అపెక్స్ - కొరియా పేరిట పెట్టుబడిదారుల సహాయక, అనుసంధాన విభాగంను మంత్రి లోకేష్ ప్రారంచారు. తర్వాత కొరియా మెరైన్ ఎక్విప్‌మెంట్ అసోసియేషన్ ఆధ్వర్యాన నిర్వహించే రౌండ్ టేబుల్ సమావేశంలో మంత్రి లోకేష్ పాల్గొన్నారు. అనంతరం బీఎన్‌కే ఫైనాన్షియల్, బూయాంగ్ గ్రూప్, హ్యూంగ్ సాంగ్ గ్రూప్ ఉన్నతస్థాయి బృందాలతో మంత్రి లోకేష్ భేటీ అయ్యారు. పారిశ్రామికవేత్తలతో సమావేశాల అనంతరం సాయంత్రం షూఆల్స్ ఫుట్ వేర్ ఫ్యాక్టరీని సందర్శిస్తారు. అనంతరం బుసాన్ నుంచి రాత్రికి తిరిగి సియోల్ చేరుకుంటారు.

# 17 రోడ్లకు పచ్చజెండా

>> ఐటిడిఎ ప్రాజెక్టు అధికారిని కలిసి విజ్ఞాపన పత్రాలు అందజేశారు,అయిన తమ సమస్య పరిష్కారం కాకపోవడంతో ఫిబ్రవరి 18న చింతూరు ఐటిడిఎ కార్యాలయాన్ని ముట్టడించారు. దాంతో స్పందించిన చింతూరు ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి శుభం నొక్వాల్ ఉన్నతాధికారులతో పాటు ప్రభుత్వం దృష్టికి సమస్యను తీసుకుని వెళ్లి సమస్య పరిష్కారం చేయడానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఇచ్చిన హామీని పూర్తి చేయడంతో పాటు రహదారుల నిర్మాణానికి కావలసిన అనుమతులు తీసుకోని రావడంలో ఆయన చేసిన కృషి అభినదనీయం. పోలవరం జిల్లా చింతూరు ఐటిడిఎ పరిధిలో 1.చింతూరు మండలం కనుసులూరు నుంచి లక్కవరం వరకు 9 కిలోమీటర్ల రహదారి నిర్మాణం,2. చింతూరు మండలం నరసింగ పేట ఆర్ అండ్ బి రోడ్డు నుండి కుందులూరు మీదుగా గుల్లేటి వాడ వరకు 9 కిలోమీటర్ల రహదారి నిర్మాణం,3. చింతూరు మండలం సర్వేల నుంచి పేగ వరకు 9 కిలోమీటర్ల రహదారి నిర్మాణం. ఈ రహదారి నిర్మాణం కోసం నష్టపోతున్న అటవీ భూమికి బదులుగా 23.8 హేక్టర్ల భూమిని చింతూరు మండలంలోనే కేటాయించారు. 4.చింతూరు మండలం ఏడుగురాళ్లపల్లి నుంచి మల్లంపేట వరకు 13 కిలోమీటర్ల రహదారి నిర్మాణం పూర్తి చేయాల్సి ఉండగా ఈ రహదారుల నిర్మాణం అటవీశాఖ అభ్యంతరాలతో నిలిచిపోయింది. కొన్ని రహదారులు 2019లో టెండర్లు పిలవగా మరికొన్ని రహదారులకు 2020లో టెండర్లు పిలిచారు. ఇవి గాక చింతూరు ఐటిడిఎ పరిధిలోని 5.కూనవరం మండలం భగవాన్ పురం నుంచి కొత్త కారుమానుకొండ వరకు మరో రహదారి,6. ఎటపాక మండలం ఆర్ అండ్ బి రహదారి నుంచి గొల్లగుప్ప వరకు మరో రహదారి,7. పోలవరం జిల్లా దేవి పట్నం మండలం ఆకూరు నుంచి మామిడివలస వరకు మరో రహదారి, ఈ రహదారి నేషనల్ పార్క్ పరిధిలో ఉంది.8. పోలవరం జిల్లా రంప చోడవరం ఐటిడిఎ పరిధిలోని మారేడిమిల్లి మండలం వేటుకూరు నుంచి సిరిపురం వరకు 8 కిలోమీటర్ల రహదారి,9. పల్నాడు జిల్లా ఎస్పీ అగ్రహారం నుంచి చిన్నయ్యపాలెం వరకు రహదారి,10. కాకినాడ జిల్లాలో వెల్లంగి నుంచి పెద్దూరు వరకు,11. ఏలూరు జిల్లా బుట్టాయిగూడెం మండలం గురుగుమిల్లి నుంచి పూచికగొంది వరకు, 12. ఏలూరు జిల్లా పోలవరం మండలం వింజరం నుండి ఉద్దసపల్లి వరకు రహదారి నిర్మాణం, 13. ఏలూరు జిల్లా బుట్టాయిగూడెం మండలం కెపి రోడ్డు నుండి వీరన్నపాలెం వరకు,14. ఏలూరు జిల్లా బుట్టాయిగూడెం మండలం చింతపల్లి నుంచి ఒరింక వరకు మరో రహదారి,15. ఏలూరు జిల్లా ఎల్ అండ్ డిపేట నుండి గుమ్మలూరు వరకు మరో రహదారి, 16. విజయనగర జిల్లా బొబ్బిలి మండలం కేశవయ్యవలస నుంచి ఎస్ఎం రోడ్ వరకు మరో రహదారి,17. విజయనగరం జిల్లా ఎస్.కోట మండలం వీఎ రోడ్డు నుండి గుణపాడ్ వరకు రహదారి.మొత్తం ఈ రోడ్ల నిర్మాణానికి అటవీ శాఖ నుండి అభ్యంతరాలు ఉండడంతో ఈ రహదారుల నిర్మాణం కోసం అవసరమైన అటవీ భూములను మరో ప్రాంతంలో అటవీ శాఖకు కేటాయించాల్సి ఉంటుంది. ఈ రహదారుల నిర్మాణానికి ఆటంకం లేకుండా ఉండటం కోసం కాకినాడ జిల్లా సముద్ర తీరంలో మడ అడవుల్లో అటవీ శాఖకు భూములు కేటాయించిన ఆ భూములు సముద్రమట్టం వల్ల మునిగిపోతుండటంతో అక్కడ అడవుల పెంపకం కుదరని అటవీ శాఖ అభ్యంతరాలు పెట్టింది.దాంతో రహదారుల నిర్మాణం ఆగిపోయింది. రహదారుల నిర్మాణం ఆగిపోవడంతో సుమారు 25వేల కోట్ల రూపాయలు నిధులు రాష్ట్రం నుంచి కేంద్రానికి తిరిగి వెళ్లిపోయాయని సమాచారం.చివరకు చింతూరు ఐటిడిఎ ప్రాజెక్టు అధికారితో పాటు పోలవరం జిల్లా కలెక్టర్ వివిధ జిల్లా కలెక్టర్లతో పాటు వివిధ శాఖల అధికారులు రహదారుల నిర్మాణానికి అవసరమైన భూమిని అటవీ శాఖకు అప్పగించడం కోసం ఉన్నత స్థాయిలో ప్రభుత్వం దృష్టికి తీసుకొని వెళ్లటంతో ఎట్టకేలకు సమస్యకు పరిష్కారం లభించింది.

# మళ్లీ మొదటికి!

>> వెనుకాడరు. అందుకే ఈ వ్యవహారం నా దృష్టిలో ముగిసిపోయిందని ట్రంప్ పేర్కొన్నారు.అమెరికా మంగళవారం నిర్వహించిన వైమానిక దాడులు గత పది రోజుల క్రితం జరిగిన దాడుల కంటే నాలుగు నుంచి ఐదు రెట్లు అధిక తీవ్రతతో జరిగినట్లు అంతర్జాతీయ మీడియా కథనాలు పేర్కొన్నాయి. హోర్ముజ్ జలసంధి సమీపంలో వాణిజ్య నౌకలపై జరిగిన దాడులకు శిక్షగానే ఈ వైమానిక దాడులు నిర్వహించినట్లు అమెరికా అధికారులు వెల్లడించారు. ఇరాన్ అత్యున్నత నాయకుడు ఖొమైనీ అంత్యక్రియలు ముగిసిన అనంతరం ఇరు దేశాల మధ్య తుది ఒప్పంద చర్చలు ప్రారంభం కావాల్సి ఉంది.

**మళ్లీ భీకరదాడులుచేస్తాం: ఇరాన్‌కు ట్రంప్ హెచ్చరికలు**

ఇరాన్‌కు మరోసారి అధ్యక్షుడు ట్రంప్ తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. ఈ రాత్రే మళ్లీ భారీ దాడులు చేస్తామని వార్నింగ్ ఇచ్చారు. అంతకముందే ఇరాన్‌తో ఒప్పందం ముగిసిందని వెల్లడించారు. అలా ప్రకటన వెలువడిన కొద్ది గంటలకే ట్రంప్ ఇరాన్‌ను హెచ్చరించారు. దీంతో పశ్చిమాసియాలో మళ్లీ ఉద్రిక్తతలు రేకెత్తుతున్నాయి. ఇదిలా ఉంటే గురువారమే ఖమేనీ అంత్యక్రియలు జరగనున్నాయి.

టర్కీ రాజధాని అంకారాలో జరుగుతున్న నాటో శిఖరాగ్ర సమావేశం సందర్భంగా మీడియాతో మాట్లాడిన ట్రంప్ ఇరాన్‌పై అమెరికా మరింత కఠిన వైఖరితో ముందుకు సాగుతుందని స్పష్టం చేశారు. గత రాత్రి మేము ఇరాన్‌పై చాలా తీవ్రంగా దాడి చేశాం. చాలా బలంగా దెబ్బ కొట్టాం. ఈరాత్రి కూడా మళ్లీ భారీదాడులు చేసే అవకాశంఉంది. ముందుగానే చిన్న హెచ్చరిక ఇస్తున్నా ఈరాత్రి వారిని గట్టిగా దెబ్బతీస్తామని అన్నారు.

GREATER VISAKHAPATNAM MUNICIPAL CORPORATION
Tender Notice No. 12/2026-27/SE(South)/EE(South)/DB/GVMC / Dt : 06-07-2026
Number of Works - 4 Nos. Value of works : Rs. 239.93 Lakhs
Tender Opening Date : 08-07-2026
Closing Date : 23-07-2026
Note : Further details at http:// www.tender.apeprocurement.gov.in
O/o EE (South) Cell No. 8367780727
For COMMISSIONER, (GVMC)

09-07Pg3exHMNWJQE_09-07Pg3exHMNWJQE.qxd 09/Jul/26 12:09 AM Page 1




ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

ఒంగోలు

: fb.com/vaartha Digital

Published from Ongole, Guntur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Nizamabad, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

9-7-2026 గురువారం సంపుటి: 32 సంచిక: 159 పేజీలు: 12 వెల: 6.50



ఎల్ నినో కట్టడికి ప్రత్యేక కార్యాచరణ

ఢిల్లీలో పెట్రోలు బాంబు దాడుల కుట్ర భగ్నం

9లో


# మళ్లీ మొదటికి!



## ఇరాన్‌తో ఇక చర్చల్లేవంటున్న ట్రంప్

## 'సీజ్‌ఫైర్' ముగిసిందంటూ ఫైర్

## అమెరికా, ఇరాన్ పరస్పర దాడులు

## పెద్ద సంఖ్యలో దూసుకువెళ్లిన క్షిపణులు

**అంకారా,జులై 8:** అమెరికాఇరాన్ మధ్య యుద్ధ విరమణకు ఉద్దేశించిన తాత్కాలిక అవగాహన ఒప్పందం ముగిసిపోయిందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్‌ట్రంప్ ప్రకటించారు. ఇకపై ఇరాన్‌తో చర్చలు కొనసాగించడం సమయ వృథా తప్ప మరేమీ కాదని ఆయన వ్యాఖ్యానించారు. అమెరికా ప్రతినిధులు చర్చలు కొనసాగించవచ్చని, కానీ వాటి ద్వారా ఎలాంటి ఫలితం వస్తుందనే నమ్మకం తనకు లేదని స్పష్టం చేశారు.ఈ వ్యాఖ్యలు అమెరికా బలగాలు ఇరాన్‌కు చెందిన కీలక ప్రాంతాలైన బందర్ అబ్బాస్, సిరిక్ నౌకాశ్రయాలు, ఖెష్మ్ ద్వీపంపై భారీ వైమానిక దాడులు నిర్వహించిన కొన్ని గంటలకే వెలువడ్డాయి. ఈ మూడు ప్రాంతాలపై ఈ దాడులు జరిగినట్లు అమెరికా వెల్లడించింది. హర్మూజ్ జలసంధిలో వాణిజ్య నౌకలపై ఇరాన్ దాడులకు ప్రతీకారంగానే ఈ చర్యలు చేపట్టినట్లు పేర్కొంది.అదే సమయంలో ఇరాన్ చమురు విక్రయాలకు అనుమతించిన లైసెన్స్‌ను అమెరికా ప్రభుత్వం రద్దుచేసింది. దీనికి ప్రతిస్పందనగా ఇరాన్ బహ్రెయిన్, కువైట్‌లపై క్షిపణి దాడులు జరపడంతో మధ్యప్రాచ్యంలో ఉద్రిక్తతలు మరింత పెరిగాయి. దీంతో యుద్ధ విరమణ ఒప్పందం పూర్తిగా కుప్పకూలే ప్రమాదం నెలకొంది. నాటో సదస్సు సందర్భంగా విలేకరులతో మాట్లాడినట్రంప్, "నాదృష్టిలో ఆ ఒప్పందం ముగిసిపోయింది. ఇక ఇరాన్‌తో వ్యవహరించాలని నాకు ఆసక్తి లేదు. వారితో మాట్లాడటం సమయ వృథాఅని అన్నారు. అంతేకాకుండా ఇరాన్ నాయకత్వంపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు."వారు అత్యంతప్రమాదకర వ్యక్తులు. అణ్వాయుధాలు వారి చేతికి వస్తే వాటిని వినియోగించడానికి >>2



## విజయవాడలో ఎన్ఐఎ సోదాలు

### ఉగ్రలింక్‌ల కేసు

### వివిధ రాష్ట్రాలలో 12 మంది అరెస్టు

**విజయవాడ, జులై8, ప్రభాతవార్తప్రతినిధి:** ఉగ్రలింకుల కేసులో ఎన్ఐఎ విజయవాడ వించిపేటపై కీలక దృష్టి పెట్టింది.ఆ దిశలో మరో సారి విచారణ చేపట్టింది.ఈ క్రమంలోనే బుధవారం తెల్లవారు జాము నుంచి ఆన్‌లైన్ టెర్రర్ రాడికలైజేషన్‌నెట్‌వర్క్ కేసులో జాతీయ దర్యాప్తు సంస్థ(ఎన్ఐఎ) విచారణ వేగవంతం చేసింది. విజయవాడలోని వించిపేట పరిసర ప్రాంతాల్లో ఎన్ఐఎ ముమ్మర >>2

# హాస్టల్ విద్యార్థులకు డైట్ ఛార్జీలు పెంపు

## ఇక పెద్ద సంఖ్యలో గురుకులాల నిర్మాణం

## ఎస్సీ, ఎస్టీ, బీసీల్లోని మెరిట్ విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ

## రూ. 100 కోట్లతో హాస్టళ్ల మరమ్మతులు

## సంక్షేమ శాఖ సమీక్షలో సిఎం చంద్రబాబు



బుధవారం సచివాలయంలో సంక్షేమశాఖలపై సమీక్ష నిర్వహిస్తున్న సిఎం చంద్రబాబు

**విజయవాడ, జులై8, ప్రభాతవార్తప్రతినిధి:** బిసి, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీల జీవితాల్లో విద్య ద్వారానే మార్పు వస్తుందని సిఎం చంద్రబాబు నాయుడు అన్నారు.అందుకు తగినట్టుగానే వారికి అన్ని రకాల అవకాశాలు కల్పించాలన్నారు.మెరుగైన విద్య, మౌలిక సదుపాయాలతో పాటు పౌష్టికాహారాన్ని అందించాల్సిన అవసరం ఉందన్నారు.బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు ప్రభుత్వం తీపి కబురు చెబుతున్నామన్నారు.. ప్రభుత్వ వసతిగృహాలు, గురుకులాల్లో చదువుతోన్న విద్యార్థులకు చెల్లించే డైట్ ఛార్జీలను 10 శాతం పెంచాలని నిర్ణయించినట్లు వివరించారు.. ప్రస్తుతంఇస్తున్న డైట్ ఛార్జీల్లో 10శాతం పెంచాలని ఆదేశించామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. రాష్ట్ర సచివాలయంలో సంక్షేమ శాఖలపై ముఖ్యమంత్రి సమీక్షించారు. ఈ సమీక్ష సందర్భంగా విద్యార్థులకు డైట్ ఛార్జీలు పెంచాలని సిఎం అధికారులను ఆదేశించారు. ప్రస్తుతం ఆర్థిక ఇబ్బందులు ఉన్నాయని.. వచ్చే యేడాది నుంచి పెంచుదామని ఆర్థిక శాఖ అధికారులు సూచించినా... >>2



కొద్దిరోజుల క్రితం తన అభిమాని నిరంజన్‌ను పరామర్శించిన డి.సిఎం పవన్ (ఫైల్)

## పవన్ అభిమాని నిరంజన్ మృతి

### తీవ్రంగా విచారించిన డి.సిఎం పవన్, సోనుసూద్

**హన్మకొండ టౌన్ , జులై8,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపి డిప్యూటీ సీఎం,జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఆత్మీయ వీరాభిమాని హనుమకొండ హనుమాన్ నగర్ కు చెందిన పొనుగంటి నిరంజన్ (17) బుధవారం హైదరాబాద్‌లోని ఓ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ తెల్లవారు జామున తుదిశ్వాస విడిచాడు. గత కొంతకాలంగా అరుదైన జన్యు సంబంధిత (న్యూరో మస్క్యులర్) వ్యాధితో బాధపడుతున్న నిరంజన్ ఆరోగ్యం మరింతక్షీణించడంతో కన్నుమూశారు. నిరంజన్ మృతితో హనుమకొండలోని హనుమాన్ నగర్ తీవ్ర విషాద ఛాయలు అలముకున్నాయి. నిరంజన్ మృతితో తల్లిదండ్రులు శోక సముద్రంలో మునిగి పోయారు. ఆయన మృతి పలువురు ప్రముఖులు, వివిధ పార్టీలకుచెందిన నాయకులుసంతాపం ప్రకటించారు. పలు పార్టీల నాయకులు, సామాజిక కార్యకర్తలు హనుమాన్ నగర్‌లోని నిరంజన్ ఇంటికి వెళ్లి సంతాపం తెలిపారు.జూన్ 17న జనసేన చీఫ్ >>2

# అమరావతిలో బిఎన్‌కె ఫైనాన్షియల్ శాఖ!

## సంస్థ ఉన్నతస్థాయి బృందంతో మంత్రి లోకేష్ భేటీ

## ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఫైనాన్సింగ్ అవకాశాలు పరిశీలించాలి

## బుసాన్‌లో పెట్టుబడిదారుల సహాయ కేంద్రం ప్రారంభించిన మంత్రి



బుధవారం బూ యంగ్ గ్రూప్ సిఇఒ ప్రెసిడెంట్ ర్యాన్ కాంగ్‌తో భేటీ అయిన మంత్రి లోకేష్

**విజయవాడ,జులై8,ప్రభాతవార్తప్రతినిధి:** బిఎన్‌కె ఫైనాన్షియల్ గ్రూప్ ఎండీ లీ క్వాంగ్ జున్, బిఎన్‌కె క్యాపిటల్ సిఇఒ సన్ డే జిన్, మేక్ ఇన్ ఇండియా కొరియా ఛైర్మన్ జంగ్ డియోక్ మిన్, ఎస్ బీ సన్ బో కంపెనీ ఛైర్మన్ డా.క్యూమ్ సిక్, హ్యుందయ్ మోటార్స్ వైస్ ప్రెసిడెంట్ (గ్లోబల్ కోఆపరేషన్) చోయ్ సియుంగ్ హూన్‌లతో రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ బుసాన్‌లో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ.. పెట్టుబడులు, నిధుల నిర్వహణ, కన్సల్టింగ్ సేవల ద్వారా స్టార్టప్‌లు, ఎస్ఎంఇలకు మద్దతు ఇచ్చేందుకు బిఎన్ కె వెంచర్ క్యాపిటల్ సంస్థ.. ఎపిలోని ఆర్‌టీఐహెచ్‌లో మెంబర్/మెంటర్‌గా చేరాల్సిందిగా ఆహ్వానించారు. ఆంధ్రప్రదేశ్ ఆర్థికాభివృద్ధి ప్రాజెక్టులైన అమరావతి, పారిశ్రామిక పార్కులు, విద్యుత్ మౌలిక సదుపాయాలు మొదలైన వాటికి ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఫైనాన్సింగ్ అందించే అవకాశాలను పరిశీలించాలని కోరారు. ఎలక్ట్రానిక్స్, సెమీకండక్టర్లు, నౌకా నిర్మాణం, ఇంధన పరిశ్రమలకు చెందిన క్లయింట్‌లను వారి పెట్టుబడి/ఉత్పత్తి గమ్యస్థానంగా ఆంధ్రప్రదేశ్‌ను ఎంపిక చేసుకునేలా ప్రోత్సహించాలని కోరారు. ఆంధ్రప్రదేశ్ ఆర్థిక రాజధానిగా అభివృద్ధి చెందుతున్న అమరావతిలో బిఎన్‌కె ఫైనాన్షియల్ శాఖను ఏర్పాటుచేయాలని విజ్ఞప్తి చేశారు.

బిఎన్‌కె ఫైనాన్షియల్ గ్రూప్ ఎండీ లీ క్వాంగ్ జున్, బిఎన్‌కె క్యాపిటల్ సీఈవో సన్ డే జిన్ మాట్లాడుతూ.. బిఎన్‌కె ఫైనాన్షియల్ గ్రూప్‌లో మూడు బ్యాంకులు (బుసాన్, క్యోంగ్నామ్, సేవింగ్స్), బీఎన్‌కే సెక్యూరిటీస్, క్యాపిటల్, అసెట్ మేనేజ్‌మెంట్, క్రెడిట్ఇన్ఫర్మేషన్, సిస్టమ్, >>2

## భారత్ వృద్ధిరేటు 6.4%కే పరిమితం

### ఐఎంఎఫ్ వెల్లడి

**న్యూఢిల్లీ,జులై 8:** భారత్ ఆర్థిక వ్యవస్థ 2027 ఆర్థిక సంవత్సరంలో 6.4 శాతం వృద్ధిని నమోదు చేస్తుందని ఐఎంఎఫ్ అంచనా వేసింది. ఏప్రిల్‌లో ప్రకటించిన 6.5 శాతం అంచనాతో పోలిస్తే ఇది స్వల్పంగా తక్కువ.అయితే 2028 ఆర్థిక సంవత్సరానికి భారత్‌వృద్ధిరేటును 6.7 శాతంగా ఐఎంఎఫ్ అంచనా వేసింది. ఇది ఏప్రిల్‌లో ప్రకటించిన 6.5 శాతం అంచనాతో పోలిస్తే 20 బేసిస్ పాయింట్లు అధికం.ప్రపంచంలోని ప్రధాన ఆర్థిక వ్యవస్థల్లో భారత్ అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న దేశాల్లో ఒకటిగా కొనసాగుతుందని ఐఎంఎఫ్ పేర్కొంది. ఈ సందర్భంగా ఐఎంఎఫ్ వరల్డ్ ఎకనామిక్ స్టడీస్ విభాగం చీఫ్ డెనిజ్ ఇగాన్ మాట్లాడుతూ, తాజా ఆర్థిక గణాంకాలు అంచనాలకు మించి మెరుగ్గా ఉండటంతో పాటు, ఏప్రిల్ వరకు నమోదైన హైఫ్రీక్వెన్సీ సూచీలు దేశ ఆర్థిక కార్యకలాపాలు ఆశించిన దానికంటే మెరుగైన స్థితిస్థాపకతను ప్రదర్శించాయని తెలిపారు.



గల్లంతైన మత్స్యకార కుటుంబాలను బుధవారం పరామర్శిస్తున్న మంత్రి కొల్లు రవీంద్ర

## గల్లంతైన మత్స్యకారుల కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా


### రూ. 10 లక్షల చెక్కులు అందజేసిన మంత్రి కొల్లు రవీంద్ర

**విశాఖపట్నం, జులై 8 ప్రభాత వార్త:** విశాఖపట్నం తీరంలో జరిగిన బోటు ప్రమాదంలో గల్లంతైన మత్స్యకారులకోసం నేవీ, కోస్ట్ గార్డ్, ఎన్డీఆర్ఎఫ్‌తో పాటు సంబంధిత శాఖలు గత 72 గంటలుగా నిరంతర గాలింపు చర్యలు చేపట్టినప్పటికీ వారి ఆచూకీ లభించకపోవడంతో, బాధిత కుటుంబాల పట్ల మానవతా దృక్పథంతో కూటమి ప్రభుత్వం ఒక్కో కుటుంబానికి రూ.10 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా ప్రకటించింది.ఈ నేపథ్యంలో బుధవారం రాష్ట్ర గనులు, భూగర్భ శాఖ >>2

# భారీగా పొగాకు కొనుగోళ్లు

## రైతులకు కనీస మద్దతు ధర ఇవ్వాల్సిందే: సిఎం చంద్రబాబు

## టొబాకో బోర్డు వైఖరిపై సిఎం అసంతృప్తి



**అమరావతి, జులై 8,ప్రభాతవార్తప్రతినిధి:** రైతుల్లో నమ్మకం, ధైర్యం కల్పించేలా వెంటనే పొగాకు కొనుగోళ్లు పెద్దఎత్తున జరపాలని, ఇందుకోసం వేలం ప్రక్రియను వేగవంతం చేయాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పొగాకు కంపెనీలకు స్పష్టం చేశారు. ట్రేడర్లు కొనుగోళ్లు తగ్గించడం సరికాదని, కర్నాటకలో తలెత్తని సమస్య ఎపిలో ఎందుకు ఉత్పన్నం అవుతోందని సిఎం ప్రశ్నించారు. టొబాకో బోర్డు పనితీరుపైనా అసంతృప్తి వ్యక్తం చేశారు.

రైతులను ఇబ్బందిపెట్టేలా నడుచుకుని కంపెనీలు గుడ్ విల్ పోగొట్టుకోవద్దని, కఠిన చర్యలు తీసుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. రైతులు ప్రత్యామ్నాయ పంటలకు మళ్లితే... తలెత్తే పరిస్థితి గురించి పొగాకు కంపెనీలు ఆలోచన చేయాలన్నారు. సచివాలయంలో బుధవారం పొగాకు కొనుగోళ్ల ప్రస్తుత స్థితిపై అధికారులు, ట్రేడర్లతో ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. మొత్తం 28 కంపెనీలు సమర్పించిన ఇండెంట్ వివరాలు, ప్రస్తుతం జరిపిన కొనుగోళ్ల శాతాన్ని సమీక్షలో ముఖ్యమంత్రి పరిశీలించారు. ఇండెంట్ ఇచ్చి కొనుగోలు చేయకుండా ప్రభుత్వానికి సహకరించకపోతే సహించేది లేదని హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన కనీస మద్దతు ధర కిలోకు రూ.200 తగ్గకుండా, మొత్తం కొనుగోళ్లు జరిపితీరాలన్నారు. ముఖ్యంగా అతిపెద్ద మాన్యుఫ్యాక్చరింగ్ కంపెనీలు అయిన ఐటిసి లిమిటెడ్, గాడ్ ఫ్రే ఫిలిప్స్ (ఐ) లిమిటెడ్, వీఎస్టీ ఇండస్ట్రీస్ 95.50 మిలియన్ కేజీల పంట కొనుగోళ్లకు ఇండెంట్ ఇవ్వగా... ఇప్పటివరకు కేవలం 17.6 మిలియన్ కేజీల పొగాకు మాత్రమే కొనుగోలు చేయడాన్ని తప్పుబట్టారు. ఈ సీజన్లో ఐదవ సారి ఇదే అంశంపై సమీక్ష నిర్వహించాల్సి వచ్చిందంటే కంపెనీల నిరక్ష్యం స్పష్టంగా కనిపిస్తోందన్నారు. రైతులు డిమాండ్‌కు మించి పొగాకు సాగు చేయడం ప్రస్తుత సమస్యకు కారణమని ట్రేడర్లు సిఎంకు వివరించారు. ఇప్పటికే అవసరా నికి మించి కొనుగోళ్లు >>2



## 17 రోడ్లకు పచ్చజెండా

### అటవీశాఖ అభ్యంతరాలతో నిలిచిపోయిన నిర్మాణం

### చింతూరు ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి చొరవతో కదిలిన అనుమతులు

**పోలవరం, జులై 8 ప్రభాతవార్త:** రాష్ట్రవ్యాప్తంగా అటవీ శాఖ అభ్యంతరాలతో 17 రోడ్ల నిర్మాణం నిలిచిపోయి దాదాపు 8 సంవత్సరాలు పూర్తి కావస్తుంది. మొత్తం 17 రోడ్లలో పోలవరం జిల్లాలోని చింతూరు ఐటిడిఎ పరిధిలో 6 రహదారులు ఉన్నాయి. ఈ రహదారుల నిర్మాణం ఆగిపోవడంతో అక్కడ గిరిజనులు పడుతున్న ఇబ్బందులను ప్రభాతవార్త ప్రచురించటంతో, ఆ రహదారుల పరిస్థితిని స్వయంగా పరిశీలించిన చింతూరు ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి శుభం నొక్వాల్ రహదారుల నిర్మాణాన్ని పూర్తి చేయించడానికి ఉన్న ఆటంకాలను తొలగించడం కోసం అనేకసార్లు విశేష కృషి చేయడంతో రహదారుల నిర్మాణానికి కార్యాచరణ ప్రారంభమైంది. ఈ రహదారుల నిర్మాణం ఆవశ్యకత గురించి ఉన్నతాధికారులతో పాటు ప్రభుత్వం దృష్టికి తీసుకొని వెళ్లటంతో రహదారుల నిర్మాణానికి అవసరమైన అనుమతులు ఇవ్వటానికి అటవీశాఖ సుముఖత వ్యక్తం చేసింది. చింతూరు మండలం సర్వేల నుంచి పేగ వరకు 9 కిలోమీటర్ల రహదారి నిర్మాణాన్ని పూర్తి చేయాలని పత్రికల్లో కథనాలు రావడంతో పాటు ఆ ప్రాంతానికి చెందిన గిరిజనులు అనేకసార్లు చింతూరు >>2

## 'సఖి' సెంటర్లతో మహిళలకు భరోసా

### మహిళా కమిషన్ చైర్‌పర్సన్ రాయపాటి శైలజ

**నెల్లూరు, జులై 8, ప్రభాతవార్త:** సమాజంలో పలు రకాలుగా హింసకుగురైన మహిళలకు సఖి (వన్‌స్టాప్ సెంటర్లు) కేంద్రాలు భరోసాగా నిలుస్తున్నాయని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ డా.రాయపాటి శైలజ అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మహిళా కమిషన్, జాతీయ మహిళా కమిషన్ సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం నెల్లూరులోని ప్రభుత్వ ప్రధాన వైద్యశాల లెక్చర్ గ్యాలరీలో 14 సఖి వన్ స్టాప్ కేంద్రాల సిబ్బందికి నిర్వహించిన ట్రామాఇన్‌ఫార్మ్ కేర్, మానసిక ఆరోగ్యం, స్వీయసంరక్షణ, హింసకు గురైన బాధితులకు సమర్థవంతమైన సేవలందించే విధానాలు తదితర అంశాలపై నిర్వహించిన అవగాహన సదస్సును ఆమె ప్రారంభించారు. డా. రాయపాటి శైలజ మాట్లాడుతూ .. ఆపదలో ఉన్న మహిళలకు సఖి (వన్ స్టాప్ సెంటర్)లు చివరి ఆశ్రయ కేంద్రాలుగా పనిచేస్తున్నాయని తెలిపారు. ఒకే చోట వైద్య సేవలు, న్యాయ సహాయం, పోలీసు సహకారం, ఎఫ్ఐఆర్ నమోదు, కౌన్సిలింగ్ వంటి సమగ్ర సేవలను అందిస్తూ బాధిత మహిళలకు భరోసా కల్పిస్తున్నాయని పేర్కొన్నారు.

## గ్రామ పంచాయతీలు 4 గ్రేడ్‌లుగా విభజన

**విజయవాడ,జులై8,ప్రభాతవార్తప్రతినిధి:** గ్రామపంచాయతీల పాలనా సంస్కరణల్లో ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలోని 13,351 గ్రామ పంచాయతీలను 4గ్రేడ్‌లుగా వర్గీకరించింది. రూర్బన్ పంచాయతీలు 359, గ్రేడ్1 పంచాయతీలు 3,082, గ్రేడ్2 పంచాయతీలు 3,163, గ్రేడ్3 పంచాయతీలు 6,747లుగా విభజించింది. పారిశుధ్య విభాగం, తాగునీటి సరఫరా విభాగాల ఏర్పాటుకు ప్రభుత్వ నిర్ణయించింది. కొత్త సిబ్బంది వేతనాలను పంచాయతీనిధులనుంచే ఖర్చు చేసేలా నిర్ణయంతీసుకుంది. 13,351 గ్రామపంచాయతీలను 4 గ్రేడ్‌లుగా వర్గీకరణ రూర్బన్ పంచాయతీలు 359, గ్రేడ్1 పంచాయ తీలు 3,082 గ్రేడ్ 2 పంచాయతీలు 3,163, గ్రేడ్3 పంచాయతీలు 6,747 విభజిస్తూ నిర్ణయం తీసుకుంది.

వార్త

జీవితంలో విజయం సాధించాలంటే మెట్లవైపు చూస్తూ ఉండక, వాటివైపు పయనం సాగించాలి.

న- మార్షల్

# ప్రజాభిప్రాయానిదే పైచేయి!

ప్రజా జీవితాలను ప్రభావితం చేసే కీలక అంశాలపై తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేసే అవకాశం ప్రజలకు ఇస్తే అలాంటి సందర్భంలోనే ప్రజాస్వామ్యం వర్ధిల్లుతుందని చెప్పుకోవాలి. ఈ మధ్యనే స్విట్జర్లాండ్ ప్రభుత్వం ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టి ప్రపంచానికే ఆదర్శంగా నిలబడింది. అదేదో సాదాసీదా విషయం కాదు. ఒకవేళ ప్రజలు ఔనన్నా కాదన్నా దాని అమలుకు బోలెడంత తతంగముంది. స్విట్జర్లాండ్ దేశ జనాభాను పది మిలియన్లకే పరిమితం చేయాలన్న ప్రతిపాదనను ప్రజలు తిరస్కరించారు. వలసలను నియంత్రించడం ద్వారా దేశంలోని గృహ సమస్య, రవాణా వ్యవస్థపై పెరుగుతున్న ఒత్తిడి నియంత్రణ, పర్యావరణ పరిరక్షణ వంటి అంశాల రీత్యా ఈ ప్రతిపాదనపై రిఫరెండం నిర్వహించారు. ఎన్నో అంశాలలో ముడిపడి ఉన్న జనాభా నియంత్రణ విషయంలో స్విస్ ప్రజలు స్పష్టమైన తీర్పు ఇచ్చారంటే వారి విజ్ఞతను మెచ్చుకోవాల్సిందే. వలసల నియంత్రణ, దేశీయ వనరుల పరిరక్షణ, మౌలిక సదుపాయాలపై పెరుగుతున్న ఒత్తిడి వంటి అంశాలపై ప్రభావితం చూపే ప్రతిపాదనను జనం గట్టిగా వ్యతిరేకించారు. 55 శాతం మంది వ్యతిరేకంగా 45 శాతం మంది అనుకూలంగా ఓటు వేశారు. ఆర్థికాభివృద్ధికి అవసరమైన నిపుణత కలిగిన విదేశీ కార్మికులు, యూరోపియన్ యూనియన్‌తో ఉన్న ఆర్థిక సంబంధాలు, అంతర్జాతీయ సహకారం వంటి అంశాలను కూడా ప్రజలు పరిగణనలోకి తీసుకుని ఉంటారు. ప్రస్తుతం స్విట్జర్లాండ్‌కు వలసలు ఆగిపోయినట్లు భావించలేము. గృహాల కొరత, పెరుగుతున్న జనాభా ఈ దేశంలో చర్చనీయాంశమే. వలసలపై సమతుల్య విధానాలు, పట్టణ ప్రణాళిక, మౌలిక సదుపాయాల విస్తరణ వంటి నిర్మాణాత్మక చర్యల ద్వారా పరిష్కారం సాధ్యమని స్విట్జర్లాండ్ ప్రభుత్వం ప్రజలకు సంకేతాలు పంపినట్లుయింది. తాజాగా రైట్‌వింగ్ పార్టీ ఆధ్వర్యంలో 'సస్టెయిన్‌బిలిటీ ఇనీషియేటివ్ ఆధ్వర్యంలో రిఫరెండమ్ నిర్వహించారు. ప్రజాభిప్రాయం స్పష్టంగా ఉన్నందున సరిపోయింది. లేకుంటే స్విట్జర్లాండ్ ప్రభుత్వం బాగా ఆపసోపాలు పడాల్సి ఉండేది. 2050 నాటికి దేశ జనాభా కోటి మార్కులను దాటకుండా రాజ్యాంగ సవరణ చేయాల్సి వచ్చేది. ప్రస్తుతం స్విట్జర్లాండ్ జనాభా సుమారు 91 లక్షలుగా. జనాభా క్రమేపీ పెరుగుతుండే కొద్దీ వలస నిబంధనలు కుటుంబ పునరేకీకరణ వంటి అంశాల్లో నిబంధనలు కఠినతరం చేయాల్సి ఉంటుంది. కోటి జనాభాకు చేరితే యూరోపియన్ యూనియన్‌తో ఉన్న ఆర్థిక స్వేచ్ఛా కదలికలను పునర్నిర్వచించుకోవాల్సి వస్తుంది. వలసల కారణంగా దేశంలో ఇళ్ల కొరత, రవాణా ఆరోగ్య సంరక్షణ, విద్య, పర్యావరణంపై తీవ్ర ఒత్తిడి పెరుగుతున్నందన్న జీవన ప్రమాణాలను కాపాడుకోవడమూ ముఖ్యమే. ఆది నుంచి స్విట్జర్లాండ్ ప్రభుత్వం, పార్లమెంట్, వాణిజ్యవర్గాలు జనాభా పరిమితి ప్రతిపాదనను వ్యతిరేకించాయి. ఈ మార్పులన్నీ దేశ ఆర్థికవ్యవస్థకు భారీ నష్టం చేకూరుస్తుందని, ఫార్మా, టెక్, ఫైనాన్స్ వంటి రంగాల్లో నైపుణ్యం కలిగిన విదేశీ కార్మికులపైనే దేశంఆధారపడి ఉంటుంది. ఒకరకంగా 'స్విస్ బ్రెగ్జిట్'కు దారితీయవచ్చని వారి ఆందోళన. అభివృద్ధి, భద్రత, వలసలు, ఉపాధి వంటి సంక్లిష్ట అంశాలను భావోద్వేగాలతో కాకుండా దీర్ఘకాలిక జాతీయప్రయోజనాల దృష్టి లో కోరినట్లయితే ప్రజలే మంచి తీర్పుఇవ్వగలరని, ప్రస్తుత పరిణామం తేటతెల్లం చేసింది. కొన్ని సవాళ్లను ప్రజాస్వామ్యయుత చర్చలద్వారా సమగ్రంగా పరిష్కరించుకోగలరని స్విస్ ప్రజలు సంకేతమిచ్చారు. ప్రజాస్వామ్యంలో చర్చ, వాదన, విభిన్న అభిప్రాయాలు తప్పవు. ప్రపంచంలోని అనేక దేశాల్లో వలసల అంశం రాజకీయంగా అత్యంత సున్నితమైనదిగానే పరిగణించాలి. అమెరికా, బ్రిటన్, ఫ్రాన్స్, జర్మనీ, ఇటలీ వంటి దేశాల్లో కూడా వలసలపై తీవ్రమైన ప్రభావితం జరుగుతోంది. భద్రత, ఉపాధి, సంస్కృతి, జాతీయ గుర్తింపు వంటి అంశాలతో ఈ చర్చలు ముడిపడి ఉంటాయి. వేటికైనా ప్రస్తుత పరిస్థితులలో విధాన నిర్ణయాల ద్వారానే సమస్య పరిష్కారం దొరుకుతుంది. ప్రజల్లో ప్రజాస్వామ్యంపై విశ్వాసం, రాజకీయ చైతన్యం, బాధ్యతాయుత నిర్ణయ సామర్థ్యం ఉన్న సందర్భాలలో దేశాలు మరింత బలపడతాయి. స్విట్జర్లాండ్ అంటేనే ఓ విభిన్నత గోచరిస్తుంది. ఈ దేశంలో ప్రజాస్వామ్యం ఎన్నికలతో ముగిసిపోదు. కీలక విధానాలు, రాజ్యాంగ సవరణలు, పన్నులు, పర్యావరణం, సామాజిక సంక్షేమం, వలసలు వంటి అన్ని అంశాలపై నిర్ణయాలన్నీ ప్రజలే నేరుగా తీర్పు చెప్పడం అలవాటుపడ్డారు. ప్రపంచ రాజకీయాల్లో వలసల సమస్యఎక్కువగా ఉంది. స్విట్జర్లాండ్ జనాభా తక్కువ మందే అయినా అత్యంత అభివృద్ధి చెందిన ఆర్థిక వ్యవస్థలో ఒకటి. అందుచేతనే ఇలాంటి ఒత్తిడి తక్షణ మార్పును సూచించలేవు. నైపుణ్య ఆధారిత వలస విధానాన్ని అమలు అన్నిటికీ మేలు. స్విస్ ప్రజలు స్థానిక ప్రయోజనాలను కాపాడుకుంటూనే ప్రపంచీకరణ వలన కలిగిన ప్రయోజనాలను కూడా అంగీ కరించడం విశేషం. వలసలు, ఆర్థిక వ్యవస్థ, జాతీయ గుర్తింపు మధ్య నలిగిపోతున్న అన్ని అభివృద్ధి చెందిన దేశాలకూ ఈ తీర్పు వర్తిస్తుంది. 2002లో యూరోపియన్ యూనియన్‌లో ఒప్పందం తర్వాత జనాభా 25శాతం పెరిగింది. ఇందులో 28 శాతం విదేశీయులున్నారంటే వలసల ఒత్తిడి ఏమేరకు ఉన్నదో అర్థమౌతుంది. స్విట్జర్లాండ్ అనగానే వృద్ధుల దేశం. జనాభా ఇంకా పెరిగితే ప్రభుత్వం నుంచి తాము పొందే సౌకర్యాలపై వేటు పడుతుందనే భయంతో ఈ ఓటింగ్ ఈ మేరకు వచ్చిందనుకోవాలి. పట్టణ ప్రాంతాలు, ఫ్రెంచి కాంటన్లు 70 మంది ఈ ప్రతిపాదనను వ్యతిరేకించినవారిలో ఉన్నారు. కోటి జనాభా పరిమితితో యూరోపియన్ యూనియన్‌తో ఒప్పందాన్ని తెంచుకోవడమంటే ఆత్మహత్యసదృశ్యమే అవుతుంది.



ఆత్మవిశ్వాసం లేకపోవడమే మన అపజయా లెన్నింటికో ప్రధాన కారణం.

సి.బావే



అతి సామాన్యమైన జీవితం గడపడానికి ఆసక్తి, అధికమైన ఆలోచనా శక్తి గొప్పవారి జీవిత సూత్రాలు.

వి.జాన్సన్

## ప్రజావాక్కు

### గల్ఫ్ దేశాల్లో భారతీయ మహిళల ఇక్కట్లు!

ఈమధ్య కాలంలో ఉభయగోదావరి జిల్లాలు, ఉత్తరాంధ్ర జిల్లాల నుండి పొట్ట కూటి కోసం, తమ కుటుంబాన్ని పోషించకోవడం కోసంఎందరో గ్రామీణ మహిళలు స్థానిక ఏజెంట్ల మాటలు నమ్మి, నకిలీవీసాలతో సౌది అరేబియా, దుబాయ్, బహ్రెయిన్ తదితర గల్ఫ్ దేశాలకు వెళ్లి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అక్కడి యజమానులు ఏ మాత్రం మానవత్వం చూపకుండా భారతీయ మహిళల చేత వెట్టిచాకిరీ చేయించుకుంటున్నట్లు పత్రికల్లో ఎక్కువగా కథనాలువస్తున్నాయి. కూటమిప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాతమంత్రినారా లోకేష్‌చొరవతో అక్కడ ఇబ్బందిపడుతున్న కొందరు మహిళలకువిముక్తి కలిగించి స్వదేశానికి తిరిగి వచ్చే ఏర్పాట్లు చేసినట్లుగా కూడా పత్రికల్లో కథనాలు వచ్చాయి. ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వం ఏజెంట్లను కట్టడిచేసి, సామాన్య ప్రజల జీవన, ఆర్థిక స్థితిగతులు మారేలా చర్యలు చేపట్టాలి.

- దాసం వెంకటరెడ్డి, బెంగుళూరు

### మతోన్మాదం రెచ్చగొట్టే వారిపై చర్యలు తీసుకోవాలి

తాజ్ మహల్ కింద శివాలయం ఉందని ఎవరూ కోర్టులో కేసు వేశారు. అంటే దీన్ని పడగొట్టి మరల శివాలయం నిర్మించాలనా! బుద్ధిలేని ఆలోచన. దేశంలో 1947 ఆగస్టు 15 నాటికి పురాతన కట్టడాలు ఎలా ఉన్నాయో వాటిని అలాగే ఉంచాలని రాజ్యాంగం చెప్తుంది. వాటికింద ఏమి ఉన్నాయో అవసరంలేదు. శంకరాచార్యుడు ఆనాటి రాజులను ఆకట్టుకొని, బౌద్ధాన్ని నాశనంచేసి వాటి శిథిలాలపై హిందూ దేవుళ్ల ఆలయాలు నిర్మించాడు. ఆపదమొక్కులవానిగా పేరుగాంచిన తిరుపతి వెంకన్న విగ్రహం ఒక ప్రతిజైనవిగ్రహమని, తరువాతవీరభద్రుని విగ్రహంగాను, రామానుజుని కాలంలో వేంకటేశ్వరుని గాను మారిందని "ది హిస్టరీ ఆఫ్ సౌత్ ఇండియన్ టెంపుల్స్'లో ప్రముఖ చరిత్ర కారుడు స్పష్టంగా వ్రాశాడు.

- నార్నె వెంకటసుబ్బయ్య, ప్రకాశం జిల్లా

### ఫసల్ బీమా యోజన అమలు చేయాలి

రాష్ట్రవ్యాప్తంగా అత్యల్ప వర్షపాత నమోదు, ఎల్నినో ప్రభావం దృశ్య వర్షా ఆధారిత పంట దిగుబడి చాలా తక్కువగా నమోదు అయ్యే అవకాశం ఉంది. రైతులు తీవ్రంగా నష్టపోయే ప్రమాద ఉంది. కావున రాష్ట్రంలో ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన అమలు చేస్తే రైతులకు కొంతైనా మేలు జరిగే అవకాశం ఉంది.

-మోతె శివకుమార్, రంగారెడ్డిజిల్లా

### ఇవి బస్సులతో ప్రమాదం

తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీజీఎస్ఆర్టీసీ) ఇటీవల మరోసారి అగ్నిప్రమాదానికి గురైన జేబీఎం ఎలక్ట్రిక్ బస్సులను తాత్కాలికంగాసేవల నుంచి ఉపసంహరించుకోవడం సమయోచిత నిర్ణయం. ప్రయాణికుల భద్రత కంటే ముఖ్యమైనది మరొకటి లేదు. విద్యుత్ బస్సులు పర్యావరణ పరిరక్షణకు, కాలుష్యనియంత్రణకు ఉపయోగపడుతున్నప్పటికీ, తరచూ చోటుచేసుకుంటున్న బ్యాటరీ సంబంధిత అగ్ని ప్రమాదాలు ప్రజల్లోఆందోళన కలిగిస్తున్నాయి. ఈ ఘటనలు ఆధునిక సాంకేతికతలో నాణ్యతా ప్రమాణాలు, థర్మల్ మేనేజ్‌మెంట్ వ్యవస్థల పనితీరు, భద్రతా పరీక్షల విశ్వసనీయతపై మరింత లోతైనపరిశీలన అవసరాన్ని సూచిస్తున్నాయి. ఎలక్ట్రిక్ వాహనాల్లో బ్యాటరీల నాణ్యత, ఉష్ణ నియంత్రణ వ్యవస్థ, అత్యవసర భద్రతా పరికరాలు అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా ఉండాలి. కేవలంఅగ్నిమాపక పరికరాలను ఏర్పాటు చేయడం మాత్రమే సరిపోదు. ప్రమాదాలకు దారితీసే మూల కారణాలను గుర్తించి వాటిని శాశ్వతంగా నివారించే చర్యలు తీసుకోవాలి. ఇందుకోసం నిపుణుల కమిటీతో పాటు ప్రముఖశాస్త్రీయ సంస్థలసహకారంతో జరుగుతున్న విచారణను వేగవంతం చేసి, దాని ఫలితాలను ప్రజలకు పారదర్శకంగా వెల్లడించడం అవసరం.

- సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### పెరుగుతున్న లింగ వివక్ష

భారతదేశంలో ఆర్థిక, సాంకేతిక రంగాలు వృద్ధి చెందుతున్నప్పటికీ లింగవివక్ష రూపం మార్చుకుని కొనసాగుతోంది. క్షేత్ర స్థాయి పరిశీలనలు భిన్నమైన వాస్తవాలను చూపుతున్నాయి. గ్రామీణ ప్రాంతాలలో సాంప్రదాయక పురుషాధిక్య ధోరణులు, బాల్యవివాహాలు, చదువు ఆపివేయడం వంటి సమస్యలు ఉన్నాయి. వ్యవసాయరంగంలో సమానంగా శ్రమిస్తున్నప్పటికీ మహిళా కూలీలకు తక్కువ వేతనాలు ఇస్తున్నారు. భూమిపై యాజమాన్య హక్కులు లేకపోవడం వల్ల మహిళలు ఆర్థిక స్వయంప్రతిపత్తి సాధించలేకపోతున్నారు.

- ఎన్.రామారావు, నల్గొండజిల్లా

### రైతులకు ఆసరా కల్పించాలి

ఈ సీజన్లో తెలంగాణలో ఎక్కువ మొత్తంలో పూడిక తీత పనులు జరుగుతున్నాయి. తెలంగాణ గ్రామీణా ఆర్థిక వ్యవస్థ స్థిరీకరణలోను తెలంగాణ వ్యవసాయంలో ఉత్పత్తి ఉత్పాదకతను పెంచడంలో పూడిక తీత పనులు ఉపయోగపడుతాయి. పభుత్వం దృష్టిపెట్టాలి. ఎక్కువ పంటలు ఉపాధి హామీ కింద వచ్చేట్టు చూసి రైతులకు ఎంతో కొంత ఆసరా కల్పించాలి.

- బి. అవినాష్, జనగామ

గమనిక: ఎడిటోరియల్ పేజీలో ప్రచురితమయ్యే వ్యాసాలలోని అంశాలు, విశ్లేషణలు వ్యాసకర్త సొంత అభిప్రాయాలు. వాటితో పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. -ఎడిటర్

మనవి | ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్ (e-mail: editpage@vaartha.com)

# విద్యార్థుల్లో విదేశీవిద్యపై తగ్గుతున్న మోజు

***విదేశాలకు వెళ్లే భారతీయ విద్యార్థుల సంఖ్య అధికంగా ఉన్నప్పటికీ, కఠినమైన వీసా నిబంధనలు, అధిక ఖర్చుల కారణంగా కోవిడ్19 తరువాత విదేశాలకు వెళ్లేవారి సంఖ్య తగ్గిందని ఇటీవలి గణాంకాలుసూచిస్తున్నాయి. ప్రభుత్వ గణాంకాల ప్రకారం, గత రెండేళ్లలో విదేశాలకువెళ్లే భారతీయ విద్యార్థులసంఖ్య 31శాతం తగ్గింది. 2023లో 9.08లక్షలుగా ఉన్న ఈ సంఖ్య 2025నాటికి 6.26లక్షలకు పడిపోయింది. కెనడా, ఆస్ట్రేలియా, యూకే, అమెరికాలో కఠినమైన వీసా నిబంధనలు, పెరుగుతున్న ఖర్చులే ఈ తగ్గుదలకు కారణం. అమెరికా, యూరో పియన్ యూనియన్ ఆర్థిక సవాళ్లు, ఏఐ కారణంగా ఏర్పడుతున్న ఉద్యోగాల అనిశ్చితి, వలస వ్యతిరేక ఉద్యమాలు మేధో వలసల తిరోగమనానికి ఉత్ప్రేరకంగా మారే అవకాశం లేకపోలేదు.***



యేచన్ చంద్ర శేఖర్

కొన్ని శతాబ్దాల క్రితం వరకు కూడా భారత్ ప్రపంచ జ్ఞాన కేంద్రంగా గుర్తింపు పొందింది. వాణిజ్యం, ఆధ్యాత్మికత, గణితం, తత్వశాస్త్రం వంటి రంగాలలో దీని చారిత్రక ప్రభావం బాగా విస్తరించడంతో ప్రపంచవ్యాప్తంగా పండితులు ఇక్కడి ప్రాచీన విద్యా కేంద్రాలకు ఆకర్షితులయ్యారు. ఐరోపాలో ఆధునిక విశ్వవిద్యాలయాలు స్థాపించబడటానికి చాలా ముందు, ప్రాచీన భారతదేశం ప్రపంచ విజ్ఞాన కేంద్రంగా విలసిల్లడంతో వేలాది మంది విదేశీయులు భారత ఉపఖండంలో చదువుకోవడానికి వచ్చేవారు. ప్రత్యేకించి తత్వశాస్త్రం, వైద్యం, ఖగోళ శాస్త్రాలను నేర్చుకోవడానికి పండితులు ప్రమాదకరమైన భూ, సముద్ర మార్గాల గుండా ఇక్కడికి వచ్చేవారు. మారిన కాలమాన పరిస్థితుల కారణంగా 1990ల చివరి నుండి 2010ల మధ్య వరకు భారతదేశం నుండి మేధో వలసలు (బ్రెయిన్ డ్రైన్) అధికమయ్యాయి. స్వదేశంలో అవకాశాల లేమితో భారీ సంఖ్యలో ఇంజనీర్లు, వైద్యులు, ఐటీ నిపుణులు విదేశాలకు తరలివెళ్లారు. అమెరికాలో సరళీకృత హెచ్1బి వీసా విధానాలు, ప్రపంచవ్యాప్తంగా సాంకేతిక రంగం విస్తరించడం ఈ వలసలకు ప్రధాన కారణం. అయితే 'వికసిత్ భారత్' లక్ష్యంగా భారతదేశాన్ని మరోసారి తిరిగివిశ్వగురువు స్థానం లో నిలబెట్టాలన్న కృతనిశ్చయంతో ఉన్న నరేంద్ర మోడీ ప్రభుత్వం విదేశాల్లో ఉన్న అత్యంత ప్రతిభావంతులైన విద్యార్థులు, వృత్తి నిపుణులను తిరిగి భారతదేశానికి రప్పిం చేందుకు ప్రత్యేక కృషి చేస్తోంది. భారతదేశం నుండి మేధో వలస 1960, 1970వ దశాబ్దాలలో బాగా ఊపందుకుంది. మొదట్లో స్వల్ప సంఖ్యలో శాస్త్రవేత్తలు, వైద్యులు, ఇంజి నీర్లతో మొదలైన వలసలు, తరువాత ప్రపంచవ్యాప్తంగా అత్యంత నైపుణ్యంగల శ్రామికులకు డిమాండ్ పెరగడంతో మరింత వేగవంతమైంది. ఈ సామూహిక వలసలకు కారణాలు విదేశీ అవకాశాలు ప్రధానంగా దోహదమయ్యాయి. 1960 నుండి 1980 దశకాలలో భారతదేశంలో జటిలమైన లైసెన్స్ విధానాలు, నియంత్రణతో పాటు పెట్టుబడి దారుల అనుకూల విధానాలు లేకపోవడంతో ముఖ్యంగా అభివృద్ధి చెందుతున్న సాంకేతిక రంగాలలో, పరిమిత దేశీయ ఉద్యోగావకాశాలు ఉండేవి. ఆ సమయంలో మౌలిక సదుపాయాల కొరత కూడా ఉండేది. పరిశోధన, అభివృద్ధి కోసం తక్కువ బడ్జెట్ కేటాయింపులు, అగ్రశ్రేణి సౌకర్యాల కొరత స్వదేశానికి తిరిగిరావాలనుకునే పారిశ్రామికవేత్తలను, శాస్త్రవేత్తలను తీవ్రంగా నిరాశపరిచింది. అదే సమయంలో సబ్సిడీ విద్యలో అసమతుల్యత కారణంగా ఐఐటీలు, ఎయిమ్స్ వంటి అత్యంత పోటీతత్వ సంస్థలు ప్రపంచ స్థాయి నిపుణులను తయారు చేసినప్పటికీ, వారి సేవలను దేశీయంగా వినియోగించుకోవడంలో మాత్రంచతికిలబడ్డాయి. సహజంగానే నైపుణ్యం కలిగిన ప్రతిభావంతులు మెరుగైన జీతం, విలాసవంతమైన జీవనశైలి కోసం అభివృద్ధి చెందిన దేశాలు, ముఖ్యంగా యునైటెడ్ స్టేట్స్, యునైటెడ్‌కింగ్‌డమ్ కెనడాకు వలసపోయారు. అంతేకాకుండా, పాశ్చాత్య దేశాలలోని అనుకూలమైన వలస చట్టాలు, దేశీయ కొరతను పూరించడానికి విద్యావంతులైన, ఆంగ్లం మాట్లాడడంతో పాటు కష్టపడేతత్వం గల భారతీయ నిపుణులకు అవకాశాలు మెండుగా ఉండడం, కూడా వలసలను బాగా ప్రోత్సహించాయి. గూగుల్ సీఈఓ సుందర్ పిచాయ్, మైక్రోసాఫ్ట్ సీఈఓ సత్య నాదెళ్ల ప్రయాణాలు, అనాదిగా కొనసాగుతున్న మేధో వలస ధోరణికి చక్కటి ఉదాహరణలు. భారతీయ నిపుణులు



ప్రపంచ ప్రతిభా రంగంలో ఆధిపత్యం చెలాయిస్తూ కీలక ఆర్థిక వ్యవస్థలలో స్థానిక ఉద్యోగుల కంటే అధిక మధ్యస్థ జీతాలను పొందుతున్నారు. సైన్స్, టెక్నాలజీ, ఇంజనీరింగ్, మ్యాథమెటిక్స్, ఫైనాన్స్, ఆరోగ్య సంరక్షణ రంగాలలో భారీ ప్రతిభ కొరత కారణంగా, ప్రపంచం ప్రధాన కేంద్రాలలో భారతీయ నైపుణ్యంపై ఎక్కువగా ఆధారపడుతోంది. అమెరికాలో అధిక వేతనాలకు అవకాశంగల స్టెమ్, కార్పొరేట్ ఉద్యోగాలలో భారతీయులు ఆధిపత్యం చెలాయిస్తూ అమెరికా పౌరులకంటే 10 వేలు అధికంగా సగటున లక్షా నలభై వేల డాలర్లు సంపాదిస్తున్నారు. టెక్, సెమీకండక్టర్లు, ఏఐ రంగాలలో భారతీయులు విశేషంగా రాణిస్తున్నారు. యునైటెడ్ కింగ్‌డమ్‌లో కూడా భారతదేశానికి చెందిన స్కిల్డ్ వర్కర్ వీసా హోల్డర్లు స్థానికుల కంటే గణనీయంగా యేడాదికి సగటున 96,000 పౌండ్లు సంపాదిస్తున్నారు. జర్మనీలో ఆపర్చునిటీ కార్డ్ (ఛాన్సెన్‌కార్టే) వంటి కార్యక్రమాల ద్వారా భారీగా ప్రయోజనం పొందుతూ, భారతీయులు ఆటోమోటివ్ ,మెకానికల్ ఇంజనీరింగ్‌తో పాటు డిజిటల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ రంగాలలో కీలకంగా రాణిస్తున్నారు. పన్ను రహిత సంపాదన సామీప్యత కారణంగా యుఏఇలో భారతీయులు ఫైనాన్స్, టెలికమ్యూనికేషన్స్, క్లౌడ్ టెక్నాలజీస్ రంగాలలో రాణిస్తున్నారు. కెనడా, ఆస్ట్రేలియాలో నిరంతరం కొరత ఉండే హెల్త్‌కేర్, ఐటి రంగాలలో భారతీయులు పాయింట్ల ఆధారిత ఎక్స్‌ప్రెస్ ఎంట్రీ, స్కిల్డ్ పిఆర్ కార్యక్రమాల ద్వారా వలసపోతున్నారు. భారతదేశాన్ని దీర్ఘకాలంగా పీడిస్తున్న ఈ మేధో వలసను అరికట్టడంతో పాటు దానిని దేశాభివృద్ధికి దోహదపడే విధంగా కేంద్ర ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తోంది. ప్రపంచంలోని ప్రతిష్టాత్మక విశ్వవిద్యాలయాలు, ప్రయోగశాలలు, పరిశోధనా సంస్థలలో సేవలందిస్తున్న భారతీయ సంతతికి చెందిన ప్రతిభావంతులైన పరిశోధకులు, శాస్త్రవేత్తలు, సాంకేతిక నిపుణులువృత్తి నిపుణులను, భారతదేశంలోని కీలకప్రభుత్వ ఉన్నత విద్యా సంస్థలు, జాతీయ ప్రయోగశాలలుపరిశోధనా కేంద్రాలతో కలిసి పరిశోధనలు చేయడానికి ఆహ్వానిస్తోంది. ఈ ప్రత్యేక చొరవకింద, విద్యా మంత్రిత్వ శాఖ ప్రధాన మంత్రి పరిశోధన పీఠం పథకం 2026" (ప్రైమ్ మినిస్టర్ రీసెర్చ్ ఛైర్ స్కీం 2026) కోసం 13 ప్రాధాన్యతా రంగాలను గుర్తించి దరఖాస్తులను ఆహ్వానించింది. 2026-27 నుండి 2030-31 వరకు 5సంవత్సరాల పాటు రూపొందించబడిన ఈ కార్యక్రమానికి రూ.200 కోట్ల బడ్జెట్ కేటాయించబడింది. ఫెలోషిప్‌లు, పరిశోధన గ్రాంట్లు, పునరావాస ఖర్చులుసంస్థాగత నిర్వహణ ఖర్చులను భరించడానికి ఈ ప్యాకేజీలు మూడు శ్రేణుల వర్గాలుగా రూపొందించబడ్డాయి. యంగ్ రీసెర్చ్ ఫెలోస్ రూ.4 కోట్ల వరకు, సీనియర్‌రీసెర్చ్ ఫెలోస్ రూ.6.50 కోట్ల వరకు, రీసెర్చ్ ఛైర్స్ రూ.14 కోట్ల వరకు పొందవచ్చు. స్వదేశానికి తిరిగివచ్చే నిపుణులకుఇక్కడ జీతభత్యాలు, పరిశోధనా మౌలిక సదుపాయాలు, పని చేసే స్వేచ్ఛ వంటివి ఏమి లభిస్తున్నాయనేది కీలకంగా మారనుంది. ప్రపంచ శాస్త్రీయ ప్రతిభకు భారతదేశం ఎంత ఆకర్షణీయమైన గమ్యస్థానంగా మారుతుందో ఈ అంశాలు నిర్ణయిస్తాయి. విదేశాలకు వెళ్లే భారతీయ విద్యార్థుల సంఖ్య అధికంగా ఉన్నప్పటికీ, కఠినమైన వీసా నిబంధనలు, అధిక ఖర్చుల కారణంగా కోవిడ్19 తరువాత విదేశాలకు వెళ్లేవారి సంఖ్య తగ్గిందని ఇటీవలి గణాంకాలుసూచిస్తున్నాయి. ప్రభుత్వ గణాంకాల ప్రకారం, గత రెండేళ్లలో విదేశాలకు వెళ్లే భారతీయ విద్యార్థులసంఖ్య 31శాతం తగ్గింది. 2023లో 9.08 లక్షలుగా ఉన్న ఈసంఖ్య 2025 నాటికి 6.26 లక్షలకు పడిపోయింది. కెనడా, ఆస్ట్రేలియా, యూకే, అమెరికాలో కఠినమైన వీసా నిబంధనలు, పెరుగుతున్న ఖర్చులే ఈ తగ్గుదలకు కారణం. అమెరికా, యూరోపియన్ యూనియన్ ఆర్థిక సవాళ్లు, ఏఐ కారణంగా ఏర్పడుతున్న ఉద్యోగాల అనిశ్చితి, వలస వ్యతిరేక ఉద్యమాలు మేధో వలసల తిరోగమ

# ఎల్‌నినో ప్రభావం ఆహార ధాన్యాల ఉత్పత్తిపై పడనుందా?


జి. సత్యనారాయణరాజు

ప్రస్తుతం వాతావరణ శాస్త్రవేత్తలు, అంతర్జాతీయ వాతావరణ సంస్థలు ఎల్‌నినో గురించే తీవ్రంగా ఆందోళన చెందుతున్నాయి. 2026మధ్య నాటికి పసిఫిక్ మహాసముద్రంలో ఉష్ణోగ్రతలు చాలా వేగంగా పెరుగుతుండటంతో, ఈ ఏడాది సాధారణ ఎల్‌నినో కంటే ప్రమాదకరమైన 'సూపర్ ఎల్‌నినో'అంటే అత్యంత బలమైన ఎల్‌నినో ఏర్పడే అవకాశాలు 60శాతం పైగా ఉన్నాయని ప్రపంచ వాతావరణ సంస్థ, అమెరికాకు చెందిన ఎన్ఓఎఎ హెచ్చరిస్తున్నాయి. పసిఫిక్ మహాసముద్ర ఉపరితల ఉష్ణోగ్రత సగటు కంటే 2లేదా అంతకంటే ఎక్కువ పెరిగితే దానిని 'సూపర్ ఎల్‌నినో' లేదా 'వెరీ స్ట్రాంగ్ ఎల్‌నినో' అని పిలుస్తారు. గత 140 ఏళ్లలోనే ఇది అత్యంత శక్తివంతమైనదిగా మారే ప్రమాదం ఉందని శాస్త్రవేత్తలు ఆందోళన చెందుతున్నారు. సూపర్ ఎల్‌నినో వల్ల ప్రపంచవ్యాప్తంగా రికార్డు స్థాయి వేడి రానుంది. ఇప్పటికే గ్లోబల్ వార్మింగ్ వల్ల భూమి వేడెక్కుతోంది. దీనికి సూపర్ ఎల్‌నినో తోడైతే, 2026 ద్వితీయార్థం, 2027 ప్రారంభంలో ప్రపంచవ్యాప్తంగా ఉష్ణోగ్రతలు మునుపెన్నడూ లేని విధంగా పెరిగిపోయి, తీవ్రమైన హీట్‌వేవ్స్ వీస్తాయి. సాధారణ ఎల్‌నినో వస్తేనే భారత్‌లో వర్షాలు తగ్గుతాయి. అదే సూపర్ ఎల్‌నినో వస్తే రుతుపవనాలు పూర్తిగా బలహీనపడి, దేశంలోని కేంద్ర, ఉత్తర, దక్షిణ ప్రాంతాలలో తీవ్రమైన కరువు ఏర్పడే ప్రమాదం ఉంది. ఆస్ట్రేలియా, ఇండోనేషియా, అమెజాన్ అడవుల్లో పిడుగులు, అడవి మంటలు పెరిగే అవకాశం ఉంది. అలాగే భారత్‌తోపాటు ఆసియాదేశాలలో వ్యవసాయ దిగు బడులు దారుణంగా పడిపోయి ఆహారకొరత ఏర్పడవచ్చు. ఎల్‌నినోవల్ల ఒకవైపు కరవువస్తే, మరోవైపు తూర్పుఆఫ్రికా, అమెరికాలోని కొన్ని ప్రాంతాలు, పెరూ, ఈక్వెడార్ వంటి దేశాలలో అసాధారణ భారీవర్షాలు, వినాశకరమైన వరదలు ముంచెత్తుతుంటాయి. పసిఫిక్ మహాసముద్రంలో గాలి దిశలు వేగంగా మారుతున్నాయి. అక్కడ ఏర్పడిన కొన్ని అసాధారణ తుఫానుల వల్ల వేడి నీరు తూర్పు వైపునకు నెట్టబడుతోంది. దీనివల్ల ఎల్‌నినో తీవ్రత రోజురోజుకూ బలపడుతోంది. వాతావరణ నిపుణుల ప్రకారం రాబోయే ఆగస్టు, నవంబర్ అత్యంత కీలకంగా భావిస్తున్నారు. ఈ సూపర్ ఎల్‌నినో గనుక పూర్తిస్థాయిలో విజృంభిస్తేప్రపంచ ఆర్థికవ్యవస్థ, వ్యవసాయ రంగంపై దీని ప్రభావం చాలా కాలం పాటు ఉంటుందని ఆహార నిపుణులు ఆందోళనకు గురవుతున్నారు. ఎల్‌నినో ప్రభావం భారత ఆహార ఉత్పత్తి రంగంపై ఖచ్చితంగా పడనుంది. భారత వాతావరణ శాఖ అంచనాల ప్రకారం ఈ ఏడాది సాధారణం కంటే తక్కువ వర్షపాతం అంటే దాదాపు 92శాతం వరకూ నమోదయ్యే సూచనలు కనిపిస్తున్నాయి. మొత్తం ఆహారఉత్పత్తిలో దాదాపు 40ఖరీఫ్ సీజన్ నుంచే వస్తుంది. వర్షాలు సకాలంలో పడకపోతే, లేదా తక్కువగా ఉంటే ప్రధాన ఖరీఫ్‌పంటలైన వరి, పప్పుధాన్యాలు, సోయాబీన్, జొన్నలు, మొక్కజొన్న, పత్తిసాగుపై తీవ్రప్రభావం పడుతుంది. అదిరాబోయే రోజుల్లో ఆహార సంక్షోభానికి కారణం అవుతుంది. వర్షాలు తక్కువగా పడటంవల్ల నదులు, డ్యామ్‌లలో నీటి మట్టాలు పడిపోతాయి. ఇప్పుడు వర్షాలు పడకపోతే చాలామటుకు రిజర్వాయర్లు డెడ్ స్టోరేజీకి చేరవచ్చు. రిజర్వాయర్ల నుంచి ఉత్పత్తిఅయ్యే విద్యుత్ కూడా తగ్గుతుంది. ఖరీఫ్ ముగిసిన తర్వాత వచ్చే రబీ సీజన్‌లో పండించే గోధుమలు, శనగలు, ఆవాలు వంటి పంటలకు జలాశయాల్లోని నీరే ప్రధాన ఆధారం. ఎల్‌నినో ప్రభావంతో జలాశయాలు ఎండిపోతే రబీ పంటల దిగుబడి కూడా తగ్గుతుంది. వర్షాలు కురవకుండా, ఎండలు ఎక్కువగా ఉంటే భూగర్భ జలమట్టం వేగంగా పడిపోతుంది. ఆహార ఉత్పత్తి తగ్గితే మార్కెట్‌లో డిమాండ్‌కు సరిపడా సరఫరా ఉండదు. దీనివల్ల బియ్యం, పప్పులు, వంటనూనెల ధరలు విపరీతంగా పెరిగే ప్రమాదం ఉంది. ఇది సామాన్యుల బడ్జెట్‌పై తీవ్ర ప్రభావాన్ని చూపిస్తుంది. భారతదేశం పెట్రోల్‌లో ఇథనాల్ బ్లెండింగ్ లక్ష్యాల కోసం చెరకు, మొక్కజొన్న, విరిగిన బియ్యాన్ని ఎక్కువగా ఉపయోగిస్తోంది. ఎల్‌నినో వల్ల చెరకు, మొక్కజొన్న దిగుబడి తగ్గితే, ప్రభుత్వం ఇంధనం కంటే దేశ ఆహార భద్రతకే మొదటి ప్రాధాన్యత ఇవ్వాల్సి ఉంటుంది. దీనివల్ల ఇథనాల్ ఉత్పత్తి వ్యూహాలు మారవచ్చు. తక్కువ నీటితో పండే చిరుధాన్యాల సాగు, బిందు సేద్యం ముందస్తు నీటి యాజమాన్య పద్ధతుల ద్వారా ఈ నష్టాన్ని

# బాల్య వివాహాలు సమాజానికి సవాళ్లు!

మేకిరి దామోదర్

సమాజం ఎంత ఆధునికమవుతున్నా, విద్యా ప్రమాణాలు పెరుగుతున్నా, సాంకేతికంగా ప్రపంచంతో పోటీ పడుతున్నా కుటుంబ వ్యవస్థను ప్రభావితం చేసే రెండు విరుద్ధ ధోరణులు ఇంకా మన ముందే నిలిచి ఉన్నాయి. ఒకవైపు చట్టాన్ని ధిక్కరించి జరుగుతున్న బాల్య వివాహాలు, మరోవైపు కెరీర్, ఆర్థిక స్థిరత్వం, వ్యక్తిగత లక్ష్యాల పేరుతో వివాహాలు, సంతానాన్ని మితిమీరిన స్థాయిలో వాయిదా వేయడం. ఈరెండు ధోరణులు వ్యక్తిగత జీవితాలనే కాదు, రేపటి తరాల ఆరోగ్యం, కుటుంబ బంధాలు, జనాభా నిర్మాణం, సామాజిక స్థిరత్వంపై కూడా తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. అందుకే ఈ సమస్యను భావోద్వేగాలతో కాకుండా శాస్త్రీయ, సామాజిక, ఆరోగ్యపరమైన దృక్పథంతో చూడాల్సిన అవసరం ఉంది. చట్టం ప్రకారం అమ్మాయికి కనీస వివాహ వయస్సు 18సంవత్సరాలు, అబ్బాయికి 21 సంవత్సరాలు. అయినప్పటికీ దేశంలోని అనేక ప్రాంతాల్లో ఇప్పటికీ బాల్య వివాహాలు కొనసాగుతుండటం ఆందోళన కలిగిస్తోంది. కేంద్ర గణాంకాల శాఖ విడుదల చేసిన 2019-21 సర్వే ప్రకారం దేశవ్యాప్తంగా 23.3 శాతం మంది బాలికలు 18సం॥రాలు నిండక ముందే వివాహ బంధంలోకి అడుగు పెడుతున్నారు. పశ్చిమ బెంగాల్ (41.6 ), బీహార్ (40.8) అత్యధిక శాతంతో ముందుండగా, ఆంధ్రప్రదేశ్ (29.3) ఏడు, తెలంగాణ (23.5 ) ఎనిమిదో స్థానాల్లో ఉన్నాయి. జమ్మూ-కాశ్మీర్‌లో ఈ శాతం అత్యల్పంగా నమోదైంది. అబ్బాయిల పరిస్థితి కూడా భిన్నంగా లేదు. దేశవ్యాప్తంగా 17.7 శాతం మంది అబ్బాయిలు 21 సంవత్సరాలు నిండక ముందే వివాహం చేసుకుంటున్నారు. బీహార్, మధ్యప్రదేశ్, పశ్చిమ బెంగాల్ అగ్రస్థానాల్లో ఉండగా తెలంగాణలో 16.3 శాతం, ఆంధ్రప్రదేశ్‌లో 14.5 శాతం నమోదైంది. ఈ గణాంకాలు అభివృద్ధి చెందుతున్న దేశానికి ఏమాత్రం శుభసూచకాలు కావు. బాల్య వివాహాల వెనుక అనేక సామాజిక, ఆర్థిక కారణాలున్నాయి. పేదరికం, ఆర్థిక ఇబ్బందులు, అమ్మాయి భద్రతపై తల్లిదండ్రుల ఆందోళన చదువు మధ్యలో మానేయడం, సంప్రదాయాలు, మూఢనమ్మకాలు, కట్నభయం, గ్రామీణ ప్రాంతాల్లో అవగాహన లోపం. ప్రేమ వ్యవహారాల భయంతో తొందరపాటు నిర్ణయాలు. ఈ కారణాలన్నీ కలిసొచ్చి బాల్య వివాహాలకు దారితీస్తున్నాయి. తెలంగాణ ప్రభుత్వం బాల్య వివాహాల నిర్మూలనకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టింది. బాల్య వివాహాలు అధికంగా జరిగే గ్రామాల్లో వేలాది అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తోంది. 2025-26 సంవత్సరంలో రాష్ట్రవ్యాప్తంగా సుమారు 3,600 అవగాహన కార్యక్రమాలు నిర్వహించగా, 1,299 బాల్య వివాహాలను అధికారులు అడ్డుకున్నారు. అంటే రోజుకు సగటున ముగ్గురు చిన్నారులను బాల్య వివాహాలబారిన పడకుండా రక్షించినట్లే. కొన్ని జిల్లాల్లో బాల్య



వివాహాల శాతం తక్కువగా ఉన్నప్పటికీ, హెల్ప్‌లైన్‌కు ఎక్కువ ఫిర్యా దులు రావడం ప్రజల్లో అవగాహన పెరుగుతోందనే సాను కూల సంకేతం. బాల్య వివాహం కేవలం చట్టవిరుద్ధ చర్య మాత్రమే కాదు; అది ఒక చిన్నారి జీవితాన్ని అనేక కోణా ల్లో ప్రభావితం చేస్తుంది. చదువు మధ్యలో ఆగిపోవడం, ఉపాధి అవకాశాలు కోల్పోవడం, ఆర్థికంగా ఆధారపడే పరి స్థితి, చిన్న వయసులో గర్భధారణ, రక్తహీనత, పోషకా హార లోపం, ప్రసవ సమయంలో ప్రాణాపాయం, శిశు మరణాల ప్రమాదం, కుటుంబ హింసకు గురయ్యే అవకా శాలు పెరగడం వంటి అనేక సమస్యలు ఎదురవుతాయి. ఒక బాల్య వివాహం..ఒక తరం భవిష్యత్తును ప్రభావితం చేసే నిర్ణయంగా మారుతుంది. ఇప్పటి యువతలో మరో కొత్త సామాజిక ధోరణి వేగంగా పెరుగుతోంది. ఉన్నత చదువు లు, విదేశీ ఉద్యోగాలు, కెరీర్, ఆర్థిక స్థిరత్వం, స్వేచ్ఛాయుత జీవనం వంటి కారణాలతో వివాహాలను సంవత్సరాల తర బడి వాయిదా వేస్తున్నారు. వివాహం అయిన తర్వాత కూడా పిల్లలను కనడానికి చాలాకాలం వేచి చూస్తున్నారు. 'ఇంకా సమయం ఉంది' అనే భావనతో తీసుకునే నిర్ణయాలు కొన్నిసార్లు జీవితాంతం బాధను మిగులుస్తున్నాయి. నేడు దేశ వ్యాప్తంగా సంతానలేమి చికిత్సా కేంద్రాలు, ఐవీఎఫ్ కేంద్రాల సంఖ్య వేగంగా పెరుగుతోంది. దీనికి ఆధునిక వైద్యం అభివృద్ధి ఒక కారణమైతే, ఆలస్య వివాహాలు, ఆలస్య గర్భధారణలు మరో ప్రధానకారణమని వైద్యులు చెబుతున్నారు. ముఖ్యంగా మహిళల్లో 35సంవత్సరాల తర్వాత గర్భధారణ అవకాశాలు తగ్గడం, గర్భస్రావాల ప్రమాదం పెరగడం, ఇతర ఆరోగ్య సమస్యలు రావడం శాస్త్రీయంగా నిరూపితమైన అంశాలు. పురుషుల్లో కూడా వయస్సు, ఒత్తిడి, జీవనశైలి ప్రభావం సంతానోత్పత్తిపై ఉంటుందని నిపుణులు సూచిస్తున్నారు. ఆధునిక జీవనశైలి కూడా కుటుంబ జీవితాన్ని ప్రభావితం చేస్తోంది. అధిక ఒత్తిడి, నిద్రలేమి, జంక్‌ఫుడ్, వ్యాయామం, లేకపోవడం, ఊబకాయం, ధూమపానం, మద్యపానం, వాయు కాలుష్యం, డిజిటల్ జీవనశైలి, ఇవన్నీ కలిసి యువత ఆరోగ్యాన్ని, భవిష్యత్ సంతాన అవకాశాలను ప్రభావితం చేస్తున్నాయి. సమతుల్య జీవన ప్రణాళిక అవసరం కెరీర్ అవసరం. ఆర్థిక స్వావలంబన అవసరం. జీవితంలో ప్రతి దశకు ఒక ప్రాధాన్యం ఉంటుంది. చదువు, ఉద్యోగం, వివాహం, కుటుంబం వీటన్నింటి మధ్య సమతుల్యత ఉండాలి. బాల్య వివాహాలను నిర్మూలించడంలో ప్రభుత్వయంత్రాంగం మాత్రమే కాదు, గ్రామపంచాయతీలు, పాఠశాలలు, ఉపాధ్యాయులు, అంగన్ వాడీ సిబ్బంది, ఆశా కార్యకర్తలు, స్వచ్ఛంద సంస్థలు, మహిళా సంఘాలు, మీడియా, ముఖ్యంగా తల్లిదండ్రులు భాగస్వాములు కావాలి. ప్రతి బాలిక పాఠశాలలో ఉండాలి. ప్రతి యువకుడు, యువతి వివాహంపై శాస్త్రీయ అవగాహన కలిగి ఉండాలి. కుటుంబ ప్రణాళికపై సరైన సమాచారం అందుబాటులో ఉండాలి. శాస్త్ర, సాంకేతిక రంగాల్లో దేశం ఎన్నో విజయాలు సాధిస్తున్న ఈ కాలంలో, ఒకవైపు బాల్య వివాహాలు, మరోవైపు అతిగా ఆలస్యమయ్యే వివాహాలు సమాజానికి రెండు విభిన్న దిశలనుంచి సవాళ్లు విసురుతు న్నాయి. బాల్య వివాహం జీవితాన్ని దెబ్బతీస్తే, అతిగా ఆలస్యమయ్యే వివాహం కూడా అనేక సందర్భాల్లో కుటుంబ ఆశయాలను సంక్లిష్టం చేయగలదు. సమతుల్యమైన నిర్ణయాలే ఆరోగ్యకరమైన కుటుంబాలకు, బలమైన

ong-5_ong-5.qxd 7/8/2026 11:13 PM Page 1



## సుస్థిర పట్టణాభివృద్ధిపై ఎంపి మాగుంట సమావేశం

**ఒంగోలు, ప్రభాతవార్త**



ఢిల్లీలోని పార్లమెంట్ భవనంలోని మెయిన్ కమిటీ హాల్‌లో గృహ, పట్టణ వ్యవహారాల కమిటీ ఛైర్మన్ మాగుంట శ్రీనివాసులురెడ్డి అధ్యక్షతన గృహ నిర్మాణ, పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ, పర్యాటక మంత్రిత్వ శాఖ, సాంస్కృతిక మంత్రిత్వ శాఖ ప్రతినిధుల తో, ఫెడరేషన్ ఆఫ్ హోటల్ అండ్ రెస్టారెంట్ అసోసియేషన్స్ ఆఫ్ ఇండియా, సభ్యులతో పర్యాటక, ఆతిథ్య మౌలిక సదుపాయాలపై ప్రత్యేక దృష్టితో వారసత్వ నగరాలు, మతపరమైన ప్రాముఖ్యత కలిగిన నగరాల సుస్థిర పట్టణాభివృద్ధికి అంశాలపై ఏర్పాటుచేసిన సమావేశంలో కమిటీ సభ్యులు,అధికార ప్రతినిధులు పాల్గొన్నారు.

## వైసీపీ కార్యాలయంలో ఘర్షణ

**ఒంగోలు, ప్రభాతవార్త**



ప్రకాశం జిల్లా ఒంగోలులోని వైకాపా కార్యాలయంలో ఫ్యాన్ పార్టీ క్యాడర్ మధ్య ఘర్షణ చెలరేగింది. ఒకరిపై మరొకరు దాడులు చేసుకున్నారు. మహిళలు జుట్టుపట్టు కుని కొట్టుకుంటే, పురుషులు చొక్కాలు చించుకున్నారు. బుధవారం వైఎస్సార్‌సీపీ జిల్లా పార్టీ కార్యాలయంలో వైఎస్సార్ 77వ జయంతి సందర్భంగా ఆయనకు నివాళులర్పించేందుకు ఏర్పాట్లు చేశారు. వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పించే క్రమంలో కొంత మంది మహిళా కార్యకర్తల కాళ్లు తొక్కారు. కాళ్లు తొక్కుతున్నారని మహిళలు ప్రశ్నించడంతో వారిపై దాడికి పాల్పడ్డారు. దీంతో రెండు వర్గాలుగా మారిన వైకాపా క్యాడర్ పరస్పరం దాడికి పాల్పడ్డారు. దీంతో ఒక్కసారిగా పార్టీ కార్యాలయంలో గందరగోళ పరిస్థితి ఏర్పడింది. వైఎస్సార్77వ జయంతి సందర్భంగా ఒంగోలులోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో చేరుకున్నారు. వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించేందుకు కార్యకర్తలు ముందుకు రావడంతో రద్దీ ఏర్పడింది. ఈ క్రమంలో కొందరు పురుష కార్యకర్తలు తమ కాళ్లు తొక్కుతున్నారని మహిళా కార్యకర్తలు అభ్యంతరం వ్యక్తం చేసినట్లు సమాచారం. దీనిపై ఇరు వర్గాల మధ్య మొదట వాగ్వాదం చోటుచేసుకుంది. ఈ పరస్పర దాడుల్లో వైసీపీ ఎస్సీసెల్ అధ్యక్షురాలు బేరం ప్రసన్నపై మేరి, ఆమె భర్త శ్రీను దాడి చేసినట్లు ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. ప్రసన్న మాట్లాడుతూ తనపై మేరి భర్త తోయడం ఏమిటని ఆమె ప్రశ్నించింది. ఇంత మంది పురుషులు ఉన్నప్పటికి అడ్డం తీయడానికి ఏ ఒక్కరు ముందుకు రాలేదని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఆడవారు ఆడవారు ఎన్ని మాట్లాడుకున్నా ఏమి చేసిన ఇబ్బంది ఏమిలేదని, ఆమె భర్త చేయి చేసుకోవడం ఏమిటని ప్రశ్నించారు. తనకు జరిగిన ఘటనపై ఒంగోలు నగర వన్‌టౌన్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు ఆమె తెలిపారు.

## ఎస్సీ విద్యార్థులకు రూ.200తో ఐపీపీబీ ఖాతా

**ఒంగోలు కలెక్టరేట్, ప్రభాతవార్త**

ప్రకాశం, మార్కాపురం జిల్లాల్లో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం చదువుతున్న ఎస్సీ విద్యార్థులు ఖితల్లికి వందనంఖి పథకం ప్రయోజనాలు పొందేందుకు వెంటనే ఇండియన్ పోస్టల్ పేమెంట్స్ బ్యాంక్ (ఐపీపీబీ)లో బ్యాంకు ఖాతాలు ప్రారంభించుకోవాలని సాంఘిక సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ ఎన్. లక్ష్మా నాయక్ సూచించారు. రెండు జిల్లాల్లో మొత్తం 2,181 మంది ఎస్సీ విద్యార్థులకు ఇప్పటికీ బ్యాంకు ఖాతాలు లేవని అధికారులు గుర్తించినట్లు తెలిపారు. ఈ విద్యార్థులు కేవలం రూ.200తో ఐపీపీబీ ఖాతాను సులభంగా ప్రారంభించుకోవచ్చని పేర్కొన్నారు. ఖితల్లికి వందనంఖి పథకం కింద ప్రభుత్వం అందించే ఆర్థిక సహాయం నేరుగా విద్యార్థుల బ్యాంకు ఖాతాలకు జమ చేయనున్నందున ఖాతా ప్రారంభించడం తప్పనిసరి అని వివరించారు. విద్యార్థుల ఈకేవైసీ పూర్తి కాకపోతే వారి తల్లిదండ్రుల ద్వారా కూడా ఈకేవైసీ ప్రక్రియ పూర్తి చేసుకోవచ్చని సూచించారు. ఈ నెల 10వ తేదీలోగా బ్యాంకు ఖాతా ప్రారంభించడం, ఈకేవైసీ పూర్తి చేయడం వంటి ప్రక్రియలను వంద శాతం పూర్తి చేయాలని విద్యార్థులు, తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు. జిల్లా వ్యాప్తంగా సంబంధిత కళాశాలల ద్వారా అర్హులైన విద్యార్థుల వివరాలను ఇప్పటికే సేకరించి ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల ప్రయోజనాలు ఎలాంటి ఆటంకం లేకుండా అందుకోవడానికి విద్యార్థులు నిర్లక్ష్యం చేయకుండా నిర్ణీత గడువులోపు అన్ని ప్రక్రియలు పూర్తి చేయాలని డిప్యూటీ డైరెక్టర్ ఎన్. లక్ష్మా నాయక్ కోరారు.

## బీసీ హాస్టల్ కొనసాగించాలని కలెక్టరేట్ వద్ద ధర్నా

**ఒంగోలు కలెక్టరేట్, ప్రభాతవార్త**




ఒంగోలు నగరంలోని బీసీ బాలుర ప్రీమెట్రిక్ హాస్టల్‌ను పీవీఆర్ బాలుర పాఠశాల ప్రాంగణంలోనే కొనసాగించాలని డిమాండ్ చేస్తూ విద్యార్థుల తల్లిదండ్రులు, ఎస్ఎఫ్ఐ నాయకులు బుధవారం ఒంగోలు కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించారు. ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని వెంటనే పునఃసమీక్షించి హాస్టల్‌ను యథాతథంగా కొనసాగించాలని వారు కోరారు. అనంతరం జిల్లా రెవెన్యూ అధికారి (డీఆర్వో)కు వినతిపత్రం సమర్పించారు. హాస్టల్‌ను ఇతర ప్రాంతానికి తరలిస్తే విద్యార్థులకు తీవ్ర ఇబ్బందులు తలెత్తడంతో పాటు వారి విద్యాభ్యాసంపై ప్రతికూల ప్రభావం పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ముఖ్యంగా పేద, వెనుకబడిన కుటుంబాలకు చెందిన విద్యార్థులు రవాణా, వసతి సమస్యలను ఎదుర్కోవాల్సి వస్తుందని పేర్కొన్నారు. పాఠశాల, హాస్టల్ ఒకే ప్రాంగణంలో ఉండడం వల్ల విద్యార్థులకు సమయపాలన, భద్రత, విద్యాపరంగా ఎంతో ప్రయోజనం కలుగుతుందని వివరించారు. సమస్య పరిష్కారం కాకపోతే ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని ఎస్ఎఫ్ఐ నాయకులు హెచ్చరించారు. ధర్నాలో విద్యార్థులు, తల్లిదండ్రులు, ఎస్ఎఫ్ఐ నాయకులు, ప్రజాసంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## అధికారుల మౌనం వెనుక ఆంతర్యం.. వాటాలేనా..?

**- వ్యవసాయశాఖలో ఈ వ్యవహారంపై నిద్ర నటిస్తున్నారా..?**

**గుడ్లూరు, ప్రభాతవార్త**

గుడ్లూరు మండలంలో నకిలీ సర్టిఫికేట్లతో రెండు ఉద్యోగాలు చేస్తూ ఆ శాఖలో అధికారులతో కుమ్మక్కై తన ప్రతిభతో అందరి కళ్ళు కప్పి ఉద్యోగం చేస్తున్న ఘనుడిపై చర్యలు తీసుకోకుండా మౌనంగా ఉన్న అధికారుల మౌనం మండలంలో చర్చనీయాంశంగా మారింది. తిలా పాపం తలా పిడికెడు అన్న చందంగా సదరు ఉద్యోగి జీతంలో ఇతరత్ర లావాదేవీలలో వారికి ముడుపులు అందుతున్నాయా అందుకే మౌనం వహిస్తున్నారా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ విషయమై జిల్లా కలెక్టర్‌కు గ్రీవెన్స్ ద్వారా ఆన్‌లైన్ ద్వారా ఫిర్యాదులు అందినా స్పందన లేకపోవడం ఇక గ్రీవెన్స్ ద్వారా అందే ఫిర్యాదులపై చర్యలు బుట్టదాఖలు అవుతాయా లేక చర్యలు ఉంటాయా అనే మీమాంస తలెత్తుతోంది. ఈ విషయమై ఇప్పటికే ప్రభుత్వం దృష్టికి ఓ బాధితుడు ఫిర్యాదు చేసినట్టు తెలుస్తోంది. ఇప్పటికైనా నకిలీ సర్టిఫికేట్లతో ఇటు ప్రభుత్వ ఉద్యోగం, అటు ప్రైవేటు ఉద్యోగం చేస్తున్న ఘనుడుపై చర్యలు తీసుకుంటారో లేక మొద్దు నిద్ర నటిస్తూ కాలం ఎన్ని రోజులు వెళ్లదీస్తారో వేచి చూడాల్సిందే.

## ఘనంగా వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు

**కొత్తపట్నం, జూలై 8, ప్రభాతవార్త**



మండల కేంద్రంలో వైయస్ రాజశేఖర్ రెడ్డి 77వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. గత పది రోజుల నుండి నిర్వహించిన టెన్నిస్ బాల్ రాష్ట్రస్థాయి క్రికెట్ టోర్నమెంట్ను నిర్వహించడం జరిగింది. దానిలో పదమ బహుమతి 50,000 నెల్లూర్ ఆర్ఆర్‌టీం గెలుపొందిగా, రెండో బహుమతి 30,000 సచిన్ ఫ్రెండ్స్ కొత్తపట్నం, మూడో బహుమతి 20000 జడ 11 ఒంగోలు, 4వ బహుమతి 10000 దీక్షత్ లెవెన్ ఒంగోలు గెలుపొందిన వారందరికీ బహుమతులు ప్రధానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో ఒంగోలు నియోజకవర్గ ఇన్చార్జ్ చుండూరు రవిబాబు మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో అనేక పథకాలు పెట్టి ముఖ్యమంత్రి స్థాయిలో కీర్తి ప్రతిష్టల పొందిన ఏకైక ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అని తెలియజేశారు. పేద ప్రజలకు అనేక రకాల సంక్షేమ పథకాలు పెట్టి చరిత్రలో చిరస్థాయిగా నిలిచారని తెలియజేశారు. విద్యార్థులకు ఫీజు రీయింబర్స్మెంట్, వైద్య రంగంలో వైయస్సార్ ఆరోగ్యశ్రీ ,వ్యవసాయ రంగంలో డ్యాములు నిర్మించి వ్యవసాయ రంగాన్ని ముందుకు తీసుకెళ్లిన ఘనత రాజశేఖర్ రెడ్డి అని తెలియజేశారు. ఎంపీపీ లంకపోతు అంజిరెడ్డి మాట్లాడుతూ మండలంలో అనేక రకాల సమస్యలు ఉన్నాయని వాటిపై ఏమాత్రం ప్రభుత్వం శ్రద్ధ వహించడం లేదని తెలియజేశారు. ల్యాండ్ పూలింగ్ ద్వారా గుండమాల నుండి కొత్తపట్నం వరకు వేల ఎకరాలు ప్రభుత్వ సేకరించి వ్యాపారానికి నాంది పలుకుతుందని తెలియజేశారు. రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు 40 కేజీల కేకులు కట్ చేసి ఆయన జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఒంగోలు నగర అధ్యక్షులు కటారి శంకర్, బిసి నాయకులు రామ్మోహన్ గౌడ్, మహిళా నాయకురాలు రమాదేవి, కొత్తపట్నం గ్రామ అధ్యక్షుడు తంబి వెంకటేష్ తదిరులు పాల్గొన్నారు.




## ట్రావెల్స్ బస్సు ఢీకొని ఇరువురు డ్రైవర్లు మృతి

**సంతనూతలపాడు, (మద్దిపాడు) జూలై 8, ప్రభాతవార్త**

మద్దిపాడు మండలం ఏడు గుండ్లపాడు హైవే సమీపంలో మంగళవారం అర్ధరాత్రి పైబడిన వేళల్లో హైదరాబాదు నుండి తిరుపతి వెళుతున్న కావేరి ట్రావెల్స్ బస్సు రహదారిపై వాదులాడుకుంటున్న ఇరువురు డ్రైవర్లను ఢీకొట్టడంతో వారు మృతి చెందారు. ఈ ప్రమాదంలో ఒకరు అక్కడికక్కడే మృతి చెందగా, మరొకరు ఒంగోలు రిమ్స్ హాస్పిటల్ లో చికిత్స పొందుతూ మృతి చెందారు. ఈ ప్రమాదంల్లో లారీ డ్రైవర్ అరుచామి మురుగేష్ గౌండర్ అక్కడికక్కడే మృతి చెందారు. తీవ్ర గాయాలైన కే వెంకట సుబ్రమణ్య ప్రసాద్ ఒంగోలు రిమ్స్ హాస్పిటల్ లో చికిత్స పొందుతూ బుధవారం ఉదయం మృతి చెందారు. విజయవాడ నుండి చెన్నై ఒక లారీ, ఒరిస్సా నుండి తమిళనాడు వెళ్తున్న రైస్ లారీ క్రాస్ చేస్తున్న సమయంలో వీరికి వివాదం పడ్డది. తదుపరి ఇరువురు లారీ డ్రైవర్లు లారీలను రహదారిపై నిలిపి గొడవకు దిగారు. ఇంతలో వెనుకగా హైదరాబాద్ నుండి తిరుపతి వెళుతున్న కావేరి ట్రావెల్స్ బస్సు వేగంగా వస్తూ ముందు వైపు ఉన్న లారీని క్రాస్ చేసి రహదారిపై గొడవ పడుతున్న ఇద్దరు డ్రైవర్లను ఢీకొట్టడంతో ప్రమాదం సంభవించినది. మద్దిపాడు సబ్ ఇన్స్పెక్టర్ జి. వెంకట సూర్య ప్రమాద సంఘటన పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# పొగాకు కొనుగోళ్లు వేగవంతం చేయాలి: సీఎం ఆదేశం

*- కనీస మద్దతు ధర రూ.200 కంటే తగ్గొద్దు*
*- కొనుగోళ్లలో జాప్యం చేస్తే కంపెనీలపై కఠిన చర్యలు*
*- మంత్రులు ఆనం, గొట్టిపాటి, డోలా స్వామి, జిల్లా ప్రజాప్రతినిధులకు సీఎం దిశానిర్దేశం*

**ఒంగోలు కలెక్టరేట్, ప్రభాతవార్త**



రాష్ట్రంలో పొగాకు రైతులకు కనీస మద్దతు ధర కిలోకు రూ.200 కంటే తగ్గకుండా కొనుగోళ్లు జరపాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పొగాకు కంపెనీలను ఆదేశించారు. రైతుల్లో నమ్మకం, ధైర్యం కల్పించేలా వెంటనే పెద్దఎత్తున కొనుగోళ్లు చేపట్టి వేలం ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. ట్రేడర్లు కొనుగోళ్లు తగ్గించడం సరికాదని, కర్ణాటకలో తలెత్తని సమస్య ఆంధ్రప్రదేశ్‌లో ఎందుకు ఏర్పడిందని ప్రశ్నించారు. రైతులను ఇబ్బందులకు గురిచేసే విధంగా వ్యవహరిస్తే కంపెనీలు తమ గుడ్‌విల్‌ను కోల్పోవడంతో పాటు ప్రభుత్వ చర్యలను కూడా ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. రైతులు ప్రత్యామ్నాయ పంటల వైపు మళ్లితే భవిష్యత్తులో పరిశ్రమలకే ముడి సరుకు కొరత ఏర్పడి తీవ్ర ప్రభావం పడుతుందని పేర్కొన్నారు. సచివాలయంలో బుధవారం నిర్వహించిన సమీక్షలో మొత్తం 28 కంపెనీలు సమర్పించిన ఇండెంట్ వివరాలు, ఇప్పటివరకు జరిగిన కొనుగోళ్ల పురోగతిని సీఎం పరిశీలించారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన కనీస మద్దతు ధరను కచ్చితంగా అమలు చేయాలని, ఇండెంట్ ఇచ్చిన మేరకు పూర్తిస్థాయిలో కొనుగోళ్లు జరిపి రైతులకు న్యాయం చేయాలని ఆదేశించారు. ముఖ్యంగా ఐటీసీ లిమిటెడ్, గాడ్‌ఫ్రే ఫిలిప్స్ (ఐ) లిమిటెడ్, వీఎస్టీ ఇండస్ట్రీస్ వంటి ప్రధాన కంపెనీలు 95.50 మిలియన్ కేజీల కొనుగోళ్లకు ఇండెంట్ ఇచ్చి ఇప్పటివరకు కేవలం 17.6 మిలియన్ కేజీలు మాత్రమే కొనుగోలు చేయడాన్ని తీవ్రంగా తప్పుబట్టారు. రైతులు తీసుకొచ్చిన ప్రతి పొగాకు బేళ్లను నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా వేగంగా పరిశీలించి కొనుగోలు ప్రక్రియ ఆలస్యం కాకుండా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. కొనుగోళ్లలో సమన్వయం లోపించకుండా కంపెనీలు, అధికారులు పరస్పరం సహకరించాలని సూచించారు. రైతుల శ్రమకు తగిన ప్రతిఫలం అందేలా ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. మరోవైపు రైతులు డిమాండ్‌కు మించి పొగాకు సాగు చేయడం వల్ల ఉత్పత్తి అధికంగా వచ్చిందని ట్రేడర్లు సీఎంకు వివరించారు. ఇప్పటికే అవసరానికి మించి కొనుగోళ్లు చేశామని, అంతర్జాతీయ మార్కెట్లో ఎగుమతులు తగ్గడంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. అధికారులు కూడా కంపెనీలు 142 మిలియన్ కేజీలకు మాత్రమే ఇండెంట్ ఇవ్వగా రైతులు 232 మిలియన్ కేజీల పొగాకు ఉత్పత్తి చేశారని, దీంతో ధరలు తగ్గడం, కొనుగోళ్లు మందగించడం జరిగిందని వివరించారు. మార్కెట్ పరిస్థితులు క్లిష్టంగా ఉన్నప్పటికీ రైతులకు నష్టం కలగకుండా సాధ్యమైనంత వేగంగా కొనుగోళ్లు కొనసాగిస్తామని కంపెనీల ప్రతినిధులు హామీ ఇచ్చారు. రైతుల ప్రయోజనాలే ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యమని, అవసరమైతే మరోసారి సమీక్ష నిర్వహించి పరిస్థితులను ఎప్పటికప్పుడు పరిశీలిస్తామని సీఎం తెలిపారు. జిల్లాల వారీగా కొనుగోళ్ల పురోగతిపై ప్రత్యేక నివేదికలు సమర్పించాలని అధికారులను ఆదేశించారు. రైతుల నుంచి వచ్చే ప్రతి సమస్యకు తక్షణ పరిష్కారం చూపాలని, కొనుగోలు కేంద్రాల్లో ఎలాంటి అవకతవకలకు తావులేకుండా కఠిన పర్యవేక్షణ కొనసాగించాలని స్పష్టం చేశారు.ఈ సమీక్షలో మంత్రులు అచ్చెన్నాయుడు, ఆనం రామనారాయణరెడ్డి, గొట్టిపాటి రవికుమార్, డోలా బాలవీరాంజనేయ స్వామి, ఉమ్మడి ప్రకాశం జిల్లా ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

## వైఎస్సార్‌కు ఘన నివాళి - పలువురు ప్రజాప్రతినిధుల నివాళి

**ఒంగోలు, ప్రభాతవార్త**



దివంగత మహానేత, రైతు బాంధవుడు పేదల పెన్నిధి మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి 77వ జయంతిని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఒంగోలులోని వైకాపా కార్యాలయంలో వైఎస్సార్ విగ్రహానికి డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి, మాజీ మంత్రి మేరుగ నాగార్జున, జడ్పీచైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, ఒంగోలు నియోజకవర్గ ఇన్‌చార్జి చుండూరి రవిబాబు, మాజీఎమ్మెల్యేలు, వైఎస్సార్‌సీపీ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం 77 కిలోల కేక్‌ను కట్ చేసి వైఎస్సార్‌సీపీ నాయకులకు, కార్యకర్తలకు పెట్టారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షులు, దర్శి ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి తన జీవితాన్ని ప్రజాసేవకే అంకితం చేశారన్నారు. రైతుల సంక్షేమం కోసం ఉచిత విద్యుత్, జలయజ్ఞం వంటి చారిత్రాత్మక పథకాలను అమలు చేసి వ్యవసాయ రంగానికి కొత్త ఊపిరి పోశారని పేర్కొన్నారు. అలాగే ఆరోగ్యశ్రీ, 108, 104, అంబులెన్స్ సేవలు, ఫీజురియింబర్స్‌మెంట్, ఇందిరమ్మ గృహాలు, వంటి అనేక సంక్షేమ పథకాల ద్వారా కోట్లాది మంది పేద కుటుంబాలకు భరోసా కల్పించిన మహానేతగా ఆయన చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు. వైఎస్సార్ చేపట్టిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు నేటికి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయాయన్నారు. కార్యక్రమంలో ఒంగోలు పార్లమెంట్ పరిశీలకులు బత్తుల బ్రహ్మానందరెడ్డి, మాజీ ఎమ్మెల్యే కే.ఆదెన్న, పలువురు మాజీ కార్పొరేటర్లు, మహిళా నాయకురాళ్లు, వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

## మరు భూమిపై మమకారం.. స్వర్గపురికి అదనపు హంగులు

**- సొంత నిధులు వెచ్చించనున్న దూళిపాళ్ల కృష్ణమూర్తి**

**బల్లికురవ జులై 3( ప్రభాతవార్త)**



ఈ చోటనే సత్కవీంద్రుని కమ్మని కలము నిప్పుల లోన కరిగిపోయే, భూములేలిన రాజన్యుల రాజ ముద్రికలు అంతరించిపోయే, లేత ఇల్లాలి నల్లపూసల సౌరు గంగలో కలిసిపోయే.. అన్న గుర్రం జాషువా కలం నుండి జాలువారి, సత్య హరిశ్చంద్రుని నోటి పలుకుల ద్వారా తెలుగు రాష్ట్ర ప్రజలను సమ్మోహితులను చేసిన అక్షరాలు కదిలించాయో, జన్మభూమిపై మమకారం, అమరావతి సృష్టికర్త చంద్రబాబు ఆశయ స్ఫూర్తి కదిలించిందో తెలియదు కానీ తెలియదు కానీ నక్క బొక్కలపాడు గ్రామానికి చెందిన ధూళిపాళ్ల కృష్ణమూర్తి సొంత నిధులతో స్వర్గపురికి సకల సౌకర్యాలు సమకూర్చేందుకు ముందు కొచ్చాడు. బుధవారం పనులకు శ్రీకారం చుట్టారు. ఇటీవల ఆయన తండ్రి వెంకటేశ్వర్లు మరణించారు. ఆయన అంత్యక్రియల సమయంలో కృష్ణమూర్తికి మరుభూమి అభివృద్ధి గుర్తుకురావడం, క్షణాల్లో కార్య రూపం దాల్చటం జరిగిపోయింది. లక్షలాది రూపాయలు గ్రానైట్ సీనరీ రూపంలో గ్రామపంచా యతీకి ఆదాయం సమకూరుతున్న, గ్రామానికి చెందిన మూల నిధులు ములుగుతున్న స్థానిక నేతలకు స్వర్గపురి దౌర్భాగ్యస్థితి గుర్తుకు రాలేదు.. వ్యాపార నిమిత్తం విజయవాడలో స్థిరపడిన కృష్ణమూర్తి చొరవతో పనులు ఆరంభించారు. చిల్ల చెట్లను తొలగించటం, ప్రాంగణంలో మేరకు తోలి అభివృద్ధి పరచటం, స్నానపు గదుల నిర్మాణాలు, పచ్చదనానికి చిరునామాగా స్వర్గపురిని హరిత ధామంగా మార్చనున్నట్లు ఆయన వివరించారు. త్వరలో వైకుంఠధామం స్వర్గపురికి చిరునామాగా మారనుంది.

## మిస్సింగ్ కేసు విషాదాంతం..

**- చెరువులో బాలుడి మృతదేహం**

**ఒంగోలు క్రైమ్, ప్రభాతవార్త**



ప్రకాశం జిల్లా ఒంగోలు సమీపంలోని చెరువు కొమ్ముపాలెంలో ఆరేళ్ల బాలుడు రిచర్డ్ రేయన్స్ మిస్సింగ్ కేసు విషాదాంతమైంది. మంగళవారం మధ్యాహ్నం నుంచి కనిపించకుండా పోయిన బాలుడు బుధవారం ఉదయం గ్రామ సమీపంలోని చెరువులో మృతదేహంగా కనిపించాడు. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే సంఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని వెలికితీసి పోస్టుమార్టం నిమిత్తం ఒంగోలు రిమ్స్ ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటనతో గ్రామంలో తీవ్ర విషాదం నెలకొంది. మృతుడు స్థానిక నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ కుమారుడిగా గుర్తించారు. కుటుంబ సభ్యులు పనుల్లో నిమగ్నమై ఉండగా ఇంటి గేటు తెరిచి ఉండటంతో బాలుడు బయటకు వెళ్లినట్లు ప్రాథమికంగా గుర్తించారు. అనంతరం సమీపంలోని దుకాణాల వద్ద బాలుడిని కొందరు గ్రామస్తులు చూసినప్పటికీ, ఆ తర్వాత నుంచి అతడి ఆచూకీ లభించలేదు. విషయం తెలుసుకున్న వెంటనే జిల్లా ఎస్పీ వి. హర్షవర్ధన్ రాజు ఆధ్వర్యంలో సుమారు 20 ప్రత్యేక పోలీసు బృందాలను ఏర్పాటు చేసి అన్ని దిశల్లో విస్తృతంగా గాలింపు చర్యలు చేపట్టారు. డ్రోన్లు, సీసీ కెమెరాల ఫుటేజ్ పరిశీలనతో పాటు గ్రామస్తుల సహకారంతో రాత్రంతా గాలింపు కొనసాగించారు. చెరువులు, కాలువలు, ఖాళీ ప్రదేశాలు, వ్యవసాయ పొలాలు, పరిసర ప్రాంతాలను క్షుణ్ణంగా తనిఖీ చేసినప్పటికీ తొలుత ఎలాంటి ఆచూకీ లభించలేదు. గాలింపు చర్యల్లో అగ్నిమాపక సిబ్బంది, రెవెన్యూ అధికారులు, స్థానిక యువకులు కూడా పోలీసులకు సహకరించారు. బుధవారం ఉదయం గ్రామ చెరువులో బాలుడి మృతదేహాన్ని గుర్తించి బయటకు తీశారు. సంఘటన స్థలాన్ని జిల్లా ఎస్పీ పరిశీలించి దర్యాప్తును వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఒంగోలు రిమ్స్ ఆస్పత్రికి తరలించి అనంతరం కుటుంబ సభ్యులకు అప్పగించేందుకు చర్యలు చేపట్టారు. పోస్టుమార్టం నివేదిక వచ్చిన తర్వాత మృతికి గల ఖచ్చితమైన కారణాలు వెల్లడయ్యే అవకాశం ఉందని పోలీసులు తెలిపారు. సంఘటనపై ఫోరెన్సిక్ నిపుణుల అభిప్రాయాలను కూడా సేకరించే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. బాలుడు చెరువులోకి ఎలా వెళ్లాడనే అంశంపై పోలీసులు ప్రత్యేకంగా దృష్టి సారించారు. చిన్నారి మృతి పట్ల స్థానికులు సంతాపం వ్యక్తం చేస్తూ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తును కొనసాగిస్తున్నారు.

## ఒంగోలు టీడీపీ కార్యాలయ నిర్మాణ పనులు పరిశీలించిన ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి

**ఒంగోలు కలెక్టరేట్, ప్రభాతవార్త**



ఒంగోలు నగరంలో నిర్మాణంలో ఉన్న టిడిపి నూతన కార్యాలయ భవన నిర్మాణ పనులను ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహా రెడ్డి బుధవారం పరిశీలించారు. నిర్మాణ స్థలాన్ని సందర్శించిన ఆయన పనుల పురోగతిపై అధికారులతో, నిర్మాణ బాధ్యులతో సమీక్ష నిర్వహించారు. ప్రస్తుతం జరుగుతున్న పనుల స్థితిగతులను అడిగి తెలుసుకుని నిర్మాణాన్ని వేగవంతం చేయాలని సూచించారు. భవనానికి వచ్చే ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని వసతులు కల్పించాలని సూచించారు. నిర్మాణ పనులు చేపడుతున్న కాంట్రాక్టర్లు నిర్ణీత ప్రణాళిక ప్రకారం పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. నిర్మాణం పూర్తయిన అనంతరం పార్టీ కార్యక్రమాలు సమర్థవంతంగా నిర్వహించేలా అన్ని ఏర్పాట్లు ఉండాలని అన్నారు. నిర్ణీత గడువులోగా నిర్మాణాన్ని పూర్తిచేసి త్వరలోనే నూతన కార్యాలయాన్ని అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు. ఈ సందర్భంగా పార్టీనాయకులు, నిర్మాణ బాధ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సంక్షేమ హాస్టళ్లపై నిర్లక్ష్యం సహించం: కలెక్టర్

**ఒంగోలు కలెక్టరేట్, ప్రభాతవార్త**




ప్రభుత్వ సంక్షేమ హాస్టళ్లలో నివసిస్తున్న విద్యార్థుల విద్య, ఆరోగ్యం, సంక్షేమం విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం సహించబోమని జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు స్పష్టం చేశారు. విద్యార్థులను తమ సొంత బిడ్డలుగా భావించి వారి సర్వతోముఖాభివృద్ధికి అధికారులు, సిబ్బంది కృషి చేయాలని సూచించారు. బుధవారం ప్రకాశం భవనంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, దివ్యాంగ, సాంఘిక సంక్షేమ రెసిడెన్షియల్ విద్యాసంస్థల అధికారులు, సిబ్బందితో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో ఆయన పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. గత విద్యా సంవత్సరంలో పదో తరగతి ఫలితాల పురోగతిని సమీక్షించిన కలెక్టర్, ఈ ఏడాది మరింత మెరుగైన ఫలితాలు సాధించేందుకు ఇప్పటి నుంచే కార్యాచరణ ప్రారంభించాలని సూచించారు. గతంలో అమలు చేసిన ఖివన్ ఆఫీసర్ వన్ ఇన్స్టిట్యూట్ఖి కార్యక్రమం మంచి ఫలితాలు ఇచ్చిందని, అదే స్ఫూర్తితో ఈ ఏడాది కూడా ప్రతి విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని తెలిపారు. హాస్టళ్ల నిర్వహణపై ప్రభుత్వం నిర్వహిస్తున్న ఐవీఆర్ఎస్ ఫోన్ సర్వేలో కనీసం 90 శాతం సానుకూల అభిప్రాయం వచ్చేలా పనిచేయాలని, విద్యార్థుల తల్లిదండ్రులతో నిరంతరం సంప్రదింపులు కొనసాగించి వారి పిల్లల విద్యా, ఆరోగ్య పురోగతిని తెలియజేయాలని ఆదేశించారు. విద్యార్థులకు నాణ్యమైన ఆహారం, పరిశుభ్రమైన వాతావరణం, సురక్షితమైన వసతి కల్పించడంలో ఎలాంటి లోపాలు ఉండకూడదన్నారు. ప్రతి హాస్టల్‌లో పరిశుభ్రత, తాగునీటి సౌకర్యం, మరుగుదొడ్ల నిర్వహణను అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. విద్యార్థుల హాజరు, చదువుపై ప్రత్యేక దృష్టి సారించి వెనుకబడిన వారికి అదనపు బోధన అందించాలని ఆదేశించారు. హాస్టళ్లలో ప్రవేశాలు పెంచేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యం ఇవ్వడంతో పాటు దాతల సహకారం కూడా వినియోగించుకోవాలని సూచించారు. విద్యార్థుల ఫిర్యాదులు, సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించే విధంగా హాస్టల్ వార్డెన్లు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని పేర్కొన్నారు. కొన్నిచోట్ల వంట మనుషుల కొరత ఉందని అధికారులు కలెక్టర్ దృష్టికి తీసుకురాగా, సమస్య పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. అలాగే ఉన్నతాధికారులు తరచూ క్షేత్రస్థాయిలో పర్యటించి హాస్టళ్ల పనితీరు, విద్యార్థుల పరిస్థితులను ప్రత్యక్షంగా పరిశీలించాలని సూచించారు. ప్రతి నెలా సమీక్ష సమావేశాలు నిర్వహించి హాస్టళ్ల పనితీరును అంచనా వేస్తామని, నిర్లక్ష్యంగా వ్యవహరించే అధికారులపై చర్యలు తప్పవని హెచ్చరించారు. విద్యార్థుల భవిష్యత్తు తీర్చిదిద్దడంలో సంక్షేమ శాఖల పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్న కలెక్టర్, అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి లక్ష్మానాయక్, గిరిజన సంక్షేమ అధికారి వరలక్ష్మి, బీసీ సంక్షేమ అధికారి నిర్మల జ్యోతి, దివ్యాంగుల సంక్షేమ శాఖ అధికారులు, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్లు, రెసిడెన్షియల్ పాఠశాలల ప్రిన్సిపాళ్లు తదితరులు పాల్గొన్నారు.

6:6.qxd 7/8/2026 11:15 PM Page 1



## పొదిలిలో ఘనంగా దివంగత మాజీ సీఎం వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జయంతి



**పొదిలి,జులై 8, ప్రభాతవార్త**
పొదిలిపట్టణంలోని పెద్దబస్టాండ్, విశ్వనాథపురం, చిన్న బస్టాండ్ సెంటర్లలో దివంగత మాజీ సీఎం డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 77వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆయా ప్రాంతాల్లోని వైఎస్ విగ్రహాలకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పూలమాలలు వేసిఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పాలన అందించిన మహానేత అని ఆయన సేవలను కొనియాడారు. ఆయన ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు గోలమారి చెన్నారెడ్డి, కళ్ళం సుబ్బారెడ్డి, జి.శ్రీను, సింగారెడ్డి వెంకటేశ్వరరెడ్డి, యక్కలి శేషగిరిరావు, మస్తాన్‌వలి, ముల్ల జాకిర్, కొత్తూరి శ్రీను, ముల్ల జిందాభాషా,రియాజ్, షాహిద్,వెంకట్రావు,యశోద, జావిద్, న్యాయవాది ధర్నాశి రామారావు, అభిమానులు, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా దివంగత మాజీ సీఎం వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జయంతి వేడుకలు



**కొనకనమిట్ల, జులై 8, ప్రభాతవార్త**
మండల కేంద్రంలో కొనకనమిట్ల, చిన్నారికట్ల, పాతపాడు, మర్రిపాలెం గ్రామాలతో పాటు పలు గ్రామాల్లో దివంగత మాజీ సీఎం వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 77వ జయంతి వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. కొనకనమిట్ల, చిన్నారికట్ల జంక్షన్‌లలో కంభం మాజీ ఎమ్మెల్యే ఉడుముల శ్రీనివాసులరెడ్డి నాయకులతో కలిసి కేక్ కట్ చేసి పంచిపెట్టారు. తొలుత వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పులిహోర పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే ఉడుముల మాట్లాడుతూ సీఎంగా వైఎస్ రాజశేఖర్‌రెడ్డి అన్ని వర్గాల ప్రజల హృదయాలలో చరగని ముద్ర వేసుకున్నారని, ఆయన పాలన లో ముఖ్యంగా పేద వర్గాలకు సంక్షేమ ఫలాలు అందాయని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మండల వైసీపీ కన్వీనర్ మోరాశంకర్‌రెడ్డి, ఎంపీపీ మోరబోయిన మురళీకృష్ణ, జడ్పీటీసీ అక్కిదాసరి ఏడుకొండలు, నాయకులు యక్కంటి తిరుపతిరెడ్డి, పునుగోటి కొండారెడ్డి, మెట్టు అల్లూరిరెడ్డి, పి.వెంకటేశ్వరరెడ్డి, పోలిరెడ్డి, చిరుగూరి కోటేశ్వరరావు, పాలూరి వెంకటేశ్వర్లు, యువ నాయకులు పాల్గొన్నారు.

# ప్రజా నాయకుడు వైఎస్సార్

**- కాంగ్రెస్ ఇన్‌చార్జి పసుమర్తి సుధాకర్**



**నాగులుప్పలపాడు, జులై 8, ప్రభాతవార్త**
దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి సంక్షేమ రాజ్యాన్ని అందించి ప్రజానాయకుడిగా ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచారని సంతనూతలపాడు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి పసుమర్తి సుధాకర్ అన్నారు. బుధవారం నాగులుప్పలపాడులో జరిగిన దివంగత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 77వ జయంతి కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రజారంజక పాలన అందించిందని ఆ హయాంలోనే రాజశేఖర్‌రెడ్డి ఆరోగ్యశ్రీ ద్వారా ఉచిత వైద్య, ఉచిత విద్యుత్ అందించి ప్రజా పాలన అందించారని గుర్తు చేసుకున్నారు. రాబోయే రోజుల్లో రాహుల్ గాంధీని దేశ ప్రధానిగా చేసే విధంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలారెడ్డి నాయకత్వంలో గ్రామ గ్రామాన కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసి ప్రజా పక్షాన ముందుకు సాగాలని సుధాకర్ పిలుపునిచ్చారు. తొలుత స్థానిక బస్టాండ్ కూడలి ప్రాంతంలోని వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలదండలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు స్వర్ణ కృష్ణయ్య, నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షులు అనపర్తి రాము, మండల ఉపాధ్యక్షులు కందుల కృష్ణబాబు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పున్నయ్య, ఏసోబు శ్యాము, శ్రీనివాసరావు తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎరువుల దుకాణాలు తనిఖీ చేసిన స్క్వాడ్ బృందం





**గుడ్లూరు, జులై 8, ప్రభాతవార్త**
గుడ్లూరు మండలంలో ఇన్‌ఫుట్ డీలర్స్ వద్ద ఏప్రిల్ నుండి జూన్ వరకు జరిగిన యూరియా, డీఏపీ అమ్మకాలను ఇంటర్నల్ స్క్వాడ్ ఆత్మ డీపీడీ బి.మాలకొండయ్య ఏడీఏ కందుకూరు ఎస్‌కే అబ్దుల్ రహీం బుధవారం తనిఖీ చేశారు.ఈ తనిఖీలో భాగంగా శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర ఫెర్టిలైజర్స్, హిమబిందు ఫెర్టిలైజర్స్ షాపు నందు అమ్మకాలను, రైతువారి బిల్లులు, స్టాక్ రిజిస్టర్స్ పరిశీలించారు. కొత్తగా వచ్చిన రూల్స్ ప్రకారం డీలర్స్ అందరూ యూరియా, డీఏపీ అమ్మకాలను తప్పనిసరిగా ఏపీ ఎయిమ్స్ 2 ఓ యాప్, ఈ పాస్ మెషిన్ ద్వారా మాత్రమే చేయాలి. రెండు అమ్మకాలు ఒకే విధంగా ఉండాలి, టాలీ అవ్వాలి, ఆ విధంగా కాని యెడల శాఖాపరమైన చర్యలకు బాధ్యులు అవుతారు అని హెచ్చరించారు. కావున మండలం నందలి డీలర్స్ అందరూ తప్పనిసరిగా నియమాలు పాటించాలని హెచ్చరించి మండల వ్యవసాయాధికారి గుడ్లూరు వారికి ఆదేశాలను జారీ చేశారు.

## ఘనంగా వైఎస్సార్ 77వ జయంతి వేడుకలు



**హనుమంతునిపాడు, జులై 8, ప్రభాతవార్త**
మండల కేంద్రమైన హనుమంతునిపాడు గ్రామంలో బుధవారం దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 77వ జయంతి వేడుకలు కనిగిరి నియోజకవర్గం వైసీపీ ఇన్‌చార్జి దద్దాల నారాయణ ఆధ్వర్యంలో మండల అధ్యక్షులు యక్కంటి శ్రీనివాసరెడ్డి అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు సీనియర్ నాయకులు, మాజీ ఎంపీపీ గాయం బలరామిరెడ్డి, నియోజకవర్గ పంచాయతీ రాజ్ విభాగం అధ్యక్షుడు సానికొమ్ము మధుసూదన్‌రెడ్డి, జిల్లా రైతు విభాగం ప్రధాన కార్యదర్శి శ్యామల సాంబిరెడ్డి, నియోజకవర్గ బూత్ కమిటీ అధ్యక్షుడు కస్తాల బాలాజీ, వైస్ ఎంపీపీలు కొడవలి బెంజిమెన్, కోళా, సాల్మన్ రాజు, మండల ప్రచార కమిటీ కాళియ నారాయణ, టి.రాజారెడ్డి, జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి సానికొమ్ము వెంకటేశ్వర్‌రెడ్డి, ఉమ్మనపల్లి కన్వీనర్ తెల్లగుండ్ల వెంకట్రావు, కొండారెడ్డిపల్లి కన్వీనర్ కొండపురెడ్డి వెంకటేశ్వర్‌రెడ్డి, పెద్దగొల్లపల్లి కన్వీనర్ వేంపాటి వెలుగొండారెడ్డి, హాజీపురం కన్వీనర్ చిట్యాల నాగార్జునరెడ్డి, గాయం వారిపల్లి కన్వీనర్ హిట్టెం కృష్ణ, దాసరపల్లి కన్వీనర్ మోరబోయిన నాగరాజు, వల్లెపోటు శ్రీనివాసరెడ్డి, కొండారెడ్డిపల్లి మాజీ సర్పంచ్ చెన్ని కలకూరి, మండల ఐటీ విభాగం శేఖరేనినాని వెంకట కాశయ్య, పాపబత్తిన బాలస్వామి, మాజీ సర్పంచ్ కత్తి రామారావు, ఎస్‌కే మౌలాలి, వేసపోగు సుందరం, వడ్డమూడి చిన బాబు, యక్కంటి జగన్‌మోహన్‌రెడ్డి, తాళ్లపల్లి లక్ష్మణ్, ఎస్‌కే కాశిం, ఉస్తేల పెద్దన్న, దొడ్డ వెంకటేశ్వర్‌రెడ్డి, కకాని లక్ష్మయ్య, బత్తుల చిన్న కొండయ్య, గోప దేశే వెన్న, సిరిగిరి కొండలరావు, మల్లెల దుర్గ ప్రసాద్‌రెడ్డి, కొడమల్ల చిట్టిబాబు, మస్తాన్, ఎలుక శ్రీను, కత్తి జార్జ్, జటికే నాని, మల్లెల కొండయ్య, వేసపోగు శ్రీను, ఉస్తేల చక్రవర్తి, భూతపాటి దేవయ్య, గుంటూరి రామయ్య, వేసపోగు శ్రీను, పాపారావు ఉస్తేల, గుడిమెట్ల జాన్ కెనడి, మాజీ సర్పంచ్ గాలం రామకృష్ణ, కరుణ్, మాలకొండయ్య, రాజారావు, చిన్న వెన్నయ్య, కలుకూరి నారాయణ, భీమవరపు చెన్నయ్య, చిన్న కాశిం, నాగూర్, వణుకూరి రామిరెడ్డి, యక్కంటి జగన్‌మోహన్‌రెడ్డి, షింక్ ఖాజా బోయాజ్, ధారా నరసింహా, పెరుగు మునలయ్య, తానికొండల తిరుపతిరెడ్డి, శ్యామల శివారెడ్డి, షేక్ మహబూబ్ భాషా, జెన్నీ, జయపాల్, వేసపోగు నాని, వేసపోగు సుందరం, కంచే మహేష్, తుళ్లూరు యలారి, ఉస్తేల కాంతారావు, ఎదవల్లి సైదులు, నాగూర్ మీరా, కాశిం, చెన్నయ్య తదితర నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## సింగపూర్ కో- ఆర్డినేటర్‌గా సురేంద్ర



**కందుకూరు జులై 8, ప్రభాతవార్త**
ప్రకాశం జిల్లా కందుకూరు పట్టణానికి చెందిన చేజోలు సురేంద్రను తెలుగుదేశంపార్టీ తరఫున సింగపూర్ దేశానికి కో-ఆర్డినేటర్‌గా నియమించారు. ఈయన గత కొన్ని సంవత్సరాలుగా తెదేపా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటున్నారు. ఉద్యోగరీత్యా సింగపూర్‌లో సాఫ్ట్‌వేర్‌గా పనిచేస్తున్నారు. దీంతో సింగపూర్ వెళ్లిన ప్రవాసాంధ్రులకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తున్నారు. ఈ నేపధ్యంలో ఇటీవల తెదేపా అధినాయకత్వం దేశవిదేశాల్లో ప్రవాసాంధ్రుల సంక్షేమం దృష్ట్యా ఏపీఎన్ఆర్టీ కోఆర్డినేటర్లను నియమించడంలో భాగంగా సురేంద్రను సింగపూర్ కోఆర్డినేటర్‌గా సీఎం చంద్రబాబు నియమించారు. ప్రవాసాంధ్రుల సంక్షేమం కోసం భారత ఎంబసీలు, స్థానిక ప్రభుత్వాలతో సమన్వయంతో కోఆర్డినేటర్లు పనిచేయాల్సి ఉందని సురేంద్ర తెదేపా అధికార ప్రతినిధి బెజవాడ ప్రసాద్‌తో కలిసి ఓ ప్రకటనలో పేర్కొన్నారు. తనకు ఈ అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, మంత్రులు నారా లోకేష్, అనగాని సత్యప్రసాద్, కొండపల్లి శ్రీనివాస్, ఏపీఎన్ఆర్టీ చైర్మన్ వేమూరి రవి కుమార్, కందుకూరు శాసన ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు, అరిమిల్లి రాధాకృష్ణ, ఎమ్మెల్సీ మరియు ప్రభుత్వ విప్ కంచర్ల శ్రీకాంత్, తదితరులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. సురేంద్రను తెదేపా అధికార ప్రతినిధి బెజవాడ ప్రసాద్‌తోపాటు పలువురు తెదేపా నేతలు బుధవారం అభినందించారు.

## శ్రీగోరంట్ల సూపర్‌స్పెషాలిటీలో ఎన్టీఆర్ వైద్య సేవలు ప్రారంభం

- ముఖ్య అతిధులుగా హాజరైన ఎమ్మెల్యే ఎంఎం కొండయ్య, బాపట్ల ఎమ్మెల్యే నరేంద్ర వర్మ
- పేదలకు అండగా కూటమి ప్రభుత్వం..ఎమ్మెల్యే కొండయ్య
- ఎన్టీఆర్ వైద్య సేవలు సద్వినియోగం చేసుకోవాలి.. బాపట్ల ఎమ్మెల్యే నరేంద్ర వర్మ
- పేద ప్రజలకు సేవ చేయటమే లక్ష్యం.. హాస్పిటల్ ఎండీ డాక్టర్ గోరంట్ల రాజేష్





**చీరాల టౌన్, జులై 8, ప్రభాతవార్త**
పేద ప్రజలకు కూటమి ప్రభుత్వం అన్ని వేళలా అండగా ఉంటుందని నిరుపేదలకు కార్పొరేట్ వైద్యాన్ని అందించడమే లక్ష్యంగా ఎన్టీఆర్ వైద్య సేవలను అందుబాటులోకి తెచ్చి వారికి అండగా నిలుస్తోందని ఎమ్మెల్యే ఎంఎం కొండయ్య అన్నారు. చీరాల బాపట్ల పరిసర ప్రాంత ప్రజలకు అత్యాధునిక వైద్యం మరింత చేరువైందని డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవలను శ్రీ గోరంట్ల సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌లో ప్రారంభించడం అభినందనీయమన్నారు. స్థానిక ఎల్బీఎస్ నగర్‌లో నూతనంగా నిర్మించిన శ్రీ గోరంట్ల సూపర్ స్పెషాలిటీ లో ఎన్టీఆర్ వైద్య సేవలు ప్రారంభోత్సవం హాస్పిటల్ ఎండీ డాక్టర్ గోరంట్ల రాజేష్ ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చీరాల ఎమ్మెల్యే ఎంఎం కొండయ్య, బాపట్ల ఎమ్మెల్యే నరేంద్ర వర్మ, హాజరై ప్రారంభించి ప్రజలకు అంకితం చేశారు. దీంతో గుండె, నరాలు, కిడ్నీ తదితర అత్యవసర చికిత్సల కోసం గుంటూరు, విజయవాడ వంటి నగరాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా చీరాలలోనే ఉచితంగా వైద్యం పొందే అవకాశం ఉందని తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఎంఎం కొండయ్య మాట్లాడుతూ పేదలకు కార్పొరేట్ స్థాయి వైద్యాన్ని ఉచితంగా అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమన్నారు. అత్యవసర పరిస్థితుల్లో సమయం అత్యంత కీలకమని చీరాల సూపర్ స్పెషాలిటీ వైద్యం అందుబాటులోకి రావడం వేలాది కుటుంబాలకు ఊరటనిస్తుందని చెప్పారు. సేవా దృక్పథంతో వైద్య సేవలు అందిస్తున్న శ్రీ గోరంట్ల ఆసుపత్రి యాజమాన్యాన్ని అభినందించారు. రాష్ట్ర ప్రభుత్వం జిల్లాలో తొలి క్రిటికల్ కేర్ సేవలకు హాస్పిటల్ నిర్మాణం జరుగుతుందని, అతి త్వరలో చీరాల ఏరియా హాస్పిటల్లో అందుబాటులోకి రావడం శుభపరిణామమన్నారు. బాపట్ల ఎమ్మెల్యే నరేంద్ర వర్మ మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవలను ప్రతి అర్హ కుటుంబం సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఆర్థిక ఇబ్బందుల కారణంగా ఎవరు వైద్యానికి దూరం కాకూడదన్నదే ప్రభుత్వ సంకల్పమని పేర్కొన్నారు. హాస్పిటల్ చైర్మన్ డాక్టర్ రాజేష్ మాట్లాడుతూ గత పదేళ్లుగా చీరాలలో నాణ్యమైన వైద్య సేవలు అందిస్తున్నామని తెలిపారు. బాపట్ల జిల్లాలోనే తొలి 100 పడకల సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని ఏర్పాటు చేసి కార్డియాలజి, న్యూరాలజీ, పల్మనాలజీ, యూరాలజీ, నెఫ్రాలజీ, గ్యాస్ట్రోఎంటరాలజి, ఈఎన్‌టీ, జనరల్ మెడిసిన్, పీడియాట్రిక్స్ తదితర విభాగాల్లో 24గంటలు నిపుణుల సేవలు అందిస్తున్నామని చెప్పారు. గత ఏడాదిన్నర కాలంలో 300కు పైగా యాంజియోగ్రామ్‌లు, 100కు పైగా గుండె స్టంట్‌లను విజయవంతంగా నిర్వహించినట్లు వెల్లడించారు. అయితే ఖరీదైన చికిత్సలను భరించలేక ఇప్పటి వరకు అనేక మంది ఆరోగ్యశ్రీ సేవల కోసం గుంటూరు, విజయవాడకు వెళ్లాల్సి వచ్చేదన్నారు. ప్రయాణంలో విలువైన సమయం వృధా కావడంతో కొన్ని సార్లు ప్రాణాపాయ పరిస్థితులు ఎదురయ్యేవని పేర్కొన్నారు. ఇకపై డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవల కింద గుండె యాంజియోగ్రామ్‌లు, స్టంట్‌లు, పేస్‌మేకర్లు, ఆర్‌ఎఫ్ఏ చికిత్సలు, థైరాయిడ్, లాప్రోస్కోపిక్, హెర్నియా, అపెండిక్స్, పైల్స్, ఫిస్టులా, వెరికోస్ వెయిన్స్, శస్త్ర చికిత్సలు, టాన్సిల్స్, ఆడినాయిడ్స్, ముక్కు, చెవి, శస్త్ర చికిత్సలు, కిడ్నీరాళ్లు, ప్రోస్టేట్, మూత్ర నాళ సంబంధిత ఆపరేషన్లు, ఉచిత డయాలసిస్ సేవలు ఆసుపత్రిలో అందుబాటులో ఉంటాయని తెలిపారు. అదే విధంగా ఎన్టీఆర్ వైద్య సేవలు పరిధిలో లేని చికిత్సలను ప్రభుత్వం అమలు చేస్తున్న ఎల్‌ఓసీ పథకం ద్వారా కూడా ఉచితంగా అందించే అవకాశం ఉందన్నారు. స్థానిక ఎమ్మెల్యే సిఫార్సుతో ఈ సౌకర్యాన్ని పొందవచ్చని వివరించారు. చీరాలలోనే అన్ని సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు అందుబాటులోకి రావడం ఈ ప్రాంత ప్రజలకు వరంగా మారిందని ప్రభుత్వం కల్పిస్తున్న డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవలు, ఎల్‌ఓసీ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వక్తలు కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రావణి, పలువురు వైద్యులు,టీడీపీ పట్టణ అధ్యక్షులు దోగుపర్తి సురేష్, ప్రజాప్రతినిధులు, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# సంస్థాగతంగా కాంగ్రెస్‌ను బలోపేతం చేద్దాం

- అఖిల భారత కాంగ్రెస్ కమిటీ కార్యదర్శి, రాష్ట్ర పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గణేష్ యాదవ్
- ఏపీలో బీజేపీకి అధికార, ప్రతిపక్ష పార్టీలు ప్రత్యక్షంగాను, పరోక్షంగాను సహకరిస్తున్నాయి
- కాంగ్రెస్‌తోనే దేశాభ్యున్నతి సాధ్యం - మాజీ కేంద్రమంత్రి జేడీ శీలం
- పార్టీ బలోపేతానికి ప్రణాళికబద్ధంగా ముందుకు సాగుదాం
- జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే ఆమంచి



**చీరాల, జులై 8, ప్రభాతవార్త**
అధికార బీజేపీకి ఏపీలో స్వతంత్రగా పరిపాలించే పరిస్థితిలేకపోయినప్పటికి రాష్ట్రంలోని అధికార , ప్రతిపక్ష పార్టీలు బీజేపీకి అనుకూలంగా వ్యవహరిస్తున్నాయని అఖిల భారత కాంగ్రెస్ కమిటీ కార్యదర్శి, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గణేష్ యాదవ్ ఆరోపించారు. సంస్థాగత నిర్మాణంపై కాంగ్రెస్ పార్టీ బాపట్ల జిల్లా స్థాయి సమీక్షా సమావేశంలో చీరాలలో ఎన్‌వీఎస్ అండ్ ఎస్‌జెఆర్ కళ్యాణ మండపంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, చీరాల మాజీ ఎమ్మెల్యే ఆమంచి కృష్ణమోహన్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా అఖిల భారత కాంగ్రెస్ కమిటీ కార్యదర్శి, రాష్ట్ర పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గణేష్ యాదవ్, రాష్ట్ర ఏఐసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ కేంద్ర మంత్రి జేడీ శీలం , రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ ఎమ్మెల్యే షేక్ మస్తాన్‌వలి హాజరయ్యారు. ఈ సందర్భంగా అఖిల భారత కాంగ్రెస్ కమిటీ కార్యదర్శి రాష్ట్ర పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గణేష్ యాదవ్ మాట్లాడుతూ ఏపీలో బీజేపీ పరిస్థితి బి ఫర్ బాబు , జె ఫర్ జగన్, పి ఫర్ పవన్ కళ్యాణ్గా మారిపోయిందన్నారు. తద్వారా ఏపీలో ఆయా ప్రాంతీయ రాజకీయ పార్టీ అధికారంలోకి వచ్చినప్పటికి బీజేపీ భావజాలాలు ప్రజలపై రుద్దుతున్నాయన్నారు. దేశంలో ప్రజల పక్షాన ,ప్రజా సమస్యలపై బీజేపీకి వ్యతిరేకంగా పోరాడుతున్న పార్టీ ఏదైనా ఉందంటే అది కేవలం కాంగ్రెస్ పార్టీనేనన్నారు. మాజీ కేంద్ర మంత్రి జేడీ శీలం మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ సంస్థాగతంగా బలోపేతంఅయ్యేలా నిర్మాణాత్మకమైన ఆలోచనాధోరణితో ముందుకు సాగాలన్నారు. కాంగ్రెస్ పార్టీలో కష్టపడి పని చేసే వారికి తగిన గుర్తింపు ఎప్పుడు ఉంటుందన్నారు. క్షేత్ర స్థాయిలో ప్రజా సమస్యలపై కాంగ్రెస్ నేతలు ప్రజలకు అండగా నిలవాలన్నారు. తద్వారా క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతం సాధ్యమన్నారు. 2029 ఎన్నికలలో అటు కేంద్రంలోనూ ఇటు రాష్ట్రంలోనూ కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తెచ్చి తద్వారా రాహుల్ గాంధీని ప్రధానిగా చేసుకునేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. దేశ అభ్యున్నతితతో పాటుగా అన్ని వర్గాల ప్రజల అబివృద్ధి కేవలం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమన్నారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే ఆమంచి కృష్ణమోహన్ మాట్లాడుతూ ఇటీవల కాలంలో వరుసగా తాను పార్టీ మారుతున్నట్లు వస్తున్న సోషల్ మీడియా వార్తలను ఆయన తీవ్రంగా ఖండించారు. తన రాజకీయ జీవితం కాంగ్రెస్ పార్టీతోనని, కాంగ్రెస్‌లోనే తాను జడ్పీటీసీగా, ఎంపీపీగా ఎమ్మెల్యేగా పని చేశానన్నారు. ఇకపైన సైతం కాంగ్రెస్ పార్టీలోనే కొనసాగుతానని స్పష్టం చేశారు. ఇక జిల్లాలో పార్టీ బలోపేతానికి ప్రణాళికబద్దంగా ముందుకెళ్తామన్నారు. అనంతరం జిల్లాలోని నియోజకవర్గాల వారీగా కమిటీ సభ్యుల ఎంపిక ప్రక్రియ సాగింది. సమావేశానికి ముందుగా దివంగత నేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జయంతి సందర్భంగా చీరాల గడియారస్తంభం కూడలిలోని కేక్‌ను కట్ చేశారు. స్థానిక వైఎస్సార్ విగ్రహానికి కాంగ్రెస్ నేతలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పీసీసీ జనరల్ సెక్రటరీ గంటా అంజిబాబు, పీసీపీ జనరల్ సెక్రటరీ కేసన రామకోటేశ్వరరావు, పీసీపీ జనల్ సెక్రటరీ తాటికొండ వెంకటేశ్వరరావు, పీసీపీ మెంబర్ సయ్యద్ అలీమ్, బాపట్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ చీరాల మాజీ ఏఎంసీ చైర్మన్ మార్పు గ్రెగోరి, సంతనూతలపాడు ఇన్‌చార్జి పి.సుధాకర్, పర్చూరు ఇన్‌చార్జి శివజ్యోతి, చీరాల, వేటపాలెం, జడ్పీటీసీలు ఆకురాతి పద్మిని, బండ్ల తిరుమలదేవి, కొత్తపేట మాజీ సర్పంచ్ చుండూరి వాసు, గోలి వెంకటరావు, మేడిబోయిన బలరామిరెడ్డి, మిర్యాయాల శ్రీనివాసరావు, కౌన్సిలర్స్ గుండాల సలోమి, దాసరి శ్రీనివాసరావు, రహిమాన్, గాజులు శ్రీహరి, షబ్బీర్, ఏఎంసీ మాజీ డైరక్టర్ కనపర్తి బుజ్జిబాబు, పట్టణ అధ్యక్షులు బండ్ల మూడి విజయ్ కుమార్, మాజీ ఎంపీటీసీ సీఎస్ డేవిడ్ కుమార్, దేవరపల్లి బాబురావు, బొనిగల పేతురు బాబు, గరికపాటి సుధీర్, మేరుగ ఇసాక్, ఊసు, న్యాయవాది షేక్ సిరాజ్, పవన్, కొనిజేటి సురేష్, షబ్బీర్, షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రామయ్య వర్ధంతి వేడుకలు



**కందుకూరు జూలై 8, ప్రభాతవార్త**
ప్రకాశం ఇంజనీరింగ్ కళాశాల అధినేత మాజీ జర్నలిస్టు డాక్టర్ కంచర్ల రామయ్య ప్రథమ వర్ధంతి వేడుకలు కందుకూరులోని ప్రకాశం ఇంజనీరింగ్ కళాశాల ఆవరణలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన కుటుంబ సభ్యులతోపాటు బంధు మిత్రులు పెద్దఎత్తున పాల్గొని రామయ్యఘాట్ వద్ద నివాళులు అర్పించారు. ఆయన చేసిన సేవలను గుర్తుచేసుకున్నారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్,ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్, ప్రకాశం ఇంజనీరింగ్ కళాశాల కరెస్పాండెంట్ కంచర్ల విజయ్ శ్రీనివాస్,కుటుంబ సభ్యులుతోపాటు మొగిలచర్ల దత్తాత్రేయ స్వామి ట్రస్టు చైర్మన్ పవని నాగేంద్ర ప్రసాద్, పలువురు జర్నలిస్టులు రాజకీయనాయకులు పాల్గొన్నారు.

## నూతలపాడులో వైఎస్సార్ జయంతి వేడుకలు



**పర్చూరు, జులై 8, ప్రభాతవార్త**
పర్చూరు మండలం నూతలపాడులో మాజీ సీఎం వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 77వ జయంతికార్యక్రమం నిర్వహించారు. వైసీపీ నాయకులు, కార్యకర్తలు వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలదండలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి పంచిపెట్టారు. బడుగు, బలహీన వర్గాల కోసం పేద ప్రజల కోసం ఆయన చేసిన సేవలు మరువలేనివని అన్నారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి హుండీ లెక్కింపు

**- రూ.5.37 లక్షల ఆదాయం**



**సింగరాయకొండ, జూలై 8, ప్రభాతవార్త**
మండలంలో దక్షిణ సింహాచలంగా ప్రసిద్ధి గాంచిన పాత సింగరాయకొండ గ్రామంలోని శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో జూన్ 24నుంచి జూలై 8వరకు నిర్వహించిన వార్షిక బ్రహ్మోత్సవాల సందర్భంగా భక్తులు సమర్పించిన కానుకల హుండీ లెక్కింపును బుధవారం నిర్వహించారు.దేవస్థానం ప్రాంగణంలో ధర్మకర్తల మండలి చైర్మన్ సన్నెబోయిన శ్రీనివాసులు, కందుకూరు డివిజన్ పర్యవేక్షణ అధికారి సత్యనారాయణ, ఆలయ కార్యనిర్వహణాధికారిణి పి.కృష్ణవేణి ఆధ్వర్యంలో జరిగిన లెక్కింపులో రూ.5,37,002ఆదాయం వచ్చినట్లు వెల్లడించారు.భక్తుల సహకారానికి ఆలయ అధికారులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలోఅర్చకులు ఉదయగిరి వెంకట శేషలక్ష్మీ నరసింహాచార్యులు, ఉదయగిరి లక్ష్మీనరసింహాచార్యులు,సేవా మహిళలు, మోతకాపులు పాల్గొన్నారు.

## ఘనంగా వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు



**సింగరాయకొండ, జూలై 8 , ప్రభాతవార్త**
దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి 77వజయంతి వేడుకలనుమండలవ్యాప్తంగా బుధవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కొండేపి నియోజకవర్గం ఇంచార్జ్,మాజీ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ ముందుగా కందుకూరురోడ్డు సెంటర్‌లోనివై.యస్ రాజశేఖరరెడ్డివిగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం పట్టణంలోని వైఎస్సార్‌సీపీ క్యాంపు కార్యాలయంలోని వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించి,కేక్ కట్ చేసి పార్టీ నాయకులు, కార్యకర్తలకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వైఎస్సార్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని ప్రజా సంక్షేమానికి నిరంతరం కృషి చేయాలని సురేష్ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు మసనం వెంకట్రావు, మండల, గ్రామ స్థాయి నాయకులు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# ఘనంగా వైఎస్ఆర్ జయంతి వేడుకలు



**పొన్నలూరు, జులై 8,ప్రభాతవార్త**
మండల కేంద్రమైన పొన్నలూరులో మండల వైసీపీ నాయకులు, కార్యకర్తల ఆధ్వర్యంలో దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్‌రెడ్డి జయంతి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా నాయకులు బస్టాండ్ సెంటర్‌లోని రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలలతో నివాళులర్పించి, అనంతరం కేక్ కట్ చేశారు.ఈ సందర్భంగా మాజీ మంత్రి ఆదిమూలపు సురేష్,ఇతర నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలకు రాజశేఖరరెడ్డి చేసిన సేవలను కొనియాడారు.అదేవిధంగా ఆయన ఆశయాలను కొనసాగిస్తూ వైసీపీ పార్టీ అభివృద్ధికి కృషి చేసి వైయస్ జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిగా చేసేందుకు తోడ్పాటును అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో జడ్పిటిసి బెజవాడ వెంకటేశ్వర్లు, ఎంపీపీ కొండాబత్తిన మాధవరావు,ఐటీ వింగ్ కార్యదర్శి పిల్లి తిరుపతిరెడ్డి,ప్రచార కమిటీ కార్యదర్శి సిరిగిరి గోపాల్ రెడ్డి, మండల నాయకులు గడ్డం మాల్యాద్రి, కాటా మల్లికార్జున,పల్లపోలు బాలకోటి రెడ్డి, కాటా మాధవరావు, మార్తాల వెంకటేశ్వర రెడ్డి, పచ్చవ వంశీకృష్ణ,గడ్డం వేణుబాబు, దేవరపల్లి యశ్వంత్ రెడ్డి,పెరుగు కోటేశ్వరరావు,దాసరి రవి, యర్రా గోపాల్ రావు, జేష్ఠ వేణు, కంచర్ల రాము, గుత్తికొండ కళ్యాణి, పోకూరి స్వప్న, ఇండ్ల శీనమ్మ, ఇండ్ల ప్రసాద్ ,మన్నెం రమణయ్య,తదితరులు పాల్గొన్నారు. తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి



**తాళ్లూరు, జులై 8,ప్రభాతవార్త**
సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ ఎస్. మల్లికార్జున రావు అన్నారు. మండలంలోని విఠలాపురంలో బుధవారం రాత్రి మహిళలకు అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ మహిళలు,బాలికలపై జరుగుతున్న వేధింపులు,లైంగిక దాడులు, గృహహింసలకు పాల్పడిన వారిపై కఠినచట్టాలు అమల్లో ఉన్నాయన్నారు. మహిళలు ఇబ్బందులకు గురైతే వెంటనే పోలీసులకు పిర్యాదు చేయాలని కోరారు. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కొత్త వ్యక్తులు ఫోన్ చేసి ఓటీపీలు అడిగితే ఎట్టి పరిస్థితిలలో చెప్పొద్దన్నారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా 77 వ వైఎస్సార్ జయంతి వేడుకలు



**లింగసముద్రం, జులై 8, ప్రభాతవార్త**
కందుకూరు నియోజకవర్గం లింగసముద్రం మండల కేంద్రం స్థానిక వైఎస్సార్‌సీపీ కార్యాలయం లో బుధవారం ఉమ్మడి మాజీ ముఖ్యమంత్రి, దివంగత నేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 77వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి అనంతరం కేక్ కట్ చేసి అందరికి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగు ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసిన మహానాయకుడు వైఎస్సార్ కాలం గడిచిన ప్రజల ప్రేమలో ఎప్పటికి నిలిచే మహానేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి అని అన్నారు. వ్యవసాయాన్ని పండుగగా మార్చిన మహానాయకుడు రైతు ముఖంలో చిరునవ్వులు నింపిన దేవుడు.. చెరగని చిరునవ్వు నడకలో తెలుగుదనం ఉట్టిపడే రాజసం పేదల గుండెల్లో ఎప్పటికి చెదరని జ్ఞాపకం మన అభివృద్ధి ప్రదాత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు షేక్ షఫీ, మాజీ సర్పంచ్ చీమల శ్రీనివాసులు, ఉండేలా ఆదిరెడ్డి, కాలేషా, కల్లగుంట ప్రసాద్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 77 వ జయంతి వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావు



**పామూరు, జులై 8, ప్రభాతవార్త**
ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పేద ప్రజలకు చరిత్రలో నిలిచే విధంగా అనేక ప్రజాసంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిన మహానేత దివంగత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి అని కనిగిరి మాజీ ఎమ్మెల్యే, విశాఖపట్నం పార్లమెంట్ వైసీపీ పరిశీలకులు కదిరి బాబురావు అన్నారు. బుధవారం విశాఖపట్నం వైసీపీ ఆఫీసు, బీచ్ రోడ్డు, ఆంధ్ర యూనివర్సిటీ, జిల్లా పరిషత్ కార్యాలయంలలో వైఎస్సార్ 77వ జయంతి వేడుకల్లో ముఖ్య అతిథిగా కదిరి బాబురావు పాల్గొన్నారు. ముందుగా వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జిల్లా పార్టీ అధ్యక్షులు కేకే రాజు, రాజ్యసభ సభ్యులు గొల్ల బాబురావు, నియోజకవర్గ సమన్వయకర్తలు, మాజీ ఎమ్మెల్యేలు, జిల్లా పరిషత్ చైర్మన్‌లతో కలిసి కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కదిరి బాబురావు మాట్లాడుతూ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి రాష్ట్ర ప్రజల ఆర్థిక సంక్షేమానికి ఉచిత విద్యుత్, రైతు రుణమాఫీ, ఆరోగ్యశ్రీ, ఫీజు రియింబర్స్‌మెంట్, 108 సేవలు, జలయజ్ఞం, పలు సంక్షేమ పథకాలు అమలు చేసి ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచారని కొనియాడారు. అదే విధంగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సరికొత్త సంక్షేమ పథకాలు సృష్టించి అన్ని వర్గాల ప్రజలకు కులమతాలకు, పార్టీలకు అతీతంగా అమలు చేశారని అన్నారు. 2029లో జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిని చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో మహిళా నాయకులు, వైసీపీ కార్యకర్తలు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## పామూరులో వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జయంతి వేడుకలు



**పామూరు, జులై 8, ప్రభాతవార్త**
మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జయంతి సందర్భంగా పామూరు వైఎస్సార్‌సీపీ మండల పార్టీ కార్యాలయంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించి, అనంతరం కేక్ కట్ చేసి ఆయన సేవలను స్మరించుకున్నారు. డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ప్రజా సంక్షేమానికి చేసిన సేవలు చిరస్మరణీయమని నాయకులు కొనియాడారు. జులై 8న రైతు దినోత్సవంగా కూడా నిర్వహిస్తూ ఆయన రైతు సంక్షేమానికి చేసిన కృషిని గుర్తు చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో పామూరు మండల వైఎస్సార్‌సీపీ యూత్ అధ్యక్షుడు కృష్ణారెడ్డి, టౌన్ యూత్ అధ్యక్షుడు తుపాకుల ఆంజనేయరెడ్డి, టౌన్ 1వ ఎంపీటీసీ యాటా రాఘవేంద్ర, కనిగిరి నియోజకవర్గ మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ గయాజ్ పాల్గొన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ఆశయాలను కొనసాగిస్తూ ప్రజా సేవకు కట్టుబడి పని చేస్తామని ప్రతిజ్ఞ చేశారు.

7:7.qxd 7/8/2026 11:16 PM Page 1



## ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా టీడీపీ యూనిట్ సమావేశం



**కనిగిరి, జూలై 8, ప్రభాతవార్త**

ఉమ్మడి ప్రకాశం జిల్లా పార్లమెంట్ టీడీపీ అధ్యక్షుడు, కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆదేశాల మేరకు కనిగిరి పట్టణంలోని 27వ యూనిట్‌లో బుధవారం యూనిట్ స్థాయి సమావేశం నిర్వహించారు. యూనిట్ ఇన్‌చార్జి దర్శి సుబ్రహ్మణ్యం(యువరాజ్) అధ్యక్షతన జరిగిన సమావేశంలో ప్రజల నుంచి వచ్చిన సమస్యలు, సూచనలపై విస్తృతంగా చర్చించారు. పార్టీ బలోపేతానికి చేపట్టాల్సిన కార్యక్రమాలు, రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, వార్డుల అభివృద్ధి పనుల పురోగతి, ఓటరు జాబితా సవరణ ప్రక్రియ తదితర అంశాలపై సమగ్రంగా సమీక్ష నిర్వహించారు. ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు చేరేలా కృషి చేయడంతో పాటు పార్టీ శ్రేణులు ప్రజలకు మరింత చేరువ కావాలని సమావేశంలో పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ టీడీపీ అధ్యక్షుడు షేక్ ఫిరోజ్, అచ్చాల రవి, పట్టణ క్లస్టర్ ఇన్‌చార్జ్‌లు బుల్లా బాలబాబు, షేక్ రహిమాన్, వార్డు అధ్యక్షులు యడవల్లి మనోజ్‌కుమార్, వెన్న శ్రీను, బూత్ ఇన్‌చార్జ్‌లు రాంబాబు, మల్లెల వెంకటరెడ్డి, కోటి వార్డు నాయకులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## కేకే హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం

### - 503 మందికి ఆరోగ్య పరీక్షలు






**కనిగిరి, జూలై 8, ప్రభాతవార్త**

కనిగిరి కేకే మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి ఆధ్వర్యంలో వేమవరం గ్రామంలోని శ్రీ అంకాలమ్మ ఆలయం వద్ద బుధవారం నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. పరిసర గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో వచ్చిన ప్రజలకు ప్రముఖ వైద్య నిపుణులు డాక్టర్ నంబుల మాల్యాద్రి, డాక్టర్ పామర్తి శ్వేత, డాక్టర్ కొలిపర్తి మౌనిక వైద్య పరీక్షలు నిర్వహించి చికిత్స పైసలహాలు అందించారు. శిబిరంలో ఉచిత ఓపీ, మందులతో పాటు ఎధుమేహం, రక్తపోటు, ఈసీజీ పరీక్షలను ఉచితంగా నిర్వహించారు. అలాగే హెర్నియా, లైపోమా, థైరాయిడ్ గడ్డలు, రొమ్ము గడ్డలు, పిత్తాశయ రాళ్లు, అప్పెండిసైటిస్, సిస్టులు, ఫైల్స్, ఫిషర్, ఫిస్టులా తదితర వ్యాధులతో బాధపడుతున్న వారికి ప్రత్యేక పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి తదుపరి చికిత్సలు, శస్త్ర చికిత్సలపై వైద్య సూచనలు అందించారు. ఈ సందర్భంగా డాక్టర్ నంబుల మాల్యాద్రి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలను చేరవేయాలనే లక్ష్యంతో ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. రోజంతా సాగిన ఈ శిబిరంలో మొత్తం 503 మంది వైద్య పరీక్షలు చేయించుకున్నట్లు వెల్లడించారు. కార్పొరేట్ స్థాయి వైద్య సేవలు ఉచితంగా అందించిన కేకే మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి వైద్య బృందానికి వేమవరం గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

## ఘనంగా వైఎస్సార్ 77వ జయంతి వేడుకలు





**కనిగిరి, జూలై 8, ప్రభాతవార్త**

మాజీ ముఖ్యమంత్రి దివంగత డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 77వ జయంతి సందర్భంగా కనిగిరి నియోజకవర్గంలో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అభిమానులు ఆధ్వర్యంలో బుధవారం వేడుకలు ఘనంగా నిర్వహించారు. కంభం రోడ్డులోని వైఎస్సార్ విగ్రహానికి పాలాభిషేకం చేసి గజమాలతో ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో రైతు రుణమాఫీ, ఉచిత విద్యుత్, నూట ఎనిమిది అత్యవసర వైద్య సేవలు, ఆరోగ్యశ్రీ, ఫీజుల తిరిగి చెల్లింపు వంటి సంక్షేమ పథకాలతో పేదలు, రైతులు, బడుగు బలహీన వర్గాల జీవితాల్లో వెలుగులు నింపారని కొనియాడారు. ఆయన అమలు చేసిన సంక్షేమ పాలన ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిందని పేర్కొన్నారు. అదే సంక్షేమ స్ఫూర్తితో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని 2029లో మరోసారి ముఖ్యమంత్రిగా గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర అభివృద్ధి కొనసాగాలని ఆకాంక్షించారు. అనంతరం పేద మహిళలకు చీరలు పంపిణీ చేసి, మహిళలు, నాయకులు, కార్యకర్తలకు భోజన వసతి ఏర్పాటు చేశారు. కనిగిరి మండలం ఏరువారిపల్లి మాజీ ఎంపీటీసీ వీరారెడ్డి బ్రహ్మారెడ్డి. ఈ కార్యక్రమంలో పోలు జయరామిరెడ్డి, పీసీపల్లి మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు అత్యాల జ్యోతి, కనిగిరి మండల రైతు సంఘం అధ్యక్షుడు ముల్లంగి శ్రీహరి, షకీలా, మాజీ మండల ప్రాదేశిక సభ్యుడు జిలాని, దాసరిపల్లి మాజీ సర్పంచ్ భవనం కృష్ణారెడ్డి, మైనార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు షేక్ ఖాశింసా, తమ్మినేని ఉమాశంకర్‌రెడ్డి, నరాల కొండారెడ్డి, గురు ప్రసాద్, కేతు రమేష్‌రెడ్డి, నాయబ్ రసూల్, మనోజ్, నారాయణరెడ్డి, రామలింగారెడ్డి, రబ్బాని, ఏకుల సుబ్బారెడ్డి, నరసింహారావు, ముకరంబ్, నన్నే సాబ్, ఫణీంద్ర, వెంకటేశ్వర్లు, చందా నర్సారెడ్డి, వెంకట్రావు, బ్రహ్మయ్య, సుందర్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## దద్దాల ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలతో 77వ వైఎస్సార్ జయంతి

### - 1200 మంది పేద మహిళలకు చీరలు పంపిణీ

### - 3000 మందికి అన్నదానం - 52 మంది కార్యకర్తల రక్తదానం





**కనిగిరి, జూలై 8, ప్రభాతవార్త**

కనిగిరి నియోజకవర్గ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి దద్దాల నారాయణ యాదవ్ ఆధ్వర్యంలో దివంగత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 77వ జయంతి వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. జయంతి సందర్భంగా కనిగిరి మున్సిపాలిటీ పరిధిలోని మాచవరం, కోత్తూరు, చింతలపాలెం, గార్లపేట రోడ్డు, దెకెపోట్లు ప్రాంతాల్లోని వైఎస్సార్ విగ్రహాలకు పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి పాలాభిషేకం చేసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు. స్థానిక పార్టీ కార్యాలయంలో వైఎస్సార్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన అనంతరం సేవా కార్యక్రమాలు చేపట్టారు. ఇందులో భాగంగా 1200 మంది పేద మహిళలకు చీరలు పంపిణీ చేయగా, 3000 మందికి పేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అలాగే 52 మంది పార్టీ నాయకులు, కార్యకర్తలు స్వచ్ఛందంగా రక్తదానం చేసి సేవా స్ఫూర్తిని చాటారు. ఈ సందర్భంగా దద్దాల నారాయణ యాదవ్ మాట్లాడుతూ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పాలన సాగించారని రైతులు, పేదలు, విద్యార్థులు, మహిళల జీవితాల్లో గణనీయమైన మార్పు తీసుకొచ్చిన మహానేత అని కొనియాడారు. ఆయన ఆశయాలను వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కొనసాగిస్తున్నారని పేర్కొన్నారు. వ్యవసాయం, విద్య, వైద్యం, సామాజిక సంక్షేమ రంగాల్లో వైఎస్సార్ అమలు చేసిన సంస్కరణలు చిరస్థాయిగా నిలిచిపోతాయని అన్నారు. ఎన్నికల హామీల అమలులో కూటమి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని దద్దాల విమర్శించారు. అమరావతి రాజధాని పేరుతో భారీగా అప్పులు చేస్తున్నారని ఆరోపించారు. ప్రజల దృష్టి మళ్లించేందుకే ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ అసత్య ప్రచారాలు చేస్తున్నారని విమర్శించారు. 2029 ఎన్నికల్లో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని తిరిగి ముఖ్యమంత్రిగా చేసేందుకు ప్రతి కార్యకర్త ఐక్యంగా పని చేసి కనిగిరి నియోజకవర్గంలో పార్టీని మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అబ్దుల్ గఫార్, గుంటక తిరుపతిరెడ్డి, వైఎం ప్రసాద్‌రెడ్డి, గంగసాని హుస్సేన్‌రెడ్డి, యక్కంటి శ్రీనివాసులురెడ్డి, గోపవరపు బొర్రారెడ్డి, గజ్జల వెంకటరెడ్డి, సూరసాని మోహన్‌రెడ్డి, గాయం బలరామిరెడ్డి, ఒకే రెడ్డి, పులి శాంతి, సిరివ గోవర్ధన్‌రెడ్డి, గండ్లపర్తి ఆదినారాయణరెడ్డి, అంబటి కొండారెడ్డి, ఆవుల భాస్కర్‌రెడ్డి, కనిగిరి నియోజకవర్గ సాంస్కృతిక విభాగం అధ్యక్షుడు వల్లాల భాస్కర్‌రెడ్డి, డాక్టర్ ఆవుల కృష్ణారెడ్డి, మితికాల గురవయ్య, దుగ్గిరెడ్డి జయరెడ్డి, మేడబోయిన ఆదిలక్ష్మయ్య, మేకల బాలు, డాక్టర్ గౌస్, ముడమాల నారాయణరెడ్డి, పాలగుల సూర్యనారాయణరెడ్డి, రేగుల బాలయ్య చౌదరి, ఇర్రి కృష్ణారెడ్డి, షేక్ గయాజ్, చెన్నుపాటి వెంకటరావు చౌదరి, భూమిరెడ్డి కొండారెడ్డి, యర్రంరెడ్డి మోహన్‌రెడ్డి, ఎలికా నారాయణ, మేదం ఆదినారాయణరెడ్డి, పోల్ల సుబ్రహ్మణ్యం, భూమిరెడ్డి నారాయణరెడ్డి, కుప్పసబోయిన వెంకట రామయ్య, గూడూరు అనిల్‌బాబు, ముమ్మ వెంకటేశ్వర్‌రెడ్డి, బొబ్బ వెంకటరెడ్డి సురేష్, తాతపూడి నాని, గంజి రవీంద్రరెడ్డి, తమ్మినేని గోవిందరెడ్డి, మద్ది తిరుపతయ్య, సానికొమ్ము వెంకటేశ్వర్‌రెడ్డి, సానికొమ్ము మధుసూదన్‌రెడ్డి, హనుమంతునిపాడు మండల సాంస్కృతిక విభాగం అధ్యక్షుడు ఆత్మ శివన్నారాయణ, సిగ కృష్ణారావు, కేతబోయిన కాశయ్య, సైకం ఏడుకొండలురెడ్డి, ముద్దా బాబు, షేక్ పాచ్చా, పాశం కొండయ్య, ఆటో జగన్, అత్యాల ఇసాక్, షేక్ పోలిరెడ్డి రహీం, చిన్నగిరి కొండలు తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో లీప్ ఇంటర్నేషనల్ మోడల్ స్కూల్ నిర్మాణానికి ఎంపిక

**మార్టూరు, జూలై 8, ప్రభాతవార్త**

రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా ప్రారంభించి నిర్వహించనున్న ప్రతి నియోజకవర్గంలో ఒక లీప్ ఇంటర్నేషనల్ మోడల్ స్కూల్ను నిర్మించనున్నారని, అందులో భాగంగా పర్చూరు నియోజకవర్గానికి సంబంధించి మార్టూరు మండలంలోని జడ్పీహెచ్ఎస్ హైస్కూల్ మార్టూరును లీప్ ఇంటర్నేషనల్ మోడల్ స్కూల్‌గా తీర్చిదిద్దడానికి ఎమ్మెల్యే సహకారంతో ఎంపిక చేయబడిందని ఎంఈఓ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమాచారాన్ని నియోజకవర్గంలోని ప్రతి ఒక్కరికి తెలియజేసి, రానున్న విద్యాసంవత్సరాలలో అడ్మిషన్ పొందడానికి సంసిద్ధత కలిగి ఉండాలని మండలంలోని ప్రధానోపాధ్యాయులకు తెలియజేశారు.

# మార్కాపురం వార్త

## పుడమి ఉన్నంతవరకు నిన్ను మరువదు ఈ గడ్డ

### - డాక్టర్ వైస్ రాజశేఖరరెడ్డి 77వ జన్మదిన కార్యక్రమంలో

### మండల కన్వీనర్ సింగారెడ్డి పోలీరెడ్డి



**త్రిపురాంతకం, జులై 8,ప్రభాతావార్త :**

దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 77వ జన్మదిన వేడుకల కార్యక్రమం స్థానిక మండల కేంద్రంలోని గ్రోమోర్ సెంటర్ నందు వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ సింగారెడ్డి పోలిరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముందుగా కూడి వచ్చిన వైఎస్ఆర్సిపి అభిమానుల మధ్య భారీ కేకును కట్ చేసి అభిమానులందరికి పంచి పెట్టడం జరిగింది. అనంతరం మండల కన్వీనర్ పోలిరెడ్డి మాట్లాడుతూ దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రవేశపెట్టిన అనేక సంక్షేమ పథకాలైన ఆరోగ్యశ్రీ, ఉచిత కరెంటు ఫీజు రీయింబర్స్మెంట్, 108 మొదలగు పథకాలను పేద ప్రజలను దృష్టిలో పెట్టుకొని వారి అభివృద్దే దేయంగా భావించి అనేక పథకాలను ప్రవేశపెట్టిన ఘనత దేశంలో కెల్లా ఒక్క రాజశేఖర్ రెడ్డికి మాత్రమే ఈ ఘనత దక్కుతుందన్నారు. స్వాతంత్రం వచ్చినాక ఇంత దూరదృష్టి కలిగిన ముఖ్యమంత్రిని చూడము చూడబోము అని ఆయన అన్నారు. కార్యక్రమంలో మండల కన్వినర్ పోలీరెడ్డి, మండల బూత్ కన్వినర్ శేషం రంగబాబు నాయుడు, ముడివేముల మాజీ సర్పంచ్ రాధాకృష్ణ మూర్తి, పబ్బిశెట్టి మల్లికార్జున, మేడపి వైస్సార్సీపీ నాయకులు బాబు, మాజీ సొసైటీ ప్రెసిడెంట్ దగ్గుల గోపాల్ రెడ్డి, మహిళా నాయకురాలు సరళ కుమారి, తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొని కార్యక్రమంను విజయవంతం చేశారు. అనంతరం సిద్దపరచిన ఆల్పాహార విందును చేసి వెళ్లారు.

## పేదల పెన్నిధి డాక్టర్ వైఎస్సార్

### - ఘనంగా వైఎస్సార్‌కు నివాళులు



**పుల్లల చెరువు, జూలై 8, ప్రభాతవార్త**

మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలను పుల్లల చెరువు మండల కేంద్రంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ముందుగా వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం నాయకులు, కార్యకర్తలు ఆయన చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి, ఆయన అందించిన సంక్షేమ పాలనను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి లింగంగుంట్ల రాములు మాట్లాడుతూ డాక్టర్ వైఎస్సార్ పేద ప్రజల కష్టాలను ప్రత్యక్షంగా తెలుసుకుని వారి సంక్షేమమే లక్ష్యంగా పాలన సాగించిన మహానేత అని కొనియాడారు. వైద్య విద్య పూర్తి చేసిన అనంతరం కేవలం ఒక రూపాయి ఫీజుతో పేదలకు వైద్య సేవలు అందించి ప్రజల మనసుల్లో ప్రత్యేక స్థానం సంపాదించుకున్నారని గుర్తు చేశారు. ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత కూడా అదే సేవాభావంతో అనేక సంక్షేమ పథకాలను అమలు చేశారని పేర్కొన్నారు. పేద విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించేందుకు ప్రవేశపెట్టిన ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకం వేలాది కుటుంబాలకు వరంగా మారిందన్నారు. ఆర్థిక ఇబ్బందుల కారణంగా చదువును మధ్యలోనే ఆపాల్సిన పరిస్థితులు లేకుండా చేసి, నిరుపేద విద్యార్థులు ఇంజినీరింగ్, మెడిసిన్, డిగ్రీ, పీజీ వంటి ఉన్నత విద్యను అభ్యసించే అవకాశాన్ని కల్పించిన ఘనత వైఎస్సార్‌కే దక్కుతుందని తెలిపారు. అదేవిధంగా రైతులకు ఉచిత విద్యుత్, పేదలకు ఆరోగ్యశ్రీ, 108 అంబులెన్స్ సేవలు, 104 వైద్య సేవలు, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, జలయజ్ఞం ద్వారా సాగునీటి ప్రాజెక్టులు, వృద్ధులు, వితంతువులు, వికలాంగులకు సామాజిక భద్రత కల్పించే పథకాలు అమలు చేసి ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని అన్నారు. పేదల జీవితాల్లో వెలుగులు నింపిన మహానేతగా వైఎస్సార్ పేరు చరిత్రలో చిరస్థాయిగా నిలిచి ఉంటుందని పేర్కొన్నారు. ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయంగా భావించి ప్రతి వర్గానికి మేలు చేసే నిర్ణయాలు తీసుకున్న నాయకుడు వైఎస్సార్ అని కొనియాడారు. ఆయన ఆశయాలను ప్రతి కార్యకర్త ముందుకు తీసుకెళ్లాలని, ప్రజలకు మరింత చేరువ కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైసీపీ రాష్ట్ర పంచాయితీ రాజ్ వైస్ ప్రెసిడెంట్ భూమి రెడ్డి సుబ్బారెడ్డి, జెడ్పీటీసీ వాగ్య నాయక్, వైసీపీ ప్రకాశం జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ కోర్లకుంట జానకి రఘు, చాపమడుగు మాజీ సర్పంచ్ సత్తి రెడ్డి, నాయుడు పాలెం మాజీ సర్పంచ్ ఆవుల కోటిరెడ్డి, మల్లపాలెం మాజీ సర్పంచ్ రమణ రెడ్డి, మాజీ సర్పంచ్, మాజీ సర్పంచ్ ఆవుల రమణ రెడ్డి, చరణ్ రెడ్డి, వైసీపీ మండల మహిళ అధ్యక్షురాలు షర్మిల, నాసర్ రెడ్డి, వైసీపీ మండల యూత్ అధ్యక్షుడు కంచర్ల దినేష్, లింగంగుంట్ల ప్రసాద్. ఖాశింవలి వైఎస్సార్‌సీపీ మండల నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళలు పాల్గొన్నారు.

## పోల్ లిఫ్టింగ్ మిషన్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే ముత్తుముల



**గిద్దలూరు, జూలై 8, ప్రభాతవార్త**

విద్యుత్ సబ్‌డివిజన్ కార్యాలయంలో నూతనంగా ఏర్పాటు చేసిన పోల్ లిఫ్టింగ్ మిషన్, డిగ్గర్‌ను ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి మంగళవారం ప్రారంభించారు. ఆధునిక యంత్రాల ద్వారా విద్యుత్ పనులు వేగంగా, సురక్షితంగా పూర్తవుతాయని ఆయన తెలిపారు. ప్రజల విద్యుత్ సమస్యలను వెంటనే పరిష్కరించి, వర్షాకాలంలో అంతరాయాలు లేకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

## శ్రీలక్ష్మీ నరసింహస్వామి దేవస్థానంకు కదిరి బాబురావు లక్ష విరాళం



**సీఎస్‌పురం, జులై 8, ప్రభాతవార్త**

సీఎస్‌పురం మండలంలోని దర్శి తిమ్మక్కపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ మన్నేలపల్లి లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానానికి కనిగిరి మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావు రూ.1,00,000 విరాళం ఇచ్చారు. బుధవారం శీలంవారిపల్లి గ్రామంలో కదిరి బాబురావు సోదరుడు కదిరి పార్థసారధి దేవస్థానం కమిటీ సభ్యులకు నగదును అందజేశారు. ఈ సందర్భంగా బాబురావు, ప్రకాశ్‌రావు, పార్థసారధి, బాలకృష్ణలకు కమిటీ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉద్దిదేవయ్య, ఉద్ది రమణయ్య, ఉద్ది బాల రత్తయ్య, యర్రంశెట్టి కృష్ణయ్య, పోర్ల రత్తయ్య, పోర్ల రవిబాబు, సిర నాగేశ్వరరావు, పోర్ల రమణయ్య, ఖాశీం, మాధవ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వైఎస్సార్ 77వ జయంతి వేడుకలు



**వెలిగండ్ల, జులై 8, ప్రభాతవార్త**

దివంగత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 77వ జయంతి వేడుకలు మండలంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైసీపీ కనిగిరి నియోజకవర్గ ఇన్‌చార్జి దద్దాల నారాయణ యాదవ్ ఆదేశాల మేరకు ప్రకాశం జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు, వెలిగండ్ల జడ్పీటీసీ గుంటక తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో పార్టీ నేతలు వెలిగండ్ల మండల కేంద్రంలో వైఎస్సార్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా వెలిగండ్ల బస్టాండ్‌లో ఉన్న వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ నేపథ్యంలో వైఎస్సార్‌ను స్మరించుకుంటూ స్థానికంగా ఉన్న ఆసుపత్రులలో రోగులకు బ్రెడ్లు, పండ్లు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ కన్వీనర్ గజ్జల వెంకటరెడ్డి, పొల్లా సుబ్రహ్మణ్యం, ఆవుల తిరుపతిరెడ్డి, తాతపూడి సురేష్‌బాబు, ఎలిక నారాయణ, ఎలిక రవణయ్య, ఆవుల నారాయణరెడ్డి, కాకర్ల వెంకటేశ్వర్లు, సర్నా రవణయ్య, మేడం ఆదిరెడ్డి, బొబ్బా వెంకటరెడ్డి, తాతపూడి నాని, గోనా జేమ్స్, దాదా సోమయ్య, కత్తెర వెంకటరెడ్డి, చిలకల నారాయణరెడ్డి, గజ్జల నాగిరెడ్డి, బద్దిపూడి ప్రభుదాసు, గూడూరు అనిల్, ఎంపీటీసీ గురవయ్య, పేరం జయరామిరెడ్డి, గంజి రవీంద్రరెడ్డి, పెరుగు తిరుపాలు, పెరుగు తిరుపతయ్య, గిద్దా బ్రహ్మయ్య, షేక్ కమల్ వలి, సోము బాలస్వామి, అయినకోట చిన్న రంగయ్య, యేరువా సాయిరెడ్డి, నరపరెడ్డి వెంకటేశ్వర్లు, రేగలగడ్డ మాలక్ష్మయ్య, రాయళ్ళ కొండలరావు, వైసీపీ ప్రకాశం జిల్లా సోషల్ మీడియా ఎగ్జిక్యూటీవ్ మెంబర్ సూరబోయిన గురు ప్రసాద్, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వివాదాస్పద భూమి వివాదానికి తెర

### - తహసీల్దార్ చొరవతో పరిష్కారం



**మార్కాపురం, జులై 8,ప్రభాతవార్త**

మార్కాపురం మండలం కోలభీమునిపాడు గ్రామంలో సర్వే నెం 114లో గాదె సుబ్బులక్ష్మమ్మ, ఈర్నపాటి నాగేశ్వరరావు మధ్య నెలకొన్న భూమి వివాదాన్ని తహసీల్దార్ కె చిరంజీవి చట్టబద్ధంగా పరిష్కరించారు. భూమి వివాదం తహసీల్దార్ దృష్టికి రావడంతో ఇరువర్గాలకు నోటీసులు జారీ చేసి, సంబంధిత భూమిని గ్రామ రైతుల సమక్షంలో క్షేత్రస్థాయిలో సర్వే నిర్వహించి కొలతలు వేయించారు. సర్వేలో వచ్చిన కొలతల ఆధారంగా ఆ భూమి గాదె సుబ్బులక్ష్మమ్మకు చెందినదిగా నిర్ధారణ అయింది. దీంతో చాలా కాలంగా కొనసాగుతున్న భూమి వివాదానికి తెరపడింది. సమస్యను పారదర్శకంగా, న్యాయబద్ధంగా పరిష్కరించిన తహసీల్దార్ కె చిరంజీవికి గాదె సుబ్బులక్ష్మమ్మ కృతజ్ఞతలు తెలుపుతూ ఆనందం వ్యక్తం చేశారు.

## ప్రకృతి వ్యవసాయంతో వాతావరణ సవాళ్లను ఎదుర్కోవచ్చు

### - మండల వ్యవసాయ అధికారి బుజ్జిబాయి



**మార్కాపురం, జూలై 8, ప్రభాతవార్త**

మార్కాపురం మండలం తిప్పాయపాలెం గ్రామంలో ఆత్మ ఆధ్వర్యంలో ప్రకృతి వ్యవసాయ ప్రోత్సాహంపై ప్రదర్శన క్షేత్ర పద్ధతులపై పూర్వాభ్యాస గుర్తింపు శిక్షణ కార్యక్రమాన్ని బుధవారం మండల వ్యవసాయ అధికారి కె బుజ్జిబాయి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎల్ నినో ప్రభావంతో తక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశాలు ఉన్నందున రైతులు ప్రకృతి వ్యవసాయ పద్ధతులు, ప్రీమాన్సూన్ డ్రై సోయింగ్, ఏటీఎం మోడళ్లను అనుసరించాలని సూచించారు. తక్కువ నీటితో సాగయ్యే నువ్వులు, పప్పుదినుసులు, చిరుధాన్యాల వంటి పంటలను సాగు చేయడం ద్వారా నష్టాలను తగ్గించుకోవచ్చన్నారు. అలాగే ఇంటి అవసరాలకు కూరగాయలు, ఆకుకూరలు పండించడం ద్వారా రైతులు తమ ఆరోగ్యంతో పాటు నేల ఆరోగ్యాన్ని కూడా కాపాడుకోవచ్చని తెలిపారు. రైతులు తప్పనిసరిగా ఏపీఏఐఎంఎస్ (ఏపీఏఐఎంఎస్) యాప్‌లో నమోదు చేసుకుని ఎరువుల కొనుగోలు, వ్యవసాయ పథకాల సమాచారాన్ని పొందాలని సూచించారు. విత్తన గుళికలు (పెల్లేటిష్షన్ ) చేయడం వల్ల అధిక ఉష్ణోగ్రతలు, తక్కువ వర్షపాతం వంటి ప్రతికూల వాతావరణ పరిస్థితులను తట్టుకునే సామర్థం పెరుగుతుందని, విత్తనాల జీవశక్తి ఆరు నెలల వరకు నిల్వ ఉండటంతో పాటు 10-15 మిల్లీమీటర్ల తేమలోనే మొలకెత్తే అవకాశం ఉంటుందని వివరించారు. ఈ కార్యక్రమంలో ఆత్మ బీటీఎం దివ్యభారతి, గ్రామ ఉద్యాన సహాయకురాలు శ్వేత, ఏఈఓ సునీల్ నాయక్, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## విద్యార్థుల భద్రతే లక్ష్యం

### - మార్కాపురంలో స్కూల్, కాలేజీ బస్సుల తనిఖీ



**మార్కాపురం, జులై 8, ప్రభాతవార్త**

జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు, డిఎస్పి యు నాగరాజు ఆదేశాల మేరకు మార్కాపురం సీఐ అల్తాఫ్ హుస్సేన్ పర్యవేక్షణలో రూరల్ ఎస్ఐ, ఎస్ఐ ఆరోన్, మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ (ఎంవీఐ) మాధవరావు సంయుక్తంగా విద్యార్థుల రవాణాకు వినియోగిస్తున్న పాఠశాల, కళాశాల బస్సులను తనిఖీ చేశారు. తనిఖీల్లో బస్సుల రిజిస్ట్రేషన్ పత్రాలు, ఫిట్‌నెస్ సర్టిఫికెట్లు, బీమా, డ్రైవింగ్ లైసెన్సులు, ఇతర వాహన రికార్డులతో పాటు వాహనాల సాంకేతిక పరిస్థితిని పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులు పాఠశాల, కళాశాల యాజమాన్యాలు, డ్రైవర్లకు పలు సూచనలు చేశారు. విద్యార్థుల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, బస్సులను ఎల్లప్పుడూ రోడ్డు యోగ్యమైన స్థితిలో ఉంచాలని, అతివేగంగా నడపకూడదని, సామర్థ్యానికి మించి విద్యార్థులను ఎక్కించరాదని, అన్ని ట్రాఫిక్ నిబంధనలు, భద్రతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు.

## ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో వైఎస్సార్ జయంతి వేడుకలు





**యర్రగొండపాలెం, జులై 8, ప్రభాతవార్త**

మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 77వ జయంతిని పురస్కరించుకుని మార్కాపురం జిల్లా యర్రగొండపాలెం మండల పరిధి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సందడి ఉదయం నుంచే ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద నెలకొంది. యర్రగొండపాలెం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు విరివిగా పాల్గొని వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా క్యాంపు కార్యాలయం నుంచి పట్టణంలో భారీ ర్యాలీ జరిగింది. ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ కార్యకర్తలతో కలిసి ర్యాలీలో పాల్గొన్నారు. అనంతరం జాతీయ రహదారి బస్టాండ్ సెంటర్లోని దివంగత నేత వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యకర్తల నినాదాలతో అక్కడి కూడలి మార్మోగింది. జాతీయ రహదారి కొద్దిసేపు ట్రాఫిక్‌తో స్తంభించిపోయింది. క్యాంపు కార్యాలయంలో సభ జరిగింది. సభలో పాల్గొన్న ఎమ్మెల్యే చంద్రశేఖర్ మాట్లాడుతూ విద్య, వైద్యం, నీళ్ళు ప్రధాన అజెండగా ఆయన పాలన సాగిందని ఆరోగ్యశ్రీ, ఫీజురియింబర్స్ మెంట్, 108 అంబులెన్స్‌లతో పాటు జల యజ్ఞం పేరిట తాగునీటి ప్రాజెక్టులతో పేదలకు పేద విద్యార్థులకు రైతులకు మేలు చేసిన ఘనత వైఎస్ రాజశేఖర్‌రెడ్డికి దక్కుతుందని ఆయన కొనియాడారు. ఆయన అడుగు జాడల్లోనే ఆయన వారసుడు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నడిచారని, నవరత్నాలతో ఆయన పాలన సంక్షేమ ఝురి అలలూరిందని అన్నారు. 2029 ఎన్నికల్లో మరో మారు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ప్రజలు ముఖ్యమంత్రిగా చేయడం కోసం సిద్దంగా ఉన్నారని, ఇక ప్రజల తరుపున అధికార పార్టీ దౌర్జన్యకాండను ఎదుర్కొని పోరాటాలతో జగనన్నకు తోడుగా నిలబడాల్సిన బాధ్యత మనందరిపై ఉందని చంద్రశేఖర్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ఏకులా ముసాలారెడ్డి, పట్టణ అధ్యక్షులు కందూరి కాశీ విశ్వనాథ్, జడ్పీటీసీ సభ్యుడు చేదూరి విజయభాస్కర్, రాష్ట్ర వాణిజ్య విభాగపు నాయకులు సూరే రమేష్, రాష్ట్ర ఎస్టీ నాయకులు రాములు నాయక్, రైతు విభాగపు నాయకులు వెంకటేశ్వరరెడ్డి, రాష్ట్ర ఎస్సీ నాయకులు సింగా ప్రసాద్, వైసీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## గూడ్సు రైలు క్రింద పడి గుర్తు తెలియని వ్యక్తి మృతి



**మార్కాపురం టౌన్, జులై 8, ప్రభాతవార్త**

గూడ్సు రైలు క్రింద పడి గుర్తు తెలియని వ్యక్తి మృతిచెందిన సంఘటన మార్కాపురం రైల్వేస్టేషన్ పరిధిలో బుధవారం చోటు చేసుకుంది. రైల్వే పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మార్కాపురం మండలం రాయవరం (రైల్వే స్టేషన్) వద్ద గల ఫ్లైఓవర్ బ్రిడ్జి క్రింద సుమారు 130 మీటర్ల దూరంలో గుర్తుతెలియని డౌన్ లైన్ పట్టాల మీద ఎదురుగా నిలబడ్డంతో వ్యక్తి వేగంగా వస్తున్న గూడ్స్ రైలుతగలడంతో అక్కడికక్కడే మృతిచెందినట్లు తెలిపారు. కాళ్లు విరిగి, తల పగిలి మెదడు బయటికి వచ్చి 143/30, 143/28 మధ్యన ట్రాక్ మీద పడివున్నాడన్నారు. మృతుని ఎత్తు సుమారు 5.4అడుగులు, కలరు ఎరుపు రంగు, తెల్లని చొక్కా కాలర్ మీద రంగా టైలర్ అని ఉన్నదని, తెల్ల బనియను, కట్ డ్రాయర్, విమల్ చెప్పు ఉన్నట్లు తెలిపారు. పైన తెలిపిన ఆధారాల ప్రకారం మృతుని వివరాలు ఎవరికైనా తెలిస్తే 9247575612, 92475 75610, 9440251916 ఫోన్ నెంబర్లకు సమాచారమివ్వాలని కోరారు.

## రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ అరుణ్ బాబును కలిసిన టిడిపి నాయకులు క్రిష్ణ కిశోర్ రెడ్డి



**గిద్దలూరు, జూలై 8, ప్రభాతవార్త**

జిల్లా పర్యటనలో భాగంగా గిద్దలూరు నియోజకవర్గం జరుగుతున్న గృహ నిర్మాణ పనులను పరిశీలించదానికి విచ్చేసిన రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ అరుణ్ బాబును తెలుగుదేశం పార్టీ నాయకులు ముత్తుముల క్రిష్ణ కిశోర్ రెడ్డి బుధవారం మర్యాద పూర్వకంగా కలిసి శాలువా, పూల మాలతో సన్మానించారు. ఈ సందర్భంగా క్రిష్ణ కిశోర్ రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలో అర్హులు అయిన లబ్ధిదారులు అందరికీ ఇళ్లు మంజూరు చేయాలని అన్ని లే అవుట్‌లలో అంతర్గత రహదారులు, నీటి వసతి కల్పించుటకు తగు చర్యలు తీసుకోవాలని గారిని క్రిష్ణ కిశోర్ రెడ్డి కోరారు. ఈ సందర్భంగా గృహ నిర్మాణ శాఖ అధికారులు, సిబ్బంది, తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మీనరసింహాస్వామి ఆలయంలో ఆళ్వార్లు పునః ప్రతిష్ఠ

**అద్దంకి, జూలై 8, ప్రభాతవార్త :**



సింగరకొండపై వేంచేసి ఉన్న శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారి దేవస్థానంలో బుధవారం ఆళ్వార్లు పునః ప్రతిష్ఠ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఉదయం 6 గంటలకు పూజా కార్యక్రమం, ఉదయం 7 గంటలకు ఆల్వార్ల ప్రతిష్ఠ పూర్ణాహుతి, తదనంతరం వచ్చిన భక్తులకు అన్నదాన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దాతలు రావిపాటి బాలసుబ్రమణ్యం, కార్యనిర్వాహణాధికారి మద్దినేని శ్రీనివాసరావు, చైర్మన్ గుంజి శ్రీనివాస రావు, ధర్మకర్తల సభ్యులు పాల్గొన్నారు.

## ట్రాక్టర్ ఢీకొని వృద్ధుడు మృతి

**అద్దంకి, జూలై 8, ప్రభాతవార్త :**



పట్టణంలోని కమలేశ్వర ఆలయం సమీపంలో నామ్ రోడ్డుపై ట్రాక్టర్ ఢీకొని వృద్ధుడు మృతిచెందాడు. పలగాని అంజియ్య (81), నామ్ రోడ్డుపై వెళుతుండగా వెనుక నుండి వచ్చిన ట్రాక్టర్ ఢీకొట్టగా తీవ్రగాయాలు అయి మృతిచెందాడు. సంఘటన స్థలాన్ని పట్టణ సి.ఐ. సి.ఐ. సుబ్బరాజు, పరిశీలించారు. మృతదేహానికి పంచనామ నిర్వహించి, పిఎంకు తరలించారు. సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## మణికేశ్వరంలో కంటివైద్యశిబిరం - 73మందికి పరీక్షలు

**అద్దంకి, జూలై 8, ప్రభాతవార్త :**



మండలంలోని మణికేశ్వరం గ్రామ పంచాయతీ కార్యాలయంలో బుధవారం సాయి ప్రాథమిక కంటి హాస్పిటల్ అండ్ ఆప్టికల్స్ వారి ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్య బృందం గ్రామ ప్రజలకు కంటి మసకలు, చత్వారం, గ్లాకోమా వంటి వివిధ కంటి సమస్యలపై పరీక్షలు నిర్వహించారు. ఈ శిబిరంలో భాగంగా 73మందిని పరీక్షించి, అవసరమైన వారికి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి మస్తాన్ వలి, తెదేపా నాయకులు కరిముల్లా, మాధ్యూస్, ఆదినారాయణ, బడావలి, బలరామిరెడ్డి, మౌలాలి, పాంటింగ్, అబ్రహాం, ఫకీర్, మంగయ్య, సుధా తదితరులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వం పాలనలో పూర్తి వైఫల్యం

**- కప్పిపుచ్చుకునేందుకే అబద్దాలు ప్రచారం :డాక్టర్ చింతలపూడి**

**అద్దంకి, జూలై 8, ప్రభాతవార్త :**



రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం పాలనలో పూర్తిగా విఫలమైయిందని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అద్దంకి నియోజకవర్గ ఇన్‌చార్జ్ చింతలపూడి అశోక్ కుమార్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. తమ వైఫల్యాన్ని కప్పిపుచ్చుకునేందుకు అబద్దాలు ప్రచారం చేస్తున్నారని, ఆయన విమర్శించారు. మాజీ ముఖ్యమంత్రి, దివంగత నేత డాక్టర్ వై.ఎస్. రాజశేఖర రెడ్డి 77వ జయంతి వేడుకలు అద్దంకి నియోజకవర్గంలో ఘనంగా నిర్వహించారు. అద్దంకిలోని ఎన్‌టిఆర్ నగర్, వైఎస్ఆర్ విగ్రహం వద్ద జరిగిన కార్యక్రమంలో చింతలపూడి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైఎస్సార్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పని తీరుపై నిప్పులు చెరిగారు. తిరుపతి సభలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వైఎస్సార్‌సీపీని ఉద్దేశించి చేసిన వ్యాఖ్యలను అశోక్ కుమార్ తీవ్రంగా ఖండించారు. పార్టీని "గొడ్డలి పార్టీ" అని సంబోధించడం ముఖ్యమంత్రి రాజకీయ దివాళాకోరుతనానికి నిదర్శనమని విమర్శించారు. వైఎస్సార్‌సీపీ పాలనలో అమలు చేసిన సంక్షేమ పథకాలు కోట్లాది మంది పేదల జీవితాల్లో వెలుగులు నింపాయని, ఆ విషయాన్ని ప్రజలు ఇప్పటికీ గుర్తుంచుకున్నారని అశోక్ కుమార్ పేర్కొన్నారు. ప్రజా విశ్వాసాన్ని కోల్పోతున్న కూటమి ప్రభుత్వం, అవాస్తవాలతో కూడిన రాజకీయ విమర్శలను ఆయుధంగా వాడుకుంటోందని ఆరోపించారు. చంద్రబాబు ఎన్ని విమర్శలు చేసినా, ఎంతగా అణచివేయాలని చూసినా, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రజల పక్షాన నిలబడి, ప్రభుత్వ వైఫల్యాలను నిలదీస్తూనే ఉంటుందని ఆయన స్పష్టం చేశారు.

## మేదరమెట్లలో ఘనంగా వైఎస్ఆర్ జయంతి వేడుకలు

**కొరిశపాడు, జూలై 8, ప్రభాతవార్త :**



మండలంలోని, మేదరమెట్ల గ్రామంలో దివంగత ముఖ్యమంత్రి, జనహృదయ విజేత డాక్టర్ వై.ఎస్. రాజశేఖరరెడ్డి జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో అద్దంకి నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త డాక్టర్ చింతలపూడి అశోక్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ అశోక్ కుమార్ మేదరమెట్ల గ్రామంలోని పలు చోట్ల వైఎస్ఆర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం, కేక్ కటింగ్ కార్యక్రమంలో నిర్వహించారు. వైఎస్సార్ ఆశయ సాధనే ధ్యేయంగా మన ప్రియతమ నేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నాయకత్వంలో ప్రజాపక్షంగా ముందుకు సాగాలని అశోక్ కుమార్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వివిధ హోదాలలో ఉన్న వైఎస్ఆర్సీపీ నాయకులు,పార్టీ శ్రేణులు,కార్యకర్తలు,అభిమానులు పాల్గొన్నారు.

## మేదరమెట్ల ఎస్సైగా టి.రమేష్ బాబు

**కొరిసపాడు, జూలై 8, ప్రభాతవార్త :**



మేదరమెట్ల పోలీస్ స్టేషన్ ఎస్సైగా టి.రమేష్ బాబు బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా తనను కలిసిన విలేకరులతో ఎస్సై రమేష్ బాబు మాట్లాడుతూ గతంలో తాను తొలిసారిగా జిల్లాలోని పొన్నలూరు పోలీస్ స్టేషన్ ఎస్ఐగా బాధ్యతలు చేపట్టి విధులు నిర్వహించానన్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలో ఎటువంటి అసాంఘిక కార్యకలాపాలకు తావు లేకుండా విధులు నిర్వహిస్తానన్నారు. జూదరులపైన, బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించే వారిపట్ల కఠిన చర్యలు తీసుకుంటానన్నారు. గ్రామాలలో దొంగతనాలు జరగకుండా రాత్రి వేళలో గస్తీ నిర్వహిస్తూ, గ్రామాలలో ట్రాఫిక్ నియంత్రణకు కూడా ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. చట్టపరంగా వ్యవహరిస్తూ తన పరిధిలోని గ్రామాల ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని పేర్కొన్నారు.

## అర్హత ఉన్న ఏ ఓటు తొలగించం - తాసిల్దార్ పి.సింగారావు

**జె. పంగులూరు, జూలై 8, ప్రభాతవార్త**



ప్రజలకు రాజ్యాంగం కల్పించిన ఓటును బి ఎల్ ఓ లద్వారా నమోదు చేయించుకొని హక్కును పొందాలని మండల తాసిల్దార్ పి సింగారావు అన్నారు. మండలంలోని బుధవారం, చందలూరు గ్రామాలలో పంచాయతీ కార్యాలయంలో ఎస్ ఐ ఆర్ పనులను తాసిల్దార్ పి. సింగారావు బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ పి.సింగారావు మాట్లాడుతూ 39,757 మొత్తం ఓటర్లు ఉండగా ఈ ఎఫ్‌లు 100 శాతం పంపిణీ పూర్తి చేయడమైనదిని, ఇప్పటి వరకు బి ఎల్ వో లు డిజిటలైజెషన్ 67 శాతం పూర్తి చేయడమైనదిని, మిగిలిన ఓటర్లు మీ దగ్గర ఉన్న ఈ ఎఫ్ ఫారం లు త్వరగా మీ బి ఎల్ ఓ లకు అందించి ఓటును నమోదుచేయించుకోవాలన్నారు. డెత్ లు, డబల్ ఓట్లు తొలగించుకోవాలని, అర్హత ఉన్న ఏ ఓటు తొలగించబడదన్నారు. అనర్హత గల ఓటు ఉండకూడదన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సెక్రటరీలు వీఆర్వోలు బి ఎల్ ఓ లు పాల్గొన్నారు.

## ప్రజల మనిషి వైఎస్ రాజశేఖర్ రెడ్డి 77వ జయంతి వేడుకలు

**వలేటివారిపాలెం, జూలై 8, ప్రభాతవార్త**



దివంగత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్.రాజశేఖరరెడ్డి 77వ జయంతి వేడుకలు మండలంలోని చిన్న అమ్మపాలెంలో ఘనంగా నిర్వహించారు. రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ చెన్నెబోయిన ఓబులుకొండయ్య, చెన్నెబోయిన శ్రీనివాసులు మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి, పేదల సంక్షేమానికి ఆయన చేసిన సేవలను ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు నేటికీ ప్రజలు గుండెల్లో శాశ్వతంగా నిలిచిపోయాయని అన్నారు. బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం పరితపించి పేద ప్రజలకు సుపరిపాలన అందించిన మహానేత వైఎస్ఆర్ అని కొనియాడారు. కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఈనెల 17న మండల సర్వసభ్య సమావేశం

**ఉలవపాడు, జూలై 8, ప్రభాతవార్త**

ఈనెల 17వ తేదీ మధ్యాహ్నం రెండు గంటలకు ఎంపీపీ వాయుల మస్తానమ్మ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం జరుగుతుందని ఎంపీడీవో బి సురేష్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి మండల పరిషత్ ప్రాదేశిక సభ్యులు, జిల్లా పరిషత్ సభ్యులు, పంచాయతీ స్పెషల్ ఆఫీసర్లు తప్పనిసరిగా హాజరు కావాలని కోరారు.

## పేద బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి వైఎస్సార్: బూచేపల్లి

**దర్శి, జూలై 8, ప్రభాతవార్త**



పేద, బడుగు, బలహీన వర్గాల ఆశా జ్యోతి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి అని దర్శి ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి అన్నారు. బుధవారం దర్శిలో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 77వ జయంతి సందర్భంగా దర్శి గడియార స్తంభం, రెడ్డి కాంప్లెక్స్ వద్ద రాజశేఖర్‌రెడ్డి విగ్రహాలకు పూలమాల వేసి నివాళులర్పించి కేక్ కట్ చేసి అన్నదానం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బూచేపల్లి మాట్లాడుతూ రాజశేఖర్‌రెడ్డి పాలన ఒక స్వర్ణయుగం అని అన్నారు. ఆరోగ్యశ్రీ, ఫీజు రియింబర్స్‌మెంట్, ఉచిత కరెంట్, పేదవాడికి ఉచిత ఇల్లు వంటి పథకాలతో ప్రజల హృదయాల్లో నిలిచి దేవుడు అయ్యాడు అన్నారు. రాష్ట్రం సాగునీటి ప్రాజెక్టులు నిర్మించిన మహనీయుడు రాజశేఖర్‌రెడ్డి అని అన్నారు. ఈ కారక్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, దర్శి మండల అధ్యక్షులు వెన్నపూస వెంకటరెడ్డి, దర్శి పట్టణ అధ్యక్షులు ముత్తినీడి సాంబ, వైస్ ఎంపీపీలు సోము దుర్గారెడ్డి, కొరివి ముసలయ్య, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి పోశం మధుసూదన్‌రెడ్డి, రాష్ట్ర వాణిజ్య విభాగం కార్యదర్శి సానికొమ్ము తిరుపతిరెడ్డి, జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు కేవీ రెడ్డి, ఎంపీటీసీల సంఘం జిల్లాఅధ్యక్షులు బండి గోపాల్‌రెడ్డి, మాజీ సర్పంచ్ కేసరి రాంభూపాల్‌రెడ్డి, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు దేవప్రసాద్, జిల్లా వాణిజ్య విభాగం అధ్యక్షులు కొల్లా భాస్కర్, మాజీ సొసైటీ అధ్యక్షులు వేమిరెడ్డి చెన్నారెడ్డి, మాజీ ఏఎంసీ చైర్మన్ షేక్ షకీల మిల్లర్ బుజ్జి, నాయకులు ఇత్తడి దేవదానం, దుగ్గిరెడ్డి నారాయణరెడ్డి, కొరివి ముసలయ్య, పోతంశెట్టి మురళి, కోరే సుబ్రావు, కుంట ఆదారావు, బిజ్జం శ్రీనివాసులురెడ్డి, పాణ్యం మజ్ను వలి, కైపు సుబ్బారెడ్డి, కొడవటి జాన్, గోను వెంగల్‌రెడ్డి, బాలకొండారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఇడుపులపాయలో వైఎస్సార్ జయంతిలో వేడుకలో పాల్గొన్న కైపు

**దర్శి, జులై 8, ప్రభాతవార్త**



తెలుగు ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన మహానేత, రైతు బాంధవుడు, పేదల పెన్నిది, సంక్షేమ పాలనకు చిరునామా, దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 77వ జయంతి సందర్భంగా కడప జిల్లా ఇడుపులపాయలోని వైఎస్సార్ ఘాట్ వద్ద ఏపీ సీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలరెడ్డి ఆధ్వర్యంలో అత్యంత భక్తిశ్రద్దలతో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో ఆల్ ఇండియా ఇన్‌ఆర్గనైజ్డ్ వర్కర్స్ ఎంప్లాయిస్ కాంగ్రెస్(కేకేసీ), ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు,దర్శి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కైపు వెంకట కృష్ణారెడ్డి పాల్గొని మహానేత సమాధి వద్ద పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. అదే విధంగా డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జయంతి సందర్భంగా రూపొందించిన ప్రత్యేక పోస్టర్‌ను ఆయన ధర్మపత్ని వైఎస్ విజయమ్మ చేతులమీదుగా ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ సైదా పాల్గొన్నారు.

## లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ

**దర్శి, జులై 8, ప్రభాతవార్త**



లయన్స్‌క్లబ్ ఆఫ్ దర్శి స్నేహ వారి ఆధ్వర్యంలో ఉచితంగా మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ కార్యక్రమం శంకర నేత్రాలయం పెద్ద కాకాని గుంటూరు వారి సౌజన్యంతో దర్శి మున్సిపాలిటీ పరిధిలో ఉన్నటువంటి శంకర విజన్ సెంటర్‌నందు కంటి చూపు పరీక్షలు చేయించుకుని అవసరమైన వారికి కంటి ఆపరేషన్ నిమిత్తం , కంటి పరీక్షల నిమిత్తం దర్శి విజన్ సెంటర్‌కు వచ్చినటువంటి దర్శి మున్సిపాలిటీ, చుట్టు పక్కల గ్రామాల నుండి వచ్చినటువంటి వారికి లయన్స్‌క్లబ్ ఆఫ్ దర్శి స్నేహ ఆధ్వర్యంలో బుధవారం 200 మందికి ఉచితంగా మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రీజనల్ చైర్మన్ కల్లూరి విద్యాసాగర్‌రెడ్డి, రీజనల్ సెక్రటరీ బూదాటి ఆంజనేయులు, క్లబ్ అధ్యక్షులు పానుగంటి బీవీ సత్యనారాయణ గుప్తా, సెక్రటరీ బిజ్జం నాగారుజనరెడ్డి, ట్రెజరర్ గుడిపాటి మారుతి, అశోక్, లయన్స్ క్లబ్ సభ్యులు యెనుముల నరసారెడ్డి, అంబటి గోవిందరెడ్డి, నాన్ లయన్ శ్యామల, శివ ప్రకాశ్‌రెడ్డి, దర్శి శంకర విజన్ సెంటర్ ఆప్తమలిస్టు ఎస్‌కే శాంతి కుమార్, పేషెంట్ కౌన్సిలర్ జి.ఝాన్సీ, తదితరులు పాల్గొన్నారు.

## అక్రమవాడకంపై విద్యుత్‌శాఖ విజిలెన్స్ దాడులు

**వలేటివారిపాలెం, జూలై 8, ప్రభాతవార్త**



అక్రమ విద్యుత్ వాడకంపై విద్యుత్ శాఖ విజిలెన్స్ అధికారులు బుధవారం వలేటివారిపాలెం మండల పరిధిలో 25 బృందాలుగా విస్తృత తనిఖీలు చేపట్టారు. పలురకాల కేసులు నమోదు చేసి, 5,43,000/- అపరాధరుసం వేసినట్లు ఒంగోలు పర్యవేక్షక ఇంజనీర్ కట్టా వెంకటేశ్వర్లు తెలిపారు. 12 మంది అధికారులు 56 మంది సిబ్బంది 25 బృందాలుగా ఏర్పడి మండలంలోని అన్ని గ్రామాలలో విద్యుత్ సర్వీసులను తనిఖీ చేశారు. విద్యుత్ సర్వీసులు తనిఖీలు విద్యుత్ చట్టంకు లోబడి ఉంటాయన్నారు విద్యుత్ చౌర్యం పై ఫిర్యాదులను 9440812358, 9440812359 నెంబర్ల ద్వారా పూర్తి సమాచారాన్ని నేరుగా గాని వాట్సాప్ ద్వారా గాని తెలియచేయాలన్నారు. ఈ తనిఖీల్లో విజిలెన్స్ ఏఇ టి. హైమావతి, ఆపరేషన్ ఎఇ అత్తింటి వీరయ్య, డిప్యూటీ ఎఇ కందుకూరు రూరల్ విజయ బాబు, డిప్యూటీ ఎఇ కందుకూరు టౌన్ రాఘవేంద్రరావు, డిప్యూటీ ఎఇ సింగరాయకొండ యుగంధర్, విజిలెన్స్ డిప్యూటీ ఎఇ వెంకటేశ్వర్లు, విజిలెన్స్ ఏఇలు కోటయ్య, కోటేశ్వరరావు, విద్యుత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి

**ఉలవపాడు, జూలై 8, ప్రభాతవార్త**



ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి 77వ జన్మదిన వేడుకలను ఉలవపాడు లో ఘనంగా నిర్వహించారు. ఉలవపాడులోని రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం పేదలకు అల్పాహారం ఏర్పాటు చేశారు. ఈకార్యక్రమంలో పార్టీ అధ్యక్షులు నన్నం పోతురాజు, పార్టీ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ వెలిచెర్ల ధనకోటి, జిల్లా నాయకులు వేమూరి వెంకటేశ్వర్లు, వెలిచెర్ల చంద్రశేఖర్, జమ్ముమాదవ, కట్టా శ్రీనివాసులు,షెక్ సంధాని భాషా,షెక్ ఖాదర్ భాషా (కొఅప్షన్ సభ్యులు) యంపిపి ప్రతినిధి వాయిల తిరుపతి, యంపిటిసి రాధా మాధవి నియోజకవర్గ నాయకులు పాలవెల్లి అమర్నాథ్ రెడ్డి, కార్యకర్తలు వైయస్సార్ అభిమానులు పాల్గొన్నారు.

## చీమకుర్తిలో డాక్టర్ వైయస్ జయంతి వేడుకలు

**చీమకుర్తి, జూలై 8, ప్రభాతవార్త**



దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు చీమకుర్తిలో బుధవారం ఘనంగా జరిగాయి. చీమకుర్తి పట్టణంలోని బూచేపల్లి కళ్యాణ మండపం పక్కన, ఎన్ఎస్పి కాలనీ వద్ద గల డాక్టర్ వైయస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహాలకు మాజీ మంత్రి, నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ మేరుగు నాగార్జున పూలమాలలువేసి ఘన నివాళులు అర్పించారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు పమిడి వెంకటేశ్వర్లు, పట్టణ పార్టీ అధ్యక్షుడు కిష్టపాటి శేఖర్ రెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ గోపురపు రాజ్యలక్ష్మీ పూర్ణచంద్రరావు, బీసీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి తెల్లమేకల గాంధీ, గంగిరెడ్డి సుందర రామిరెడ్డి, సోమ శేషాద్రి, మొగిలిశెట్టి వెంకటేశ్వర్లు, మండల పార్టీ ఉపాధ్యక్షుడు చీదర్ల శేషు, పాటిబండ్ల గంగయ్య, భీమన వెంకట్రావు, బాపతు రవణమ్మ, మారం పద్మ, గోపవరపు, ఏలూరు సురేష్, సాదినేని వెంకట్రావు, పాలడుగు సుబ్బారావు పాల్గొన్నారు.

## వర్షాధార పంటలపై అవగాహన కల్పించండి

**కొండపి, జులై 8, ప్రభాతవార్త**



ఈ ఏడాది వాతావరణ పరిస్థితులు దృష్ట్యా వర్షపాతం తక్కువగా నమోదయ్యే అవకాశాలు ఉన్నాయని కావున రైతులకు ఖరీఫ్ సీజన్లో వర్షాధార పంటలపై అవగాహన కల్పించాలని జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాసరావు వ్యవసాయ సిబ్బందికి సూచించారు. కొండపి వ్యవసాయ కార్యాలయంలో కొండపి జరుగుమల్లి మండలాల పరిధిలోని రైతు సేవకేంద్రాల్లో పనిచేయుచున్న వ్యవసాయ శాఖ సిబ్బందికి ఖరీఫ్ సీజన్ కార్యాచరణ అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జిల్లా అధికారి మాట్లాడుతూ గ్రామాలలో వ్యవసాయ శాఖ సిబ్బంది తమపరిధిలో ఉన్న ప్రతి యొక్క రైతుకి ఏపిఏఐఎంఎస్ యాప్‌ను డౌన్లోడ్ చేపించి దాని యొక్క ఉపయోగాలును రైతులకు తెలియజేయాలనీ కోరారు. అదే విధంగా సబ్సిడీపై అందుబాటులో ఉన్న పచ్చి రొట్ట పైరుల విత్తనాలు రైతులకు అందచేయాలనీ కోరారు. కార్యక్రమంలో సింగరాయకొండ ఏడిఏ నిర్మలా కుమారి, కొండపి ఏఓ ఎం.మాల్యాద్రి, జరుగుమల్లి ఏవో విశ్వనాథ్ ఏఈఓ కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

## రాజన్న, జగనన్న పాలనలలో అభివృద్ధి, సంక్షేమం ముందంజ

**- మాజీ మంత్రి నాగార్జున**

**సంతనూతలపాడు, ప్రభాతవార్త**



మాజీ ముఖ్యమంత్రిలు రాజశేఖర్‌రెడ్డి, జగన్‌మోహన్‌రెడ్డి పరిపాలనలో రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం ముందంజలో ఉన్నట్లు మాజీ మంత్రి, సంతనూతలపాడు నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త డాక్టర్ మేరుగ నాగార్జున పేర్కొన్నారు. సంతనూతలపాడులోని వైసీపీ కార్యాలయంలో బుధవారం జరిగిన దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 77వ జయంతి వేడుకల్లో భాగంగా జరిగిన కేక్ కటింగ్ వేడుకలు కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి కేక్ కట్ చేసి అనంతరం మాట్లాడారు. సంతనూతలపాడు మండల వైసీపీ అధ్యక్షులు దుంపా చెంచిరెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమంను నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వైసీపీ అధ్యక్షులు దుంపా చెంచిరెడ్డి మొదటి కేక్‌ను మాజీ మంత్రి నాగార్జునకు తినిపించారు. 2029న జరిగే ఎన్నికల్లో వైసీపీ తప్పక విజయం సాధించనున్నట్లు మాజీ మంత్రి నాగార్జున ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సంతనూతలపాడు ఎంపీపీ బుడంగుంట విజయ నాగేశ్వరరావు, జడ్పీటీసీ జిల్లా వైసీపీ మహిళా విభాగం అధ్యక్షురాలు దుంపా రమణమ్మ, మార్కెట్ కమిటీ మాజీ అధ్యక్షులు ఐ.పిచ్చిరెడ్డి, చీమకుర్తి పట్టణ వైసీపీ అధ్యక్షులు కే.శేఖర్‌రెడ్డి, మాజీ సొసైటీ అధ్యక్షులు దుంపా యల్లమందరెడ్డి, మాదాల వెంకటరావు, మండల వైసీపీ మహిళా విభాగం అధ్యక్షురాలు ఎం.సీతమ్మ, జిల్లా వైసీపీ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి పల్లెపాటి రామారావు, ఎంపీటీసీలు కే.సుబ్బారావు, ఎల్.నాగేశ్వరరావు, మాజీ సర్పంచ్ ఎం.శైలజ అమర్నాథ్, మాజీ సొసైటీ డైరక్టర్లు తన్నీరు మోహన్‌రావు, కే.కోటేశ్వరరావు, వైసీపీ నాయకులు మండవ వెంకట నారాయణ, బలిజేపల్లి రామచంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## దివంగత ముఖ్యమంత్రికి ఘన నివాళులర్పించిన మాజీ మంత్రి నాగార్జున

**సంతనూతలపాడు(మద్దిపాడు), ప్రభాతవార్త**



మద్దిపాడు మండలం ఏడుగుండ్లపాడు గ్రామంలో బుధవారం నాడు దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 77వ జయంతి వేడుకల్లో భాగంగా మాజీ మంత్రి, సంతనూతలపాడు నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త డాక్టర్ మేరుగ నాగార్జున రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. మాజీ మంత్రి నాగార్జున కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో మద్దిపాడు ఎంపీపీ వాకా అరుణా కోటిరెడ్డి, జిల్లా వైసీపీ సెక్రటరీ గుడ్డపాతల రవి, సంతనూతలపాడు పంచాయతీరాజ్ విభాగం అధ్యక్షులు బొమ్మల రామాంజనేయులు, రాష్ట్ర ఎ స్సీ సెల్ జనరల్ సెక్రటరీ కందుల డానియేల్, మండల పబ్లిసిటి వింగ్ అధ్యక్షులు గద్దె జాలయ్య, వైసీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛ పథ కార్యక్రమాలను పరిశీలించిన సీఈఓ చిరంజీవి డీపీవో అనుపమ

**సంతనూతలపాడు, జులై 8, ప్రబాతవార్త**



మండల కేంద్రమైన సంతనూతలపాడులో జరుగుతున్న స్వచ్ఛ ఆంధ్ర,స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛ పథం పనులను బుధవారం జిల్లా పరిషత్ సీఈఓ బి.చిరంజీవి, జిల్లా పంచాయతీ అధికారిణి ఎం.అనుపమలు పరిశీలించారు. సంతనూతలపాడులోని ఒంగోలు- కర్నూలు రహదారిలోని పార్కు సమీపంలో ఈ కార్యక్రమం కింద జరుగుతున్న పనులను వారు పరిశీలించి సిబ్బందికి తగు సూచనలు ఇచ్చారు. తదుపరి మండలంలోని రుద్రవరం గ్రామంలో స్వచ్ఛ రథంకు సంబంధించి జరుగుతున్న పని విధానంను జిల్లా పరిషత్ సీఈఓ చిరంజీవి ఆకస్మికంగా పరిశీలించారు. ప్రజల నుండి సమస్యలపై అడిగి తెలుసుకున్నారు. ఐవీఆర్ఎస్ కాల్స్‌పై పాంప్లెట్ ద్వారా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవోలు పి.రవికుమార్, యు.అరుణ కుమారి, గ్రామ పంచాయతీ అభివృద్ధి అధికారులు ఆర్.శ్రీనివాసులు,మమత, సిబ్బంది పాల్గొన్నారు.

## వాడవాడలా వైఎస్సార్ జయంతి వేడుకలు

**ఒంగోలు, ప్రభాతవార్త**



ఒంగోలు నియోజకవర్గ వైసీపీ ఇన్‌చార్జి చుండూరి రవి ఆధ్వర్యంలో వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యాలయం నుంచి చర్చి సెంటర్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అక్కడ వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి 77కిలోల కేక్‌ను కట్ చేశారు. ఈ సందర్భంగా వైసీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి చుండూరి రవిబాబు మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి సంక్షేమ సారధి, జలయజ్ఞ సృష్టికర్త, పేదల పాలిట పెన్నిది, ఎస్సీ, ఎస్టీ,బీసీ మైనార్టీ ప్రజల ఆరాధ్య దైవమని ఆయన కొనియాడారు. రామ్‌నగర్‌లోని 10వ లైన్‌లో వైఎస్సార్‌సీపీ ప్రచార విభాగం నగర అధ్యక్షులు పిగిలి శ్రీనివాసరావు, 15వ డివిజన్ అధ్యక్షులు ఆనం శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో వేడుకలు జరిగాయి. వైఎస్సార్‌సీపీ యువజన నాయకులు పప్పుల శ్రీహరిరెడ్డి, ఆవుల అనీల్ ఆధ్వర్యంలో చర్చి సెంటర్లో వైఎస్సార్ విగ్రహం వద్ద కేక్ కట్ చేసి పేదలకు అన్నదానం చేశారు. వైఎస్సార్‌సీపీ మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ చాన్ భాషా 4వ డివిజన్ అధ్యక్షులు సయ్యద్ రఫీ ఆధ్వర్యంలో గోరంట్ల మల్టీ ప్లెక్స్ ఎదురు వేడుకలను నిర్వహించారు. 48,49,24వ డివిజన్ల అధ్యక్షులు దేవరంపాటి నాగరాజు, గాలం సుబ్బారావు, చుండూరి కృష్ణ సాయి ఆధ్వర్యంలో ఆర్‌టీసీ బస్టాండ్ సెంటర్లోని వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పించారు. 45వ డివిజన్ మాజీ కార్పొరేటర్ వెన్నపూస కుమారి వెంకటేశ్వరరెడ్డి, జిల్లా స్టూడెంట్ వింగ్ అధ్యక్షులు పల్నాటి వెంకటేశ్వరరెడ్డి, 44వ డివిజన్ అధ్యక్షులు ఎదురు మాల్యాద్రి ఆధ్వర్యంలో కర్నూలు రోడ్డు సెయింట్ జేవియర్స్ ఎదురుగా గల వైఎస్సార్ విగ్రహానికి నివాలులర్పించారు. వైఎస్సార్‌సీపీ జిల్లా లీగల్ సెల్ అధ్యక్షులు నగరికంటి శ్రీనివాసరావు, లీగల్ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు దర్శాసి హరిబాబు ఆధ్వర్యంలో జిల్లా కోర్టు బయట కేక్ కటింగ్, స్వీట్స్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.

## ఘనంగా వైఎస్సార్ జయంతి వేడుకలు

**బల్లికురవ జులై 8( ప్రభాతవార్త)**



దివంగత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్‌రెడ్డి 77వ జయంతి వేడుకలు బుధవారం మండలంలో ఘనంగా నిర్వహించారు. నక్క బొక్కలపాడు, చెన్నుపల్లి గ్రామాల్లోని వైయస్సార్ విగ్రహాలకు అద్దంకి వైకాపా ఇన్చార్జ్ చింతలపూడి అశోక్ కుమార్ ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు గుర్తు చేశారు. సంక్షేమ పథకాల సృష్టికర్తగా వైఎస్ఆర్ ప్రజల గుండెలలో చిరస్థాయిగా నిలిచిపో యారన్నారు. రాజీవ్ ఆరోగ్యశ్రీతో పేదలకు కార్పొరేట్ వైద్యానికి ఉచితంగా అందించారని, 108 అంబులెన్స్ సర్వీస్ను ప్రవేశ పెట్టడం ద్వారా అత్యవసర పరిస్థితులలో వైద్య సహాయం అందజేసే ఉచిత అంబులెన్స్ వ్యవస్థను అందుబాటులోకి తెచ్చారన్నారు. అదేవిధంగా రైతులకు ఉచిత విద్యుత్ అందజేసి వ్యవసాయ రంగాన్ని ప్రోత్సహించారన్నారు. ఫీజు రియంబర్స్మెంట్ ప్రవేశ పెట్టడం ద్వారా, పేద, ఆర్థికంగా వెనుకబడిన వర్గాల విద్యార్థులు ఉన్నత చదువులు చదివే అవకాశాన్ని కల్పించారన్నారు. ఈ కార్యక్రమాలలో ఆయా గ్రామాల పార్టీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కొణిదనలో నివాస గృహంలో చోరీ..బంగారం అపహరణ

**బల్లికురవ జులై 8( ప్రభాతవార్త)**



మండలంలోని కొనిదేన గ్రామంలో మంగళవారం రాత్రి నివాస గృహంలో చోరీ జరిగింది. ఎస్సై నాగరాజు కథనం ప్రకారం గ్రామానికి చెందిన గుంజి ఆదిశేషు మంగళవారం ఉదయం కుటుంబ సభ్యులతో కలిసి వైద్య పరీక్షలు నిమిత్తం గుంటూరు వైద్యశాలకు వెళ్ళాడు. వైద్యశాలలో పరీక్షల అనంతరం సమయం మించి పోవడంతో గుంటూరులోనే ఉంటున్న కుమారుని వద్దకు ఆ రాత్రి వెళ్లారు. ఇదే అదునుగా భావించిన దొంగలు ఇంటి తాళాలు పగలగొట్టి బీరువాలోని 16 గ్రాముల బంగారు ఆభరణాలను అపహరించారు. బుధవారం ఉదయం ఇంటి తాళాలు పగలగొట్టి ఉండటంతో, బంధువులు గమనించి ఆదిశేషులకు సమాచారం అందించారు. ఆదిశేషు ఫిర్యాదు మేరకు సంతమాగులూరు సిఐ శేషగిరిరావు, ఎస్సై నాగరాజులు సంఘటన స్థలానికి చేరుకొని విచారణ కొనసాగించారు. వేలిముద్రల బృందాన్ని రప్పించి వేలిముద్రలు సేకరించారు. ఎస్ఐ నాగరాజు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## వివాహ వేడుకలో పాల్గొన్న శిద్దా దంపతులు

**దర్శి, జులై 8, ప్రభాతవార్త**



దర్శి పట్టణానికి చెందిన టీడీపీ మాజీ టౌన్ పార్టీ అధ్యక్షుడు యాదగిరి వాసు, అనురాధ కుమార్తె భాగ్యమణిలక్ష్మీ, ప్రసాద్‌ల వివాహ వేడుక బుధవారం జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర మాజీ మంత్రి శిద్దా రాఘవరావు, ఆయన సతీమణి, రాష్ట్ర ఆర్యవైశ్య మహిళ సంఘ గౌరవ అధ్యక్షురాలు శిద్దా లక్ష్మీపద్మావతిలు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.

9-7Pg5fO_9-7Pg5fO.qxd 08/Jul/26 10:34 PM Page 1



# దుగరాజపట్నం షిప్ బిల్డింగ్ క్లస్టర్‌లో పెట్టుబడులు పెట్టండి



- ఆంధ్రప్రదేశ్ మారిటైమ్ బోర్డుతో కలిసి పనిచేసేందుకు ముందుకు రండి
- కొరియా మెరైన్ ఎక్విప్‌మెంట్ అసోసియేషన్ రౌండ్ టేబుల్ సమావేశంలో మంత్రి లోకేష్

**విజయవాడ, జులై 8 ప్రభాతవార్త ప్రతినిధి:** భారత తూర్పుతీరంలో మారిటైమ్ వ్యాపారానికి ఆంధ్రప్రదేశ్ అత్యంత అనుకూలమైన ప్రాంతం. 1053 కి.మీ.ల సుదూర తీరప్రాంతం కలిగి ఉంది. ఒక మేజర్, 5 నాన్ మేజర్ ఆపరేషనల్ పోర్టుల ద్వారా ప్రతిఏటా 330 మిలియన్ టన్నులకు పైగా సరుకుల రవాణా జరుగుతోందని మంత్రి నారా లోకేష్ తెలిపారు. కొరియా మెరైన్ ఎక్విప్ మెంట్ అసోసియేషన్ (కోమియా) ఆధ్వర్యాన బుసాన్‌లో నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో మంత్రి నారా లోకేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ ఎపిలో మరో 4 గ్రీన్ ఫీల్డ్ పోర్టులు నిర్మాణంలో ఉన్నాయి. 1.10 లక్షల ఎకరాలకు పైగా ఇండస్ట్రియల్ ల్యాండ్ బ్యాంక్ అందుబాటులో ఉంది. ప్రతి 50 కి.మీ.లకు ఒక ఓడరేవు/ షిప్ యార్డ్/ ఫిషింగ్ హార్బర్ ఏర్పాటు చేయాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నామని చెప్పారు.

భారత్‌లో మొట్టమొదటి స్టేట్ అప్రూవ్డ్ షిప్ బిల్డింగ్ క్లస్టర్ దుగరాజపట్నంలో రూ.30వేల కోట్లతో 3,488 ఎకరాల్లో నిర్మితమవుతోంది. దీనిని ఆంధ్రప్రదేశ్ మారిటైమ్ బోర్డు, విశాఖపట్నం పోర్ట్ అథారిటీ సంయుక్తంగా విశాఖపట్నం–చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్ (విసిఐసి)లో అభివృద్ధి చేస్తున్న ఈ క్లస్టర్ శ్రీసిటీ, కృష్ణపట్నం పోర్టులకు సమీపంలో ఉండటంతోపాటు కనెక్టివిటీ కలిగి ఉంది. భారతీయ ఎగుమతి మార్కెట్ల కోసం కొరియన్ పరికరాలను స్థానికీకరించడానికి, ప్లగ్అండ్‌ప్లే మౌలిక సదుపాయాలు, ఉమ్మడి సౌకర్యాల ఏర్పాటుకు కొరియా మెరైన్ ఎక్విప్‌మెంట్ అసోసియేషన్ ప్రతినిధులకు ఆహ్వానం పలుకుతున్నాం. దుగరాజపట్నం షిప్ బిల్డింగ్ క్లస్టర్‌లో టెస్టింగ్/ సర్టిఫికేషన్ ల్యాబ్‌లతో పాటు ఇంజన్లు, ప్రొపల్షన్, నావిగేషన్, డెక్ మెషినరీ, ఎలక్ట్రికల్స్, అవుట్‌ఫిట్టింగ్, ప్రత్యేక మెరైన్ పరికరాల తయారీ, అనుబంధ పార్కును ఏర్పాటు చేయాల్సిందిగా కోమియా సభ్యులను స్వాగతిస్తున్నట్లు లోకేష్ పేర్కొన్నారు.

భారతదేశంలో సుమారు యుఎస్ 12.3 బిలియన్ల నౌకా నిర్మాణ ఆర్డర్లు ఉన్నాయి. ఇప్పటికీ 93శాతం అంతర్జాతీయ సరుకు రవాణా విదేశీ నౌకల ద్వారానే జరుగుతోంది. తీరప్రాంత నౌకలలో 50శాతం 20 ఏళ్లకు పైబడినవి, ఎంవోపిఎస్‌జి పరిధిలోని 112 నౌకలు, విశాఖపట్నంలోని హిందుస్థాన్ షిప్‌యార్డ్‌లో నౌకల మరమ్మతులకు డిమాండ్ ఉంది. భారత ప్రభుత్వం రూ.70 వేల కోట్ల మారిటైమ్ ప్యాకేజీ ప్రకటించింది. ఇందులో భాగంగా ఒక్కొక్క నౌకా నిర్మాణానికి 15నుంచి 25 శాతం ఆర్థిక సాయం అందుతోంది. రూ.25 వేల కోట్ల మారిటైమ్ డెవలప్‌మెంట్ ఫండ్ ద్వారా కొత్త యార్డులకు మూలధన వ్యయంలో 25శాతం వరకు గ్రాంట్ల రూపంలో అందుతోంది. నౌకా నిర్మాణానికి మౌలిక సదుపాయాల హోదా లభిస్తోంది.

ఆంధ్రప్రదేశ్‌లో స్పీడ్ ఆఫ్ డూయింగ్ విధానాలను చేతల్లో అమలు చేసి చూపిస్తున్నాం. కియా (యుఎస్ 2 బిలియన్లు, సుమారు 24 నెలల్లో ట్రయల్ ప్రొడక్షన్), ఎల్జీ ఎలక్ట్రానిక్స్ (శ్రీసిటీ, ఒక సంవత్సరంలోపే శంకుస్థాపన), ఎఎన్/ ఎన్ఎస్ (యుఎస్ఎస్ 15.3 బిలియన్లు, 17 నెలల్లో శంకుస్థాపన) ప్రాజెక్టులు ఇందుకు నిదర్శనం. కొరియన్ కంపెనీలు ఇప్పటికే శ్రీసిటీలో పనిచేస్తున్నాయి, చెన్నై రీజియన్‌లో మరో 50 కంపెనీల వరకు కార్యకలాపాలు కొనసాగిస్తున్నాయి. ఆంధ్రప్రదేశ్‌లో ప్రత్యేక కొరియా మెరైన్ ఎక్విప్‌మెంట్ డెస్క్, ఇండియా షిప్ టెక్నాలజీ సెంటర్, ఉమ్మడి నైపుణ్య శిక్షణ, ఆర్‌డి సంస్థల ఏర్పాటుకు ఆంధ్రప్రదేశ్ మారిటైమ్ బోర్డుతో భాగస్వామ్యం వహించాల్సిందిగా కొరియా మెరైన్ ఎక్విప్‌మెంట్ అసోసియేషన్ ప్రతినిధులకు మంత్రి లోకేష్ విజ్ఞప్తి చేశారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో హాన్లా ఐఎంఎస్, హ్యూందయ్ వెల్డింగ్, దేసన్ షిప్ యార్డు, సన్ బో ఇండస్ట్రీస్, ఓరియంటల్ ప్రెసిషన్ ఇంజనీరింగ్, ఫైన్ కొరియా, జెఐ ఇంజనీరింగ్ ప్రతినిధులు పాల్గొన్నారు.

### హ్యోసంగ్ గ్రూప్ బృందంతో మంత్రి లోకేష్ భేటీ

ఫుట్ వేర్, మెటీరియల్స్, ఆటోమోటివ్ కాంపోనెంట్స్, ఓడిఎం స్పోర్ట్ ఫ్యాషన్ పరికరాల తయారీలో పేరెన్నికగన్న హ్యోసంగ్ గ్రూప్ ఉన్నతస్థాయి బృందంతో రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ బుసాన్‌లో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా నారా లోకేష్ మాట్లాడుతూ కుప్పంలో హ్యోసంగ్ పాదరక్షల తయారీ యూనిట్ ఏర్పాటుకు ముందుకు వచ్చినందుకు ధన్యవాదాలు తెలిపారు. దిగుమతులపై ఆధారపడటం తగ్గించి, ఖర్చులను తగ్గించుకోవడానికి, సరఫరాదారులతో అనుసంధానానికి ఇంటిగ్రేటెడ్ ఫుట్ వేర్ కాంపొనెంట్ మెటీరియల్ మ్యానుఫ్యాక్చరింగ్ ఫెసిలిటీని కూడా కుప్పంలోనే ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రీమియం బ్రాండ్ల కోసం పెర్ఫార్మెన్స్ టెక్నాలజీ, ఏఐ ఫిట్టెడ్ కస్టమైజేషన్, సస్టయినబుల్ మెటీరియల్స్‌ను కవర్ చేస్తూ నెక్స్ట్ జెన్ అథ్లెటిక్స్ ఫుట్ వేర్ ఆర్‌డి, ఆసియా–పసిఫిక్ ఇన్నోవేషన్ సెంటర్‌ను ఆంధ్రప్రదేశ్‌లో ఏర్పాటు చేయండి. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాలకు సేవలందించేలా, ఒక సమగ్ర దక్షిణ భారత తయారీ క్లస్టర్‌ను (కుప్పంలో ప్రధాన కార్యాలయం, తిరుపతిలో విడిభాగాల తయారీ, విశాఖపట్నంలో డిజైన్, కార్పొరేట్/ లాజిస్టిక్స్ విభాగాలు) అభివృద్ధి చేయండి. టైర్2 స్థాయి విక్రేతలతో ఒక సప్లయర్ సమావేశాన్ని ఎపిలో నిర్వహించాలని మంత్రి లోకేష్ విజ్ఞప్తి చేశారు. హ్యోసంగ్ కార్పోరేషన్ అఫ్లియేటెడ్ బిజినెస్ సిఇఒ హెయో సియోంగ్ రియోంగ్ మాట్లాడుతూ హ్యోసంగ్ ఫుట్‌వేర్, కుప్పంలో రూ.900 కోట్లతో గ్రీన్‌ఫీల్డ్ నాన్‌లెదర్ ఫుట్‌వేర్ ప్లాంట్‌ను ఇప్పటికే ప్రకటించిందని తెలిపారు. అడిడాస్‌తో సహా గ్లోబల్ బ్రాండ్‌లకు ప్రముఖ ఒఇఎం సరఫరాదారు అయిన ఈ ప్లాంట్, సంవత్సరానికి 20 మిలియన్ల జతల స్పోర్ట్స్ షూలను తయారుచేస్తుందని అన్నారు. ప్రారంభంలో ప్రధానంగా ఎగుమతి కోసం, ఆ తర్వాత దేశీయ ఉత్పత్తికి ప్రణాళికలు సిద్ధం చేసినట్లు చెప్పారు. హ్యోసంగ్ కార్పోరేషన్ ఆటో విడిభాగాల విభాగం పూణె, చెన్నై, అనంతపురం జిల్లా గూడపల్లిలో కార్యకలాపాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ తాజా ప్రతిపాదనలను పరిశీలిస్తామని అన్నారు. ఈ సమావేశంలో హ్యోసంగ్ ఆటో బిజినెస్ డివిజన్ హెడ్ జియోన్ హ్యాన్ హో, మెటీరియల్ బిజినెస్ డివిజన్ హెడ్ లీ మూ జంగ్, ఇండస్ట్రియల్ ప్రొడక్ట్ బిజినెస్ హెడ్ యూన్ జిన్ మిన్, క్వాక్ మ్యుంగ్ చుల్, స్ట్రాటజీ ప్లానింగ్ డైరెక్టర్ లీ జిన్ సియోక్ (మార్క్ లీ), కాన్స్టాంటిన్ వాసిలీవ్ పాల్గొన్నారు.

### బూ యంగ్ గ్రూప్ సిఇఒ ర్యాన్ కాంగ్‌తో..

పాదరక్షలు, షూ లేసులు, మెటల్ హార్డ్‌వేర్, అనుబంధ పరికరాల తయారీలో పేరెన్నికగన్న బూ యంగ్ గ్రూప్ సిఇఒ ప్రెసిడెంట్ డైరెక్టర్ ర్యాన్ కాంగ్, బిజినెస్ స్ట్రాటజీ ప్లానింగ్ మేనేజర్ మిల్లీ రిచర్డ్‌సన్‌లతో రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ బుసాన్‌లో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా నారా లోకేష్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లో బూ యంగ్ గ్రూప్ పాదరక్షలు, విడిభాగాల తయారీ యూనిట్ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. బూ యంగ్ గ్రూప్ ఆంధ్రప్రదేశ్‌కి వస్తే సింగిల్ విండో విధానంలో అనుమతులతోపాటు రాష్ట్రంలో ప్రధాన పారిశ్రామిక జోన్లలో కంపెనీ ఏర్పాటుకు అవసరమైన మౌలిక సదుపాయాలు, లాజిస్టిక్ కనెక్టివిటీ సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లో ఇన్వెస్టర్స్ ఫ్రెండ్లీ, స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానాలను అమలు చేస్తున్నామని అన్నారు. బూ యంగ్ గ్రూప్ సిఇఒ ర్యాన్ కాంగ్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లో బూ యంగ్ పాదరక్షల తయారీ, విడిభాగాల యూనిట్ ఏర్పాటుకు సుముఖత వ్యక్తం చేస్తూ, రెడీ బిల్ట్ షెడ్ల కోసం అన్వేషిస్తున్నట్లు చెప్పారు. స్కైకార్ప్ గ్రూప్ అంతర్భాగంగా ఉన్న తమ సంస్థ అంతర్జాతీయ నెట్‌వర్క్‌తోపాటు 4,300 గ్లోబల్ కస్టమర్లు, 1.10లక్షలకుపైగా అంతర్జాతీయ షిప్‌మెంట్లు కలిగి ఉన్నట్లు తెలిపారు. తమకున్న గ్లోబల్ నెట్‌వర్క్ భారతీయ తయారీరంగాన్ని ప్రపంచ పంపిణీ వ్యవస్థతో అనుసంధానిస్తుందని అన్నారు.

## దేవుడిపై భక్తిని రాజకీయాలకు బలిచేయొద్దు

- రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి



**విజయవాడ, జులై 8 ప్రభాతవార్త ప్రతినిధి:** దేవుడిపై భక్తిని రాజకీయ ప్రయోజనాల కోసం వినియోగించడం మంచి విధానం కాదని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి అన్నారు. ఆలయాలపై సామాజిక మాధ్యమాల్లో అసత్య ప్రచారాలు చేయడం, కోట్లాది మంది భక్తుల విశ్వాసాలను దెబ్బతీసే ప్రయత్నాలు చేయడం అత్యంత బాధ్యతారాహిత్యమని వ్యాఖ్యానించారు. భక్తుల మనోభావాలను దెబ్బతీసే ఎలాంటి కుట్రలనైనా రాష్ట్ర ప్రభుత్వం సహించబోదని ఆయన స్పష్టం చేశారు. బుధవారం రాష్ట్ర సచివాలయం ప్రచార విభాగంలో మంత్రి పాత్రికేయులతో మాట్లాడుతూ హిందూ ధార్మిక సంస్థలపై అనుమానాలు సృష్టించడం, భక్తుల్లో అపోహలు కల్పించడం, ప్రభుత్వ ప్రతిష్ఠను దెబ్బతీయడం అనే రాజకీయ ఉద్దేశంతో నిరాధారమైన అభియోగాలు కొన్ని మాధ్యమాల్లో వస్తున్నాయన్నారు. ఇలా వాస్తవాలను వక్రీకరించి ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేయడం అత్యంత దురదృష్టకరమైన విషయం అన్నారు. దేవాలయాలు కోట్లాది మంది భక్తుల విశ్వాసానికి ప్రతీకలని, వాటిని రాజకీయ ప్రయోగాలకు వేదికలుగా మార్చే ప్రయత్నాలను ప్రజలు ఎన్నటికీ అంగీకరించరని మంత్రి స్పష్టం చేశారు. కూటమి ప్రభుత్వం ఆలయాల అభివృద్ధి, ధర్మ పరిరక్షణ, భక్తులకు మెరుగైన సేవల కల్పనను అత్యున్నత ప్రాధాన్యతగా తీసుకుని పనిచేస్తోందని మంత్రి తెలిపారు. దేవాలయాలపై ఆవేదన వ్యక్తం చేస్తున్న వారు, గత పాలనలో రాష్ట్రవ్యాప్తంగా చోటుచేసుకున్న దేవాలయాలపై దాడులు, విగ్రహాల విధ్వంసాలు, రథాల దహన ఘటనల సమయంలో ఎందుకు మౌనంగా ఉన్నారో ప్రజలకు సమాధానం చెప్పాలని మంత్రి ప్రశ్నించారు. గత ప్రభుత్వం నిర్ణయించిన రుసుములనే కొనసాగిస్తున్నామని, అదనపు భారం మోపకుండా కోట్లాది రూపాయలతో భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తున్నామని తెలిపారు. భక్తులను హుండీలు నింపే వారిగా కాకుండా ధర్మ సంరక్షకులుగా చూస్తున్నామని అన్నారు. ఆలయాల పనితీరును కేవలం నికర ఆదాయం ఆధారంగా అంచనా వేయడం సరైన పద్ధతి కాదన్నారు. భక్తుల సంఖ్య, హుండీ ఆదాయం, సేవల విస్తరణ, దాతల విరాళాలు, అన్నప్రసాద కార్యక్రమాలు, డిజిటల్ సేవలు, ఇతర ఆదాయ వనరులు వంటి అన్ని అంశాలను సమగ్రంగా పరిశీలించినప్పుడే వాస్తవ పరిస్థితి తెలుస్తుందని అన్నారు. హుండీ లెక్కింపును పూర్తిగా సిసిటివి పర్యవేక్షణలో, అధికారులూ, బ్యాంకు ప్రతినిధుల సమక్షంలో పారదర్శకంగా నిర్వహిస్తున్నామని మంత్రి తెలిపారు. ఎక్కడైనా ఫిర్యాదు అందితే వెంటనే విచారణ జరిపి బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ శాఖ సలహాదారులు సీతారామాంజనేయ ప్రసాద్, కమిషనర్ రామచంద్రమోహన్ పాల్గొన్నారు.

## కుల వృత్తిదారులకు ఆధునిక పరికరాలు

- మంత్రులు డోలా బాలవీరంజనేయ స్వామి, సవిత
- రాష్ట్ర సచివాలయంలో లిడ్ క్యాప్ అవుట్ ప్రారంభించిన మంత్రులు
- 10 శాతం డిసౌంట్లపై ఉద్యోగులకు లెదర్ ఉత్పత్తుల అమ్మకాలు
- లెదర్ ఉత్పత్తులు కొనుగోలు చేసిన మంత్రులు

**విజయవాడ, జులై 8 ప్రభాతవార్త ప్రతినిధి:** కుల వృత్తుదారులకు ఆర్థిక భరోసా కల్పించేలా ఆధునిక పరికరాలను కూటమి ప్రభుత్వం అందజేస్తోందని మంత్రులు డోలా బాల వీరాంజనేయ స్వామి, సవిత తెలిపారు. చర్మకారుల అభివృద్ధి, సంక్షేమానికి ప్రత్యేక దృష్టి సారించామన్నారు.

వెలగపూడి సచివాలయంలోని నాలుగో బ్లాక్‌లో లిడ్ క్యాప్ లెదర్ షోరూమ్‌ను మంత్రులు డిఎస్ బివి స్వామి, సవిత బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ముందుగా మంత్రులు విలేకరులతో మాట్లాడారు.

లెడ్ క్యాప్ ద్వారా చర్మకారుల అభివృద్ధి, సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని మంత్రి బాలవీరాంజ నేయస్వామి తెలిపారు. చర్మకారులకు ఉపాధి కల్పనకు మార్కాపురం జిల్లా యడవల్లి, కృష్ణా జిల్లా జి. కొండూరులో లెదర్ మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్లు ఏర్పాటు చేస్తున్నామన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక లిడ్ క్యాప్‌కి పూర్వ వైభవం తీసుకొస్తున్నామన్నారు.

మంత్రి సవిత మాట్లాడుతూ, కుల వృత్తిదారులకు ఏడాది పాటు ఉపాధి కల్పించాలన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యమన్నారు. శాశ్వత ఉపాధితో పాటు ఆర్థిక భరోసా కలిగేలా కుల వృత్తిదారులకు ఆధునిక పరికరాలు అందజేస్తున్నామన్నారు.

సచివాలయంలో లెడ్ క్యాప్ అవుట్ లెట్ ఏర్పాటుతో నాణ్యమైన లెదర్ ఉత్పత్తులు సచివాలయ ఉద్యోగులకు, సందర్శకులకు లభించే అవకాశం కలిగిందన్నారు. పది శాతం డిస్కౌంట్లపై సచివాలయ సిబ్బంది లెదర్ ఉత్పత్తులు విక్రయిస్తారన్నారు.

లిడ్ క్యాప్ ఛైర్మన్ పిల్లి మాణిక్యాల వరప్రసాద్ రావు మాట్లాడుతూ, చర్మకారుల అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. వైసీపీ కబ్జాకోరుల నుంచి లిడ్ క్యాప్ సంస్థ భూముల్ని కాపాడామన్నారు.

సచివాలయంలో లిడ్ క్యాప్ అవుట్ లెట్ ప్రారంభం సందర్భంగా మంత్రులు డోలా బాలవీరాంజనేయ స్వామి, సవిత లెదర్ ఉత్పత్తులు కొనుగోలు చేశారు. ఈ కార్యక్రమంలో లిడ్ క్యాప్ ఎండీ ప్రసన్న వెంకటేశ్, కార్యదర్శి ఎంఎం నాయక్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



చర్మ ఉత్పత్తులను పరిశీలిస్తున్న మంత్రులు డోలా బాలవీరంజనేయ స్వామి, సవిత

## మావిగన్ అంటే ఏ బస్సెక్కాలంటూ ప్రజలు నవ్వుకుంటున్నారు

- మున్సిపల్, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి నారాయణ



**విజయవాడ, జులై 8 ప్రభాతవార్త ప్రతినిధి:** మావిగన్ అంటే ఏ బస్సెక్కాలంటూ ప్రజలు నవ్వుకుంటున్నారని మున్సిపల్, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ వ్యాఖ్యానించారు. ప్రజలకు పరిపాలన సులభతరం చేసేందుకు అన్ని వ్యవస్థలు ఒక చోటకు తీసుకొస్తే, అవగాహన లేకుండా మావిగన్ అంటూ మాట్లాడుతున్నారు. ఎవరెన్ని కుట్రలు పన్నినా, అనుకున్న సమయానికి అమరావతి తొలిదశ పనులు పూర్తవుతాయి. అమరావతి నిర్మాణాలపై గొడ్డలి పార్టీ పోలికలు పొంతనలేనివి అని కొట్టిపారేశారు. అమరావతి నిర్మాణ పనుల పురోగతిపై కాంట్రాక్ట్ సంస్థల ప్రతినిధులతో మంత్రి నారాయణ సమీక్ష నిర్వహించారు. నిర్మాణంలో ఉన్న ప్రభుత్వ భవనాలు, రోడ్లు, లేఔట్ పనుల పురోగతిపై చర్చించారు. ప్రాజెక్టుల వారీగా పనులు ఎంత మేరకు పూర్తయ్యాయి అనే దానిపై కాంట్రాక్ట్ సంస్థలను వివరాలు అడిగి తెలుసుకున్నారు. వర్షాకాలంలో పనులకు ఆటంకం లేకుండా తీసుకున్న చర్యలను ఇంజినీర్లు మంత్రికి వివరించారు. నిర్దేశిత లక్ష్యం మేరకు పనులు పూర్తి చేసేలా తీసుకోవాల్సిన చర్యలపై మంత్రి నారాయణ దిశానిర్దేశం చేశారు. దోమలు లేని నగరంగా అమరావతిని అభివృద్ధి చేసేందుకు భూగర్భ వ్యవస్థకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నామని మంత్రి నారాయణ తెలిపారు. అమరావతిలో ఎమ్మెల్యే క్వార్టర్స్ పూర్తయ్యాయన్న మంత్రి, ఈ నెలాఖరుకు ఎమ్మెల్సీ, ఏఐఎస్ టవర్లు పూర్తవుతాయని వెల్లడించారు. పూర్తయినవి జిఎడికి అప్పగిస్తున్నాం, వారి నిబంధనలకు తగ్గట్టుగా కేటాయింపులు జరుగుతాయన్నారు. ఐకానిక్ భవనాలతో సాధారణ భవన నిర్మాణాల ఖర్చు పోల్చుతూ ప్రజల్ని పక్కదారి పట్టించే ప్రయత్నం చేస్తున్నారని నారాయణ మండిపడ్డారు. మావిగన్ వర్సెస్ అమరావతితో ఎన్నికలకు వెళ్తానంటున్న జగన్ మాటలకు వైఎస్సార్సీపీ నేతలే ఛీ కొడుతున్నారన్నారు. జగన్ మావిగన్ రాజకీయ ఎత్తుగడను నమ్మే పరిస్థితిలో ప్రజలు లేరని పట్టణాభివృద్ధి శాఖ మంత్రి నారాయణ వెల్లడించారు. షెడ్యూల్ ప్రకారం నిర్మాణాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. నిర్మాణంలో ఉన్న ప్రభుత్వ భవనాలు, రోడ్లు, ఎల్పీఎస్ లే అవుట్ పనుల పురోగతిపై చర్చించారు.


## కొడుకు ఆకస్మిక మృతితో ఆగిన తల్లి గుండె

**కొయ్యూరు, జులై 8 ప్రభాతవార్త:** కొడుకు ఆకస్మిక మరణ వార్త విన్న మాతృమూర్తి కూడా మృతి చెందిన సంఘటన అల్లూరు జిల్లా కొయ్యూరు మండలంలో చోటుచేసుకుంది. నడింపాలెం పంచాయితీ శివారు గ్రామమైన గాంకొండకు చెందిన పోత్తూరు సత్యనారాయణ(46) బంధువులు శుభకార్యానికి జీకే వీధి మండలం గండేపల్లి వెళ్లి వారం రోజులు పాటు అక్కడే ఉండడంతో మలేరియా టైఫాయిడ్ జ్వరంతో రావడంతో మంగళవారం పెదవలస ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య సేవలు పొంది ఇంటికి తిరిగి వచ్చారు. అదే సమయంలో తల్లి పోత్తూరు రాజులమ్మ(70) గత కొంతకాలంగా అనారోగ్యంతో ఉంది. దీంతో ఆమెను చూస్తూ ఒక్కసారిగా అపస్మారక స్థితికి చేరుకొని మంగళవారం రాత్రి 11 గంటలు సమయంలో సత్యనారాయణ మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

కొడుకు మరణవార్త విన్న తల్లి కుప్పకూలి వెంటనే రాజులమ్మ కూడా ఒక్కసారిగా గుండె ఆగిపోయి మరణించినట్లు కుటుంబీకులు తెలిపారు. పోత్తూరు సత్యనారాయణకు పెళ్లి కాకపోవడంతో తనకంటే తన కొడుకు ముందు చనిపోతే ఎవరు చూసేవారు ఉండరని తాను వెంటనే చనిపోతానని ఎప్పుడు చెబుతూ ఉండేదని, అదేవిధంగా కొడుకు మరణ వార్త విన్న తల్లి మృతి చెందడంతో గ్రామస్తులంతా షాకుకు గురయ్యారు. దీంతో ఒకే కుటుంబానికి చెందిన తల్లి కొడుకు మృత్యువాత పడడంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకుంది.

## మావిగన్‌పై వైసిపిలో ఎలాంటి భేదాభిప్రాయాల్లేవు

- మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి



**తిరుపతి రూరల్, జులై 8 ప్రభాతవార్త:** రాష్ట్ర రాజకీయాల్లో చెరగని ముద్రవేసిన మహానేత వైయస్ రాజశేఖర్‌రెడ్డి అని మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అన్నారు. వైయస్సార్ జయంతిని పురస్కరించుకుని బుధవారం వైఎస్ విగ్రహానికి పూలమాలవేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా పెద్దిరెడ్డి మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేనివిధంగా సంక్షేమపాలన అందించిన నేత వైయస్సార్ అని అన్నారు. ఆరోగ్యశ్రీ, ఫీజు రియంబర్స్‌మెంట్ వంటి పథకాలతో కోట్లాది కుటుంబాలకు ఊరటనిచ్చారు. జలయజ్ఞం ద్వారా నిర్మించిన ప్రాజెక్టులు ఇప్పటికీ రాష్ట్రాలకు జీవనాడులు అని పేర్కొన్నారు. వైయస్సార్ మరణించి ఎన్నేళ్ళు గడిచినా ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచారన్నారు. మావిగన్ అంశంపై వస్తున్న ప్రచారాన్ని పెద్దిరెడ్డి ఖండించారు. 'వైసిపి సీనియర్లలో అసంతృప్తి అన్నది పూర్తిగా అవాస్తవం' నాయకులు, ప్రజలు అందరూ మావిగన్‌కు అండగా ఉన్నారన్నారు. కృష్ణ, గుంటూరు జిల్లాల అభివృద్ధికి ఇది దోహదపడుతుందని పెద్దిరెడ్డి స్పష్టం చేశారు. వైసిపిపై వస్తున్న ఆరోపణలను ఆయన తీవ్రంగా తిప్పికొట్టారు. 'క్రిమినల్స్‌కు మద్దతు ఇస్తున్నామనడం దుష్ప్రచారం. అన్యాయం ఎక్కడ జరిగినా తాము బాధితుల పక్షాన నిలుస్తాం' అని చెప్పారు. అలాగే పవన్ కల్యాణ్‌పై పరోక్షంగా స్పందిస్తూ ప్రశ్నలు అడిగిన వారిని వైసిపితో అనుసంధానం చేయడం సరికాదన్నారు. పోలీసు స్టేషన్‌లో గాదె సాయికృష్ణ మృతి ఘటనను ప్రస్తావిస్తూ ప్రభుత్వంపై మండిపడ్డారు. 'మనిషి చనిపోయాక కనీసం బూడద కూడా ఇవ్వలేని పరిస్థితి వచ్చింది. ఇది పాలన వైఫల్యానికి నిదర్శనం' అని విమర్శించారు.

## సీమకు కృష్ణా జలాలు వైఎస్ఆర్ చలవే


- వైసిపి జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి వెల్లడి

**అనంతపురం, జులై 8 ప్రభాతవార్త బ్యూరో:** మహానేత, దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి 77వ జయంతి వేడుకలను అనంతపురంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. పార్టీ శ్రేణులు సేవా కార్యక్రమాలు చేపట్టాయి. ముందుగా నగరంలోని వైఎస్ఆర్‌సిపి జిల్లా కార్యాలయంలో ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలతో కలిసి వైఎస్ఆర్ విగ్రహానికి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి కార్యాలయం ఆవరణలో మొక్కలు నాటారు. వైసిపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి వెన్నం శివారెడ్డి ఆధ్వర్యంలో రంగస్వామినగర్‌లో ఉన్న స్పందన ఫౌండేషన్‌లో బుద్ధిమాంద్య పిల్లలకు అన్నదానం నిర్వహించారు.

ఈ సందర్భంగా వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ వ్యవసాయాన్ని పండుగ చేసిన ఘనత వైఎస్ రాజశేఖరరెడ్డిదని చెప్పారు. కరువుకు నిలయంగా ఉన్న రాయలసీమకు నేడు కృష్ణా జలాలు వస్తున్నాయంటే అది వైఎస్ఆర్ చలవేనని అన్నారు. జలయజ్ఞం ద్వారా ఉమ్మడి ఎపిలో అనేక ప్రాజెక్టులకు శ్రీకారం చుట్టారని గుర్తు చేశారు.


ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
గ్రామీణ నీటి సరఫరా మరియు పారిశుధ్య శాఖ
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు నోటీసు
నెం. 16 నుండి 17/2026-27 తేది: 04.07.2026
కార్యపాలక ఇంజనీరు, గ్రా.నీ.స (ప్రా) విభాగం, పొదిలి పరిధిలో SBM (G) క్రింద ఆన్‌లైన్ టెండర్లు ఆహ్వానించడమైనది. 2 పనులకు అంచనా విలువ: రూ.48.00 లక్షలు. టెండర్లు తేది: 11.07.2026 నుండి ఇ-ప్రొక్యూర్‌మెంట్ మార్కెట్ ప్లేస్ www.eprocurement.gov.in నందు చూడగలరు. ఫోన్ నెం. 9100121663.
సం/-. కార్యపాలక ఇంజనీరు, గ్రా.నీ.స (ప్రా) విభాగం, పొదిలి.
DIPR.NO. 20859/CL/ADVT/1/1/2022-23 తేది: 08.07.2026


## విబి జి రామ్‌జి అమలుపై కేంద్ర బృందం సమీక్ష



**ఒంగోలు (కలెక్టరేట్), జులై 8 ప్రభాతవార్త:** జిల్లాలో కేంద్ర ప్రభుత్వ గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖకు చెందిన ఉన్నతస్థాయి బృందం బుధవారం పర్యటించి 'విబి జి రామ్‌జి' పథకం అమలు తీరును సమీక్షించింది. జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు అధ్యక్షతన కలెక్టరేట్‌లో నిర్వహించిన జిల్లా స్థాయి సమీక్షా సమావేశంలో కేంద్ర బృందం డైరెక్టర్ రాజేశ్వరి ఎస్.ఎమ్., డిప్యూటీ డైరెక్టర్ ఇషా, సెక్షన్ ఆఫీసర్ ఆశా వహానే పాల్గొన్నారు. ఈ సందర్భంగా డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ జి. జోసెఫ్ కుమార్ జిల్లాలో పథకాల అమలు, శాఖల సమన్వయం, గ్రామీణ మౌలిక సదుపాయాల కల్పన, సమాచార అనుసంధానంపై ప్రదర్శన ద్వారా సమగ్ర నివేదికను సమర్పించారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 'జలధార–జలాహారతి' కార్యక్రమం లో జిల్లాలో 2,443 పనులకు గాను ఇప్పటికే 2,418 పనులు పూర్తయ్యాయని వివరించారు. ఈ పనుల ద్వారా భూగర్భ జలాల నిల్వ సామర్థ్యం గణనీయంగా పెరిగి అదనంగా 26.4 టిఎంసిల నీటి లభ్యత ఏర్పడిందని, ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో మరో 22.6 టిఎంసిల నీటి నిల్వ సామర్థ్యం పెరగనున్నట్లు తెలిపారు. గుండ్లకమ్మ రిజర్వాయర్ పూర్తి సామర్థ్యానికి 5.5 రెట్లు సమానమైన అదనపు నీటి లభ్యత ఈ కార్యక్రమం ద్వారా సాధ్యమవుతుందని వివరించారు. ఉపాధి హామీ పథకం కింద 2026–27 ఆర్థిక సంవత్సరంలో 519 గ్రామ పంచాయతీల పరిధిలో 4.05 లక్షల మంది క్రియాశీల కూలీలకు లక్ష్యానికి మించి 55.76 లక్షల పనిదినాలు కల్పించి రూ.205.20 కోట్ల వేతనాలు చెల్లించినట్లు తెలిపారు. కూలీలకు సగటున రోజుకు రూ.241.10 వేతనం అందించడంతో పాటు నిధుల బదిలీ ప్రక్రియను మూడు రోజుల్లోనే వంద శాతం పూర్తి చేస్తున్నట్లు వెల్లడించారు. జిల్లాలో 88.18 శాతం మంది కూలీలకు ఇకెవైసి పూర్తి చేసి ముఖ గుర్తింపు ఆధారిత హాజరు విధానాన్ని సమర్థవంతంగా అమలు చేస్తున్నట్లు కేంద్ర బృందానికి వివరించారు. గ్రామీణాభివృద్ధి కార్యక్రమాల్లో సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థంగా వినియోగిస్తూ పారదర్శకతను పెంచుతున్నట్లు అధికారులు తెలిపారు. ఉపాధి హామీ, జల సంరక్షణ కార్యక్రమాల అమలులో ప్రకాశం జిల్లా రాష్ట్రంలో ముందంజలో ఉందని సమావేశంలో వెల్లడించారు. గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పనతో పాటు రైతులకు శాశ్వత ప్రయోజనం చేకూరే పనులకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నట్లు వివరించారు. అనంతరం కేంద్ర బృందం మాట్లాడుతూ కొత్తగా అమల్లోకి వచ్చిన విబి జి రామ్‌జి పథకం కింద కూలీలకు 125 రోజుల ఉపాధి కల్పించనున్నట్లు పేర్కొంది. పంచాయతీరాజ్, గ్రామీణ నీటి సరఫరా, అటవీ, వ్యవసాయం, ఉద్యానవనం, మత్స్యశాఖ, పట్టుపరిశ్రమ, సాంఘిక సంక్షేమ శాఖలు సమన్వయం తో పనిచేసి లక్ష్యాలను పూర్తిచేయాలని సూచించింది.


AU SMALL FINANCE BANK
A SCHEDULED COMMERCIAL BANK

AU స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్
సమాచార ప్రకటన

సర్ఫాసి చట్టం 2002 క్రింద వేలం పద్ధతి ద్వారా AU స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్‌చే (ఒక షెడ్యూల్ వాణిజ్య బ్యాంక్) తనఖా పెట్టబడి అమ్మివేయబడుతున్న వాటి నుండి ఆస్తి నుండి (క్రింది పట్టికలో పేర్కొనబడినది) వారి చరాస్తులను తొలగించవలసినదిగా క్రింద పేర్కొనబడిన రుణగ్రహీతలు మరియు సహ-రుణగ్రహీతలకు ఇందుమూలముగా సమాచారం తెలియచేయడమైనది. వాటిని 15 రోజులలో తొలగించక పోయినట్లయితే తరలింపులో వాటికి ఏ హాని అయినా సంభవించే అవకాశం వుంది మరియు లేకపోతే ఆ చరాస్తులు వారి స్వంత ఖర్చుపై ఏ అద్దె భరించవలసిన స్థానానికైనా బదిలీ చేయబడతాయి. ఇతర విచారణలకు సంప్రదించండి: మోసిన్ బాషా T Md-8309312894 లేదా దగ్గరలోవున్న బ్రాంచ్ వద్ద.

| రుణ ఖాతా నం./రుణగ్రహీత/సహ-రుణగ్రహీత/ తనఖాదారు/హామీదారు పేరు | తనఖా పెట్టబడిన ఆస్తి వివరాలు |
|---|---|
| (Loan A/C No.) L22660000765331, సర్వేపల్లి వెంకయ్య (రుణగ్రహీత) సర్వేపల్లి మునలమ్మ (సహ-రుణగ్రహీత) | ప్రకాశం జిల్లా-ఒంగోలు SD- కొత్తపట్నం మండలం-పాదర్తి గ్రామం, పంచాయత్ ఏరియా-పంచాయతీ గ్రామం S.N.500 వద్ద వున్న ఆస్తి. ఆస్తి ఈ సరిహద్దులలో 1904 చ.అ॥ యొక్క విస్తీర్ణం లేదా 26.32 గదీలు లేదా 211.5/9 చ.గ॥ లేదా 176.860 చ.మీ. యొక్క స్థలం అన్ని దారి మరియు ఈజ్‌మెంట్ హక్కులతో. |
| (Loan A/C No.) L23660000981792, తిరువిదల తిరుపతి రావు (రుణగ్రహీత) తిరువీదుల వెంకట శేషమ్మ (సహ-రుణగ్రహీత) | ప్రకాశం జిల్లా-ఒంగోలు SR, కొత్తపట్నం మండలం H/o రంగాయపాలెం పాదర్తి గ్రామ పంచాయత్-పాదర్తి గ్రామం. S.No.561-ఇం.నం 6-4 అసెస్‌మెంట్ నం. 156-RC ఇల్లు మరియు స్థలం. ఈ సరిహద్దులలో సరిహద్దులవే : 1710 చ.అ॥ యొక్క విస్తీర్ణం లేదా 23.54 గదీలు లేదా 190 చ.గ॥ లేదా 158.85 చ.మీ. యొక్క స్థలం. అందులో 267చ.అ॥ యొక్క RCC భవనం అన్ని ఫిక్చర్లు మరియు ఈజ్‌మెంట్ హక్కులతో |

తేది: 08/07/2026
ప్రదేశం : ప్రకాశం, ఆంధ్రప్రదేశ్
అధీకృత అధికారి,
AU స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్.

9-7Pg6exHMNWJQE_9-7Pg6exHMNWJQE.qxd 08/Jul/26 10:39 PM Page 1






## రుషికొండ భవనాల వినియోగంపై హైకోర్టులో విచారణ

**విజయవాడ, జూలై 8 ప్రభాతవార్త ప్రతినిధి:** రుషికొండ భవనాల వినియోగంపై హైకోర్టులో దాఖలైన పిల్‌పై విచారణ జరిగింది. న్యాయస్థానంలో ఫిర్యాది, ప్రభుత్వం తరఫున న్యాయవాదుల వాదోప.వాదనలు జరిగాయి. విశాఖకు చెందిన మాజీ కార్పొరేటర్ మూర్తియాదవ్ ఈ పిల్ దాఖలు చేశారు. భవనాలను పర్యాటక వినియోగానికి ప్రతిపాదనలు ఆహ్వానించామని ప్రభుత్వం తరఫు న్యాయవాది ధర్మాసనానికి తెలిపింది. ప్రతిపాదనలు వచ్చాక మంత్రివర్గ ఉపసంఘం నిర్ణయం తీసుకుంటుందని చెప్పారు. భవనాలను ఏ సంస్థకు కేటాయించలేదని హైకోర్టుకు నివేదించారు. ప్రస్తుతానికి అలాంటి ప్రతిపాదన కూడా లేదని వివరించారు. పిటిషనర్ అనుబంధ పిటిషన్‌పై కౌంటర్ దాఖలుకు హైకోర్టు ఆదేశించింది. వివరాలను నమోదు చేసిన ధర్మాసనం, విచారణ వాయిదా వేసింది.

## రావణ్‌కు మద్దతివ్వడమంటే దేశ ద్రోహమే: విజయసాయిరెడ్డి

**విజయవాడ, జూలై 8 ప్రభాతవార్త ప్రతినిధి:** జోసెఫ్ రావణ్‌కు మద్దతును ఇవ్వడమంటే దేశ ద్రోహం కింద పరిగణించవాల్సిందేనని మాజీ ఎంపి విజయసాయిరెడ్డి అన్నారు. జోసెఫ్ రావణ్ వ్యవహారంపై మాజీ ఎంపి విజయసాయి రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. జోసెఫ్ రావణ్, సినీనటుడు ప్రకాశ్‌రాజ్‌కు మద్దతు ఎవరిస్తున్నారు? అని ప్రశ్నించారు. ఈ మేరకు ఆయన ఎక్స్ వేదికగా పోస్టు చేశారు. వారిద్దరు ఏ సంస్కృతికి వారసులు? అని నిలదీశారు. వారి తండ్రులు, తాతలు ఎవరు? మూలాలు ఎక్కి? అని ప్రశ్నల వర్షం కురిపించారు. తప్పుగా మాట్లాడినవారికి చట్టం, సమాజం బుద్ధి చెప్పాలని విజయసాయి రెడ్డి హెచ్చరించారు. అలాంటి వారికి యావజ్జీవం లేదా ఉరిశిక్ష వేసినా తప్పులేదని విజయసాయి రెడ్డి వార్నింగ్ ఇచ్చారు. అభ్యంతర వ్యాఖ్యలతో దాడి చేయడం ఫ్యాషన్ అయిపోయిందని విమర్శించారు. మతం మారిన కొన్ని కులాల్లోని కుటుంబాలు హిందుత్వంపై విషం చిమ్ముతున్నాయని ధ్వజమెత్తారు. జోసెఫ్ రావణ్, సినీనటుడు ప్రకాశ్‌రాజ్‌ను వైసిపి సమర్థించడమంటే దేశంపై చేస్తున్న దాడిగానే పరిగణించాలని అన్నారు. దేశద్రోహ కుట్రలపై ప్రభుత్వాలు కఠినంగా వ్యవహరించాలని విజయసాయి రెడ్డి సూచించారు.

# విద్రోహ శక్తుల కుట్రలను తిప్పికొట్టాలి

### • హిందూ దేవతలను దూషిస్తే అరెస్టు చేయరా?: బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు పివిఎన్ మాధవ్



**విజయవాడ, జూలై 8 ప్రభాతవార్త:** రాష్ట్రంలో బిజెపిని మరింత విస్తృత స్థాయికి తీసుకెళ్లే లక్ష్యంతో కార్యాచరణ రూపొందిస్తున్నామని, అధికార ప్రతినిధులు పదునైన వాదనలతో పార్టీ భావజాలాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు పివిఎన్ మాధవ్ పిలుపునిచ్చారు. బిజెపి అధికార ప్రతినిధులు, మీడియా ప్యానలిస్టుల కోసం నిర్వహించిన రాష్ట్ర స్థాయి వర్క్‌షాప్‌లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి వై. సత్యకుమార్ యాదవ్, బిజెపి రాష్ట్ర సంఘటనా ప్రధాన కార్యదర్శి మధుకర్ జీ, రాష్ట్ర మీడియా ఇన్‌చార్జి కిలారు దిలీప్, రాష్ట్ర ప్రధాన అధికార ప్రతినిధి వల్లూరు జయప్రకాశ్, తెలుగు- సంస్కృత భాషా కార్పొరేషన్ ఛైర్మన్ ఆర్.డి. విల్సన్ హాజరయ్యారు. వర్క్‌షాప్‌కు వల్లూరు జయప్రకాశ్ అధ్యక్షత వహించారు. మాధవ్ మాట్లాడుతూ, రాష్ట్రంలో విద్రోహ శక్తులు వివిధ రూపాల్లో పనిచేస్తున్నాయని, దళితవాదం పేరుతో కొత్త ముసుగులు ధరించి హిందూ దేవతలను కించపరిచే వ్యాఖ్యలు చేస్తూ సమాజంలో వైషమ్యాలు రెచ్చగొట్టే ప్రయత్నాలు జరుగుతున్నాయని విమర్శించారు. మతాల పేరుతో చిచ్చు పెట్టడం, బలవంతపు మత మార్పిడులకు ప్రోత్సాహం ఇవ్వడం వంటి చర్యలను సమాజం ఐక్యంగా ఎదుర్కోవాలని పిలుపునిచ్చారు. ప్రపంచంలో అన్ని మతాలను గౌరవించి, రక్షణ కల్పించిన దేశం భారతదేశమేనని, అయినప్పటికీ దేశంపై కుట్రలు జరుగుతున్నాయని అన్నారు. విమర్శలు చేయడం వేరు, వాక్ స్వాతంత్రం పేరుతో విద్వేషాలు రెచ్చగొట్టడం వేరని స్పష్టం చేశారు. సోషల్ మీడియా వేదికలను బాధ్యతాయుతంగా వినియోగించాలని సూచించారు. ప్రతి ఒక్కరూ తమ ధర్మాన్ని కాపాడుకుంటూనే పరమతాలను గౌరవించాలని, కుట్రపూరితంగా మత విద్వేషాలు రెచ్చగొట్టే ప్రయత్నాలను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. చైనాలో భావ ప్రకటన స్వేచ్ఛ లేదని పేర్కొంటూ కమ్యూనిస్టు విధానాలను విమర్శించారు. అభివృద్ధిని అడ్డుకునే కుట్రలను ప్రజలంతా కలిసి తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు.

మంత్రి సత్యకుమార్ మాట్లాడుతూ, రాష్ట్రంలో సానుకూల వాతావరణాన్ని దెబ్బతీసేందుకు ప్రతిపక్షాలు కుల, మత విద్వేషాలను ప్రోత్సహించే ప్రయత్నం చేస్తున్నాయని ఆరోపించారు. చట్ట పరిధిలో విద్వేషాలు రెచ్చగొట్టేవారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. పక్క రాష్ట్రాల నుంచి వీడియో సందేశాల ద్వారా కూడా విద్వేష ప్రచారం జరుగుతోందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలపై కూటమి పార్టీలు ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తున్నాయని, త్వరలో మూడు పార్టీల సమన్వయ సమావేశం నిర్వహించి అభ్యర్థుల ఎంపికపై నిర్ణయాలు తీసుకుంటామని వెల్లడించారు. బిజెపి రాష్ట్ర సంఘటనా ప్రధాన కార్యదర్శి మధుకర్ జీ అధికార ప్రతినిధులు ప్రజా సమస్యలపై వాస్తవాధారితంగా స్పందించాలని, పార్టీ సిద్ధాంతాలను సమర్థవంతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు.

**హిందూ దేవతలను దూషిస్తే అరెస్టు చేయరా?:** ఉద్దేశపూర్వకంగా హిందువుల మనోభావాలను దెబ్బతీయాలనే ఆలోచన వ్యవహరించే వారు రాజ్యాంగ పరంగా నేరస్తులుగా పరిగణించవలసిన అవసరం ఉందని మాధవ్ వ్యాఖ్యానించారు. ఇతర మతాల వారిని కించపర్చడాన్ని ఎందుకు తప్పుపట్టకూడదన్నారు. వాక్ స్వేచ్ఛ రాజ్యాంగ పరిధిని దాటితే వారిపై నేరం ఆపాదించాల్సిందేన్నారు. హిందూ దేవతలను దూషిస్తే అరెస్టు చేయరా? దూషిస్తారు. అరెస్ట్ చేస్తే హక్కుల ఉల్లంఘన అంటున్నారు. సినీ తారలు, యూట్యూబర్లు ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారు. ఇష్టమొచ్చినట్లు మాట్లాడితే దేశద్రోహం కేసులు ఎందుకు పెట్టకూడదు. ఉపా చట్టం కింద కేసులు ఎందుకు పెట్టకూడదో చెప్పాలి. జోసెఫ్ తన పేరును రావణ్ అని మార్చుకున్నారు. హిందువులపై జోసెఫ్ విషం కక్కుతున్నారు. సంఘ విద్రోహశక్తులను రాష్ట్రంలో తిరగనివ్వకూడదన్నారు. సనాతన ధర్మాన్ని బిజెపి గౌరవిస్తుందన్నారు. ఇతర మతాలను రెచ్చగొట్టే ప్రసంగాలు ఆక్షేపణీయమన్నారు. వ్యక్తులను ఉద్దేశించి, మతాలను అగౌరవ

## హిందుత్వ మూలాలను దెబ్బతీసేలా జగన్ వ్యాఖ్యలు: మంత్రి సత్యకుమార్



**విజయవాడ, జూలై 8 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో మంచి సుస్థిర పాలన, ప్రజా సానుకూల వాతావరణం ఉన్నప్పుడు లబ్ది పొందాలని ప్రతిపక్షాలు చూస్తున్నాయని మంత్రి సత్యకుమార్ యాదవ్ విమర్శించారు. ఇందుకోసం ప్రత్యర్థి పార్టీలు కుల, మత విద్వేషాలు పెంచేలా చేస్తున్నారని మండిపడ్డారు. ఆయన బుధవారం మీడియాతో మాట్లాడుతూ చట్టపరిధిలో మత విద్వేషాలు రేకెత్తిస్తున్న వారిపై చర్యలు తప్పవన్నారు. పక్క రాష్ట్రాల నుంచి వీడియో మెసేజ్‌లు పంపుతూ విద్వేషాలు రేకెత్తిస్తున్నారని ఆరోపించారు. హిందుత్వ మూలాలను దెబ్బతీసేలా కుట్రపూరితంగా జగన్ మాట్లాడారంటూ విరుచుకుపడ్డారు. విద్వేషాలు ఉసిగొల్పేలా నటుడు ప్రకాశ్‌రాజ్ వ్యాఖ్యలున్నాయన్నారు. జగన్ హయాంలో మూడు ప్రాంతాలను అభివృద్ధి చేయలేదని మంత్రి విమర్శించారు. మావిగన అనే అసంబద్ధమైన వాదన తీసుకొచ్చారన్నారు. పొంతన లేకుండా మాట్లాడుతున్న మాటలను ప్రజలు గమనిస్తున్నారని తెలిపారు. స్థానిక ఎన్నికల కోసం ప్రత్యేక ఆలోచనలు జరుగుతున్నాయని, స్థానిక ఎన్నికల్లో గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో అభివృద్ధిపై ముందుకెళతామని చెప్పారు. త్వరలోనే స్థానిక ఎన్నికల్లో ఎవరు? ఎక్కడ? పోటీ చేయాలనే దానిపై పార్టీ అధినాయకత్వాలు నిర్ణయిస్తాయని మంత్రి సత్యకుమార్ యాదవ్ పేర్కొన్నారు.

## 14న కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం



**తిరుమల, జులై 8 ప్రభాతవార్త ప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో సాలకట్ల ఆణివార ఆస్థానం పర్వదినం పురస్కరించుకుని 14వ తేదీ మంగళవారం ఆలయంలో కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించనున్నారు. ఆలయ అర్చకులు, అధికారులు మహాయజ్ఞంలా ఈ కార్యక్రమంలో పాల్గొని ఆలయం అంతటా సుగంధ పరిమళ ద్రవ్యంతో శుద్ధి చేస్తారు. ఉదయం 6గంటల నుండి 11గంటల వరకు సాగిన ఈ మహాయజ్ఞంలో అర్చకులు, ఉద్యోగులు పాల్గొని ఆలయం లోపల బంగారువాకిలి నుండి ఉప ఆలయాలు, మహద్వారం వరకు నీటితో శుభ్రంగా కడిగారు. అనంతరం నామకోపు, శ్రీచూర్ణం, కస్తూరిపసుపు, పచ్చాకు, గడ్డకర్పూరం, గంధంపొడి, కుంకుమ, కిచిలిగడ్డ తదితర సుగంధ ద్రవ్యాలు కలగలిపిన పవిత్ర పరిమళ జలాన్ని ఆలయమంతటా సంప్రోక్షణ చేస్తారు. మధ్యాహ్నం 12గంటలకు సర్వదర్శనం భక్తులను దర్శనానికి అనుమతించనున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో జరగాల్సిన అష్టదళపాద పద్మారాధన సేవ, విఐపి బ్రేక్ రద్దయ్యింది.

## 14, 17 తేదీల్లో విఐపి బ్రేక్ దర్శనాలు రద్దు

**తిరుమల, జులై 8 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆణిమాసంలో కలియుగ వైకుంఠవాసుడు తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామికి ఎంతో విశిష్టత ఉన్న ఆణివార ఆస్థానం నిర్వహించడం ఆనవాయితీ. ఈ పర్వదినం ముందు మంగళవారం ఆలయంలో కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం చేపడతారు. ఈనెల 14వ తేదీ మంగళవారం వెంకన్న ఆలయంలో కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం, 17వ తేదీ శుక్రవారం ఆణివార ఆస్థానం జరగనుంది. ఈ రెండు ప్రత్యేక రోజుల్లో ఆలయంలో విఐపి బ్రేక్ దర్శనాలు రద్దుచేశారు. దీనికి ముందు సోమవారం 13వ తేదీ విఐపి బ్రేక్ దర్శనాల సిఫార్సు లేఖలు తీసుకురావద్దని టిటిడి విజ్ఞప్తి చేసింది. అలాగే 16వ తేదీ గురువారం కూడా 17వ తేదీ విఐపి బ్రేక్ దర్శనాలకు సంబంధించి సిఫార్సు లేఖలు స్వీకరించబోమని టిటిడి వెల్లడించింది. భక్తులు ఈ విషయాలను గమనించి టిటిడికి సహకరించాలని విజ్ఞప్తి చేసింది.

# టెట్ నిబంధనలతో టీచర్లు ఇబ్బందులు ప్రభుత్వం పట్టించుకోకపోవడం అన్యాయం

### • వైసిపి అధినేత, మాజీ సిఎం జగన్ మండిపాటు



**విజయవాడ, జులై 8 ప్రభాతవార్త ప్రతినిధి:** ఎపిలో ప్రభుత్వం ఉపాధ్యాయులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తుందని వైసిపి నేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ఆరోపించారు. టెట్ నిబంధనలతో టీచర్లు చాలా ఇబ్బందులు పడుతున్నా మీరు పట్టించుకోకపోవడం అన్యాయమంటూ సిఎం చంద్రబాబును ఉద్దేశించి వ్యాఖ్యానించారు. సామాజిక మాధ్యమం 'ఎక్స్' వేదిగా జగన్ టెట్ నిర్వహణపై ప్రభుత్వ విధానాన్ని తప్పుపట్టారు. 2011 ముందు నుంచి టీచర్లుగా ఇప్పటికీ పనిచేస్తున్న వారు కూడా టెట్ పరీక్ష తప్పనిసరిగా పాస్ కావాలన్న నిబంధన పెట్టడంతో దాదాపు లక్షమందికి పైగా టీచర్లు ఇబ్బందులు పడుతున్నారన్నారు. 20 నుంచి 25 ఏళ్లకు పైబడి సబ్జెక్టు టీచర్లుగా కొనసాగుతున్న వీళ్లు, ఇప్పుడు అన్ని సబ్జెక్టుల సిలబస్‌తో ఉన్న టెట్ పరీక్ష పాస్‌కావాలని, అందులో కూడా గరిష్టంగా 60శాతం మార్కులు రావాలని చెప్పడం ఎంతవరకు సమంజసం? అని ప్రశ్నించారు. పైగా వీళ్లంతా అప్పట్లో డిఎస్సీ ఎలిజిబిలిటీ టెస్టులో ఉత్తీర్ణులు కాబట్టేకదా ఉద్యోగాలు వచ్చాయి? వారికి ఉద్యోగాలు ఇచ్చేటప్పుడు అప్పట్లో 'టెట్' అనే పరీక్షే లేనప్పుడు, ఇప్పుడు వీళ్లు కూడా టెట్ పరీక్షలో పాస్ కావాలని రూల్ పెట్టడం ఎంతవరకు కరెక్టు? టీచర్లందరికీ టెట్‌ను తప్పనిసరి చేస్తూ జాతీయ విద్యాహక్కు చట్టం ప్రకారం 2011 నుంచి టెట్‌ను తప్పనిసరి చేస్తే, ఈ చట్టం రాకముందు నుంచే టీచర్ ఉద్యోగాలు చేస్తున్న వారికి 'టెట్' పరీక్షను ఎందుకు తప్పనిసరి చేస్తున్నారంటూ వాళ్లు చేస్తున్న వాదనలో న్యాయం ఉంది కదా? అప్పట్లో కాంపిటేటివ్ ఎగ్జామ్స్ పాస్ అయిన తర్వాతే వారికి ఉద్యోగం ఇవ్వడం జరిగింది కదా? టెట్ పరీక్ష నిబంధన కారణంగా ప్రమోషన్ల సమస్యే కాకుండా, చివరకు ఉద్యోగభద్రత లేకుండా చేస్తున్నారని, మానసిక ఒత్తిడికి గురిచేస్తున్నారని టీచర్లంతా వాపోతున్నారు. కాని, చంద్రబాబు ఈ టీచర్ల ఇబ్బందుల గురించి పట్టించుకోవడంలేదు. చట్టాన్ని సవరించాలని కోరుతూ అసెంబ్లీలో తీర్మానం చేసి, కేంద్రానికి పంపాలన్న ధ్యాస కూడా ఆయనకు లేకుండా పోయింది. టెట్ రాకముందు అంటే 2011కు ముందు సర్వీసులో ఉన్న టీచర్లందరికీ, టెట్ నుంచి మినహాయింపు ఇవ్వాలంటూ కేంద్రంపై ఒత్తిడి తీసుకువచ్చి, ఉపశమనం తీసుకురావాలని డిమాండ్ చేశారు.

# తిరుమల సమాచారం

## నిండిన కంపార్టుమెంట్లు.. కొండంతా జనం



**తిరుమల, జులై 8 ప్రభాతవార్త ప్రతినిధి:** వేసవి సెలవులు ముగిసి నెలరోజులు కావస్తున్నా వారాంతం సెలవులకు మూడు రోజుల ముందే తమ మొక్కులు తీర్చుకునేందుకు పిల్లలతో కలిసి పెద్ద ఎత్తున తిరుమలకు భక్తులు చేరుకుంటున్నారు. సాధారణ రోజుల్లోనూ తిరుమలకొండ భక్తులతో కిటకిటలాడుతోంది. బుధవారం ఉదయానికి తిరుమలలో భక్తుల రద్దీ మునుపెన్నడూ లేని విధంగా కొనసాగుతోంది. శ్రీవారి దర్శనార్థం దేశం నలుమూలల నుంచి తరలి వచ్చిన భక్తులతో ఏడుకొండలు జన సందోహంగా మారాయి. స్వామి వారి దర్శనం కోసం భక్తులు క్యూ కాంప్లెక్స్ వెలుపల కిలోమీటర్ల మేర క్యూలైన్లలో వేచి ఉన్నారు. ఎలాంటి దర్శనం టోకెన్లు లేని సాధారణ భక్తులకు శ్రీవారి సర్వదర్శనం (శీఘ్రదర్శనం కానిది) లభించడానికి సుమారు 24 గంటల సమయం పడుతోంది. క్యూలైన్లలో వేచి ఉన్న భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా టిటిడి అధికారులు సేవలందిస్తున్నారు. నిరంతరాయంగా మంచినీరు, పాలు, మజ్జిగ, అన్నప్రసాదాల పంపిణీ చేస్తున్నారు. మంగళవారం రాత్రి వరకు స్వామివారిని 80,706మంది భక్తులు దర్శించుకోగా, హుండీ కానుకల ద్వారా రూ.4.63 కోట్ల ఆదాయం లభించింది. భక్తుల రద్దీ రానున్న శుక్ర, శని, ఆదివారాల్లో మరింత పెరిగే అవకాశం ఉండటంతో అధికారులు మరిన్ని ముందస్తు ఏర్పాట్లు చేస్తున్నారు.




**తిరుమల, జులై 8 ప్రభాతవార్త ప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనార్థం విచ్చేస్తున్న భక్తులకు మెరుగైన సేవలందించేందుకు తన వంతు కృషి చేస్తానని టిటిడి ధర్మకర్తల మండలి ఎక్స్ అఫిషియో సభ్యుడు, దేవాదాయ శాఖ కార్యదర్శి కె.కన్నబాబు తెలిపారు. భక్తులకు అంకిత భావంతో సేవలందించేందుకు తగని శక్తిని ప్రసాదించాలని స్వామివారిని ప్రార్థించినట్లు తెలిపారు. ధర్మకర్తల మండలి ఎక్స్ అఫిషియో సభ్యునిగా నియమితులైన ఆయన బుధవారం ఉదయం తిరుమలకు వచ్చారు. టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి ఆలయ వర్గాలు స్వాగతం పలికాయి. ఆలయంలోపల రంగనాయకుల మండపంలో ఆయన ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం కన్నబాబు దంపతులు శ్రీవారిని దర్శించుకుని ఆశీస్సులందుకున్నారు. టిటిడి అదనపు ఇఒ వెంకయ్య చౌదరి ఆయనతో ప్రమాణ స్వీకారం చేయించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. శ్రీవారి చిత్రపటం, తీర్థ ప్రసాదాలను అదనపు ఇఒ అందించారు. ఈ కార్యక్రమంలో టిటిడి సివిఎస్‌ఒ మురళీకృష్ణ, డిప్యూటీ ఇఒ లుభాస్కర్, ప్రశాంతి తదితరులు పాల్గొన్నారు.

# సెప్టెంబర్ వరకు విఐపి బ్రేక్ దర్శనాలపై ఆంక్షలు

### • ఉత్సవాలు, పర్వదినాల కారణంగా టిటిడి కీలక నిర్ణయం




**తిరుమల, జులై 8 ప్రభాతవార్త ప్రతినిధి:** దేవదేవుడు తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామిని మరింత దగ్గరగా దర్శించుకునేందుకు కల్పించే వెసలుబాటులో విఐపిల సిఫార్సు లేఖల ద్వారా బ్రేక్ దర్శనాలు అవకాశం ఉంది. ఈ దర్శనాలను జులై నుండి సెప్టెంబర్ వరకు కొన్ని రోజులు రద్దు చేసినట్లు టిటిడి వెల్లడించింది. ఈ ఏడాది సెప్టెంబర్‌లో శ్రీవారి సాలకట్ల వార్షిక బ్రహ్మోత్సవాల నేపథ్యంలో ఎక్కువ రోజులు సిఫార్సు లేఖలు స్వీకరించబోమని స్పష్టం చేసిన తిరుమల దేవస్థానం, అందుకు అనుగుణంగా భక్తులు ఆయా తేదీలు చూసుకుని ప్రయాణం ప్లాన్ చేసుకోవాలని సూచించింది. తిరుమల శ్రీవారి దర్శనానికి రాబోయే మూడు నెలల్లో ప్రయాణ ప్రణాళికలు సిద్ధం చేసుకుంటున్న భక్తులకు టిటిడి ఒక ముఖ్యమైన ప్రకటన విడుదల చేసింది. జులై, ఆగస్ట్, సెప్టెంబర్ నెలల్లో పలు పర్వదినాలు, ప్రత్యేక ఉత్సవాలు జరగనున్న నేపథ్యంలో ఆయా తేదీలలో విఐపి బ్రేక్ దర్శనాలను రద్దు చేస్తున్నట్లు స్పష్టం చేసింది. సామాన్య భక్తులకు పెద్దపీట వేసే క్రమంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు టిటిడి పేర్కొంది. ముఖ్యంగా సిఫార్సు లేఖలపై ఆధారపడి దర్శనానికి వచ్చే భక్తులు, ఈ మార్పులను గమనించి తమ ప్రయాణాలను ప్లాన్ చేసుకోవాలని సూచించింది.

జులై నెలలో నాలుగు రోజుల పాటు 14వ తేదీ మంగళవారం కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం సందర్భంగా, 17న శుక్రవారం ఆణివార ఆస్థానం పర్వదినం కారణంగా, జులై 19 ఆదివారం ఆండవన్ ఆశ్రమ స్వామీజీకి పెద్ద మర్యాద కార్యక్రమం నేపథ్యంలో. జులై 29 బుధవారం జీయర్ స్వాముల చాతుర్మాస సంకల్పం సందర్భంగా విఐపి బ్రేక్ దర్శనాలను రద్దు చేశారు. ఇక ఆగస్ట్ నెలలో శ్రీవారి ఆలయంలో పవిత్రోత్సవాలు అత్యంత వైభవంగా జరగనున్నాయి. ఈ కారణంగా రెండు రోజుల పాటు విఐపి దర్శనాలను నిలిపివేస్తున్నట్లు టిటిడి తెలిపింది. ఆగస్ట్ 22 శనివారం పవిత్రోత్సవాలకు అంకురార్పణ సందర్భంగా. ఆగస్ట్ 24 సోమవారం పవిత్రాల సమర్పణ కార్యక్రమం ఉన్నందున విఐపి బ్రేక్ దర్శనం ఉండదు. సెప్టెంబర్ నెలలో ఏటా అంగరంగ వైభవంగా శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలు జరగనున్నాయి. దీంతో ఈ నెలలో ఎక్కువ రోజుల పాటు విఐపి బ్రేక్ దర్శనాలు రద్దు కానున్నాయి. సెప్టెంబర్ 15 మంగళవారం కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం, 16నుండి 23వరకు బ్రహ్మోత్సవాలు జరిగే 9 రోజుల సెప్టెంబర్ పాటు బ్రేక్ దర్శనాలను పూర్తిగా రద్దు చేశారు. సిఫార్సు లేఖలపై బ్రేక్ దర్శనాలు రద్దు చేసిన తేదీలకు ముందు రోజులలో, ఎలాంటి సిఫార్సు లేఖలను స్వీకరించబోమని టిటిడి స్పష్టం చేసింది. ప్రోటోకాల్ పరిధిలోకి వచ్చే అత్యంత ప్రముఖులకు మాత్రమే ఈ నిబంధన నుంచి మినహాయింపు ఉంటుందని పేర్కొంది. పర్వదినాల సమయంలో తిరుమలకు భక్తుల రద్దీ విపరీతంగా పెరిగే అవకాశం ఉన్నందున, సామాన్య భక్తుల దర్శనానికి ప్రాధాన్యత ఇచ్చేందుకే ఈ చర్యలు తీసుకున్నట్లు అధికారులు వివరించారు.

# ఉచిత బస్సులు తిరుగుతున్నా.. ఆగని ట్యాక్సీవాలాల దోపిడీ

### తిరుమలలో భక్తులకు కలగని ఊరట!



**తిరుమల, జులై 8 ప్రభాతవార్త ప్రతినిధి:** సరాసరి 80వేల మంది వరకు తిరుమలలో ఉంటున్న భక్తుల్లో 50వేల మంది వరకు భక్తులు ఒక ప్రాంతం నుండి మరోచోటుకు వెళ్ళడానికి టిటిడి ఉచిత విద్యుత్ బస్సులు(ధర్మరథాలు) నడుపుతున్నా ప్రైవేట్ ట్యాక్సీలపై ఆధారపడ వలసి వస్తోంది. రోజుకు సరాసరి 40వేలమంది వరకు యాత్రికులు తిరుమలలో సిఆర్‌ఒ నుండి పద్మావతి విచారణ కార్యాలయం, ఎంబిసి, గోగర్భమ్ డ్యామ్ సమీపంలోని మఠాల వద్దకు, చివరకు పాపవినాశనం, ఆకాశగంగ తీర్థాలకు చేరుకోవాలన్నా భక్తులు ప్రైవేట్ ట్యాక్సీలపై ఆధారపడుతున్నారు. ఇదే సమయంలో ట్యాక్సీ వాలాలు భక్తులను అధిక ధరల పేరుతో వసూలు చేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. తిరుమలలో ప్రస్తుతం 15 వరకు ఉచిత విద్యుత్ బస్సులు తిరుగుతున్నాయి. ఈ బస్సులు జిఎన్‌సి టోల్‌గేట్ వద్ద నుండి సన్నిధానం, పద్మావతి విచారణ కార్యాలయం, ఎస్‌ఎంసి, ఎటిసి, ఎంబిసి, ఎస్వీ మ్యూజియం, మేదరమిట్ట, ఉచిత అన్నదాన భవనం, రాంభగీచా విశ్రాంతి గృహాలు మీదుగా సిఆర్‌ఒ, ఆర్టీసి బస్టాండ్ వరకు తిరుగుతుంటాయి. ఉదయం 4గంటల నుండి అర్ధరాత్రి వరకు ఈ బస్సులు తిరుమలకొండంతా తిరుగుతున్నాయి. సరాసరి 20వేల మంది వరకు యాత్రికులను చేరవేస్తున్నట్లు టిటిడి వర్గాల సమాచారం. మిగిలిన యాత్రికుల్లో 10వేల మంది వరకు వారివారి సొంత వాహనాల్లో వచ్చి అవసరమైన చోటుకు చేరుకుంటున్నారు. మరో 30వేల మంది వరకు యాత్రికులు ట్యాక్సీలపై ఆధారపడక తప్పడం లేదు. యాత్రికులను అధిక ఛార్జీల దోపిడీకి గురిచేస్తున్న ప్రైవేట్ ట్యాక్సీల నుండి కాపాడేందుకు గతంలోనే టిటిడి అధికారులు, తిరుపతి జిల్లా పోలీసులు సంయుక్తంగా ప్రీ పెయిడ్ ట్యాక్సీ విధానం అమలుచేయాలని ప్రతిపాదించారు. ఈ ప్రతిపాదనలు కేవలం స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాల సమయంలోనే గుర్తుకు వస్తాయి. ఆ తరువాత ఇవి ఎక్కడవేసిన గొంగడి అన్నట్లు మారుతుంది. దేశం నలుమూలల నుండి భక్తులు సహజంగానే తమ కష్టాలు తీరితే కోరిన కోర్కెలు తీరితే ఏడుకొండలకు వచ్చి నీ మొక్కుతీర్చుకుంటామని వేంకటేశ్వరస్వామిని వేడుకునే లక్షలాది మంది సామాన్యభక్తులు ఉన్నంతలో తిరుమల యాత్ర చేస్తుంటారు. భక్తులు తిరుమలకు చేరుకోవడానికి, తిరుమలలో పలు ప్రాంతాల సందర్శనకు ప్రైవేట్ ట్యాక్సీ డ్రైవర్ల చేతిలో దగాపడుతున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. తమ చేతిలోని డబ్బులు ట్యాక్సీలకు ఖర్చయితే తిరుగు ప్రయాణం ఎలా అనే ఆవేదన కూడా అధికశాతం మంది భక్తులు వ్యక్తం చేస్తున్నారు. పలు రకాలుగా తిరుమలకు చేరుకున్న భక్తులు బాలాజీ ప్రధాన ఆర్టీసి బస్టాండ్, ఆలయం సమీపంలోని రాంభగీచా బస్టాండ్‌ల నుంచి అద్దె గదుల కోసం సిఆర్‌ఒ, పద్మావతి విచారణ కార్యాలయం, ఎంబిసి విచారణ కార్యాలయాలకు చేరుకోవాలంటే ఉచిత బస్సులు నడుస్తున్నా ప్రైవేట్ ట్యాక్సీలను వినియోగిస్తుంటారు. ఇక బసచేసిన కాటేజీ ప్రాంతాల నుంచి ఇష్టదైవమ్ గోవిందుని దర్శనానికి వైకుంఠమ్ 1క్యూకాంప్లెక్స్, ఏటిసి క్యూలైన్, ఏటిజిహెచ్ క్యూలైన్, వైకుంఠమ్ 2 క్యూలైన్‌ల వద్దకు చేరుకోవడానికి ట్యాక్సీలే శరణ్యం. ఈ నేపథ్యంలో తిరుమలలో ఏకంగా ఒక భక్తునికి రూ.50లు లెక్కన జీపు, కార్లు, ఇతరత్రా వాహనాల్లో రూ.200ల నుండి 500ల వరకు డిమాండ్ చేస్తున్నారనేది భక్తుల ఫిర్యాదులు. ఉచిత బస్సులు (ధర్మరథాలు) తిరుగుతున్నా భక్తులకు అనువుగా లేవనేది వినిపిస్తోంది. భక్తులకు సేవల పేరుతో, బయటి ప్రాంతాలనుంచి వస్తున్న యాత్రికులపై ఆధారపడి దాదాపుగా వెయ్యి వరకు ట్యాక్సీలు ఉన్నాయి. తిరుమలలో స్థానిక ఆలయాలు పాపవినాశనం, జాపాలి, ఆకాశగంగ, వేణుగోపాలస్వామి ఆలయం, శిలాతోరణం, శ్రీవారి పాదాలు ఇలా భక్తులు సందర్శించడానికి సుముఖత చూపుతున్నారు. ఆర్టీసి బస్సుల్లో ఈ ప్యాకేజీ రూ.120లుగా నిర్ణయించారు. ట్యాక్సీ డ్రైవర్లు వాహనాలను బట్టి భక్తులకు సౌకర్యంగా ఒక్కొక్కరికి రూ.150 వసూలు చేస్తుంటారు. పదిమంది వరకు భక్తులు ఉంటే ప్యాకేజీగా 1,500 నుండి 2వేల వరకు అద్దె వసూలు చేస్తుంటారు. ఇదీ భక్తుల కు భారంగానే మారిందనే ఫిర్యాదులు టిటిడి కాల్ సెంటర్‌కు, జిల్లా పోలీసు అధికారులకు అందాయి. కొండపై ప్రీ పెయిడ్ ట్యాక్సీలు అందుబాటులోకి తీసుకువచ్చే దిశగా కార్యాచరణ సిద్ధం చేశారు. అయితే ఆచరణలో మూడేళ్ళుగా ఎక్కడి ప్రతిపాదనలు అక్కడే నిలిచిపోయాయి.

## 21 నుండి సౌమ్యనాథ స్వామి బ్రహ్మోత్సవాలు

**తిరుమల, జులై 8 ప్రభాతవార్త ప్రతినిధి:** టిటిడి ఆధ్వర్యంలోని కడప జిల్లా నందలూరులో వెలసిన సౌమ్యనాథ స్వామి ఆలయంలో వార్షిక బ్రహ్మోత్సవాల గోడ పత్రికలను టిటిడి ఇఒ ముద్దాడ రవిచంద్ర ఆవిష్కరించారు. టిటిడి పరిపాలనా భవనంలోని సమావేశం మందిరంలో బుధవారం ఉదయం ఈ కార్యక్రమం జరిగింది. ఈనెల 21 నుండి 31 వరకు బ్రహ్మోత్సవాలు వైభవంగా జరగనున్నాయి. 14న కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం, 21వ తేదీన అంకురార్పణంతో బ్రహ్మోత్సవాలు ప్రారంభమవుతాయి. 22న ధ్వజారోహణం, 26న గరుడసేవ, 28న ఉదయం కల్యాణోత్సవం, 29న రథోత్సవం, 30న చక్రస్నానంతో బ్రహ్మోత్సవాలు ముగియనున్నాయి.

భక్తులను ఆకట్టుకునేలా విద్యుత్ దీపాలంకరణలు, పుష్పాలంకరణలు, క్యూలైన్లు, ఫ్లెక్సీలు, ఆర్చీలు ఏర్పాటు చేస్తున్నారు. ప్రతిరోజు వాహన సేవల సందర్భంగా భజనలు, కోలాటాలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు చేపట్టాలని ఇఒ రవిచంద్ర అధికారులను ఆదేశించారు. అదనంగా మొబైల్ మరుగుదొడ్లు, పారిశుద్ధ్య కార్మికులు, ప్రథమ చికిత్స కేంద్రాలు, అంబులెన్సులు, అగ్నిమాపక సిబ్బంది, వాహన పార్కింగ్ సదుపాయాలు ఏర్పాటు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జెఇఒ డాక్టర్ ఎ.శరత్, సిఇ టి.వి. సత్యనారాయణ, డిప్యూటీ ఇఒ ప్రశాంతి, ఆలయ ఇన్‌స్పెక్టర్ దిలీప్, సిపిఆర్‌ఒ డాక్టర్ తలారి రవి తదితరులు పాల్గొన్నారు. 28వ తేదీ ఉదయం 10 గంటలకు నిర్వహించే ఆర్జిత కల్యాణోత్సవంలో గృహస్తులు (ఇద్దరు) రూ.500లు చెల్లించి పాల్గొనవచ్చు. పాల్గొనే దంపతులకు ఒక ఉత్తరీయం, ఒక రవికెతో పాటు అన్నప్రసాదాలు బహుమానంగా అందజేస్తారు.

**ప్రతిరోజూ ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలు:** బ్రహ్మోత్సవాల సందర్భంగా టిటిడి హిందూ ధర్మప్రచార పరిషత్, అన్నమాచార్య ప్రాజెక్ట్, దాససాహిత్య ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో ప్రతిరోజూ భక్తి సంగీత, హరికథ, ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి భక్తులను ఆధ్యాత్మికానందంలో ముంచెత్తనున్నారు. ఈ ఆలయంలో 2 చెరువులు ఉన్నాయి ఒకటి ఆలయ ప్రాంగణం లోపల, మరొకటి ఆలయం వెలుపల. భక్తుడు అన్నమయ్య తన 16 సంకీర్తనలతో సౌమ్యనాథ స్వామిని స్తుతించాడు.



9-7Pg7exHMNWJQE_9-7Pg7exHMNWJQE.qxd 08/Jul/26 11:34 PM Page 1





శాకంబరి ఉత్సవాల ఏర్పాట్లు పరిశీలిస్తున్న అధికారులు

## దుర్గ గుడిలో ముమ్మరంగా శాకంబరి, ఆషాఢ ఉత్సవాల ఏర్పాట్లు

**ఇంద్రకీలాద్రి, జులై 8 ప్రభాతవార్త:** దుర్గమ్మ శాకంబరి మాతగా ఈనెల 27 నుండి 29 వరకు మూడు రోజుల పాటు భక్తులను అనుగ్రహించనున్నారు. ఈ సందర్భంగా ఇఒ వికె సీనా నాయక్ ఆదేశాల మేరకు రానున్న ఆషాఢ మాస ఉత్సవములు, శాకంబరి ఉత్సవములు ఘనంగా నిర్వహించడానికి డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ కిషోర్ కుమార్, అసిస్టెంట్ కమిషనర్ రంగారావు, ఇఇ రమాదేవి, డిఇఇలు రవీంద్ర అశోక్ కుమార్, ఏఇఓ చంద్రశేఖర్ ఇతర ఇంజినీరింగ్ సిబ్బందితో క్షేత్రస్థాయిలో పరిశీలన చేశారు. క్యూలైన్ల ఏర్పాట్లు, పలు సౌకర్యాల కల్పనకు చర్చించారు. రానున్న వారం పది రోజుల్లో మరోసారి పనులపై సమీక్షించి పనులు పూర్తిస్థాయిని కిషోర్ కుమార్, రంగారావులు తెలిపారు.

**భక్తుల విరాళాలు:** దుర్గమ్మ భక్తులు బుధవారం మొత్తం ముగ్గురు విరాళాలు అందించారు. దుర్గమ్మవారి ఆలయంలో నిర్వహిస్తున్న నిత్యాన్నదాన పథకానికి బుధవారం విజయవాడకు చెందిన కె.కిషోర్ కుమార్ కుటుంబీకులు రు.1,25,000ల విరాళం చైర్మన్ బొర్రా రాధాకృష్ణకు అందించారు. విశాఖపట్నంకు చెందిన ఎం.యుగంధర్ సీతారామయ్య సావిత్రి దేవి దంపతులు రు.1,01,116ల విరాళం ఆలయాధికారులకు అందించారు. తాడేపల్లిగూడెం చెందిన ఎన్ గాంధీరెడ్డి రూ.1,11,116/ విరాళము నిత్యాన్నదాన పథకానికి అందించారు. దాతలకు దుర్గమ్మ దర్శన ఏర్పాట్లు చేసిన అధికారులు అనంతరం వారికి దుర్గమ్మ చిత్రపటం, ప్రసాదం, శేషవస్త్రం అందించారు. వేదపండితులు వేదాశీర్వచనాలు పలికారు.



ఎరువుల సరఫరా యాప్ గురించి రైతులతో మాట్లాడుతున్న కలెక్టర్ లక్ష్మీశా

## రైతులకు ఎరువులు అందించేందుకు యాప్

**విజయవాడ, జులై 8 ప్రభాతవార్త:** పంటలు సాగుచేస్తున్న రైతులకు సకాలంలో సరిపడినన్ని ఎరువులు అందించేందుకు వ్యవసాయశాఖ ఎపి వ్యవసాయ సమాచార నిర్వహణా వ్యవస్థ (ఏపి ఎయిమ్స్) యాప్ ఉపయోగపడుతుందని ఎన్టిఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ లక్ష్మీశా తెలిపారు. బుధవారం పెనుగంచిప్రోలులోని పిఏసిఎస్, ప్రయివేటు ఎరువుల దుకాణాలను తనిఖీ చేసారు. ఈసందర్భంగా ఎరువులు కొనుగోలు చేసేందుకు వచ్చిన రైతుల నుండి యాప్ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. దుకాణాల్లో స్టాకు వివరాలను తనిఖీ చేసిన కలెక్టర్ యాప్ పనితీరును పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎరువుల బ్లాక్‌మార్కెట్‌కు తరలిపోకుండా అత్యంత పారదర్శకంగా రైతులకు అందించేందుకు యాప్ ఉపయోగ పడుతుందన్నారు. ఆ ఈయాప్ ద్వారా సమగ్ర వ్యవసాయ సాంకేతిక సమాచారం రైతుల మొబైల్‌లో అందుబాటులో ఉంటుందన్నారు. ప్రతిరైతు ఈయాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలని సూచించారు. ఎరువుల సరఫరాకు సంబంధించి సమస్యలు ఎదురైతే కలెక్టరేట్‌లోని కమాండ్ కంట్రోల్ నంబర్-91549 70454కు తెలియచేయాలని సూచించారు.

**పోషకాహారంతోనే విద్యార్థులకు ఆరోగ్యం:** విద్యార్థులకు అందించే పౌష్టికాహారమే వారి ఆరోగ్యవంతమైన భవిష్యత్‌కు పునాదిగా నిలుస్తుందని ఎన్టిఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశా పేర్కొన్నారు. పాఠశాలల్లో అమలవుతున్న మధ్యాహ్న భోజన పథకంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని ఆదేశించారు. పెనుగంచిప్రోలు జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల్లో బుధవారం మధ్యాహ్న భోజన పథకం అమలు తీరును కలెక్టర్ తనిఖీ చేసారు. భోజనం సరుకుల నాణ్యతను పరిశీలించిన ఆయన భోజనాన్ని రుచిచూసారు.

## రాజధాని రైతులతో ఘర్షణ కేసులో వైసిపి నేతల పిటిషన్‌పై హైకోర్టులో విచారణ

**విజయవాడ, జులై 8 ప్రభాతవార్త ప్రతినిధి:** రాజధాని రైతులతో ఘర్షణ, దూషించిన కేసులో వైసిపి నేతలు దాఖలు చేసిన పిటిషన్ పై హైకోర్టు విచారణ చేసింది. దర్యాప్తునకు సహకరించాలని వైసిపి నేతలు పేర్ని నాని, అంబటి, తదితరులకు న్యాయస్థానం ఆదేశించింది. పిటిషనర్లకు నోటీసు ఇచ్చి వివరణ తీసుకోవాలని ఐవోకు ఆదేశించింది. రాజధాని రైతులతో ఘర్షణ పడిన ఘటనలో వైసీపీ నేతలపై తాడేపల్లి పోలీసులు కేసు నమోదు చేశారు.

## సాయికృష్ణ కేసును సిబిఐకి అప్పగించాలి హైకోర్టులో పిటిషన్.. విచారణ

**విజయవాడ, జులై 8 ప్రభాతవార్త ప్రతినిధి:** సాయికృష్ణ మృతి కేసును సిబిఐకి అప్పగించాలని కోరుతూ దాఖలైన పిటిషన్ పై హైకోర్టు విచారించింది. కేసులో దర్యాప్తు పురోగతిపై నివేదిక ఇవ్వాలని సిట్‌ను హైకోర్టు ఆదేశించారు. డిజిపి, విజయవాడ పోలీసులు హైకోర్టును తప్పుదోవపట్టించారని పిటిషనర్ తరఫు న్యాయవాది వాదనలు వినిపించారు. అన్ని కేసులు డిజిపికి తెలియక పోవచ్చు, ఈ కేసులో దురుద్దేశాలు ఆపాదించడం సరికాదని న్యాయస్థానం అభిప్రాయపడింది. ఈ కేసులో ఆరుగుర్ని నిందితులుగా చేర్చి, అయిదుగుర్ని అరెస్ట్ చేశామని ఏజి తెలిపారు. విచారణను 3వారాలకు వాయిదా వేసింది.

## శ్రీవారి భక్తుడికి బెదిరింపు... తిరుపతిలో నిందితుడిపై కేసు

**తిరుమల, జులై 8 ప్రభాతవార్త ప్రతినిధి:** శ్రీవారి దర్శనం కోసం తిరుమలకు వచ్చే భక్తులతో అసభ్యంగా ప్రవర్తించడం, అదనపు డబ్బులు డిమాండ్ చేయడం, బెదిరింపులకు పాల్పడడం మానసిక వేధింపులకు గురిచేయడం వంటి చర్యలను ఏమాత్రం సహించబోమని తిరుపతి జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ ఎల్. సుబ్బరాయుడు స్పష్టం చేశారు. తిరుమల టూ టౌన్ పోలీస్ స్టేషన్‌లో నమోదైన ఒక కేసులో నిందితుడిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. సికింద్రాబాద్‌కు చెందిన ఓ భక్తుడు తన కుటుంబ సభ్యులతో కలిసి శ్రీవారి దర్శనార్థం తిరుమలకు వచ్చాడు. అనంతరం అరుణాచలం వెళ్లేందుకు ఇన్నోవా వాహనాన్ని నడిపే స్థానిక టాక్సీ డ్రైవర్ కుమార్‌తో రూ.12 వేలకు ఒప్పందం కుదుర్చుకున్నాడు. కుటుంబ సభ్యుల సామాను ఎక్కువగా ఉండటంతో వాహనానికి క్యారియర్ అమర్చాలని కోరగా డ్రైవర్ అంగీకరించాడు. అయితే మరుసటి రోజు ఉదయం నిర్ణీత సమయానికి క్యారియర్ అమర్చకపోవడంతో ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు బాధిత కుటుంబం మరో వాహనాన్ని ఏర్పాటు చేసుకుంది. దీనిపై ఆగ్రహం చెందిన డ్రైవర్ కుమార్, భక్తుల కుటుంబం మరో వాహనం ఎక్కకుండా అడ్డుకోవడమే కాకుండా, భక్తుడు ఆయన భార్యను బహిరంగంగా దుర్భాషలాడి తీవ్రంగా బెదిరించినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. తిరుపతి పోలీసులు నిందితుడిపై క్రిమినల్ కేసు నమోదు చేసి, సంబంధిత వాహనాన్ని సీజ్ చేయడంతో పాటు చట్టపరమైన చర్యలు తీసుకున్నారు

# కేంద్ర క్రీడల మంత్రిత్వ శాఖ సంయుక్త కార్యదర్శితో మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి భేటీ

- రూ.1000 కోట్ల ప్రతిపాదనలు మంజూరు చేయాలని వినతి
- అన్నమయ్య జిల్లాలో స్పోర్ట్స్ హబ్ ఏర్పాటు చేయండి



**విజయవాడ, జులై 8 ప్రభాతవార్త ప్రతినిధి:** కేంద్ర క్రీడల మంత్రిత్వ శాఖ సంయుక్త కార్యదర్శి వినీల్ కృష్ణతో ఏపీ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సమావేశమయ్యారు. ఏపీలో క్రీడా రంగ అభివృద్ధిని కోరుతూ విజ్ఞాపన పత్రాన్ని అందించారు. ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించిన 'ఖేలో ఇండియా' ద్వారా రూ.1000 కోట్ల నిర్మాణ పనుల ప్రతిపాదిత స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లు, మల్టీపర్పస్ హాల్, అథ్లెటిక్స్ ట్రాక్, ఫుట్‌బాల్ మైదానం, స్విమ్మింగ్ పూల్‌తో పాటు ఇతర ఆధునిక క్రీడా సదుపాయాలు ఏర్పాటు. ఈ ప్రాజెక్టులు ద్వారా ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రానికి క్రీడా మౌలిక వసతులు గణనీయంగా మెరుగుపడటంతో పాటు గ్రామీణ యువతకు నాణ్యమైన శిక్షణ, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించే అవకాశాలు లభిస్తాయని మంత్రి వివరించారు. అదేవిధంగా అన్నమయ్య జిల్లాలో ఆధునిక ఫుట్‌బాల్ నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం తక్షణమే నిధులు మంజూరు చేయాలని రాష్ట్ర రవాణా, యువజన, క్రీడాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి కోరారు. ఈ మేరకు కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ సంయుక్త కార్యదర్శి వినీల్ కృష్ణకు మంత్రి లేఖ రాశారు. రాయచోటిలో ఆధునిక క్రీడా మైదానం నిర్మాణానికి రూ.42.62 కోట్ల కేంద్ర నిధులు కోరిన మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, కేంద్ర సహకారంతో అన్నమయ్య జిల్లాలో స్పోర్ట్స్ హబ్ ఏర్పాటు దిశగా అడుగులు వేయాలన్నారు.

**బాక్సింగ్ అకాడమీ ఏర్పాటుకు అడుగులు:** ఆంధ్రప్రదేశ్‌లో అంతర్జాతీయ ప్రమాణాలతో బాక్సింగ్ అకాడమీ ఏర్పాటు లక్ష్యంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఢిల్లీలో ప్రముఖ భారత మాజీ బాక్సర్ విజేందర్ సింగ్ బనీవాల్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. రాష్ట్రంలో బాక్సింగ్ క్రీడాభివృద్ధి, యువతకు ప్రపంచస్థాయి శిక్షణా అవకాశాలు కల్పించడం, అకాడమీ స్థాపనకు సంబంధించిన అంశాలపై ఈ సందర్భంగా వారు చర్చించారు.



# కారుణ్య మరణాలకు మార్గం సుగమం

- సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు

**విజయవాడ, జులై 8 ప్రభాతవార్త ప్రతినిధి:** తీవ్రమైన వ్యాధులతో బాధపడుతూ, ప్రాణాపాయ స్థితిలో నరకయాతన అనుభవించే రోగులకు రాష్ట్ర ప్రభుత్వం ఊరట కల్పించింది. ఇకపై వారికి కారుణ్య మరణం ప్రసాదించే దిశగా కీలక నిర్ణయం తీసుకుంది. సుప్రీంకోర్టు జారీ చేసిన ఆదేశాలకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం స్పష్టమైన విధివిధానాలను రూపొందించింది. ఎపి వైద్యఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆమోదించారు. అందుకు సంబంధిత విధి, విధానాలను మీడియాకు విడుదల చేసారు.

**కళ్లెదుటే నరకయాతన:** కొందరు రోగులు తీవ్రమైన వ్యాధుల బారిన పడతారు. వైద్య చికిత్సలకు ఏమాత్రం లొంగని స్థితికి చేరుకుంటారు. తిరిగి కోలుకునే అవకాశం అస్సలు ఉండదు. కేవలం వెంటిలేటర్ సహాయంతోనే కృత్రిమంగా ఊపిరి పీల్చుకుంటారు. మరణానికి చేరువై, ఆస్పత్రి పడకలపై వారు పడే నరకయాతన వర్ణనాతీతం. ఇలాంటి వారికి తాజా నిర్ణయం ఎంతో ఊరటనివ్వనుంది. వ్యాధి నుంచి కోలుకునే అవకాశం లేక చికిత్స పేరిట నానా ఇబ్బందులు పడేవారికి ఇది విముక్తిని ప్రసాదించనుంది. కొత్త మార్గదర్శకాలతో అందరికీ మేలు జరగనుంది. రోగుల స్వయం నిర్ణయాధికారాన్ని ఈ నిబంధనలు గౌరవిస్తాయి. ప్రాణాపాయ స్థితిలో చికిత్సను అందించే వైద్యులకు చట్టపరమైన రక్షణ లభిస్తుంది. అలాగే కారుణ్య మరణానికి సంబంధించి కఠిన నిర్ణయాలు తీసుకునే రోగుల కుటుంబ సభ్యులకు కూడా ఇబ్బందులు తప్పుతాయి. వారికి న్యాయపరమైన రక్షణ కవచంలా ఈ మార్గదర్శకాలు ఉపయోగపడతాయి. కారుణ్య మరణం ప్రక్రియలో ఎలాంటి అవకతవకలు జరగకూడదని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఈ నిబంధనలను పక్కాగా అమలు చేయాలని ఆదేశించింది. దీనికోసం ప్రత్యేకంగా ఉన్నతాధికారులకు బాధ్యతలు అప్పగించింది. డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్, డైరెక్టర్ ఆఫ్ సెకండరీ హెల్త్ ఈ ప్రక్రియను పర్యవేక్షిస్తారు. జిల్లా స్థాయిలో డిఎంహెచ్‌వోలను రాష్ట్ర ప్రభుత్వం పూర్తి బాధ్యులను చేసింది. వీరు మార్గదర్శకాల అమలును నిశితంగా పరిశీలిస్తారు.

# రిమ్స్ విద్యార్థినులకు మెరుగైన వైద్య సేవలందించండి

- కడప కలెక్టర్, డిఎంహెచ్‌ఒకు జిల్లా ఇన్‌చార్జి మంత్రి సవిత ఆదేశం

**విజయవాడ, జులై 8 ప్రభాతవార్త ప్రతినిధి:** కలుషిత ఆహారం కారణంగా రిమ్స్ మెడికల్ హాస్టల్ విద్యార్థినులు అస్వస్థత గురికావడంపై జిల్లా ఇన్‌చార్జి మంత్రి సవిత ఆందోళన వ్యక్తంచేశారు. విద్యార్థినుల ఆరోగ్యంపై ఆరా తీస్తూ, మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ చెరకూరి శ్రీధర్, డిఎంహెచ్ఒ డాక్టర్ రవి రాథోడ్‌లను ఫోన్‌లో ఆదేశించారు. ఈ మేరకు బుధవారం ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. విద్యార్థినులు అస్వస్థతకు గురికావడంపై నివేదికివ్వాలని ఆదేశించారు. ప్రస్తుతం విద్యార్థుల ఆరోగ్యం నిలకడగా ఉందని, రిమ్స్‌లో ఉంచే వైద్య సేవలు అందిస్తున్నామని మంత్రి సవితకు జిల్లా కలెక్టర్ చెరకూరి శ్రీధర్, డిఎంహెచ్ఒ డాక్టర్ రవి రాథోడ్ వివరించారు. ఈ సందర్భంగా మంత్ర సవిత స్పందిస్తూ, విద్యార్థినులకు నిరంతరం వైద్యుల పర్యవేక్షణలో



ఉంచి, మెరుగైన వైద్య సేవలందించాలని మంత్రి సవిత ఆదేశించారు. విద్యార్థినుల పట్ల నిర్లక్ష్యం చూపితే సహించేది లేదన్నారు. హాస్టల్‌లో మిగిలిన విద్యార్థినులకు కూడా వైద్య పరీక్షలు నిర్వహించాలని, తాజా ఆహారంతో పాటు వేడి చేసి చల్లార్చిన నీటి మాత్రమే అందించాలని స్పష్టం చేశారు. వాతావరణంలో మార్పులు దృష్ట్యా మరింత అప్రమత్తంగా ఉండాలని మంత్రి సవిత దిశానిర్దేశం చేశారు.

**డైట్ ఛార్జీల పెంపుపై మంత్రి సవిత హర్షం**

అన్ని సంక్షేమ గురుకులాలు, హాస్టళ్లలో విద్య నభ్యసించే విద్యార్థుల డైట్ బిల్లులు పెంచుతూ కూటమి ప్రభుత్వం నిర్ణయం తీసుకోడంపై రాష్ట్ర బిసి, ఇడబ్ల్యుఎస్ సంక్షేమ, చేనేత, జౌళి శాఖ మంత్రి సవిత హర్షం వ్యక్తంచేశారు. ఎంజెపి స్కూళ్ల శాశ్వత భవన నిర్మాణాలకు రూ.500 కోట్ల సాస్కి నిధులు మంజూరు చేస్తూ సిఎం చంద్రబాబునాయుడు ఆదేశాలు జారీచేశారు. బీసీ బిడ్డల విద్య పట్ల సీఎం చంద్రబాబుకున్న చిత్తశుద్ధికి డైట్ ఛార్జీల పెంపుతో పాటు సాస్కి నిధులు మంజూరే నిదర్శనమన్నారు. ఈ మేరకు మంత్రి సవిత ప్రకటన చేశారు.

# మంత్రిపై అసభ్యకర పోస్ట్... నిందితుడు అరెస్ట్



**సాలూరు, జులై 8 ప్రభాతవార్త:** రాష్ట్రమంత్రి సంధ్యారాణిపై సోషల్ మీడియాలో అనుచిత వ్యాఖ్యలు చేసిన యువకుడ్ని అరెస్టు చేశామని రూరల్ సిఐ అప్పలనాయుడు తెలిపారు. బుధవారం సర్కిల్ ఆఫీస్‌లో మీడియాతో ఆయన మాట్లాడుతూ, గత నెల 16న మంత్రి సంధ్యారాణి పిపిఎం వెళుతుండగా మధ్యలో అస్వస్థకు గురయ్యారని తక్షణమే విజెడ్ఎంలో ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. అలాగే దీనిపై సోషల్ మీడియా వేటున్యూస్ లో మంత్రి సంధ్యారాణికి అస్వస్థత అనే వార్త వచ్చిందన్నారు. దీనిని ఆసరాగా తీసుకుని బొబ్బిలి పరిధి పోలవాని వలసకు చెందిన ముంగి వేణు అసభ్యకర అనుచిత వ్యాఖ్యలు మంత్రి సంధ్యారాణి గురించి కామెంట్ పోస్ట్ చేసాడన్నారు. ఈనెల 2వ తేదీన రూరల్ పోలీస్ స్టేషన్‌లో మక్కువ మండలం గుళ్లా వేణు ఫిర్యాదు చేయగా కేసునమోదు చేశామన్నారు. ఈ మేరకు దర్యాప్తులో భాగంగా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం (టెక్నాలజీ) ఉపయోగించి ఆ యువకుడిని ఐడి గుర్తించి వెంటనే అరెస్ట్ చేయడం జరిగిందన్నారు. ప్రజాప్రతినిధులపై ఇలాంటి తప్పుడు పోస్టులు పెడితే చట్టపరమైన కఠినచర్యలు తీసుకుంటామని సిఐ హెచ్చరించారు. రూరల్ ఎస్.ఐ. రవీంద్రరాజ్, సిబ్బంది పాల్గొన్నారు.

# సత్యవేడు టిడిపిలో అంతర్గత పోరు

- ఎమ్మెల్యే ఆదిమూలం, కో-ఆర్డినేటర్ శంకర్‌రెడ్డిలపై శ్రేణుల్లో అసంతృప్తి

**సత్యవేడు, జులై 8 ప్రభాతవార్త:** సత్యవేడు నియోజకవర్గంలో టిడిపి అంతర్గత పోరు రాజకీయాలు రోజు రోజుకు ఆసక్తికరంగా మారుతున్నాయి. ఒక వైపు సస్పెన్షన్‌కు గురైన ఎమ్మెల్యేపై చర్యలు ఎత్తివేస్తారనే ప్రచారం జరుగుతుండగా, మరో వైపు పార్టీ ప్రోగ్రామ్ కో-ఆర్డినేటర్ కూరపాటి శంకర్‌రెడ్డి పార్టీ కోసం కష్టకాలంలో శ్రమించిన సీనియర్ నాయకులు, కరుడుగట్టిన కార్యకర్తలను సమన్వయం చేయడంలో విఫలమవుతున్నారనే అసంతృప్తి కేడర్‌లో వ్యక్తమవుతోందనే చర్చ సాగుతోంది. పార్టీ అధికారంలో లేని సమయంలో జెండాను భుజాన వేసుకుని పనిచేసిన కార్యకర్తలకు తగిన ప్రాధాన్యత దక్కకపోగా, ఇటీవల ఇతర పార్టీల నుంచి ముఖ్యంగా వైసిపి నుంచి వచ్చిన నాయకులకు అధిక ప్రాధాన్యం లభిస్తోందనే భావన కేడర్‌లో పెరుగుతోందని పలువురు కార్యకర్తలు అభిప్రాయపడుతున్నారు. దీంతో ఎన్నో సంవత్సరాలుగా పార్టీకి అండగా నిలిచిన సీనియర్ నాయకులు, కార్యకర్తలు నిరాశకు గురై తిరిగి సస్పెన్షన్‌కు గురైన ఎమ్మెల్యే వర్గం వైపు మొగ్గు చూపుతున్నారనే రాజకీయ విశ్లేషణలు వినిపిస్తున్నాయి. ఈ పరిణామాలు రానున్న స్థానిక సంస్థల ఎన్నికలపై ప్రభావం చూపే అవకాశం ఉందనే ఆందోళన కూడా పార్టీ వర్గాల్లో వ్యక్తమవుతోంది. కేడర్‌ని ఏకతాటిపైకి తీసుకురావాల్సిన సమయంలో అంతర్గత విభేదాలు మరింత పెరిగితే పార్టీకి నష్టం కలిగే అవకాశం ఉందని కార్యకర్తలు అభిప్రాయపడుతున్నారు.

ఈ పరిణామాలపై పార్టీ అధిష్టానం ఎప్పుడు దృష్టి సారిస్తుంది? కేడర్ అసంతృప్తికి ఎప్పుడు చెక్ పెడుతుంది? పార్టీ కోసం కష్టపడిన కార్యకర్తలకు న్యాయం జరిగేలా ఎలాంటి చర్యలు తీసుకుంటుంది అనే ప్రశ్నలు ప్రస్తుతం టిడిపి శ్రేణుల్లో చర్చనీయాంశంగా మారాయి. అదేవిధంగా సస్పెన్షన్‌కు గురైన ఎమ్మెల్యేపై పార్టీ అధిష్టానం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుంది. సస్పెన్షన్‌ను ఎత్తివేస్తుందా? లేక ప్రస్తుత పార్టీ ప్రోగ్రామ్స్ కో-ఆర్డినేటర్ అందరిని సమన్వయం చేసుకుంటూ కేడర్‌ని ఒకే తాటిపైకి తీసుకు వెళ్ళగలరా? అనే ప్రశ్నలు కూడా కార్యకర్తల్లో చర్చకు దారితీస్తున్నాయి. ఈ సందిగ్ధ పరిస్థితికి పార్టీ అధిష్టానం త్వరలోనే స్పష్టత ఇచ్చి, సత్యవేడు నియోజకవర్గంలో పార్టీని మరింత బలోపేతం చేసే నిర్ణయం తీసుకోవాలని కార్యకర్తలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# నెల్లూరులో 7వేల మంది విద్యార్థులకు 14న మంత్రి నారాయణ సైకిళ్ల పంపిణీ


- డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్ వెల్లడి



**నెల్లూరు(వైద్యం), జులై 8 ప్రభాతవార్త:** పేద విద్యార్థుల ఉన్నత చదువుల కోసం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ అద్భుతమైన నిర్ణయం తీసుకున్నారని నెల్లూరు నగర డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్ కొనియాడారు. బుధవారం స్థానిక వి.ఆర్.సి గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ మంత్రి నారాయణ తాను చిన్నతనంలో హరినాథపురంలో నుంచి విఆర్‌సి గ్రౌండ్‌కు నడిచి వచ్చి చదువుకుంటూ పడిన ఇబ్బందులను గుర్తుచేసుకుంటూ, ఏ పేద విద్యార్థి కూడా దూరం భారం వల్ల ఇబ్బంది పడకూడదనే ఉద్దేశంతో నెల్లూరు నగర నియోజకవర్గ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఉచితంగా సైకిళ్లను పంపిణీ చేస్తున్నట్లు వెల్లడించారు. ప్రభుత్వం వైపు నుంచి ఒక్క రూపాయి కూడా ఆశించకుండా, తన సొంత డబ్బులు, కుటుంబ సంపాదనతో ఒక్కొక్కటి దాదాపు 6,000 విలువ చేసే సైకిళ్లను విద్యార్థినులకు, విద్యార్థులకు విడివిడిగా ప్రత్యేకంగా డిజైన్ చేయించారని రూప్ కుమార్ యాదవ్ తెలిపారు. నెల్లూరు నగర పరిధిలోని 15 హైస్కూళ్లు, రూరల్ పరిధిలోని 8 హైస్కూళ్లు కలిపి మొత్తం 23 హైస్కూళ్లకు చెందిన 8, 9, 10 తరగతుల చదువుతున్న సుమారు 7వేల మంది విద్యార్థులకు వీటిని అందజేస్తున్నారని వివరించారు. 14న జరిగే ఈ సైకిళ్ల పంపిణీ మహోత్సవ కార్యక్రమానికి మంత్రి నారాయణతో పాటు నెల్లూరు ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరుకానున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో స్థానిక టిడిపి నేతలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పారిశ్రామిక హబ్‌గా ప్రకాశం

- పెట్టుబడులకు ఇండస్ట్రియల్ పార్కులు సిద్ధం
- పారిశ్రామికవేత్తలకు కలెక్టర్ ఆహ్వానం



**ఒంగోలు, జులై 8 ప్రభాతవార్త:** ప్రకాశం జిల్లాను పారిశ్రామిక హబ్‌గా తీర్చిదిద్దడంపై జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు ప్రత్యేక దృష్టి పెట్టారు. అందుబాటులో ఉన్న సహజ వనరులు, మానవ నవరులను సమర్థంగా వినియోగించడం ద్వారా జిల్లాను పారిశ్రామికంగా మరింత అభివృద్ధి చేసేలా చర్యలను వేగవంతం చేశారు. గత నెలలో బిజినెస్ ఎలైట్ మీట్‌ను విజయవంతంగా నిర్వహించడం ద్వారా పెట్టుబడిదారుల దృష్టిని జిల్లా వైపు ఆయన మరల్చారు. ఇదే క్రమంలో జిల్లాలోని ఎంఎస్ఎంఈ పార్కులలో కాళీగా ఉన్న ప్లాట్‌లలో పరిశ్రమల యూనిట్లు స్థాపించేందుకు ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు జిల్లా యంత్రాంగం రెడ్ కార్పెట్ పరిచి ఆహ్వానిస్తోంది. జిల్లాలో పారిశ్రామిక ప్రగతిపై ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సాయిప్రసాద్ మంగళవారం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లాలోని పరిస్థితిని కలెక్టర్ వివరించారు. ఇప్పటికే పారిశ్రామిక పార్కులు, పారిశ్రామిక వాడలు, ఎంఎస్ఎంఈ పార్కులు, ఆటో నగర్‌లు వంటివి అభివృద్ధి చేసి ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు కేటాయించింది. కందుకూరు నియోజక వర్గంలోని బిపిసిఎల్, ఇండోసోల్, రామాయపట్నం పోర్టు, జిందాల్ స్టీల్ వంటి భారీ పరిశ్రమలకు భూములను కేటాయించి మెగా ఇండస్ట్రియల్ హబ్‌గా ఆ ప్రాంతాన్ని అభివృద్ధి చేసింది. మరో వైపు దొనకొండలో రక్షణ రంగానికి చెందిన బిడిఎల్ వంటి ప్రభుత్వ రంగ సంస్థకు కూడా భూములను కేటాయించింది. ఈ నేపథ్యంలో ఈ భారీ పరిశ్రమలకు అనుబంధ పరిశ్రమలు రావడానికి ఆస్కారం కలిగింది. దీని వలన సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలు నెలకొల్పుటకు అవకాశం లభించింది. సదరు పరిశ్రమలు నెలకొల్పుటకు ఎపిఐఐసి తమ పారిశ్రామిక పార్కులు, ఎంఎస్ఎంఇ పార్కులలో ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు ప్లాట్లను, మౌలిక సదుపాయాలను కల్పించి అందుబాటులో ఉంచింది.

# తీగ లాగారు.. డొంక కదిలింది! పైసల కోసం పైశాచికం

- హంతకులను పట్టించిన అప్పడాలు
- ఇద్దరు మూగ, చెవిటి నిందితులు అరెస్ట్

**అనంతపురం(క్రైమ్), జులై 8 ప్రభాతవార్త:** పైసల కోసం పైశాచికంగా హత్య చేశారు. హంతకులిద్దరూ మూగ, చెవిటి కావడం గమనార్హం. తమకు సన్నిహితంగా వున్న ఓ వ్యక్తిపై పెట్రోల్ పోసి కిరాతకంగా హత మార్చారు. ఆధారాలు లేకుండా మాయం చేశారు. చివరకు అప్పడాల ప్యాకెట్ హంతకులను పట్టించింది. పోలీసులు చిన్న అప్పడాల ప్యాకెట్లు ఆధారంగా హత్య కేసును చాకచక్యంగా ఛేదించారు. దీంతో నిందితులు కటకటాల పాలయ్యారు. నిర్మానుష్య ప్రాంతంలో పెట్రోల్ పోసి తగులబెట్టిన ఓ గుర్తు తెలియని వ్యక్తి డెడ్ బాడీ క్లూస్ టీమ్‌కు కూడా సవాల్ విసిరిన క్రైమ్ సీన్.. అక్కడ దొరికిన ఒకే ఒక్క 'అప్పడాల ప్యాకెట్' ఆధారంగా దర్యాప్తును తమిళనాడు, కర్ణాటక సరిహద్దుల వరకు తీసుకెళ్లి కేసును రాయదుర్గం రూరల్ సర్కిల్ పోలీసులు ఛేదించారు. నిందితులు ఇద్దరూ మూగ, చెవిటి వారు కావడం ఈ కేసులో మరో సంచలనంగా మారింది. వివరాల మేరకు 23.06.2026 తేదీన డి. హిరేహాళ్ మండలం, పులకుర్తి గ్రామ శివారులోని వ్యవసాయ పొలాల్లో ఓ గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైంది. హంతకులు ఆ వ్యక్తిని దారుణంగా హత్య చేసి, ఎవరూ గుర్తుపట్టకుండా ఉండేందుకు శవాన్ని పెట్రోల్ పోసి పూర్తిగా తగులబెట్టారు. విఆర్ఓ ఇచ్చిన ఫిర్యాదు మేరకు డి. హిరేహాళ్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. కేసును సవాల్‌గా తీసుకున్న ఎస్పీ జగదీష్ సూచనలతో డాగ్ స్క్వాడ్, వేలిముద్రల నిపుణులు, ఫోరెన్సిక్ బృందాలు రంగంలోకి దిగాయి. కళ్యాణదుర్గం డిఎస్పీ రవిబాబు నేరస్థలాన్ని పరిశీలించి కీలక సూచనలు చేశారు. రాయదుర్గం రూరల్ ఇన్‌స్పెక్టర్ వెంకటరమణ నేతృత్వంలో హిరేహాళ్, బొమ్మనహాళ్, కనేకల్ ఎస్ఐలతో ప్రత్యేక బృందాలు ఏర్పాటయ్యాయి. సగం కాలిన కన్నడ వార్తాపత్రిక, ఒక అప్పడాల ప్యాకెట్, కాలిన దుస్తుల అవశేషాలు, జంధ్యం లభించాయి. వీటిని ఫోరెన్సిక్ పరీక్షలకు పంపారు.

**'అప్పడాల ప్యాకెట్'తో మృతుడి గుర్తింపు:** క్రైమ్ సీన్ వద్ద దొరికిన అప్పడాల ప్యాకెట్ తయారీ సంస్థ తమిళనాడులోని చెన్నైలో ఉన్నట్లు పోలీసులు కనుగొన్నారు. ఆ సరుకు ఎక్కడెక్కడికి సరఫరా అవుతుందో ఆరా తీశారు. ఆ సమాచారంతో కర్ణాటకలోని బళ్లారి డిస్ట్రిబ్యూటర్లను విచారించారు. బళ్లారి పట్టణంలో అప్పడాలు విక్రయించే ఓ మూగ, చెవిటి వ్యక్తి గురురాజు రావు కొన్ని రోజులుగా కనిపించడం లేదని తెలిసింది. గురురాజు రావు కుటుంబ సభ్యులను సంప్రదించి, సంఘటనా స్థలంలో దొరికిన ఆనవాళ్లతో మృతుడు గురురాజు రావు అని పోలీసులు ప్రాథమికంగా నిర్ధారించారు. గురురాజు రావు మరణించిన తర్వాత కూడా అతని ఎటిఎం కార్డు ద్వారా బళ్లారిలోని వివిధ ఎటిఎంలలో నగదు డ్రా అయినట్లు పోలీసులు గుర్తించారు. ఎటిఎంల సిసిటివి ఫుటేజీలను పరిశీలించగా నగదు డ్రా చేసిన వ్యక్తి శారీరక కదలికలు, సైగల ఆధారంగా అతడు బళ్లారి రూరల్ సంజీవరాయణకోట గ్రామానికి చెందిన బసవరాజుగా గుర్తించారు. టెక్నికల్ టీమ్, కాల్ డేటా విశ్లేషణతో ఈ నేరంలో మించేరి గ్రామానికి చెందిన కొట్రేష్ ప్రమేయం కూడా ఉన్నట్లు తేలింది. నిందితులు బసవరాజు (మూగ చెవిటి వ్యక్తి), కొట్రేష్ (మూగచెవిటి వ్యక్తి) బుధవారం డి. హిరేహాళ్ మండలం ఓబులాపురం క్రాస్ వద్ద రాయదుర్గం రూరల్ సిఐ వెంకటరమణ బృందం అరెస్ట్ చేశారు. నిందితులిద్దరూ ఇద్దరూ మూగ, చెవిటి వారు కావడంతో, సైగలు తెలిసిన స్పెషల్ ఎక్స్‌పర్ట్స్ సాయంతో వారి శైలిలోనే విచారించి నిజాన్ని రాబట్టారు. గురురాజు రావు అప్పడాల వ్యాపారం, పూజారి వృత్తి



ద్వారా బాగా డబ్బు సంపాదిస్తున్నాడని, ఆ డబ్బు దోచుకోవడానికే ఈ కుట్ర పన్నామని నిందితులు అంగీకరించారు. గత నెల 22న గురురాజు రావును నమ్మించి టివిఎస్ ఎక్స్‌ఎల్ వాహనంపై నేమకల్ రోడ్డు నిర్మానుష్య ప్రాంతానికి తీసుకెళ్లారు. అక్కడ మద్యం తాగించి, మత్తులోకి వెళ్లాక కళ్లలో కారంపొడి చల్లి, తాడుతో గొంతు బిగించి హత్య చేశారు. ఆపై శవాన్ని పెట్రోల్ పోసి తగులబెట్టి, అతని బైక్, మొబైల్, ఎటిఎం కార్డుతో పరారయ్యారు. మృతుడికి చెందిన టివిఎస్ ఎక్స్‌ఎల్ బైక్, ఎటిఎం కార్డు, సెల్‌ఫోన్, మృతుడు అమ్మకానికి తెచ్చుకున్న అప్పడాల మూటను స్వాధీనం చేసుకున్నారు. ఎలాంటి ప్రత్యక్ష సాక్ష్యాలు లేని ఈ ఆనవాళ్లు లేని కేసును శాస్త్రీయ దర్యాప్తు, ఫోరెన్సిక్ నివేదికలు, సిసిటివి విశ్లేషణల ద్వారా విజయవంతంగా ఛేదించిన దర్యాప్తు బృందాన్ని ఎస్పీ అభినందించారు. సమర్థవంతంగా పర్యవేక్షించిన కళ్యాణదుర్గం డిఎస్పీ రవిబాబును, దర్యాప్తు అధికారి రాయదుర్గం రూరల్ సిఐ వెంకటరమణను, ప్రత్యేక బృందాలలను, ఐటీ కోర్ ఫోరెన్సిక్ సిబ్బందిని ఎస్పీ అభినందించి ప్రశంసా పత్రాలు అందజేశారు.

09-07pg10_09-07pg10.qxd 08/Jul/26 10:56 PM Page 1





# సెమీ ఫైనల్‌కు జోకోవిచ్

**న్యూఢిల్లీ:** ది ఛాంపియన్‌షిప్స్‌లో అత్యంత సుదీర్ఘమైన క్వార్టర్‌ఫైనల్‌ను గెలిచిన తర్వాత, నోవాక్ జొకోవిచ్ తీవ్రంగా పోరాడి తన 55వ గ్రాండ్ స్లామ్ సెమీఫైనల్‌కు, వింబుల్డన్‌లో వరుసగా ఎనిమిదవ సెమీఫైనల్‌కు చేరుకున్నాడు. ఫెలిక్స్ ఆగర్‌అలియాసిమ్ నుండి గట్టి పోటీని తట్టుకుని, ఐదు గంటల పదిహేను నిమిషాల పోరులో 7-6(10), 3-6, 6-3, 6-7(4), 7-6(104) తేడాతో నాటకీయ విజయాన్ని సాధించడం ద్వారా జొకోవిచ్ రికార్డు స్థాయిలో 15వ సారి వింబుల్డన్ సెమీఫైనల్స్‌కు తిరిగి వచ్చాడు.

జొకోవిచ్ తన మొదటి వింబుల్డన్ సెమీఫైనల్ చేరిన 19 సంవత్సరాల తర్వాత, 39 సంవత్సరాల 51 రోజుల వయస్సులో తన 15వ సెమీఫైనల్‌కు చేరుకున్నాడు. 1974లో ది ఛాంపియన్‌షిప్స్ ఫైనల్‌కు 39 సంవత్సరాల 246 రోజుల వయస్సులో చేరుకున్న ఆస్ట్రేలియాకు చెందిన కెన్ రోజ్‌వాల్ తర్వాత, ఓపెన్ శకంలో చివరి నలుగురిలోకి చేరిన రెండవ అత్యంత వయస్సు గల ఆటగాడిగా కూడా అతను నిలిచాడు. 24 సార్లు గ్రాండ్ స్లామ్ ఛాంపియన్ అయిన 39 ఏళ్ల అతను, గత 50 ఏళ్లలో అత్యంత వయసున్న సెమీఫైనలిస్ట్‌గా నిలిచాడు. ఓపెన్ ఎరాలో 39 ఏళ్లు లేదా అంతకంటే ఎక్కువ వయస్సు ఉండి వింబుల్డన్ సెమీఫైనల్స్‌కు చేరిన కెన్ రోజ్‌వాల్ తర్వాత ఇతను కేవలం రెండవ వ్యక్తి మాత్రమే. అతను ఇప్పుడు ది ఛాంపియన్‌షిప్స్‌లో 107 మ్యాచ్ విజయాలు సాధించాడు. గత ఏడాది జరిగిన సెమీఫైనల్ పునరావృతంలో, జొకోవిచ్ ఇప్పుడు శుక్రవారం సిన్నర్‌ను ఎదుర్కోనున్నాడు.



ఆట

# వింబుల్డన్ జూ. క్వార్టర్స్‌కు అర్నవ్

**న్యూఢిల్లీ:** వింబుల్డన్ జూనియర్స్ 2026లో అర్నవ్ పాపర్‌కర్ బాలుర సింగిల్స్ క్వార్టర్ ఫైనల్స్ లోకి దూసుకెళ్లి, గత 36 ఏళ్లలో ఈ ఘనత సాధించిన తొలి భారతీయుడిగా నిలిచాడు. 1990లో వింబుల్డన్ జూనియర్స్ క్వార్టర్ ఫైనల్స్‌కు చేరిన చివరి భారత బాలుర సింగిల్స్ ఆటగాడు లియాండర్ పేస్. ఆ తర్వాత పేస్, ఫైనల్‌లో మార్కోస్ ఒండ్రుస్కాను 7-5, 2-6, 6-4 తేడాతో ఓడించి బాలుర సింగిల్స్ టైటిల్‌ను గెలుచుకున్నాడు. 18 ఏళ్ల పాపర్‌కర్ బుధవారం జరిగిన రౌండ్ ఆఫ్ 16లో జపాన్‌కు చెందిన ర్యో తబటాను ఓడించాడు. ఈ భారత ఆటగాడు కేవలం 52 నిమిషాల్లోనే వరుస సెట్లలో 6-2, 6-1 తేడాతో సునాయాస విజయాన్ని నమోదు చేశాడు.

అంతకుముందు, రౌండ్ ఆఫ్ 32లో అమెరికాకు చెందిన ప్రపంచ నంబర్ 3 కీటన్ హాన్స్‌ను 6-2, 6-3 తేడాతో ఓడించి పాపర్‌కర్ టెన్నిస్ వర్గాలను ఆశ్చర్యపరిచాడు. అతను గ్రేట్ బ్రిటన్‌కు చెందిన జోషువా క్రేజ్‌పై 6-2, 6-2 తేడాతో గెలిచి తన 2026 వింబుల్డన్ జూనియర్స్ ప్రచారాన్ని ప్రారంభించాడు. ఈ టోర్నమెంట్‌లో ఇప్పటివరకు ఒక్క సెట్‌ను కూడా కోల్పోలేదు. క్వార్టర్ ఫైనల్స్‌లో పాపర్‌కర్ తదుపరి అమెరికాకు చెందిన జోర్డాన్ లీ లేదా తనిష్క్ కొండూరిలలో ఒకరిని ఎదుర్కోనున్నాడు. వింబుల్డన్ జూనియర్స్‌లో బాలుర సింగిల్స్ టైటిల్‌ను కేవలం ముగ్గురు భారతీయులు రామనాథన్ కృష్ణన్ (1954), రమేష్ కృష్ణన్ (1979), పేస్ (1990) మాత్రమే గెలుచుకున్నారు. ప్రస్తుతం కొనసాగుతున్న ఫామ్‌తో పాపర్‌కర్ ఇప్పుడు ఆ వరుసలో తర్వాతి స్థానం కోసం బరిలోకి దిగాడు.



## వరల్డ్ నం.3 స్థానానికి

# మానవ్-మనుష్

**న్యూఢిల్లీ:** టేబుల్ టెన్నిస్‌లో భారత్ జోడీ మానవ్ థక్కర్-మనుష్ షా ప్రపంచ నెం. 3 స్థానానికి ఎగబాకారు. తాజా ర్యాంకింగ్‌లలో ఠక్కర్, షా ఒక స్థానం మెరుగుపడి, ఈ క్రీడా చరిత్రలోనే అత్యధిక ర్యాంకు సాధించిన భారతీయ ప్యాడ్లర్లుగా నిలిచారు. మొత్తం 3560 పాయింట్లతో ఠక్కర్, షా ఇప్పుడు ర్యాంకింగ్స్‌లో చైనాకు చెందిన లిన్ షిడాంగ్‌హువాంగ్ యుజెంగ్ (5510), ఫ్రాన్స్‌కు చెందిన అలెక్సిస్ లెబ్రూన్‌ఫెలిక్స్ లెబ్రూన్ (4058)ల తర్వాత స్థానంలో ఉన్నారు. ఇప్పటివరకు ప్రపంచ నెం.4 ర్యాంకుతో అత్యధిక ర్యాంకు సాధించిన భారతీయులుగా రికార్డు సృష్టించిన మణికా బాత్రా, అర్చన కామత్‌ల మాజీ మహిళల డబుల్స్ జోడీని అధిగమించి, గుజరాత్‌కు చెందిన ఈ ద్వయం ఇప్పుడు భారత టేబుల్ టెన్నిస్‌లో ఒక సరికొత్త స్థాయికి చేరుకుంది. నాలుగేళ్ల క్రితం 2022లో వారు ఈ ఘనతను సాధించారు. మరోవైపు, బాత్రా సత్యన్ జ్ఞానశేఖరన్‌తో కలిసి మిక్స్‌డ్ డబుల్స్‌లో ప్రపంచ నెం.5 ర్యాంకును కూడా సాధించాడు. ఠక్కర్ మరియు షా యొక్క ర్యాంకింగ్ పాయింట్లలో అధిక భాగం 2026 సింగపూర్ స్మాష్ నుండి వచ్చాయి, అక్కడ వారు సెమీఫైనల్‌కు చేరుకుని 900 పాయింట్లను సాధించారు. వారు ఇటీవల జరిగిన 2026 యూఎస్ స్మాష్ టోర్నమెంట్‌లో క్వార్టర్ ఫైనల్స్‌కు కూడా చేరుకున్నారు, దీనివల్ల వారికి అదనంగా 580 పాయింట్లు లభించి ప్రపంచ ర్యాంకుకు ఎగబాకారు. వారి ఇతర ముఖ్యమైన ఫలితాలలో 2025 డబ్ల్యూటిటి స్టార్ కంటెండర్ ఫోజ్ డో ఇగువాకులో రన్నరప్ స్థానం (420 పాయింట్లు), మరియు 2026 కంటెండర్ లాగోస్‌లో టైటిల్ విజయం (400 పాయింట్లు) ఉన్నాయి.

# శాంసన్‌కు కీలక బాధ్యతలు

## అర్ధరాత్రి బిసిసిఐ సంచలన నిర్ణయం

**న్యూఢిల్లీ:** ఇంగ్లండ్‌తో జరిగిన మూడో టీ20 మ్యాచ్‌లో భారత జట్టు చారిత్రాత్మక పరాజయాన్ని మూటగట్టుకుంది. ఈ ఘోర ఓటమి క్రికెట్ వర్గాల్లో తీవ్ర కలకలం రేపింది. టీ20 ప్రపంచకప్‌ను ముద్దాడిన తర్వాత భారత జట్టు ప్రదర్శన నానాటికీ తీసికట్టుగా మారుతోంది. ఐర్లాండ్‌తో జరిగిన రెండు మ్యాచ్‌లు, ఆ తర్వాత ఇంగ్లండ్‌తో జరిగిన మొదటి మూడు మ్యాచ్‌లు, ఇలా వరుసగా ఐదు పోరాటాల్లో కనీసం ఒక్క విజయాన్ని కూడా నమోదు చేయలేక చతికిలపడింది.

ముఖ్యంగా ఇంగ్లండ్‌తో జరిగిన మూడో టీ20లో కేవలం 76 పరుగులకే కుప్పకూలి, 125 పరుగుల భారీ తేడాతో అవమాన పాలవడం భారత క్రికెట్ చరిత్రలోనే ఒక చేరని మచ్చగా మిగిలిపోయింది. ఈ ఘోర వైఫల్యంపై బీసీసీఐ ఆగ్రహం వ్యక్తం చేస్తోంది. ప్రస్తుత టీ20 కెప్టెన్ శ్రేయస్ అయ్యర్, ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్ల వ్యూహాలపై తీవ్ర అసంతృప్తితో ఉన్నట్లు తెలుస్తోంది. మూడో టీ20 ఓటమి వెంటనే, బీసీసీఐ అర్ధరాత్రి ఆన్‌లైన్ వేదికగా అత్యవసరంగా సమావేశమయ్యారు. జట్టును మళ్లీ విజయాల బాట పట్టించడం ఎలా అనే అంశంపై సుదీర్ఘంగా చర్చించి జట్టులో పెను మార్పులకు శ్రీకారం చుట్టారు. ప్రపంచకప్ లాంటి ఒత్తిడితో కూడిన టోర్నీలో అద్భుతంగా రాణించి, భారత్ కప్ గెలవడంలో కీలక పాత్ర పోషించిన సంజూ శాంసన్‌ను అసలు జట్టు నుంచి ఎందుకు పక్కన పెట్టారంటూ సెలెక్టర్లను గట్టిగా ప్రశ్నించినట్లు సమాచారం.

దీంతో పాటు, ప్రస్తుత ఓపెనర్లు అభిషేక్ శర్మ, వైభవ్ సూర్యవంశీలు కనీసం సింగిల్స్, డబుల్స్ తీస్తూ స్ట్రైక్ రొటేట్ చేయలేకపోతున్నారని, కేవలం భారీ షాట్లకే పరిమితమవుతున్నారని విమర్శలు వచ్చాయి. అలాగే జట్టులో శ్రేయస్ అయ్యర్ మినహా మిగిలిన ప్రధాన బ్యాటర్లంతా ఎడమచేతి వాటం వారే కావడం కూడా జట్టు సమతుల్యతను దెబ్బతీస్తోందని బోర్డు అభిప్రాయపడింది.


దీంతో సంజూ శాంసన్‌కు ఇకపై టీ20 తుది జట్టులో (ప్లేయింగ్ 11) నిరంతరం అవకాశం ఇవ్వాలని నిర్ణయించింది. మూడో స్థానం (వన్ డౌన్) నుంచి ఇషాన్ కిషన్‌ను తప్పించి, ఆస్థానంలో సంజూను బరిలోకి దించనున్నారు.



శాంసన్ పిచ్ పరిస్థితిని బట్టి అటు క్లాస్ ఇన్నింగ్స్, ఇటు మాస్ హిట్టింగ్‌తో మ్యాచ్‌ను మలుపు తిప్పగల సమర్థుడు. అంతేకాకుండా, బ్యాటింగ్ ఆర్డర్‌లో కుడి, ఎడమచేతి వాటం కలయిక (రైట్‌లెఫ్ట్ కాంబినేషన్) కుదురుతుందని బీసీసీఐ భావిస్తోంది. ఇకపై టీ20 జట్టు ఎంపికలో ప్రధాన కోచ్, కెప్టెన్ల జోక్యం అస్సలు ఉండకూడదని బీసీసీఐ కరాఖండిగా తేల్చిచెప్పింది.



# ఐసిసి ర్యాంకింగ్స్‌లో అగ్రస్థానాల్లో ఇషాన్, అభిషేక్



**న్యూఢిల్లీ:** భారత్‌తో జరుగుతున్న ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో ఆతిథ్య ఇంగ్లాండ్ ఆధిపత్యం ప్రదర్శించడంతో పలువురు ఆటగాళ్లు గణనీయంగా పురోగతి సాధించినప్పటికీ, తాజా ఐసీసీ పురుషుల టీ20ఐ బ్యాటింగ్ ర్యాంకింగ్స్‌లో భారత ఆటగాళ్లు ఇషాన్ కిషన్, అభిషేక్ శర్మ అగ్ర రెండు స్థానాలను నిలబెట్టుకున్నారు.

ఈ మేరకు బుధవారం విడుదల చేసిన ర్యాకింగ్స్‌లో రెండో టీ20లో 46 బంతుల్లో అజేయంగా 76 పరుగులు చేసి ఇంగ్లండ్‌ను విజయపథంలో నడిపించిన జాకబ్ బెథెల్, టీ20ఐ బ్యాటింగ్ ర్యాంకింగ్స్‌లో ఏడు స్థానాలు ఎగబాకి 8వ స్థానానికి చేరుకున్నాడు. దీంతో అతను అత్యంత వేగంగా పురోగమించిన ఆటగాళ్లలో ఒకడిగా నిలిచాడు. రెండో మ్యాచ్‌లో 3/33తో అద్భుత ప్రదర్శన చేసిన తర్వాత, మూడో మ్యాచ్‌లో ఇంగ్లండ్ ఘనవిజయంలో అజేయంగా 41 పరుగులు చేయడంతో సామ్ కర్రన్ మూడు విభాగాల్లోనూ పురోగతి సాధించాడు. అతను టీ20ఐ బ్యాటింగ్ ర్యాంకింగ్స్‌లో 12 స్థానాలు ఎగబాకి 108వ స్థానానికి, బౌలర్లలో మరో 12 స్థానాలు ఎగబాకి సంయుక్తంగా 71వ స్థానానికి, మరియు ఆల్‌రౌండర్ల జాబితాలో ఆరు స్థానాలు ముందుకు వెళ్లి సంయుక్తంగా 13వ స్థానానికి చేరుకున్నాడు.

మూడో టీ20లో 2/14 గణాంకాలు నమోదు చేసిన సీనియర్ లెగ్ స్పిన్నర్ ఆదిల్ రషీద్, టీ20 బౌలింగ్ ర్యాంకింగ్స్‌లో ఒక స్థానం పైకి ఎగబాకి మూడో స్థానానికి చేరుకున్నాడు. ఈ సిరీస్‌లో బంతితో రాణించిన విల్ జాక్స్ కూడా పురోగతి సాధించి, ఆరు స్థానాలు ఎగబాకి 7వ స్థానంతో టాప్ 10లోకి ప్రవేశించాడు. టెస్టులో ఏకైక ఐదు వికెట్ల ప్రదర్శనను నమోదు చేసిన ఫాస్ట్ బౌలర్ అసిథా ఫెర్నాండో, బౌలింగ్ ర్యాంకింగ్స్‌లో రెండు స్థానాలు ఎగబాకి 20వ స్థానానికి చేరుకున్నాడు.

## ఇపిఎఫ్ చందాదారులకు

# వడ్డీచెల్లింపులు

**న్యూఢిల్లీ,జులై 8:** ఈపీఎఫ్‌వో ఖాతాదారులు ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న వడ్డీ చెల్లింపుప్రారంభించింది. ఈపీఎఫ్ లబ్ధిదారులకు 8.25 శాతం వడ్డీని సంస్థ చెల్లిస్తోంది. ఈ పాటికే కొందరి ఖాతాల్లోకి వడ్డీ జమ అయింది. దశల వారీగా ఈ వడ్డీ చెల్లింపు జరుగుతున్నట్లు ఈపీఎఫ్‌వో సంస్థ తెలిపింది. దాదాపు 8 కోట్ల మంది లబ్ధిదారులకు ఈ వడ్డీ జమకానుంది. ఖాతాదారులకు




దీనికి సంబంధి జమ అయిన నగదును తమ ఖాతాల్లో చూసుకోవచ్చు. అందరికీ జమ కావడానికి కాస్త సమయం పడుతుందని సంస్థ తెలిపింది. వార్షిక వడ్డీ 8.25 శాతం చెల్లించాలని సంస్థ క్షేత్రస్థాయి ఆఫీసులకు ఆదేశాలు జారీ చేసింది. ఒకవేళ ఎవరి ఖాతాలో అయినా వడ్డీ జమకాకుంటే కంగారు పడాల్సిన అవసరం లేదని, దశలవారీగా వడ్డీ జమ అవుతుందని వివరించింది. వడ్డీ జమ అయిన తర్వాత తమ కార్ప్స్‌లో పెరిగిన నగదును చూసుకోవచ్చు. ఖాతాదారులు తమవడ్డీ, బ్యాలెన్స్ వివరాల్ని ఇలా చెక్‌చేసుకోవచ్చు. యూఏఎన్ నెంబర్, పాస్‌వర్డ్ ద్వారా ఈపీఎఫ్‌వో మెంబర్ పాస్‌బుక్ పోర్టల్‌లోకి లాగిన్ అయ్యి వివరాలు తెలుసుకోవచ్చు. అలాగే, ఉమాంగ్ యాప్ ద్వారా పాస్‌బుక్ సెక్షన్‌లోకి వెళ్లి బ్యాలెన్స్ చెక్ చేసుకోవచ్చు. ఈపీఎఫ్‌వో బ్యాలెన్స్ చెక్ చేసుకోవడానికి మిస్డ్ కాల్ అలర్ట్ కూడా ఉంది. ఖాతాదారులు తమ రిజిష్టర్డ్ మొబైల్ ద్వారా 9966044425 నెంబర్‌కు మిస్డ్ కాల్ ఇవ్వడం ద్వారా ఎస్ఎంఎస్ రూపంలో బ్యాలెన్స్ సమాచారం అందుతుంది.

అలాగే, 77382 99899 నెంబర్‌కు రిజిష్టర్డ్ మొబైల్ నుంచి మెసేజ్ పంపడం ద్వారా కూడా బ్యాలెన్స్ చెక్ చేసుకోవచ్చు. అయితే, దీనికోసం ముందుగా యూఏఎన్ నెంబర్‌ను పాన్, ఆధార్, బ్యాంక్ అకౌంట్ వంటి వివరాలతో లింక్ చేసుకుని ఉండాలి.

వాణిజ్యం




### అమెరికా-ఇరాన్ ఉద్రిక్తతల ప్రభావం:

# స్టాక్ మార్కెట్లలో భారీ పతనం

## ఇన్వెస్టర్లకు రూ.7.89 లక్షల కోట్ల నష్టం

**ముంబయి,జులై 8:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అమెరికాఇరాన్ కాల్పుల విరమణ ఒప్పందం ముగిసిందని ప్రకటించిన వెనువెంటనే ప్రపంచ మార్కెట్లపై ఒత్తిడిపెరింగింది. భారతీయ స్టాక్ మార్కెట్లపైనా తీవ్ర ప్రభావం చూపాయి. బుధవారం దేశీయ ఈక్విటీ సూచీలు మార్చి 30 తర్వాత అత్యంత భారీ ఒక్కరోజు పతనాన్ని నమోదు చేయగా, పెట్టుబడిదారుల సంపద సుమారు రూ.7.89 లక్షల కోట్లు ఆవిరైంది.బీఎస్ఈ గణాంకాల ప్రకారం, బుధవారం ట్రేడింగ్ సెషన్‌లో ఇన్వెస్టర్ల మార్కెట్ విలువ రూ.7.89 లక్షల కోట్లు తగ్గింది. ఎన్ఎస్ఈ నిఫ్టీ50 సూచీ 516.65 పాయింట్లు కోల్పోయి 23,882.05 వద్ద ముగిసింది. అదే సమయంలో బీఎస్ఈ సెన్సెక్స్ 1,677.12 పాయింట్లు క్షీణించి 76,503.60 వద్ద స్థిరపడింది. మార్కెట్ పతనంలో ప్రధానంగా బ్యాంకింగ్, ఫైనాన్షియల్ రంగాల షేర్లు తీవ్రంగా దెబ్బతిన్నాయి. నిఫ్టీ పతనానికి అత్యధికంగా కారణమైన షేర్లలో హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, ఐసీఐసీఐ బ్యాంక్, రిలయన్స్ ఇండస్ట్రీస్, లార్సెన్ అండ్ టూబ్రో (ఎల్ అండ్ టీ), భారతి ఎయిర్‌టెల్ ఉన్నాయి.హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ ఒక్కటే నిఫ్టీ సూచీ నుంచి 66.38 పాయింట్లు తగ్గించగా, ఐసీఐసీఐ బ్యాంక్ 55.64 పాయింట్లు, రిలయన్స్ ఇండస్ట్రీస్ 50.30 పాయింట్లు, ఎల్ అండ్ టీ 26.79 పాయింట్లు, భారతి ఎయిర్‌టెల్ 23.53 పాయింట్లు తగ్గించాయి.మధ్యప్రాచ్యంలో భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు మరింత తీవ్రమవుతాయన్న ఆందోళనలతో పెట్టుబడిదారులు భారీగా అమ్మకాలకు దిగడంతో సూచీలు ఒక్కరోజులోనే భారీ నష్టాలను చవిచూశాయి. బుధవారం ట్రేడింగ్‌లో దాదాపు అన్ని రంగాల సూచీలు నష్టాలతో ముగిశాయి.నిఫ్టీ పీఎస్‌యూ బ్యాంక్ సూచీ అత్యధికంగా 2.72 శాతం క్షీణించింది. నిఫ్టీ బ్యాంక్ 2.51 శాతం పడిపోయింది. నిఫ్టీ ఎఫ్ఎంసీజీ 2.49 శాతం నష్టపోయింది.నిఫ్టీ ఫైనాన్షియల్ సర్వీసెస్ 2.45 శాతం,నిఫ్టీ రూరల్ 2.34 శాతం,నిఫ్టీ మీడియా 2.31 శాతం,నిఫ్టీ ఆటో, నిఫ్టీ ఆయిల్ అండ్ గ్యాస్ చెరో 2.23 శాతం,నిఫ్టీ కన్సంప్షన్ 2.07 శాతం క్షీణించాయి. నిఫ్టీ రియాల్టీ 1.87 శాతం, నిఫ్టీ ఇండియా డిఫెన్స్ 1.67 శాతం, నిఫ్టీ ఐటీ 1.37 శాతం, నిఫ్టీ ఎనర్జీ 1.26 శాతం, నిఫ్టీ ఫార్మా 0.97 శాతం, నిఫ్టీ మెటల్ 0.91 శాతం నష్టాలతో ముగిశాయి. ఓఎన్‌జీసీ, బజాజ్ ఆటో, హిందాల్కో షేర్లు స్వల్ప లాభాలు నమోదు చేసినప్పటికీ, విస్తృత స్థాయి అమ్మకాల ఒత్తిడిని తట్టుకోలేకపోయాయి. అమెరికాఇరాన్ మధ్య తాత్కాలిక కాల్పుల విరమణ ఒప్పందం ముగిసిపోయిందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన వ్యాఖ్యలతో మార్కెట్లలో ఆందోళనలు మరింత పెరిగాయి.


# ఒక్కనెలలో 60 కోట్లకుపైగా యుపిఐ లావాదేవీలు




**న్యూఢిల్లీ,జులై 8:** స్మార్ట్‌ఫోన్‌లలోని వేలిముద్ర, ముఖ గుర్తింపు ద్వారా యూపీఐ చెల్లింపులకు అనుమతి ఇచ్చే బయోమెట్రిక్ ధృవీకరణ ఫీచర్ ఎంతో మేలుచేస్తోందని ఎన్‌పిసిఐ వెల్లడించింది. యూపీఐ చెల్లింపుల్లో బయోమెట్రిక్ ధృవీకరణ వినియోగం పెరుగుతుండటం, సులభమైన, వేగవంతమైన మరియు సమర్థవంతమైన చెల్లింపు విధానాలపై వినియోగదారుల ఆసక్తి పెరుగుతున్నదానికి నిదర్శనమని ఎన్‌పీసీఐ గ్రోత్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సోహిని రాజోలా పేర్కొన్నారు.జూన్ నెలలో ఈ విధానం ద్వారా 60 కోట్లకు పైగా లావాదేవీలు నమోదయ్యాయని, యూపీఐలో రుపే క్రెడిట్ కార్డు చెల్లింపులతో పాటు పలు వినియోగాల్లో ఈ సదుపాయానికి మంచి ఆదరణ లభిస్తున్నట్లు ఆమె తెలిపారు.ఇప్పటికే అనేక బ్యాంకులు, యూపీఐ యాప్‌లు తమ వినియోగదారులకు బయోమెట్రిక్ ధృవీకరణ సౌకర్యాన్ని అందిస్తున్నాయని, భద్రతతో పాటు సౌలభ్యం కారణంగా మరింత మంది ఈ విధానాన్ని ఎంచుకుంటారని ఎన్‌పీసీఐ ఆశాభావం వ్యక్తం చేసింది. ఎన్‌పీసీఐ ప్రకారం, రోజువారీ డిజిటల్ చెల్లింపుల కోసం యూపీఐ వినియోగదారులు బయోమెట్రిక్ ఆధారిత ధృవీకరణను వేగంగా స్వీకరిస్తున్నారు. దీంతో డిజిటల్ చెల్లింపులు మరింత వేగవంతంగా, సులభంగా, వినియోగదారులకు అనుకూలంగా మారుతున్నాయి.వ్యక్తులమధ్య, వ్యక్తులనుంచి వ్యాపారులకు జరిపే యూపీఐ చెల్లింపులు ఎంతో సులువుగా జరుగుతున్నట్లు తెలిపింది. యూపీఐ ద్వారా జరిగే రుపే క్రెడిట్ కార్డు చెల్లింపులకు కూడా బయోమెట్రిక్ ధృవీకరణను అందుబాటులోకి తీసుకురావడంతో, యూపీఐ పిన్ నమోదు చేయాల్సిన అవసరం లేకుండానే క్రెడిట్ కార్డు చెల్లింపులను పూర్తి అవుతాయి. దీంతో సేవింగ్స్ ఖాతా చెల్లింపుల మాదిరిగానే క్రెడిట్ లావాదేవీలు కూడా వేగంగా పూర్తవుతున్నాయి.

# కృత్రిమమేధ ఖర్చులతో మైక్రోసాఫ్ట్ పొదుపు మంత్రం

**శాన్‌ఫ్రాన్సిస్కో,జులై 8:** ఏఐ ఖర్చుల భారం అంతకంతకూ పెరుగుతున్న నేపథ్యంలో మైక్రోసాఫ్ట్ పొదుపు కార్యాచరణ అనుసరిస్తోంది. మైక్రోసాఫ్ట్ గత కొంతకాలంగా తన యాప్స్‌లో ఓపెన్ ఏఐ, ఆంత్రోపిక్ సంస్థల ఏఐ మోడల్స్‌ను వినియోగిస్తోంది. అయితే, ఇటీవల వీటిని పక్కన పెట్టి సొంతంగా అభివృద్ధి చేసుకున్న మోడల్స్‌ను యాప్స్‌లో వినియోగిస్తున్నట్టు సమాచారం. ఎక్సెల్, ఔట్‌లుక్ వంటి వాటిల్లో ప్రస్తుతం ఎమ్ఏఐ మోడల్ యూజర్ల ప్రశ్నలకు సమాధానం ఇస్తున్నట్టు తెలుస్తోంది. అయితే, ఈ వార్తలపై మైక్రోసాఫ్ట్ ఇంతవరకూ ఎలాంటి ప్రకటన చేయలేదు. మైక్రోసాఫ్ట్ సొంతంగా అభివృద్ధి చేసుకున్న మోడల్స్ ప్రస్తుతం సంస్థలోని కొన్ని పనులను మాత్రమే చేస్తున్నాయి. సొంత ఏఐ మోడల్స్ వైపు మైక్రోసాఫ్ట్ మళ్లుతోందంటే వాటి సామర్థం గతంలో కంటే మెరుగైనట్టేనని నిపుణులు చెబుతున్నారు. మరింత తక్కువ ఖర్చుతో వీటిని మైక్రోసాఫ్ట్ అభివృద్ధి చేయగలుగుతోందని అంటున్నారు. సొంతంగా అభివృద్ధి చేసుకున్న మోడల్స్ వినియోగాన్ని పెంచుతున్నామని మైక్రోసాఫ్ట్ ఏఐ విభాగం చీఫ్ సులేమాన్ జూన్ లోనే వెల్లడించారు.





## పసిడి, వెండి ఇటిఎఫ్‌లకు

# ట్రంప్ షాక్!

**ముంబయి,జులై 8:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన తాజా వ్యాఖ్యలతో ప్రపంచ ఆర్థిక మార్కెట్లు ఒక్కసారిగా ఒత్తిడికి గురయ్యాయి. సురక్షిత పెట్టుబడులుగా భావించే బంగారం, వెండి ఆధారిత ఎక్స్ఛేంజ్ ట్రేడెడ్ ఫండ్స్‌లో భారీ అమ్మకాలు జరిగి 3 శాతం వరకు క్షీణించాయి. దలాల్ స్ట్రీట్‌లో విస్తృత స్థాయిలో అమ్మకాల ఒత్తిడి, పెట్టుబడిదారుల ఆందోళన ఈ పతనానికి ప్రధాన కారణాలుగా నిలిచాయి.బంగారం ఈటీఎఫ్‌లలో ప్రుడెన్షియల్ గోల్డ్ ఈటిఎఫ్ 1.6 శాతం క్షీణించి రూ.121.01 వద్ద ట్రేడవగా, కోటక్ గోల్డ్ ఈటిఎఫ్ 1.44 శాతం పడిపోయి రూ.118కు చేరుకుంది. డీఎస్పీ గోల్డ్ ఈటిఎఫ్ కూడా 1.53 శాతం తగ్గి రూ.137.27 వద్ద ట్రేడైంది. వెండి ఈటీఎఫ్‌లలో నష్టాలు మరింత తీవ్రంగా కనిపించాయి. మోతీలాల్ ఓస్వాల్ సిల్వర్‌ఈటిఎఫ్ 3.19 శాతం పడిపోయి రూ.216.93కు చేరుకోగా, మిరాయ్ అసెట్ సిల్వర్ ఇటిఎఫ్ 3 శాతానికి పైగా క్షీణించి రూ.213.48 వద్ద ట్రేడైంది. డీఎస్పీ సిల్వర్ ఈటిఎఫ్ కూడా 3.17 శాతం తగ్గి రూ.211.17కు చేరింది. డొనాల్డ్ ట్రంప్ చేసిన వ్యాఖ్యలు మూలధన, ఈక్విటీ, కమోడిటీ, ఆర్థిక మార్కెట్లపై తీవ్రభారం మోపాయి. బ్యారెల్‌కు 70 డాలర్ల దిగువకు చేరిన ముడి చమురు ధరలు మళ్లీ ఒక్కసారిగా పెరిగాయి. అంతర్జాతీయ ప్రమాణమైన బ్రెంట్ క్రూడ్ ధర 6.5 శాతం పెరిగి బ్యారెల్‌కు 78.9 డాలర్లకు చేరుకోగా, వెస్ట్ టెక్సాస్ ఇంటర్మీడియట్ ధర 6.49 శాతం పెరిగి బ్యారెల్‌కు 75.01 డాలర్ల వద్ద ట్రేడైంది. మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజ్ లో ఆగస్టు గోల్డ్ ఫ్యూచర్స్ ధర 10 గ్రాములకు రూ.2,240 లేదా 1.5 శాతం తగ్గి రూ.1,43,037కు చేరుకుంది. సెప్టెంబర్ సిల్వర్ ఫ్యూచర్స్ కిలోకు రూ.7,307లేదా క్షీణించి రూ.2,23,550వద్ద ట్రేడయ్యాయి.

# రాబడులు పెరిగినా లాభాల మార్జిన్‌లపై ఒత్తిళ్లు

## మోర్గాన్‌స్టేన్లీ, జెఫరీస్ బ్రోకరేజెస్ అంచనాలు

**న్యూఢిల్లీ,జులై 8:** ప్రస్తుత ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలో భారత కార్పొరేట్ సంస్థలరాబడులు వృద్ధిపెరుగుతాయని అయితే ఇంధనం మరియు ముడిసరుకు ధరల పెరుగుదల కారణంగా పలు రంగాల్లో లాభాల మార్జిన్లు ఒత్తిడిని ఎదుర్కొనే అవకాశం ఉందని ప్రముఖ బ్రోకరేజ్ సంస్థలు జెఫరీస్ , మోర్గాన్ స్టాన్లీ తమ త్రైమాసిక అంచనాల్లో పేర్కొన్నాయి. జెఫరీస్ అంచనా ప్రకారం, చమురుగ్యాస్, లోహాలు, ఆర్థిక సేవల రంగాలను మినహాయించి తమ కవరేజ్‌లో ఉన్న కంపెనీల ఆదాయ వృద్ధి వార్షిక ప్రాతిపదికన 16 శాతానికి చేరుకునే అవకాశం ఉంది. ఇది గత 13 త్రైమాసికాల్లో అత్యధిక వృద్ధి. త్రైమాసిక ప్రాతిపదికన కూడా ఆదాయం 2 శాతం పెరగవచ్చని అంచనా వేసింది. ఇదే సమయంలో చమురు గ్యాస్, లోహాలను మినహాయించి కంపెనీల లాభాలు వార్షికంగా 12 శాతం వృద్ధి నమోదు చేసే అవకాశం ఉందని తెలిపింది.




బ్యాంకింగ్ రంగంలో ట్రెజరీ ఆదాయాన్ని మినహాయిస్తే కీలక రాబడులు సుమారు 15 శాతం పెరగనున్నాయని జెఫరీస్ అంచనా వేసింది. రుణాల పంపిణీ బలంగా ఉండటం, చెడు రుణాల వ్యయం తగ్గడం దీనికి ప్రధాన కారణాలుగా పేర్కొంది. అయితే నికర వడ్డీ మార్జిను స్వల్పంగా తగ్గుతాయి. నాన్‌బ్యాంకింగ్ ఫైనాన్స్ కంపెనీలు కూడా బలమైన ఫలితాలు నమోదు చేయనున్నాయని, గృహ రుణ సంస్థలు, ఎస్‌బీఐ కార్డ్స్‌ను మినహాయిస్తే లాభాలు 25 శాతానికి పైగా పెరగవచ్చని అంచనా వేసింది. రుణాల వృద్ధి, స్థిరమైన నికర వడ్డీ మార్జిన్లు, తగ్గిన క్రెడిట్ వ్యయాలు దీనికి దోహదం చేయనున్నాయని పేర్కొంది.

టెలికాం రంగంలో భారతి ఎయిర్‌టెల్ మరోసారి బలమైన పనితీరును కొనసాగిస్తూ సుమారు 15 శాతం వృద్ధి అంచనావేసింది. స్టాక్ ఎక్స్ఛేంజ్‌లలో మార్కెట్ ఒడిదుడుకులు పెరగడంతో ఫ్యూచర్స్, ఆప్షన్స్ ట్రేడింగ్ వాల్యూమ్స్ పెరిగాయని, దీని ఫలితంగా బీఎస్ఈ, ఎంసీఎక్స్ వంటి ఎక్స్ఛేంజ్‌ల లాభాలు గత ఏడాదితో పోలిస్తే 1.6 నుంచి 2 రెట్లు పెరిగే అవకాశం ఉందని జెఫరీస్ పేర్కొంది.క్విక్ కామర్స్ వ్యాపారాల లాభదాయకత మెరుగుపడటంతో ఇంటర్నెట్ కంపెనీల మార్జిన్లు కూడా పెరగనున్నాయి. ఎటర్నల్, నైకా కంపెనీలకు ఇది అనుకూలంగా ఉండగా, పీబీ ఫిన్‌టెక్‌పై ఆపరేటింగ్ లెవరేజ్ ప్రభావం కొంత ప్రతికూలంగా ఉండవచ్చని అంచనా వేసింది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd, at Plot Nos. 56&58, 9th line, Ramnagar, Ongole - 523001, ph: 2312451, Fax: 08592-236879, RNI No, 64847/96, Editor.Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act, Regd. No.H/SD/337/12-14 Air Surcharge:Delhi:40 Ps